# నిర్వచనోత్తర రామాయణం

## వర్ణనాత్మక వ్యాకరణం

పరిశోధన: పర్యవేక్షణ:

నడుపన వెంకటేశ్వర రావు ఆచార్య రవ్వా శ్రీహరి

హైదరాబాదు విశ్వవిద్యాలయానికి తెలుగులో
పి హెచ్.డి. పట్టంకోసం సమర్పించబడిన
పరిశోధన గ్రంథం - 1992.

**Prof. RAVVA SRI HARI,**
Head, Department of Telugu,
University of Hyderabad,
Hyderabad.

## CERTIFICATE

This is to certify that this thesis entitled **' A DESCRIPTIVE GRAMMAR OF NIRVACHANOTTARA RAMAYANA '** submitted for the award of the Degree of Doctor of Philosophy is a record of research work done by N. VENKATESWARA RAO during the period of his study as a research Scholar under my supervision.

Place: Hyderabad,

Date: 3-6-1992

R. Srihari

**( RAVVA SRIHARI )**
**RESEARCH SUPERVISOR**

**

G.V. Subrahmanyam 3.7.92
**Dean,**
**School of Humanities,**
**University of Hyderabad,**
**HYDERABAD-500 134.**

## DECLARATION

I solemnly declare that this thesis titled ' **A DESCRIPTIVE GRAMMAR OF NIRVACHANOTTARA RAMAYANA** ' being submitted for the degree of Doctor of Philosophy in Telugu is written by me under the guidance of Prof. RAVVA SRIHARI, Department of Telugu, University of Hyderabad, Hyderabad and embodies the results of original research undertaken by me.

It has not previously formed the basis for the award of any degree, diploma or such other similar titles.

Place: Hyderabad,

Date: 3.6.92

N. Venkateswara Rao

**( N. VENKATESWARA RAO )**

# కృతజ్ఞతలు

కార్య భారం ఎంతగా ఉన్నా ఏనాడూ విసుక్కోకుండా వెన్నుతట్టి ప్రోత్సహిస్తూ అభిమానిస్తూ తమ అమూల్యమైన కాలాన్ని వెచ్చించి పర్యవేక్షించిన పర్యవేక్షకులు మా శాఖాధ్యక్షులు ఆచార్య రవ్వా శ్రీహరిగారికి,

ఎల్లవేళలా ఆత్మీయంగా ఆదరించిన డీన్, స్కూల్ ఆఫ్ హ్యుమానిటీస్, ఆచార్య జి. వి. సుబ్రహ్మణ్యంగారికి,

సిద్ధాంతగ్రంథ రచనలో తమ సలహాలను అందించిన ఆచార్య కె. కె. రంగనాథాచార్యులుగారికి,

జిజ్ఞాసతో నా పరిశోధనాంశాన్ని గూర్చి చర్చించినప్పుడు తమ అమూల్యమైన కాలాన్ని వెచ్చించి నాకు సలహాలను అందించి ప్రోత్సహించిన డా॥ హెచ్. యస్. బ్రహ్మానందగారికి, ఆచార్య యల్. బి. శంకరరావుగారికి డా॥ పి. యల్. శ్రీనివాసరెడ్డి గారికి, ఆచార్య పి. యస్. సుబ్రహ్మణ్యంగారికి, డా॥ నేతి అనంతరామశాస్త్రిగారికి, ఆచార్య సి. మనోజ గారికి, ఆచార్య పి. ఉమ గారికి,

నన్ను ఆదరంతో చూస్తూ ప్రోత్సహించిన మా తెలుగు శాఖ అధ్యాపకులు డా॥ ముదిగొండ వీరభద్రయ్యగారికి, డా॥ రామ నరసింహంగారికి, డా॥ శ్రీమతి ఆనందరామం గారికి, డా॥ యస్. యస్. రాజుగారికి, డా॥ శ్రీమతి శరత్ జ్యోత్స్నగారికి,

పరిశోధన కాలంలో నాకు సహకరించిన ఆంధ్ర, సారస్వత పరిషత్తు, తెలుగు, కేంద్రీయ, కృష్ణదేవరాయ, మద్రాసు, అన్నామలై విశ్వవిద్యాలయాలకు సంబంధించిన

గ్రంథాలయ సిబ్బందికి,
కవర్ పేజీ వ్రాసిన వేద్‌ప్రకాష్‌కి, అధ్యాయాల పేర్లను
వ్రాసిన అప్పలనాయుడు, ప్రమోద్‌కుమార్‌లకు, ఉపాసనీ
గారికి, అందరివారు అయిన పరమేశ్వర్, అయూబ్ గార్లకు
మిత్రులు మురళి, రమేష్, శర్మ, లక్ష్మణ్, స్వామి, శ్రీని
వాస్, వెంకట్రావు, ప్రసాద్‌గార్లకు
నన్నభిమానించి నా అభివృద్ధిని కాంక్షించే హితులకు
స్నేహితులకు సన్నిహితులకు
ముఖ్యంగా Fellowship రూపంలో ఆర్థికసహాయాన్నందించిన
యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్‌కి
ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నా లెక్కచేయకుండా
చిన్నప్పటినుంచీ నన్ను చదివించిన నా తమ్ముళ్ళకు
నా హృదయపూర్వక కృతజ్ఞతాభివందనాలు.

# విషయ సూచిక


| | | పుటలు |
|---|---|---|
| | కృతజ్ఞతలు | I - II |
| | ప్రవేశిక | VI - VIII |
| 1. | వర్ణవిజ్ఞానం | 1-38 |
| 1.1.0. | వర్ణవ్యవస్థ | 1-23 |
| 1.2.0. | వర్ణవినిమయం | 24-36. |
| 2. | సంధివిజ్ఞానం | 39-80 |
| 2.1.0. | అచ్చు + అచ్చు | 41-57 |
| 2.2.0. | అచ్చు + హల్లు | 57-64 |
| 2.3.0. | హల్లు + అచ్చు | 65-67 |
| 2.4.0. | హల్లు + హల్లు | 67-69 |
| 2.5.0. | ఆగమ సంధులు | 69-72 |
| 2.6.0. | ఆదేశ సంధులు | 72-74 |
| 2.7.0. | ఆమ్రేడితాలు | 74-75. |
| 2.8.0. | సమాసాల్లో ప్రాచీనరూపాల ఉనికి | 75-77 |
| 3. | నామరూప విజ్ఞానం | 81-200 |
| 3.1.0. | నామప్రాతిపదికలు | 81-88. |
| 3.2.0. | తత్సమ పద నిర్మాణం. | 88-100. |
| 3.3.0. | తద్భవాలు | 101-119 |
| 3.4.0. | సర్వనామాలు | 119-128 |
| 3.5.0. | సంఖ్యావాచకాలు | 129-135 |
| 3.6.0. | విశేషణాలు | 136-145. |

3.7.0. లింగం 145 - 147

3.8.0. వచనం. 147 - 155

3.9.0. నామ విభక్తులు - రూపనిష్పత్తి 156 - 188.

3.10.0. సమాసాలు 188 - 196.

3.11.0. తర - తమ భావ నిరూపణం. 197 -

4. క్రియా రూప విజ్ఞానం 201 - 317.

4.1.0. సామాన్య ధాతువులు 201 - 206

4.2.0. సంశ్లిష్ట ధాతువులు 207 - 219

4.3.0. సంయుక్త ధాతువులు 219 - 235.

4.4.0. సమాపక క్రియా నిర్మాణం 235 - 251.

4.4.1. సామాన్య సమాపక క్రియలు 235 - 247.

4.4.2. సంయుక్త సమాపక క్రియలు 247 - 251.

4.5.0. అసమాపక క్రియలు 251 - 262

4.6.0. క్రియాప్రాతిపదికల వర్గీకరణలో సంధి గతమైన లక్షణాలు. 263 - 273.

4.7.0. అభిధాన క్రియలు 273 - 277

4.8.0. సార్వనామికానుబంధాలు 277 - 283

4.9.0. అకర్మక - సకర్మక - ప్రేరణార్థకాలు 283 - 289

4.10.0. క్రియా విశేషణాలు 289 - 298

4.11.0. పద కల్పాలు 299 - 315.

5. వాక్య విజ్ఞానం 316 - 367.

5.1.0. సామాన్య వాక్యాలు 316 - 330

5.2.0. సంశ్లిష్ట వాక్యాలు 330 - 352

5.3.0. సంయుక్త వాక్యాలు 352 - 356

5.4.0. వాక్యానికి సంబంధించి మరికొన్ని విశేషాలు 357-365
ఉపసంహారం 368-380
అనుబంధాలు 381-461
1. తద్భవాలు 381-386
2. సమాసాలు 387-411
3. ధాతువులు 412-461
ఉపయుక్త గ్రంథాలు 462-470

# ప్రవేశిక

# ప్రవేశిక

ఇంతవరకు తెలుగుభాషకు ఒక సమగ్రమైన చారిత్రక వ్యాకరణం లేదు. చారిత్రక వ్యాకరణమంటే ప్రాచీన కాలంనుంచి ఇప్పటివరకు భాష ఏరకమైన మార్పులకు లోనవుతూ అభివృద్ధి చెందుతూ వచ్చిందనే విషయాన్ని వివరించే గ్రంథం. మన ప్రాచీన తెలుగు భాషను గురించి తెలుసుకోవడానికి ముఖ్యమైన ఆధారాలు రెండు. 1. శాసనాలు. 2. కావ్యాలు.

పూర్తిగా తెలుగు వాక్యాలు ఉన్న శాసనాలు క్రీ.శ. 575 - 600 మధ్యకాలంనుంచి కనిపిస్తున్నా శాసనాల్లో తెలుగుపదాల ఉనికిమాత్రం క్రీ.శ. 200 నుంచే కన్పిస్తుంది. క్రీ.శ. 200 నుంచి క్రీ.శ. 1100 వరకు వచ్చిన శాసనాల భాషను గురించి బూదరాజు రాధాకృష్ణగారు, క్రీ.శ. 1100 నుంచి క్రీ.శ. 1400 వరకు వచ్చిన శాసనాల భాషను గురించి కందప్ప చెట్టిగారు క్రీ.శ. 1600 నుంచి 1900 వరకు వచ్చిన శాసనాల భాష గురించి కె.కె. రంగనాథాచార్యులుగారు పరిశోధన చేసి చారిత్రక వ్యాకరణాలను రచించారు.

క్రీ.శ. 11వ శతాబ్దం నుంచీ తెలుగులో కావ్యాలు కన్పిస్తున్నాయి. 11వ శతాబ్దం నుంచి ఈనాటివరకు కావ్యాల్లోని భాష ఎలా పరిణామం చెందిందో సమగ్రంగా వివరించే చారిత్రకవ్యాకరణం లేదు. కావ్యభాషకు అలాంటి సమగ్రమైన చారిత్రక వ్యాకరణం రాయాలంటే ముందు అన్ని కావ్యాలకూ వర్ణనాత్మక వ్యాకరణాలు సిద్ధంకావాలి. ఇప్పటివరకు నన్నయ భారతానికి కె. నాగభూషణరావుగారు, నన్నెచోడుని కుమారసంభవానికి యస్. బి. శంకరరావుగారు, ఆముక్తమాల్యదకు పి. నరసింహారెడ్డిగారు, శ్రీనాథుని భాషకు నేతి అనంత

రామశాస్త్రి గారు, డా॥ పి. యస్. శ్రీనివాస రెడ్డి గారు నాచన సోముని ఉత్తరహరివంశానికి శశికళగారు పోతనన్న భాగవతానికి ఆదెప్ప గారు వర్ణనాత్మక వ్యాకరణాలు సిద్ధంచేశారు. ఆ కోవలోనే తిక్కన నిర్వచనోత్తర రామాయణానికి ఈ సిద్ధాంత గ్రంథం వర్ణనాత్మక వ్యాకరణంగా రచింపబడింది. తిక్కన కావ్యాలన్నింటికీ ఇలాగే వర్ణనాత్మక వ్యాకరణాలు రచింపబడిననాడు సమగ్రంగా కావ్యభాషా పరిణామాన్ని వివరించే చారిత్రక వ్యాకరణం సిద్ధంచేసే అవకాశం కలుగుతుంది. అప్పుడు శాసన భాషా చారిత్రక వ్యాకరణాన్ని కావ్య భాషా చారిత్రక వ్యాకరణాన్ని చారిత్రక తులనాత్మక దృష్టితో పరిశీలించి తెలుగు భాషకు మనమనుకున్న సమగ్రమైన చారిత్రక వ్యాకరణం తయారు చేయడం సాధ్యమవుతుంది.

ఈ సిద్ధాంత గ్రంథం 5 విభాగాలుగా రచింపబడింది. అవి: 1. వర్ణ విజ్ఞానం (phonology) 2. సంధి విజ్ఞానం (Morpho phonemics) 3. నామరూప విజ్ఞానం (Noun Morphology) 4. క్రియారూప విజ్ఞానం (Verb Morphology). 5. వాక్య విజ్ఞానం (Syntax).

మొదటి అధ్యాయమైన వర్ణ విజ్ఞానంలో వర్ణవ్యవస్థ, వర్ణాల వ్యాప్తి, శబ్దరూప వైవిధ్యం, అచ్చుల దీర్ఘతలోని రూపాంతరత, అచ్చుల గుణాన్ని అనుసరించి రూపాంతరత హల్లుల్లోని రూపాంతరత మొదలైన విషయాలు వివరించబడ్డాయి.

సంధి విజ్ఞానమనే రెండో అధ్యాయంలో సంధులు 'అచ్చు + అచ్చు, అచ్చు + హల్లు, హల్లు + అచ్చు, హల్లు + హల్లు' అని 4 రకాలుగా విభజింపబడ్డాయి. ఆగమాదేశ సంధులు

సమాసాల్లో పూర్వరూపాలు నిలిచిన వాటిని వేరుగా చర్చించడం జరిగింది.

మూడవ అధ్యాయం నామరూపవిజ్ఞానం. ఇందులో నామప్రాతిపదికలు, కృత్తద్ధితప్రత్యయాల మార్పులు, తత్సమ వైకృతపదాల, అన్యదేశ్యాల నిర్మాణం, సర్వనామాలు, సంఖ్యావాచకాలు, విశేషణాలు, లింగవచనాలు, నామ విభక్తులు, సమాసాలు విశ్లేషణాపూర్వకంగా ప్రదర్శింపబడ్డాయి.

నాల్గవ అధ్యాయం క్రియారూపవిజ్ఞానం. ఇందులో క్రియావ్యవస్థ, సామాన్య, సంశ్లిష్ట సంయుక్త ధాతువుల నిర్మాణం, సార్వనామికానుబంధాలు, సామాన్య సమాపకక్రియలు అకర్మక, సకర్మక ప్రేరణార్థకాలు, అసమాపక క్రియలు, క్రియా విశేషణాలు, పదకల్పాలు మొదలైన విషయాలు చర్చించబడ్డాయి.

ఐదవ అధ్యాయమైన వాక్యవిజ్ఞానంలో సామాన్య సంశ్లిష్ట సంయుక్త వాక్యాల విభజన, విశేషణ విశేష్యాల సంబంధాలు పదక్రమం మొదలైనవిషయాలు వివరించబడ్డాయి.

'ఉపసంహారం' అనే చివరి అధ్యాయంలో పైన పేర్కొన్న ఐదు అధ్యాయాల్లోని సారాంశం ఇవ్వబడింది.

ఈ సిద్ధాంతగ్రంథం తిక్కన నిర్వచనోత్తర రామాయణానికి వర్ణనాత్మక వ్యాకరణమే అయినప్పటికీ ఇందులోని భాషాంశాలను ఆయా సందర్భాల్లో ఆయా కావ్యాలకు సంబంధించిన భాషాంశాలతో పోల్చిచూడటం జరిగింది.

ఈ సిద్ధాంతగ్రంథం నవీనభాషాశాస్త్రమార్గాన్ని, ప్రాచీన వ్యాకర్తల మార్గాన్ని సమన్వయం చేసుకొని రాయబడింది.

# వర్ణవిజ్ఞానం

# వర్ణ విజ్ఞానం ( phonology)

నిర్వచనోత్తర రామాయణంలోని వర్ణనిర్మాణరీతులను రెండురకాలుగా విభజించవచ్చు.

1. దేశ్య తద్భవాలకు చెందినవర్ణాలు
2. తత్సమాలకు చెందినవర్ణాలు.

దేశ్యతద్భవాలకు చెందిన వర్ణాలను ఈక్రింది విధంగా వర్గీకరించవచ్చు.

<u>హల్లులు</u>:-

| | ఓష్ఠ్యాలు | దంత్యాలు | దంతమూలీయాలు | మూర్ధన్యాలు | తాలవ్యాలు | కంఠ్యాలు. |
|---|---|---|---|---|---|---|
| స్పర్శం శ్వా | ప | త | | ట | | క |
| స్పర్శం నా | బ | ద | | డ | | గ |
| స్పర్శోష్మం శ్వా | | | | | చ | |
| స్పర్శోష్మం నా | | | | | జ | |
| అనునాసికం | మ | | న | ణ | | |
| ఊష్మం | స | | | | | |
| పార్శ్వికం | | | ల | ళ | | |
| తాడితం | | | ర | | | |
| కంపితం | | | ఱ? | | | |
| అంతస్థం | వ | | | | య | |

అచ్చులు:

| | పూర్వాచ్చులు | మధ్యాచ్చులు | పరాచ్చులు |
|---|---|---|---|
| సంవృతాలు | ఇ | | ఉ |
| అర్ధసంవృతాలు | ఎ | | ఒ |
| వివృతాలు | | అ | |

హ్రస్వదీర్ఘాచ్చుల మధ్య ఉండే భేదం వల్ల అర్థం మారుతుంది. కాబట్టి దీర్ఘాన్ని ఒక ప్రత్యేక వర్ణంగా గ్రహించాలి.

సంధ్యక్షరాలు (Diphthongs): అ-ఇ, అ, ఉ అనే వర్ణాల కలయిక వల్ల ఏకవర్ణస్ఫూర్తి కలిగి ఐ, ఔ అనే సంధ్యక్షరాలు ఏర్పడుతున్నాయి. ఐ- అయి లకు, ఔ- అవు లకు మధ్య అర్థభేదం లేకపోవడం వల్ల వీటిని భిన్న వర్ణాలుగా పరిగణించ నవసరం లేదు.

ఉదా: ఐ: కరికాల చోళుం డుదయంబై - 1:25
సర్వోత్తరుఁడై - 1:19
ఏకవాక్యులై - 2:71

అయి: అంబుజనాభు నాభినుదయంబయి - 1:18
కథకు నాద్యమ్మయి - 1:45
సౌమ్య దర్శనుండయి - 2:40.

ఔ. విశుద్ధ విశ్రుతోదాత్త చరిత్రుఁడౌ - 1:66
మాషముఖ్యంబౌ - 2:4

అవు: నీవలననయ్యవుఁ బ్రీతియు - 4:66
తారయవుఁ గాదననొప్పదురే - 4:66.

రెండో విభాగానికి చెందిన వర్ణాలు:- ఈ క్రింద చూపబడే వర్ణాలు తత్సమాల మూలంగా తెలుగులోనికి ప్రవేశించాయి.

హల్లులు:

a). మహాప్రాణస్పర్శాలు: ఫ ఠ థ ఖ
భ ఢ ధ ఘ

b) మహాప్రాణస్పర్శోష్మాలు: ఛ, ఝ

c) ఊష్మాలు : ష, శ, హ.

అచ్చులు: ఋ

సవర్ణాలు:

స్పర్శోష్మసవర్ణాలు:- చ, జ లు రెండు స్పర్శోష్మాలు. వీనిలో ఒక్కొక్క వర్ణానికి రెండేసి సవర్ణాలున్నాయి. దంతమూలీయ స్పర్శోష్మాలైన చె, జె లు పరాచ్చులైన ఉ, ఊ, ఒ, ఓ లకు, మధ్యమాచ్చులైన అ, ఆ లకు ముందు వస్తాయి. తాలవ్య స్పర్శోష్మాలైన చ, జ లు ప్రాగచ్చులైన ఇ, ఈ, ఎ, ఏ లకు ముందువస్తాయి.

ఉదా:

చె:

1. చెంక — 7:87
2. చెనుఁగవ - 1:51
3. చాలు — 1:67
4. చాటిచెప్పి - 3:99
5. చుట్టంబు - 9:27
6. చుట్టి - 7:19
7. చూచి - 6:4
8. చూపె - 4:36

చ:

1. చిక్కి - 5:100
2. చించి - 6:47
3. చీఁకటి - 6:38
4. చిరలు - 4:76
5. చెవి — 10:112
6. చెడితిరి - 6:11
7. చేయక - 4:25
8. చేరన్ - 6:28

9. చోఞ్చి - 3:91

10. చోరవ్రుటాకులబాడ్పున - 3:32

11. చోఫ్రుచున్ - 8:29

12. చోద్యంబు - 9:77

జె:

1. జెంకింపఁగన్ - 4:41
2. జెరగన్ - 6:95
3. జోడ - 4:76
4. జోలి - 1:37
5. జోటి - 2:22
6. జోదులు - 3:19

జై:

1. జౌగ - 8:39

అనునాసికవర్ణాలు:- అనునాసికవర్ణాలు అయిదు. వీటిలోన, ణ, మ,లను ప్రత్యేకవర్ణాలుగా గ్రహించాలి. ఙ, ఞ అనే అనునాసిక వర్ణాలు తెలుగులో ఉనప్పటికి ఙకారం కంఠ్యవర్ణాలకుముందు, ఞకారం తాలవ్య వర్ణాలకుముందు మాత్రమే వస్తునాయి. కాబట్టి వీటి నకారానికి సవర్ణాలుగా గుర్తించవచ్చు. 'న' కారం కంఠ్యవర్ణాలకు ముందు ఙకారంగాను తాలవ్యవర్ణాలకుముందు ఞకారంగాను మారడం జరుగుతుంది. (చూడు. సరళాదేశసంధి. పుట. 67-69) కాబట్టి ఈ విధానంకూడ పైవర్ణాలను 'న' కారానికి సవర్ణాలుగా గుర్తించడాన్ని బలపరుస్తుంది. కంఠ్యవర్ణాలముందు నకారం వచ్చినరూపాలు కూడ నిర్వచనోత్తరరామాయణంలో ఉనాయి.

ఉన్కి - 10:10

కన్గొను - 2:22

విన్కెన్ - 2:66

అయితే వీటికి స్వరలోపం జరగని రూపాలుకూడ నిర్వచనోత్తర రామాయణంలోనే ఉన్నాయి.

ఉనికి - 5:68

కనుంగొని - 3:32

దీన్నిబట్టి పైన పేర్కొన్న రూపాలు పదమధ్య స్వరలోపం (Syncopation) వల్లనే ఏర్పడ్డాయని తెలుస్తుంది. కాబట్టి ఞ కారాన్ని ప్రత్యేక వర్ణంగా గుర్తించడానికి ఈ ('marginal contrast' ని) ప్రమాణంగా తీసుకోలేదు.

మాన్చు - 7:118

రాన్చు - 8:124

ఇవికూడ పదమధ్య స్వరలోపం వల్ల ఏర్పడినవే.

అంచు - 8:31, కొంచు - 5:113, వించు - 5:37

అను, కొను, విను మొదలైనధాతువులకి శత్రర్థకప్రత్యయమైన 'చు' పరంగా ఉన్నప్పుడు ధాతువుల్లోని చివరి ఉకారం లోపించి 'అన్చు, కొన్చు, విన్చు' అనేరూపాలు ఏర్పడతాయి. తరువాత 'న' కారం పరమందున్న 'చ' కారం ప్రభావంవల్ల ౘవర్గ పంచమాక్షరంగా మారుతుంది. అయితే వర్గ పంచమాక్షరానికి బదులు లేఖనంలో పూర్ణానుస్వారం రాస్తారు. పై ఉదాహరణల్లో 'న' కారం 'ఞ' కారంతో స్వేచ్ఛాప్రవృత్తి కలిగి ఉంది. కాబట్టి 'ఞ' కారం నకారానికి సవర్ణంగానే ఇక్కడకూడ గుర్తించాలి.

**రేఫ శకటరేఫలు**:- ప్రాచీనమైన తెలుగు భాషలో సాధు శకట రేఫలు రెండు భిన్నవర్ణాలుగా పరిగణించబడ్డాయి[1]. ఈ రెండు ధ్వనులు దంతమూలీయ కంపితాలే. కాని సాధురేఫ శకటరేఫకంటె కొంత అధిక కంపనం కలిగి ఉంటుంది. నన్నయ[2], నన్నెచోడుడు[3] ఇరు

వ్రు ఈ రెండు వర్ణాలని ప్రత్యేక వర్ణాలుగా గుర్తించి వీటిని యతిప్రాసలలో సాంకర్యం చేయలేదు. అయితే తిక్కన ప్రాసస్థానంలో రెంటినీ సాంకర్యం చేశారు.

తడియుగఁ గూలిన కరులన్
గిరికొనియెన్ సమరమేదినీ తలమెల్లన్ - భార. భీష్మ. 2:136

సుఱసుఱ డెందము గూఁడిన
తెఱఁగున నాకింత స్రుక్కి ధీరుండగుటం
కొఱఁత వడకుండ వినుటకుఁ
బెఱవారలకిట్టులనిమెఁ బ్రియవదనుండై - 8:106.

దీనికి కారణం ఆనాటికి శకట సాధు రేఫల ఉచ్చారణలో భేదం నశించి పోవడమే.

అంతే కాకుండా ఒకే పదాన్ని ఒకసారి సాధురేఫతోను, ఒకసారి శకటరేఫతోను కూడ వాడారు. ఉదా. ఒకమరి - 6:148; ఒకమఱి - 2:19 కాబట్టి ఆనాటికి ఈ రెంటి మధ్య ఉచ్చారణలో భేదం నశించినట్లు తెలుస్తుంది. కనుక ఈ దంతమూలీయ కంపిత వర్ణమైన 'ఱ'ను దంతమూలీయ తాడితమైన 'ర' కి సవర్ణంగా గుర్తిస్తే సరిపోతుంది. అయితే కవులు బుద్ధిపూర్వకంగా కొన్ని పదాల్లో రేఫ శకటరేఫల భేదం ఉచ్చారణలో లేకపోయినా కావ్యాల్లో పాటించడం కన్పిస్తుంది.

ఉదా: నీరు (జలము) - 3:72 ; నీఱు-(భస్మము) - 10:14

ఈ పై ఉదాహరణాలను పరిగణనలోనికి తీసుకుంటే కనుక 'ఱ' కారాన్ని ప్రత్యేకవర్ణంగా గుర్తించాల్సి వస్తుంది.

హావర్ణం:- ఇది తత్సమాల్లోను, కన్నడం నుంచి పూర్వ ఉర్దూ భాష నుంచి ఎరవు తెచ్చుకొన్న పదాల్లోను, ధ్వన్యనుకరణ శబ్దా

లోను కన్పిస్తుంది.

<u>తత్సమాలు</u>: 1. హరి - 3:2

2. హరించెన్ - 1:26

ధ్వన్యనుకరణశబ్దాలు:- ఓహో - 9:91

కన్నడంనుంచి ఎరవు తెచ్చుకొన్నపదాలు:

1. హెచ్చు - 6:126

2. హత్తన - 1:42

ప్రాకృత ఉర్దూభాషనుంచి ఎరవు తెచ్చుకొన్నపదాలు:

1. ఓహాటించుటన్ - 7:30.4

2. ఓహాటించి - 9:69

కాబట్టి హకారాన్ని దేశ్యవర్ణమాలకుచెందిన వర్ణంగా గుర్తించాల్సిన అవసరంలేదు.

<u>అనుస్వారం</u>:

పూర్ణానుస్వారం ఆయావర్గపంచమాక్షరాల స్థానంలో వర్గాక్షరాలకు ముందు వాడబడే ఒక లేఖిక చిహ్నం మాత్రమే. దీన్ని 'ం' గుర్తుతో రాస్తారు. ధ్వన్యాత్మకంగా నకారం

క, గ లకు ముందు ఙ: కొంకక - 5:122 కడంగినన్ - 7:75

చ, జ ల ముందు ఞ: గీటడంచు దాటిన్ -4:13. అంచు - 2:87

మించి - 7:17 త్రుంచినన్ - 6:49

ట, డ ల ముందు ణ: అంటదాకు -4:62 రెండు - 4:67

త, ద లముందు న: అంతకంటెన్ - 5:79 కొందఱు - 6:92

ప, బ, లముందు మ: గంపలు - 4:76 చందంబు - 10:40

కాబట్టి నిండుసున్న ప్రత్యేకవర్ణంకాదు.

అర్ధానుస్వారానికి వర్ణత్వం (phonemic value) లేదు.

విసర్గ: ఈ విసర్గ వర్ణము సగం ల్నేనే కల్పిస్తుంది. అందునా పదమధ్యంలోనే కల్పిస్తుంది. ఈ విసర్గను హకారానికి సవర్ణంగా గుర్తించవచ్చు. ఈ విసర్గ కంఠ్యవర్ణాల ముందు కంఠ్యమహాప్రాణశ్వాసంగాను, ఓష్ఠ్యవర్ణాల ముందు ఓష్ఠ్య మహాప్రాణశ్వాసంగాను ఉచ్చరించబడుతుంది.

1. మనఃక్షోభము - 9:41
2. తపఃప్రభావము - 5:15

ఋ వర్ణం: తత్సమాల మూలంగా ఇది తెలుగులో ప్రవేశించింది. దీని ఉచ్చారణ నిర్ణయించడం కష్టం. ప్రాచీనమైన తెలుగులో దీనికున్న విలువ సంస్కృతంలో ఉచ్చుకున్న విలువ వంటిదే అని చెప్పడం కష్టం. నన్నయకు పూర్వమున్న శాసనాల్లో 'ఋ'ను రి/రు గా రాసేవారు.

(ప్రిథివి రాజ్యం (కడపజిల్లా - 8th C. A.D. EI. XXVIII-240)
పిత్రు హితార్థము (VI - 649 - గుంటూరు 1160 A.D)
గర్భ గ్రుహము (X - 569 - గుంటూరు - 1398 A.D.V. 749)

పై శాసన ప్రయోగాలను బట్టి 'ఋ' వర్ణానికి రి/రు అనే ఉచ్చారణ ఉన్నట్లు తెలుస్తుంది. నన్నయ తన భారతంలో 'ఋ-రి' లకు యతి వేయడం వల్ల 'ఋ' వర్ణానికి రివర్ణోచ్చారణ ఉన్నట్లు స్పష్టమవుతుంది. నన్నయ[5] మేకాక నన్నెచోడ[6], నాచన సోమన పాల్కురికి[8] సోమనలు కూడ ఋ, రి లకు యతి పాటించినారు. నిర్వచనోత్తరరామాయణంలో ఋకి రి/రు లతో యతి ప్రాసలు కూర్చకపోయినప్పటికి భారతంలో వాటికి ప్రయోగాలు ఉన్నాయి. కాబట్టి ఆ తక్కిన కాలంలో ఋకి రి/రు ఉచ్చారణలు ఉన్నట్లు తెలుస్తుంది.

సప్తర్షులైరి వారు మరుద్గణంబు - శల్య - 2:160

కృష్ణుఁడును ద్రోణియుంగడఁగి క్రీడి పఱున్ శరవర్షముల్ - భార.ద్రో 5:5

ఆధునిక తెలుగుభాషలో 'ఋ'ని 'రు' గా ఉచ్చరిస్తున్నారు

<u>ద్రుతం</u> :- తెలుగు భాషలో ఒక విశేషమైన వర్ణం ఈ ద్రుతం. ఈ ద్రుతం కొన్నిచోట్ల అర్థభేదం లేకుండానే లోపిస్తుంది. ఇది అచ్చులముందు లోపించి, 'న్' అనే రూపంతోను పదాంతంలో హల్లులకు ముందు లోపించి, 'ను, న్' అనే రూపాలతోను ఉంటుంది.

ఇంకన్ + ఏమి = ఇంకేమి - 9:13

ఇంకన్ + అని = ఇంకనని - 9:16

వినిపించెన్ + సీత = వినిపించె సీత - 1:77

కాఁగన్ + రంగత్తరంగ = కాఁగరంగత్తరంగ - 1:50

నేను + కరంబు = నేను గరంబు - 4:7

తలఁపున్ + దళంబులన్ = తలఁపున్ దళంబులన్ - 1:5

ద్రుతనకారానికి పరమైన పరుషాలు సరళాలుగా మారతాయి[10].

ఈ ద్రుతనకారం అంతమందు కల పదాలను ద్రుతప్రకృతికాలని వ్యాకర్తలు పేర్కొన్నారు. ఈ ద్రుతప్రకృతికాలు కాని శబ్దాలని కళలంటారు. 'ఏనిన్' అనేది ద్రుతప్రకృతికం. కాని దానికి సముచ్చయార్థకమైన 'ఉన్' చేరినప్పుడు అది 'ఏనియున్' అని అవుతుంది. ఉదా: ఇంచుకేనియున్ - 8:105. కాబట్టి ఇది ఇక్కడ కళగా ప్రయోగించబడిందని చెప్పవచ్చు.

<u>క్ష</u>: సంయుక్త హల్లు రూపమైన 'క్ష' కారం యొక్క ఉచ్చారణను ప్రత్యేకంగా గుర్తించాల్సి ఉంటుంది. నన్నయ 'క్ష' కారానికి 'క' వర్గంతోనే యతి వేశారు. దీన్నిబట్టి 'క్ష' లోని ప్రథమ వర్ణమైన

'క' కారానికే నన్నయ ప్రాముఖ్యం ఇచ్చినట్లు తెలుస్తుంది.
అయితే తిక్కన 'క్ష'తో కంఠ్యవర్ణాలతో యతి వేయడమే కాకుండా ఊష్మవర్ణాలైన 'శ, స'లతోను, స్పర్శోష్మవర్ణాలైన చ, జ లతోను కూడ సరసయతి దృష్టితో యతి వేశారు.

శా: ని/క్షిప్త కుండ ప్రతిమాన దాన మహిమా శక్త్యుజ్జ్వలాకారుఁడై - 1:20
ఉ: ల/క్ష్మీ విభవంబు సొప్పడునె? క్షేవలమే నృప తత్త్వమారయన్ - 10:50
మ: ని/క్షయ తూణీర యుగంబు నిచ్చెఁ బటు దోర్గర్వంబు సర్వంబుగాన్ - 5:137
చ: శి/క్షలు వినయంబుతో నడిపి గౌరవ మొప్పఁగ భక్తి పెంపుమై 9:4
ఉ: క్షత్రియ పుత్రికాభరణ గౌరవశీల వెలుంగు మేదినీ - 10:131
మ: క్షితియుం బీనుఁగు పెంటఁ జేసి చెనయుం జిట్టాడగా శక్యమే - ద్రోణ 3:167
ఉ: ల/క్ష్మీ పరిణామ హార్ద్యమగు జీవన మక్కట - 3:41
ఉ: భ/క్ష్యములం దుష్టి పొంది సరసప్రియ భాషలన్ - 9:102
శా: ని/క్షేపింపందగు వారిఁ బుచ్చి మనులా శౌర్యోద్యముల్ సేయఁద - 10:66

దీనిని బట్టి తిక్కన 'క్ష'ను కకారంతో పాటు షకారానికి కూడ ప్రాముఖ్యం ఇచ్చినట్లు తెలుస్తుంది.

జ్ఞ: నన్నయ[12], 'జ్ఞ' కారానికి చ, ఛ, జ, ఝ'లతో యతి వేయగా నన్నెచోడుడు[13] చవర్గతోను, నకారంతోను కూడ యతి వేశారు.
ఆధునిక భాషలో 'జ్ఞ'ను కొందరు 'గ్న'గా ఉచ్చరిస్తున్నారు. ఈ ఉచ్చారణ ఆ కాలంలో కూడ ఉండి ఉండవచ్చునని నన్నెచోడుడు 'జ్ఞ'కు నకారంతో యతి వేయడాన్ని బట్టి చెప్పవచ్చు. ఇదిలా ఉండగా 'జ్ఞ'కు కకారంతో తిక్కన యతి వేశాడు.

క. జ్ఞానము కేవల కృపణ
జ్ఞానికి నుపదేశవిధిఁ బ్రకాశము సేయం
గానది సకల ధరిత్రీ
దానంబు కంటె నధికతరఫలదమగున్ - శాంతి 4:255

ఈ విషయం కూడ క్రికాలంలో 'జ్ఞ' ను 'గ్న' గా ఉచ్చరించే వారని దానికి ఉపబలకంగా ఉంది. అయితే ఈ యతి నిర్వచనోత్తరరామాయణంలో కనిపించదు.

<u>తేల్చి పల్కుట</u>:- 'అద్రుచు' మొదలైన పదాల్లోని రేఫను తేల్చి పల్కాలి. లేకపోతే గణభంగమవుతుంది.

క. ఇభతురగస్యందనగతి
రభసంబునఁ బౌధివి యద్రువ రక్షోవంశ
ప్రభువు నగరంబు సొచ్చెను
విభవోజ్జ్వలుఁ డగుచు వినయనుతులు సెలఁగన్
- 5:116.

<u>వర్ణవ్యాప్తి (Distribution of phonemes)</u>: నిర్వచనోత్తరరామాయణపు భాషలోని దేశ్యతద్భవవర్ణాల వ్యాప్తి ఈక్రింది విధంగా ఉంటుంది.

<u>అచ్చుల వ్యాప్తిని చూపే పట్టిక</u>:-

| | పదాది | ఒంటహల్లు తర్వాత పదమధ్యాలలో | పదాంతంలో |
|---|---|---|---|
| అ | ✓ | ✓ | ✓ |
| ఆ | ✓ | ✓ | ✓ |
| ఇ | ✓ | ✓ | ✓ |
| ఈ | ✓ | ✓ | ✓ |
| ఉ | ✓ | ✓ | ✓ |
| ఊ | ✓ | ✓ | — |
| ఎ | ✓ | ✓ | ✓ |
| ఏ | ✓ | ✓ | ✓ |
| ఒ | ✓ | ✓ | ✓ |

పదాది హల్వర్ణం తరువాత వచ్చే అచ్చుల వ్యాప్తి పట్టిక. (A chart of the distribution of the vowels occurring after the initial consonant:

| | అ | ఆ | ఇ | ఈ | ఉ | ఊ | ఎ | ఏ | ఒ | ఓ |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| క | ✓ | ✓ | ✓ | ✓ | ✓ | ✓ | ✓ | ✓ | ✓ | ✓ |
| గ | ✓ | ✓ | ✓ | ✓ | ✓ | — | ✓ | — | ✓ | ✓ |
| చ | ✓ | ✓ | ✓ | ✓ | ✓ | ✓ | ✓ | ✓ | ✓ | ✓ |
| జ | ✓ | ✓ | ✓ | — | — | — | — | — | — | ✓ |
| డ | ✓ | ✓ | ✓ | ✓ | ✓ | — | ✓ | — | ✓ | — |
| త | ✓ | ✓ | ✓ | ✓ | ✓ | ✓ | ✓ | ✓ | ✓ | ✓ |
| ద | ✓ | ✓ | ✓ | ✓ | ✓ | ✓ | ✓ | ✓ | ✓ | ✓ |
| న | ✓ | ✓ | ✓ | ✓ | ✓ | ✓ | ✓ | ✓ | ✓ | ✓ |
| ప | ✓ | ✓ | ✓ | ✓ | ✓ | ✓ | ✓ | ✓ | ✓ | ✓ |
| బ | ✓ | ✓ | ✓ | ✓ | — | — | ✓ | — | ✓ | ✓ |
| మ | ✓ | ✓ | ✓ | ✓ | ✓ | ✓ | ✓ | ✓ | ✓ | ✓ |
| ర | ✓ | ✓ | — | — | — | ✓ | ✓ | ✓ | — | ✓ |
| శ | — | ✓ | ✓ | — | — | — | ✓ | ✓ | — | — |
| ల | ✓ | ✓ | — | — | — | — | ✓ | ✓ | — | ✓ |
| వ | ✓ | ✓ | ✓ | ✓ | — | — | ✓ | ✓ | — | — |
| స | ✓ | ✓ | ✓ | — | ✓ | ✓ | ✓ | ✓ | ✓ | ✓ |

1. టకారంతో మొదలయ్యే పదాలు నిర్వచనోత్తర రామాయణంలో లేవు. భారతంలో మాత్రం ఒక ప్రయోగం ఉంది.

ఉదా: టెంకిన - భా - 1:82

2. ణ, య, ళ అనే వర్ణాలు పదాదిలో రావు.

3. గకారం తరువాత 'ఊ' కాని ఏ కాని వచ్చిన రూపాలు నిర్వచనోత్తర రామాయణంలో లేవు. కాని భారతంలో ఉన్నాయి.

గూడు - శాం. 5:224 గూనివాడు - అను - 4:119
గూబ - అను - 4:119 గేలి - శ. 2:100

4. జకారం తరువాత ఈ, ఉ, ఊ, ఎ, ఏ, ఒ అనే స్వరాలు వచ్చిన రూపాలు నిర్వచనోత్తర రామాయణంలో లేవు. కాని భారతంలో ఉన్నాయి.

1. జీలకఱ్ఱ - అను. 3:189. జీతగాండ్రు - అశ్వ. 1:74
2. జుంటి చవియు - శాం. 6:37. జున్ను - ఉ. 2:277
3. జూదము - వి. 5:204. —
4. జెట్టి - వి. 1:81 —
5. జేన - ద్రో. 4:102 జేవురింపన్ - ఉ. 4:202
6. జొంపము - వి. 1:162 జోత్రిల్లు - ఉ. 3:405

5. డకారం తరువాత ఊ కారం కాని, ఓ కారం కాని వచ్చిన రూపాలు భారత నిర్వచనోత్తర రామాయణాల రెంటిలోను లేవు. డకారం తరువాత ఏకారం వచ్చిన రూపాలు నిర్వచనోత్తర రామాయణంలో లేవు. కాని భారతంలో ఉన్నాయి.

డేగ - ద్రో. 4:319.

6. బకారం తరువాత ఉకారం కాని, ఊకారం కాని, ఏకారం కాని వచ్చిన రూపాలు నిర్వచనోత్తర రామాయణంలో లేవు. కాని భారతంలో ఉన్నాయి.

బుడిబుడిమాటలు - ఉ. 3:393. బుఱ్ఱ - భీ. 2:282
బుజ్జగించి - శ. 1:320.

బూది - శాం. 1:332 బూరుగు - శాం. 3:383

వేలతనము - శాం. 4:372 బేహారము - శాం. 2:388.

7. నిర్వచనోత్తర రామాయణంలోను భారతంలోను ఈకారానికి ఉకారానికి ముందు 'ర'కారం రాదు. 'ర' తరువాత ఒకారం వచ్చిన రూపాలు నిర్వచనోత్తర రామాయణంలో లేవు. కాని భారతంలో కొన్ని ప్రయోగాలున్నాయి.

రొంపి - వి. 2:134. రొప్పెడు - ఆను. 4:318

8. ఱకారం తరువాత అకారం, ఎకారం, ఒకారం, ఓకారం వచ్చిన పదాలు నిర్వచనోత్తర రామాయణంలో లేవు. కాని భారతంలో ఉన్నాయి.

ఱంకు - శాం. 2:257 ఱంకెలు - ద్రో. 4:191

ఱంపము - వి. 5:35

ఱెక్కలు - భీ - 2:30 ఱెప్పలు - ఆశ్ర. 2:60

ఱొంపులు - శ. 1:130 ఱొమ్ము - ద్రో - 4:202

ఱోకళ్లు - ఆ. 3:156.

అయితే ఱకారం తరువాత ఈ, ఉ, ఊ అనే స్వరాలు వచ్చిన రూపాలు నిర్వచనోత్తర రామాయణంలోనూ లేవు. భారతంలోనూ లేవు.

9. లకారం తరువాత ఇ, ఈ, ఉ, ఊ అనే స్వరాలు వచ్చిన రూపాలు రెంటిలోనూ లేవు. ఒకారానికి ముందు లకారం పదాదిలో వచ్చిన రూపాలు నిర్వచనోత్తర రామాయణంలో లేవు. కాని భారతంలో కొన్ని ప్రయోగాలు ఉన్నాయి.

10. సకారం తరువాత 'ఈ' కారం వచ్చిన రూపాలు భారత నిర్వచనోత్తర రామాయణాల్లో లేవు.

11. వకారం తరువాత ఉ, ఊ, ఒ, ఓ లు ఉన్న రూపాలు భారతంలోనూ.

నిర్వచనోత్తర రామాయణం లో నూరేఫు.
హల్లుల వ్యాప్తిని చూపే పట్టిక:

| | పదాది | పదమధ్యం | పదాంతం | సంయుక్తంగా పదమధ్యం |
|---|---|---|---|---|
| క | ✓ | ✓ | — | ✓ |
| గ | ✓ | ✓ | — | ✓ |
| చ | ✓ | ✓ | — | ✓ |
| జ | ✓ | — | — | ✓ |
| ట | — | ✓ | — | ✓ |
| డ | ✓ | ✓ | — | ✓ |
| ణ | — | ✓ | — | — |
| త | ✓ | ✓ | — | ✓ |
| ద | ✓ | ✓ | — | ✓ |
| న | ✓ | ✓ | ✓ | ✓ |
| ప | ✓ | ✓ | — | ✓ |
| బ | ✓ | — | — | ✓ |
| మ | ✓ | ✓ | — | ✓ |
| య | — | ✓ | — | ✓ |
| ర | ✓ | ✓ | — | — |
| ఱ | ✓ | ✓ | — | ✓ |
| ల | ✓ | ✓ | ✓ | ✓ |
| ళ | — | ✓ | — | ✓ |
| వ | ✓ | ✓ | — | ✓ |
| స | ✓ | ✓ | — | ✓ |

1. ట, ణ, య, ళ అనే హల్లులు పదాదిలో రావు. అయితే టకారం తో మొదలయ్యే పదం భారతంలో ఒకటి ఉంది.

టెంకిన్ - మౌ. 1:82

2. జకారం పదమధ్యంలో అద్విరుక్తంగా వచ్చిన పదాలు నిర్వచనోత్తర రామాయణంలో లేవు. భారతంలో ఉన్నాయి.

ఓజన్ - ఉ. 3:179

3. హకారం ఆదిలో వచ్చే పదాలు.

1. హత్తిన - 1:42 2. హరించెన్ - 1:26

3. హెచ్చు - 6:126.

పదమధ్యంలో స్వరం తర్వాత హల్లుల వ్యాప్తిని చూపే పట్టిక

| | క | గ | చ | జ | ట | డ | ణ | త | ద | న | ప | బ | మ | య | ర | ఱ | ల | ళ | వ | స |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| అ | ✓ | ✓ | ✓ | ✓ | ✓ | ✓ | ✓ | ✓ | ✓ | ✓ | ✓ | — | ✓ | ✓ | ✓ | ✓ | ✓ | — | ✓ | — |
| ఆ | ✓ | — | — | — | ✓ | ✓ | — | ✓ | ✓ | ✓ | — | — | — | ✓ | ✓ | ✓ | ✓ | ✓ | ✓ | ✓ |
| ఇ | ✓ | — | ✓ | — | ✓ | ✓ | — | ✓ | ✓ | ✓ | ✓ | — | ✓ | ✓ | ✓ | ✓ | ✓ | — | ✓ | ✓ |
| ఈ | ✓ | ✓ | — | — | — | ✓ | — | ✓ | — | ✓ | — | — | — | ✓ | — | — | ✓ | — | ✓ | ✓ |
| ఉ | ✓ | ✓ | — | ✓ | ✓ | ✓ | — | ✓ | — | ✓ | ✓ | ✓ | ✓ | ✓ | ✓ | ✓ | ✓ | ✓ | ✓ | — |
| ఊ | — | — | — | — | ✓ | ✓ | — | — | — | ✓ | — | ✓ | — | — | ✓ | ✓ | — | — | — | ✓ |
| ఎ | ✓ | ✓ | ✓ | — | ✓ | ✓ | — | ✓ | ✓ | ✓ | ✓ | ✓ | ✓ | — | ✓ | ✓ | ✓ | ✓ | ✓ | ✓ |
| ఏ | ✓ | — | ✓ | — | ✓ | ✓ | — | ✓ | ✓ | ✓ | ✓ | ✓ | ✓ | ✓ | ✓ | ✓ | ✓ | — | ✓ | ✓ |
| ఒ | ✓ | ✓ | — | ✓ | ✓ | ✓ | — | ✓ | ✓ | ✓ | ✓ | ✓ | — | ✓ | ✓ | ✓ | ✓ | ✓ | — | ✓ |
| ఓ | — | — | — | — | ✓ | ✓ | — | — | — | — | ✓ | ✓ | — | — | ✓ | — | ✓ | — | — | — |

నిర్వచనోత్తర రామాయణపు భాషలో ఈ క్రింది హల్వర్ణాలతో రేఫ పదాదిలో సంయుక్తతను పొందుతుంది.

1. స్పర్శం + తాడితం.

/క్ర్/ : క్రిందు - 8:55

క్రాలన్ - 5:59

/గ్ర్/ : గ్రక్కున - 4:44

గ్రద్దలు - 6:116

/త్ర్/ : త్రెళ్ళు - 5:120

త్రిమ్మరన్ - 4:42

/ద్ర్/ : పదాదిలో దకార లకారాలు సంయుక్తతను పొందిన వర్ణాలు నిర్వచనోత్తర రామాయణంలో లేవు. భారతంలో కొన్ని ప్రయోగాలున్నాయి.

ద్రిండు - శ. 2:106.

/ప్ర్/ : ప్రాంత - 1:6

ప్రువ్వదే - 8:117

ప్రొద్ద - 10:83

/బ్ర్/ : బ్రదుకుట - 5:66.

2. అనునాసికం + తాడితం:

/మ్ర్/ : మ్రింగుచున్ - 10:71

మ్రగ్గ - 5:29

మ్రోసె - 3:56

3. అంతస్థం + తాడితం.

/వ్ర్/ : వ్రచ్చి - 5:25

వ్రేయు - 10:29

4. ఊష్మం + తాడితం.

/స్ర్-/ : స్రుక్రె - 7:84

అపదాదిలో వచ్చే సంయుక్తాక్షరాలను రెండు రకాలుగా విభజించవచ్చు.

1. అనునాసికం + హల్లు (Nasal + Consonant)
2. నిరనునాసికం + హల్లు (Non-nasal + Consonant)

<u>అనునాసికం + హల్లు:</u>

/-ంక్-/ : కొంకు - 8:101
/-ంగ్-/ : కొంగు - 5:118
/-ంచ్-/ : అంచు - 3:50
/-ంజ్-/ : లంజియన్ - 6:72
/-ంట్-/ : అంటన్ - 7:107
/-ండ్-/ : కండలు - 5:106
/-ంత్-/ : అంత - 4:30
/-ంద్-/ : అందంబు - 6:37
/-ంప్-/ : గంపలు - 4:76
/-ంబ్-/ : చందంబు - 5:100
/-న్ర్-/ : విన్రిన్ - 2:66
/-న్గ్-/ : కన్గొను - 2:22
/-న్చ్-/ : జెంన్చి - 8:124
మాన్చి - 9:97
/-న్ప్-/ : పాన్పు - 4:61
/-న్మ్-/ : తున్మడ - 4:88
: పెన్మటలకు - 9:90
/-న్వ్-/ : పెన్వడద - 5:119

మూండు హల్లులతో కూండి కూడ సంయుక్తాక్షరాలు ఏర్పడుతున్నాయి

1-ంత్ర్-1 : జంత్రము - 9:17

1-ండ్ల్-1 : పెండ్లము - 6:64

పాళిండ్లు - 1:59

1-ండ్ర్-1 : వెండ్రుకలు - 5:18

నిరనునాసికం+ హల్లు:

1-గ్న్-1 : ఉగ్నలి - 8:75

1-ట్ర్-1 : చట్రాలపై - 3:63

1-ట్ల్-1 : చూట్లు - 5:96

1-డ్య్-1 : వేడ్యస్ - 2:21

1-డ్డ్-1 : మొగిడ్డి - 10:48

: ఊడ్డి - 8:46

: ఏడ్డి - 10:53

1-డ్త్-1 : పొగడ్త - 6:121

ఏడ్తెల - 8:73

1-డ్ప్-1 : కిడ్పలచి - 9:74

: చేడ్పడి - 5:9

గాడ్పు - 3:56.

1-డ్మ్-1 : పొడ్మునుంజెమట - 7:36

1-ర్ద్య్-1 : బూర్ద్యంబు - 9:77

1-ఫ్డ్-1 : అఫ్డు - 4:65

1-య్డ్-1 : చెయ్డన్ - 5:103

1-య్వ్-1 : చెయ్వుల - 1:55

1-ర్క్-1 : కొర్కి - 5:13

మార్కొనతేక - 7:52

1-ర్గ-1 : అయ్యార్గురున్ - 9:64
1-ర్చ-1 : ఎలర్చెన్ - 5:2
ఏర్చి - 4:43
కల్గనేర్చునే - 5:92
1-ర్త-1 : కూర్తు - 3:36
1-ర్ప-1 : ఊర్పుగాడ్పులు - 5:112
కూర్పుఁడు - 5:26
1-ర్మ-1 : కూర్మి - 2:28
పేర్మి - 10:26
ఉర్మిలి - 5:105
1-ర్య-1 : వేర్యలు - 4:24
ఓర్యన్ - 7:106
1-ల్ర-1 : చెల్రబోద - 5:105
చుల్రన్ - 5:81
1-ల్గ-1 : ప్రల్గడిగిన - 8:60
నల్గడన్ - 7:49
1-ల్చ-1 : పెల్చ - 4:86
కూల్చనన్ - 5:75
దుల్చి - 8:62
1-ల్త-1 : క్రొల్తలు - 3:14
మెల్తుఁక - 10:131
1-ల్ప-1 : గెల్పు - 4:77
తెల్పి - 6:21

1-త్ల-1 : చెత్లికిన్ - 7:92
బత్లితకముల్ - 6:62
ప్రేత్లి డి - 5:78

1-ల్య-1 : కొల్యంగ - 2:37
బల్యడి - 3:21
చెల్యంద - 6:128
గెల్యన్ - 10:12
పల్యరు - 3:78.

అర్మిలి మొదలైన కొన్ని పదాలు తప్పితే మిగిలిన సంయుక్తాక్షరాలన్నీ పదమధ్య స్వరలోపం వల్ల ఏర్పడినవేనని చెప్పవచ్చు.

ఇంతవరకు పేర్కొన్న సంయుక్తాక్షరాలను ప్రక్క పేజీలో పట్టిక రూపంలో చూపడం జరిగింది.

| | | | | | | | | | | | | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| [illegible] | | | | | | | | | | | | | | | | | | | | | | |
| [illegible] | | | | ✓ | | | | | | | | | | | | ✓ | ✓ | | ✓ | | | |
| [illegible] | | | | | | | | | | | | | | | | | | | | | | |
| [illegible] | | | | | | | | | | ✓ | | | | | | | | | | | | |
| [illegible] | | | | | | | | | | | | | | | | | | | | | | |
| [illegible] | | | | | ✓ | ✓ | ✓ | | | ✓ | | ✓ | ✓ | ✓ | ✓ | | | | | | ✓ | ✓ |
| [illegible] | | | | | | | | | | | | | ✓ | | | | | | | | | |
| [illegible] | | | | | ✓ | | | | | | | | | | | | | | | | | |
| [illegible] | | | | ✓ | ✓ | | | | | | ✓ | | | | | | ✓ | | ✓ | | | |
| [illegible] | | | | ✓ | | | | | | | | | | | | ✓ | | | | | | |
| [illegible] | | | | ✓ | | | | | | | ✓ | | | | | | ✓ | | | | | |
| [illegible] | | | ✓ | | | | | | | | | | | ✓ | | | | | | | | |
| [illegible] | | | ✓ | | | | | | | | | | | | | | | | | | | |
| [illegible] | | ✓ | | | | | | | | | | | | | | | | | | | | |
| [illegible] | | ✓ | | ✓ | | | | | | | ✓ | | | | | | ✓ | | ✓ | | | |
| [illegible] | ✓ | | | ✓ | | | | | | | | | | | | | ✓ | | ✓ | | | |
| [illegible] | ✓ | | | ✓ | | | | | | | ✓ | | | | | | ✓ | | ✓ | | | |
| [illegible] | | | | ✓ | | | ✓ | | | | ✓ | | | | | | ✓ | | ✓ | | | |
| [illegible] | | | | | | | | | | | | | | | | | | | | | | |
| [illegible] | | | | | | | | | | | | | | | | | | | | | | |
| [illegible] | | | | | | | | | | | | | | | | | | | | | | |
| C2 [illegible] | | | | | | | | | | | | | | | | | | | | | | |
| C1 | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] |

## వర్ణ వినిమయం (Phonemic Variation)

భాషా స్వభావాన్ని బట్టి కొన్ని పదాల్లో ఒక వర్ణానికి బదులుగా మరో వర్ణం అర్థభేదం లేకుండానే రావడం కనిపిస్తుంది. ఛందోబద్ధమైన సాహిత్యంలో ఇట్టి రూపభేదాలు మరీ ఎక్కువగా ఉంటాయి. దీన్నే వర్ణవినిమయం అంటారు. ఈ మార్పులు అచ్చుల్లోని హ్రస్వదీర్ఘ భేదాల వల్లగాని, హల్లుల ద్విరుక్తి - అద్విరుక్తి భేదాలవల్లగాని, కొన్ని వర్ణాలు అదనంగా వచ్చి చేరడం వల్లగాని, లోపించడంవల్లగాని జరుగుతాయి. నిర్వచనోత్తర రామాయణపు భాషలోని వర్ణవినిమయం ఈ క్రింది విధంగా ఉంటుంది.

### అచ్చుల దీర్ఘతలోని రూపాంతరత (Variation of vowel Length):

అ/ఆ:

| | |
|---|---|
| అరయు - 3:38 | ఆరయు - 5:62 |
| అతఁడు - 7:49 | ఆ తడు - 3:111 |
| పలుమఱు - 2:19 | పలుమాఱు - 9:33 |

ఇ/ఈ:

| | |
|---|---|
| కలుగుంజుఁడీ - 2:19 - | నాయూనసుఁడీ - 8:122 |
| ఇతఁడు - 3:78 | ఈతండు - 10:33 |

ఎ/ఏ:

| | |
|---|---|
| కాదె - 4:28 | కాదే - 7:135 |
| చాలదె - 7:94 | చాలదే - 4:27 |
| చాలఁడె - 10:55 | చాలఁడే - 7:17 |
| చూచితె - 8:116 | చూచితే - 8:135 |
| తీరునె - 7:76 | తీరునే - 7:132 |
| చెయి - ఉ. 3:19 - | చేయి - 5:93. |

ఒప్పునె - వి. 4:55 ఒప్పునే - 6:60

కర్జమె - వి. 2:260. కర్జమే - 4:36

ఒ/ఓ

ఏమొ - ఉ. 4:201 ఏమో - 10:126

కన్గెనొ - శ. 2:357 కన్గెనో - 9:11

పుట్టునొ - వి. 5:64 పుట్టునో - 6:36.

అచ్చుల గుణాన్ని అనుసరించి రూపాంతరత (Variation of vowel Quality):

అ/ఇ

కోరక - 5:7 కోరకి - స్త్రీ. 1:117

నడచెన్ - 4:53 నడిచెన్ - 2:97

అ/ఉ నడచుట - 2:100. నడుచుట - ఉ. 2:38

అ/ఎ/ఇ/

లేఁగ - వి. 4:243 లేఁగె - 8:34

ఒక్కత - స్త్రీ - 2:133 ఒక్కతె - 8:39

ఒక్కతి - సౌం 1:193

ఆ/ఎ. ఉయ్యాలలు - 6:11 ఉయ్యెలలు - 8:30

ఉ/ఇ[14] పట్టుకొని - 7:56 పట్టికొని - 6:45

కూడుకొని - 4:52 కూడికొని - 3:88

పెట్టుకొని - 3:107 పెట్టికొని - 10:57

హల్లుల్ని రూపాంతరత (Variation of consonants):

గ/వ.

అగు - 3:52 అవు - 4:66

లేఁగ - 8:34 లేవ - 8:72

తగిలి - 3:63 తవిలి - 8:53

తగిచి - 7:83 తవిచి - 6:46

తొడిగి - 4:70 తొడివి - 8:35

పగలు - 7:137 పవలు - ఉ. 4:338

మడుఁగు - సౌ 1:197 మడువు - 7:47

గ/య.

మొగిలు - వి. 4:27 మొయిల్ - వి. 1:294

డ/ణ.

పడుఁతి - 7:34 పణఁతి - ఉ. 3:175

డ/ద

డాపలన్ - 5:97 దాపలన్ - 6:132

డిగు - 3:26 దిగుచు - 6:29

డిగ్గఁ ద్రావి - 4:53 దిగంద్రావి - 9:78

డాఁగెన్ - 7:30. దాఁగినను - 7:74

డ/ళ.

దడములవారు - 1:44 దళములన్ - ఉ. 1:220

ద/త.

బ్రదుకు - 10:82 బ్రతుకు - ద్రో. 1:49

ల/ర

లాలితకరణిన్ - 6:134 రాయు - 8:95

లేకులు - 8:52 రేకులు - ఉ. 2:110

ఒకమలి - 6:148 ఒకమరి - 2:19

ళ/ల. తళతళ - ఉ. 2:114. తలతల - ద్రో. 3:17

తలతలము - 8:68

ద్విరుక్తం/ అద్విరుక్తం (Geminate / Non-Geminate)

క్క/క

| | |
|---|---|
| అక్కటు - 3:41 | అకటు - 3:52 |
| ఒక్క - 10:56 | ఒక - 4:13 |
| ఒక్కటి - 6:88 | ఒకటి - 6:44 |

గ్గ/గ.

| | |
|---|---|
| డిగ్గ - 9:69 | డిగ - 7:78 |
| డిగ్గ(ద్రా)వి - 4:53 | డిగం(ద్రా)వి - 9:78 |

చ్చ/చ.

| | |
|---|---|
| అచ్చటు - 9:83 | అచటు - 5:34 |
| ఇచ్చటు - 7:30 | ఇచటు - 9:35 |
| ఎచ్చటు - 6:130 | ఎచటు - 7:17 |

ప్ప/ప

| | |
|---|---|
| అప్పుడు - 6:81 | అపుడు - 8:3 |
| ఇప్పుడు - 6:62 | ఇపుడు - 5:21 |
| ఎప్పుడు - 7:104 | ఎపుడు - 3:106 |

న్న/న.

| | |
|---|---|
| కన్నుగవ - వి. 2:45 | కనుగవ - 8:86 |
| నిన్ను - 5:19 | నిను - 3:37 |
| నన్ను - 5:26 | నను - 3:80 |

మ్మ/మ

| | |
|---|---|
| చుమ్మీ - 7:150 | చుమీ - 5:66 |
| మమ్ము - 5:100 | మము - 10:100 |
| మిమ్ము - 10:113 | మిము - 10:49 |

ళ్ల/ల

| | |
|---|---|
| పాటిళ్లెన్ - 5:5 | పాటిలెనె - 5:103 |
| విల్లు - 6:128 | విలు - వి. 5:74 |
| తల్లి - 5:7 | తలిదండ్రులవాఁడు - ఉ. 4:268 |
| ఇల్లు - 9:35 | ఇలు - 6:16 |

ట్టు/టు

| | |
|---|---|
| ఎట్టులు - 5:124 | ఎటులు - వి. 1:272 |
| ఇట్టులు - 1:74 | ఇటులు - 2:24 |
| అట్టులు - 5:97 | అటులు - 7:65 |

వ్వ/వ.

| | |
|---|---|
| ఎవ్వఁడు - 4:85 | ఎవనితోన్ - ఆం. 2:12 |

స్స/స.

| | |
|---|---|
| ఇస్సి - వి. 2:336. | ఇసి - 7:75 |

దీర్ఘాచ్చు + అద్విరుక్తం / హ్రస్వాచ్చు + ద్విరుక్తం (Long Vowel + Non Geminate / Short Vowel + Geminate):

| | |
|---|---|
| ఏడి - 5:61 | ఎడ్డి - 9:53 |
| ఈయు - ఆం. 2:236 | ఇయ్యి - 8:89 |
| ఏవి - ఉ. 2:227 | ఎవ్వి - 3:75 |
| నోవు - భీ. 2:199 | నొవ్వు - 9:85 |
| పూవుల - 6:58 | పువ్వుల - 8:21 |
| పూఁబోఁడి - 6:64 | పువ్వుఁబోఁడుల - 8:37 |

ఐ: ఏ ల రూపాలు:

| | |
|---|---|
| మై - 2:9 | మెయి - 9:8 |

ఐ: అయిల రూపాలు:

మై - 1:71 మయి - 5:71

ఓ: అవుల రూపాలు:

కౌఁగలించు - 8:80 కవుంగిలించె - 10:47

ఇయ: ఎ ల రూపాలు:

కన్నియ - 2:64. కన్నె - 4:3

పల్లియ - ~~300~~. 3:284. పల్లె - 9:107

పూర్ణార్ధబిందువులు:

| | |
|---|---|
| అడంగి - 6:75 | అడఁగి - 6:110 |
| అడంచె - 1:79 | అడఁచె - 5:81 |
| అతండు - 6:77 | అతఁడు - 6:15 |
| అరయంగన్ - 2:13 | అరయఁగన్ - 5:92 |
| అలంతులన్ - 6:83 | అలఁతులన్ - 7:19 |
| ఇంకన్ - 5:39 | ఇఁకన్ - 7:95 |
| ఇతండు - 4:8 | ఇతఁడు - 3:78 |
| ఒడంబొక - 5:84 | ఒడఁబొక - 6:96 |
| ఎక్కంగ - 4:96 | ఎక్కఁగ - 8:133 |
| ఎన్నండు - వి. 2:43 | ఎన్నఁడు - 5:26 |
| ఎఱింగి - 7:40 | ఎఱిఁగి - 2:27 |
| ఎలుంగు - భీ. 3:65 | ఎలుఁగు - 8:104 |
| ఎవ్వండు - 7:104 | ఎవ్వఁడు - 5:10 |
| ఎసఁగంగన్ - 10:36 | ఎసఁగఁగన్ - 10:32 |
| ఏనుంగు - వి. 5:191 | ఏనుఁగు - 7:47 |
| కాటంత - ఉత్త. 1:170 | కాటఁత - 5:126 |

| | |
|---|---|
| ఒకండు - 5:72 | ఒకఁడు - 4:61 |
| కదుంగాని - 5:70 | కదుఁగాని - 8:36 |
| కనుంగవ - ద్రో. 1:310 | కనుఁగవ - 8:86 |
| కొలంది - వి. 1:22 | కొలఁది - 7:75 |
| చెలంగి - 6:93 | చెలఁగి - 6:48 |
| తలంచిన - 8:124 | తలఁచిన - 1:7 |
| తెఱంగున - 3:21 | తెఱఁగున - 5:121 |
| పసిండి - 6:128 | పసిఁడి - 10:105 |
| పిఱిందిదెసన్ - 6:147. | పిఱిఁదికి - 8:55 |
| మునుముందు - 7:68 | మునుముఁదు - 5:15 |
| మఱందికిన్ - 6:25 | మఱఁదిన్ - 5:123 |
| మునింగి - 6:107 | మునిఁగి - 7:86 |

<u>సానునాసిక</u> <u>నిరనునాసికాలు</u>:-

| | |
|---|---|
| గుఱించి - 2:66. | గుఱిచి - 5:135 |

<u>లోపదీర్ఘత (Compensatory Lengthening)</u>: కొన్ని పదాల్లో ఊనిక తక్కువ అవడంవల్ల కొన్ని అక్షరాలు లోపిస్తాయి. అలా జరిగిన వర్ణలోపం వల్ల ఉచ్చారణ కాలంలో ఏర్పడ్డ నష్టాన్ని భర్తీ చేయడానికి తత్పూర్వ స్వరం దీర్ఘమవుతుంది. దీన్నే లోపదీర్ఘత (Compensatory Lengthening) అంటారు.

| | |
|---|---|
| ఒకర్తు - 6:58 | ఓర్తు - 8:38 |
| మొగము - 5:119 | మోము - 8:16 |
| మొగిడ్చి - 10:48 | మోడ్చి - ఉ. 2:2 |
| ఎవ్వరికైనన్ - 10:88 | ఏరికైన - 1:48. |

పదాది వర్ణలోపము (Loss of the word initial Consonant):

| | |
|---|---|
| చందము 6:77 | అందము - 6:128 |
| చిగురొత్తన్ - 7:154 | ఇగురొత్త - క.2:198 |
| నెగయుంగాన్ - 4:96 | ఎగయున్ - 5:114 |
| నేను - 5:126 | ఏన్ - 3:91 |
| పొందు - 3:90 | ఒందు - 6:42 |
| పంప - 10:48 | అంపి - 9:95 |
| మేము - 10:124 | ఏము - 10:82 |

పదమధ్యాక్షరచ్యుతి (Loss of Medial Syllable):

| | |
|---|---|
| ఎడఁదన్ - 10:40 | ఎద - 5:54 |
| పోవనీక - వి.3:89 | పోనీక - 8:94 |
| పోవనిమ్ము - 6:139 | పోనిమ్ము - 5:139 |
| కావున - 2:94 | కాన - 2:44 |
| నిక్కువము - 6:69 | నిక్కము - 3:38 |
| మాసములు - ఉ.3:87 | మాసలు - 4:39 |
| విడుపుము - వి.4:113 | విడుము - 7:59. |

ద్వితీయవర్ణమైన (ర) లోపం (Loss of Second phoneme alveolar flap (r)):

| | |
|---|---|
| వ్రాలు - 9:69 | వాలుట - ద్రో.3:169 |
| వ్రేచ్చి - శాం.1:181 | వేచ్చియున్ - 3:66 |

స్వరభక్తి / స్వరవిశ్లేషము (Anaptyxis): పదాల్లోని సంయుక్తాక్షరాలను ఉచ్చరించడం కష్టం. కాబట్టి ఉచ్చారణ సౌకర్యం కోసం సంయుక్తాక్షరాలను విడగొట్టటానికి వాని నడుమ ఒకస్వరం

క్రమంగా వచ్చి చేరుతుంది. దీన్ని స్వరభక్తి (Anaptyxis) అంటారు.

చంద్రుఁడు - 6:43    చందురుండు - 5:117
నిద్ర - 6:43    నిదుర - క. 3:390.

అగ్రాగమము (Prothesis): ఉచ్చరించడానికి కష్టమైన సంయుక్త వర్ణాలుగాని, ర్ణలుగాని ఉన్నప్పుడు వాని ముందు ఒక అచ్చు వచ్చి చేరడాన్ని అగ్రాగమం అంటారు.

రథము -    అరదంబు - 8:130

వర్ణవ్యత్యయం (Metathesis): ఒకపదంలోని వర్ణాలు ఉచ్చారణలోని త్వరతవల్ల ముందు వెనుకలుగా తారుమారవుతాయి. దీన్నే వర్ణవ్యత్యయం అంటారు.

అనన్ - 2:83 - నాన్ - 6:36
అనవుడు - 3:53    నావుడు - 3:87
ఎఱకలు - 6:48    ఱెక్కలు - ఖి. 1:128
ఎలగొమ్ము - 8:36    లేఁగొమ్ము - 6:51
ఎడఁదన్ - 10:40    డెందము - 5:119
అడఁగు - 6:110    డాఁగు - 7:30

పదమధ్యాచ్లోపం (Syncope): కొన్ని పదాల్లో మధ్యలో ఉన్న 'డ, న, ప, య, ర, ల' అనే వర్ణాల మీద ఉన్న స్వరాలు ఉచ్చారణవేగం వల్లగాని లేక వాటిపై ఊనిక తక్కువ ఉండటం వల్లగాని లోపిస్తాయి. ఇలా పదమధ్యంలోని అచ్చు లోపించడాన్ని పదమధ్యాచ్లోపం (Syncope) అంటారు.

అ-లోపం: పాలఁతుక - 6:61 - పాల్తుక - 2:28
మెలఁతుక - క్రను-5:233. మెల్తుక - 10:131

ఇ-లోపం: పెండిలి - ఉ. 1:3 - పెండ్లి - 8:35

| | |
|---|---|
| ఉనికి - 3:69 | ఉన్కి - 2:94 |
| చెయుదిన్ - స్త్రీ - 2:53 | చెయ్దిన్ - 5:103 |
| కోరిక - 5:7 | కోర్కి - 6:72 |
| కూరిమి - 2:55 | కూర్మి - 2:28 |
| కలిమి - 8:86 | కల్మి - వి. 2:40 |
| కొలిచి - 4:79 | కొల్చి - 1:2 |
| చెలిమి - 8:38 | చెల్మి - 7:92 |
| నిలిపి - 6:115 | నిల్పి - 6:51 |
| బలిమి - 6:12 | బల్మి - 9:27 |
| సలిపి - 8:40 | సల్పి - 8:129 |
| కలిగి - 1:40 | కల్గి - 1:55 |

<u>ఉ లోపం</u>:

| | |
|---|---|
| వీడు కొలిపి - 7:156 | వీడ్కొలిపి - 7:144 |
| వేడుక - 5:141 | వేడ్క - 6:28 |
| వీడుకొని - 10:2 | వీడ్కొని - 2:48 |
| కనుఁగొని - 3:32 | కన్గొని - 7:118 |
| మునుకలు - 6:55 | మున్కలు - శ.2:408 |
| అప్పుడు - 4:35 | అప్డు - 4:65 |
| చెయుపులు - 8:76 | చెయ్వులు - 8:80 |
| కలుగు - 1:9 | కల్గు - 8:61 |
| చిలుకబోదలు - 8:35 | చిల్కబోద - 5:105 |
| చులుకఁదనము - 6:61 | చుల్కన్ - 5:81 |
| పొలుచు - 1:65 | పొల్చు - 6:90 |
| బలువిడి - 9:76 | బల్విడిన్ - 4:41 |

అలుక - 2:10 అల్గ - 8:75

అలుగుచున్ - 4:68 అల్గము - 3:97

తొలుత - 1:97 తొల్త - 7:139

విలుతు - వి. 2:53 విల్తు - 6:42

ఈ క్రింది ఉదాహరణలలో 'ఉ' లోని స్వరం లోపించగా మూర్ధన్య కంపితవర్ణమైన 'ఱ' దంతమూలీయ తాడిత వర్ణమైన 'ర' గా మారింది.

వేఱువేఱు - వేర్వేఱు - 10:108

పై ఉదాహరణలన్నింటినీ పరిశీలిస్తే స్వరలోపం ఎక్కువగా 'ఉ'కి తరువాత 'ఇ'కి ఆ తరువాత 'అ'కి జరిగినట్లు తెలుస్తుంది.

<u>హల్లోపము (Haplology)</u>: రెండు పదాలుగాని, ఒక పదం, ఒక ప్రత్యయం కాని కలిసి ఒక సమాసంగాగాని పదంగాగాని ఏర్పడ్డప్పుడు మొదటి పదంలోని చివరి అక్షరం రెండో పదంలోని మొదటి అక్షరం సజాతీయంగా ఉంటే వాటిలోని ఒక హల్లు లోపిస్తుంది. దీన్నే హల్లోపము (Haplology) అంటారు.

కన్నునీరు - 2:24 కన్నీరు - 5:112

మున్ను+నీరు = మున్నీరు - 7:67

అయితే వీటిని 'కన్+నీరు, మున్+నీరు' అనే విధంగా విడదీస్తే హల్లోపం చెప్పవలసిన అవసరం ఉండదు. చారిత్రకంగా ఇదే సత్యం.

<u>ప్రత్యయరూపప్రాప్తి</u>:

1. మంచుక - 3:26 - మంచు - 3:63.

<u>వర్ణసమీకరణం (Assimilation)</u>: విభిన్నమైన హల్లులుగాని అచ్చులు గాని ప్రక్కప్రక్కనే వచ్చినప్పుడు వాటిలోని ఒక హల్లు లేదా ఒక అచ్చు పాక్షికంగాగాని సంపూర్ణంగాగాని దానిప్రక్కనే ఉన్న

ఇంకో హల్లుతోగాని అచ్చుతోగాని సన్నిహితంగా మారడాన్నే వర్ణ సమీకరణం (Assimilation) అంటారు. ఈ మార్పు హల్లులకు జరిగితే హల్సమీకరణ అని, అచ్చులకు జరిగితే స్వరాకర్షణ (Vowel Harmony or Vowel Atraction) అని అంటారు. ఈ మార్పు పూర్వమందున్న అచ్చు లేదా హల్లును అనుసరించి జరిగితే దాన్ని పూర్వముఖ సమీకరణం (Progressive Assimilation) అని, పరమందున్న అచ్చు లేదా హల్లును అనుసరించి జరిగితే దాన్ని పరముఖ సమీకరణం (Regressive assimilation) అని అంటారు.

హల్సమీకరణ:

పూర్వముఖ సమీకరణం

అలవడిన > అలవడ్న > అలవడ్డ - 10:14

లేడి + లు > లేడ్లు > లేళ్ళు - 5:100

వేరు + లు > వేర్లు > వేళ్ళు - 10:122

పుప్పొడి + లు > పుప్పొడ్లు > పుప్పొళ్ళు - 8:35

పరముఖ సమీకరణం.

నెల + మది > నెమ్మది - 2:22

స్వరాకర్షణ (Vowel Harmony):

పూర్వముఖ స్వరాకర్షణ (Progressive Vowel Harmony):

అతని + కు = అతనికి - 3:117

ఉనికి + కు = ఉనికికి - 7:125

ఇంటికి + ను = ఇంటికిని - 7:63

వాని + కు = వానికి - 3:36

పరముఖ స్వరసమీకరణం (Regressive vowel attraction):

పని + లు = పనులు - 7:65

ఇంటి + లు = ఇంటులు - 8:66

అడుగు + ఇ = అడిగి - 5:7

అరుగు + ఇ = అరిగి - 6:28

ఉలుకు + ఇ = ఉలికి - 4:91

కలుగు + ఇ = కలిగి - 3:109.

గంటు వెట్టుకొను + ఇ = గంటు వెట్టికొని - 3:107.

# వర్ణ విజ్ఞానం


1. K.K. Ranganadhacharyulu. 'A Historical Grammar of inscriptional Telugu (1401 to 1900 A.D) page-45.
2. K. Nagabhushana Rao. 'A Descriptive Analysis of Nannaya's Usage. page. 3.
3. L.B. Sankara Rao. A Study of the Language of Nannechoda-deva's Kumara Sambhavamu. page. 4.
4. P.L. Sreenivasa Reddy. A Descriptive Analysis of SRinatha's Usage. page. 6.
5. K. Nagabhushana Rao. A Descriptive Analysis of Nannaya's Usage. page. 3
6. L.B. Sankara Rao. A Study of the Language of Nannechoda-deva's Kumara Sambhavamu. page. 4
7. పి. శశికళ. నాచన సోముని ఉత్తరహరివంశము - భాషానుశీలనము. పుట. 8.
8. 'రురు వర్ణ దేహంబు బుద్బుదమునకు' పాల్కురికి సోమన. పండితారాధ్యచరిత్ర. పుట. 523.
9. N. Sita. A Descriptive Analysis of the Language of Tikkana - Noun Morphology. Page. 4.
10. బాలవ్యాకరణం. సంధి. సూత్రం. 16
11. బాలవ్యాకరణం. సంజ్ఞాపరిచ్ఛేదం. సూత్రం. 12
12. K. Nagabhushana Rao. A Descriptive Analysis of Nannaya's Usage. page. 6.

13. L. B. Sankara Rao. A Study of the Language of Nannechoda deva's Kumara Sambharamu - page. 8.

14. బాలవ్యాకరణం. క్రియా పరిచ్ఛేదం - సూత్రం. 53.

# సంధి విజ్ఞానం

# సంధి విజ్ఞానము (MORPHOPHONEMICS)

సమ్ పూర్వక 'ధా' ధాతువుకి కూడు లేక చేరు అని అర్థం. సమ్ పూర్వక 'ధా' ధాతువునుండే సంధి అనే పదం ఏర్పడింది. సంధి అనే పదానికి కూడిక లేక చేరిక అని అర్థం. ఇలాంటి సంధి సంహిత కలిగినప్పుడే ఏర్పడుతుంది. ఈ సంహితా పదాన్ని పాణిని 'పరస్సన్నికర్ష సంహితా' అని నిర్వచించారు. రెండు వర్ణాల అర్ధమాత్రాకాలం కంటే ఎక్కువ వ్యవధానం లేకుండా ఉచ్చరించబడటమే సంహిత. ఈ సంహిత అనేది పదంలోను, ధాతూపసర్గలకలయికలోను, సమాసంలోను నిత్యంగా ఉంటుంది. వాక్యంలో మాత్రం వివక్షననుసరించి ఉంటుంది[3] అని శబ్ద కౌస్తుభంలో చెప్పబడింది. ఇలాంటి సంహిత కలిగినప్పుడు సంస్కృతంలో అచ్చులకి హల్లులకి లోపాగమాదేశ ప్రకృతిభావాల్లో ఏదైనా కలగవచ్చునని సంస్కృత వైయాకరుణులంతా అంగీకరించారు. ఈ రకమైన విభజన ఏభాషా సంధులకైనా వర్తిస్తుందని చెప్పవచ్చు.

'సంధి' గురించి తెలుగు వ్యాకర్తలు చెప్పిన లక్షణాలను పరిశీలిద్దాం.

" మొదలి పదము తుదివర్ణము
వదలక పై పదము మొదలివర్ణముతోడన్
గదియుగ సంధులు నాఁ దగు[4]. ... కేతన.

" ఆది శబ్దాంత వర్ణంబు నంత్య శబ్ద
పూర్వ వర్ణంబుతోఁ గూడఁ బొత్తు చేత సంధి యగు"[5] - పెద్దన.

పైనపేర్కొన్న కేతన, పెద్దనల యొక్క సంధి లక్షణాలను బట్టి వారు పదాంత సంధినే సంధిగా గుర్తించినట్లు తెలుస్తుంది. అర్వాచీనుడైన బాలవ్యాకర్త "పూర్వ పరస్వరంబులకుఁ బరస్వరం బేకాదేశంబగుట సంధి యనంబడు" అని స్వరసంధిని అందునా పరస్వరైకాదేశ

సంధినే సంధిగా పేర్కొన్నాడు. ఆదిశబ్దాంత్య వర్ణంతో అనంతర శబ్దాద్య వర్ణం ఇతరావ్యవహితమై చేరడమే కేతనాదుల సంధి లక్షణం. కాబట్టి కేతనాదుల సంధి లక్షణం బాలవ్యాకరణకారుని సంధి లక్షణం కంటె అధిక వ్యాప్తిని కలిగి ఉంటుందని చెప్పవచ్చు.

భాషాశాస్త్ర రీత్యా కొన్ని అర్థకాలు (Morphemes) కలిసి పదంగా ఏర్పడేటప్పుడు, కొన్ని పదాలు కలిసి వాక్యంగా ఏర్పడేటప్పుడు వాటిలో ధ్వనులు పరస్పర ప్రభావం వల్లనో లేక చారిత్రక కారణాల వల్లనో మార్పు చెందుతూ ఉంటాయి. ఇటువంటి ధ్వనుల యొక్క మార్పునే సంధి అంటారు. రెండు అర్థకాలు కలిసి పదంగా ఏర్పడేటప్పుడు జరిగే సంధిని పదమధ్య సంధి (Internal Sandhi) అంటారు. రెండు పదాలు కలిసి పదంగా ఏర్పడేటప్పుడు జరిగే సంధిని పదాంత సంధి (external Sandhi) అంటారు. ఈ పదమధ్య సంధిని గూర్చి నామరూప విజ్ఞానం (Noun Morphology), క్రియారూప విజ్ఞానం (Verb Morphology. అనే అధ్యాయాల్లో ఆయా సందర్భాల్లో ఎక్కువగా వివరించబడుతుంది. ఈ అధ్యాయంలో పదాంత సంధి (external Sandhi) ని గురించి ఎక్కువగా వివరించబడుతుంది. అక్కడక్కడా పదమధ్య సంధి రూపాలు కూడ స్పృశించబడవచ్చు.

సంధిలో వచ్చే మార్పుల్ని సౌలభ్యం కోసం 4 రకాలుగా విభజించవచ్చు.

1. అచ్చు + అచ్చు (Vowel + Vowel)
2. అచ్చు + హల్లు (Vowel + Consonant)
3. హల్లు + అచ్చు (Consonant + Vowel)
4. హల్లు + హల్లు ( Consonant + Consonant)

I అచ్చు + అచ్చు (Vowel + Vowel): ఉదంతాలు:

పదాంతంలో ఉన్న హ్రస్వమైన ఉకారానికి అచ్చు ఆదియందు గల పదం పరంగా ఉన్నప్పుడు పూర్వపదాంత్య ఉకారం లోపిస్తుంది.[8]

- ఉ + అ → అ:

సంభావ్యము + అగుటన్ = సంభావ్యమగుటన్ - 1:9

పాశుపతము + అరాతిసైన్యము = పాశుపతమరాతిసైన్యము - 5:57

- ఉ + ఆ → ఆ:

లోకము + ఆదరించు = లోకమాదరించు - 1:12

అసురులు + ఆర్యన్ = అసురులార్యన్ - 4:56

- ఉ + ఇ → ఇ:

బన్నములు + ఇట్లు = బన్నములిట్లు - 5:19

అనేకులు + ఇద్ధరణిన్ = అనేకులిద్ధరణిన్ - 1:24

- ఉ + ఈ → ఈ:

విజయుఁడు + ఈతఁడు = విజయుఁడీతఁడు - 3:85

రామనృపుఁడు + ఈభూచక్రమున్ = రామనృపుఁడీభూచక్రమున్ - 1:24

- ఉ + ఉ → ఉ:

కరికాలచోళుండు + ఉదయించె = కరికాలచోళుండుదయించె 1:25

ఇట్టు + ఉండుఁడు = ఇట్టుండుఁడు - 7:48

- ఉ + ఊ → ఊ:

నిశాతాస్త్రములు + ఊఁతలు = నిశాతాస్త్రములూఁతలు - 3:10

ఉయ్యాలలు + ఊఁగి = ఉయ్యాలలూఁగి - 6:1

- ఉ + ఎ → ఎ:

నృపులు + ఎవ్వరికి = నృపులెవ్వరికి - 1:32

తెలుఁగు + ఎట్లు = తెలుఁగెట్లు - 5:101

-ఉ + ఏ -> ఏ:

నలంగదు + ఏమియును = నలంగదేమియును - 1:43

బలదర్పములు + ఏర్పడ = బలదర్పములేర్పడ - 5:42

-ఉ + ఐ -> ఐ:

సముత్సుకుఁడను + ఐతి = సముత్సుకుఁడనైతి - 1:4

ధన్యుఁడను + ఐతి = ధన్యుఁడనైతి - 7:69

ఉదయము + ఐరి = ఉదయమైరి - 2:53

అమర్త్యులు + ఐరి = అమర్త్యులైరి - 5:40

-ఉ + ఒ -> ఒ:

కీర్త్యులు + ఒప్పిదము = కీర్త్యులొప్పిదము - 1:15

ఏమనుచుందురు + ఒక్కొ = ఏమనుచుందురొక్కొ - 5:105

-ఉ + ఓ -> ఓ:

మీరు + ఓలిన = మీరోలిన - 5:27

నిష్ఠురము + ఓవో = నిష్ఠురమోవో - 6:4

-ఉ + ఔ -> ఔ:

విశుద్ధ విశ్రుతోదాత్త చరిత్రుఁడు + ఔ = విశుద్ధ విశ్రుతోదాత్త చరిత్రుఁడౌ - 1:66

మహిషముఖ్యులు + ఔ = మహిషముఖ్యులౌ 2:4

అదంతాలు: హ్రస్వమైన అకారమంత మందుగల పదాలకి స్వరాది పదాలు పరంగా ఉన్నప్పుడు పూర్వపదాంత్య అకారం పాక్షికంగా లోపిస్తుంది.

అకారం లోపించిన పదాలు:

-అ + అ -> అ:

అకట + అకట = అకట్టకట - 2:59

ఒక + ఇంచుక = ఒకించుక - 4:27

- అ + ఇ -> ఇ:

ఉంకువ + ఇచ్చి = ఉంకువిచ్చి - 1:69

వడయుంగాక + ఇంకన్ = వడయుంగాకింకన్ - 5:90

- అ + ఎ -> ఎ:

అచట + ఎల్లన్ = అచటెల్లన్ - 5:48

- అ + ఏ -> ఏ:

ఇంత + ఏటికిన్ = ఇంతేటికిన్ - 3:61

ఇంచుక + ఏని = ఇంచుకేని - 8:41

అకారం లోపించని రూపాలు:

- అ + అ -> అయ:

ఇంత + అచ్చువడి = ఇంతయచ్చువడి - 1:40

పెద్ద + అనియు = పెద్దయనియు - 1:46

- అ + ఆ -> ఆయా:

ఒక + ఆవాసము = ఒకయావాసము - 2:75

కందువ + ఆరసి = కందువయారసి - 5:80

- అ + ఇ -> అయి:

తెప్ప + ఇప్పి = తెప్పయిప్పి - 2:62

- అ + ఈ -> అయీ:

తక్కుంగల + ఈసుభటకోటి = తక్కుంగలయీసుభటకోటి 7:151

- అ + ఉ -> అయు:

వెడఁద + ఉరము = వెడఁదయురము - 4:55

విక్రమసంపద + ఉల్లసిల్లఁగాన్ = విక్రమసంపదయుల్లసిల్లఁగాన్ - 6:114

- అ + ఎ -> అయె:

ఎల్ల + ఎడలు = ఎల్లయెడలు -2:47

కోరక + ఎఱుఁగక = కోరక మెఱుఁగక – 5:7

గద + ఎత్తుకొని = గదమెత్తుకొని – 6:99

– అ + ఏ – య అమే:

ఆశ్రితవత్సలవార్త + ఏర్పడన్ = ఆశ్రితవత్సలవార్త యేర్పడన్ – 1:41

– అ + ఒ – య అమొ:

మదనునికేల + ఒండు = మదనునికేల యొండు – 1:63

వేటాక + ఒప్పుగావించు = వేటాక యొప్పుగావించు – 1:64

అక్కొండ + ఒప్పె = అక్కొండ యొప్పె – 6:56.

a) స్త్రీ వాచకాలకు అచ్చుపరంగా ఉండగా పదాంత్య అకారం లోపించదు.

పొలఁతుక + ఇమ్మెయిన్ = పొలఁతుక యిమ్మెయిన్ – 6:61

పొల్తుక + ఒక్కటె = పొల్తుక యొక్కటె – 1:72

పడఁతుక + ఏను = పడఁతుక యేను – 6:62

అంగన + ఒకప్రేల = అంగన యొకప్రేల – 5:17

b) సంబోధనాంత పదాల్లోని అకారం అచ్చుపరంగా ఉండగా లోపించదు.

మామ + అనిమెడు = మామయనిమెడు – 1:3

మునినాథ + ఇత్తరుణి = మునినాథయిత్తరుణి – 2:28

మహాత్మ + ఇట్లు = మహాత్మయిట్లు – 4:4

పృథ్వీనాథ + ఊహింప = పృథ్వీనాథయూహింప – 7:135

అతులితధైర్యసారకరుణాలయమానస + ఏను = అతులితధైర్యసారకరుణాలయమానస యేను – 6:60

ఉర్వీశ + ఒకదివ్యపురుషుఁడు = ఉర్వీశ యొకదివ్యపురుషుఁడు – 10:90.

c) ఏవార్థకాల్లోని అకారం లోపించదు.

నీరూపము + అగుటు = నీరూపమ యగుటు – 8:107

ధర్మంబు + అనుచున్ = ధర్మంబు యనుచున్ - 7:81

వేగము + ఆత్మనివాస భూమికిన్ = వేగము యాత్మ నివాస భూమికిన్ - 2:22

విశ్రవసుండు + ఆతఁడు = విశ్రవసుండు యాతఁడు - 3:46

సేమము + ఇంకిట = సేమము యింకిట - 2:8

ఆశ్రమ విరహితుఁడు + ఇంకన్ = ఆశ్రమ విరహితుఁడు యింకన్ 9:16

చందురుండు + ఉదయింపన్ = చందురుండు యుదయింపన్ 5:117

అట్లు + ఎవ్వరిన్ = అట్లు యెవ్వరిన్ - 8:61

తండ్రియట్లు + ఎన్నఁదగినవాఁడు - తండ్రియట్లు యెన్నఁదగిన వాఁడు - 2:17

వేగంబు + ఏతెంచి = వేగంబు యేతెంచి - 7:64

అభాగ్యంబు + ఒండొక = అభాగ్యంబు యొండొక - 9:22

భావార్థక 'ట' వర్గాంత రూపాల్ని అకారానికి లోపం ప్రాప్తికంగా వస్తుంది.

లోపం వచ్చిన రూపాలు:

తలంచుట + అత్యాదరశీలన్ = తలంచుటత్యాదరశీలన్ - 6:25

చెప్పుట + ఆర్యులు = చెప్పుటార్యులు - 1:15

ఆడుట + ఇది = ఆడుటిది - 6:64

నడచుట + ఎఱిఁగి = నడచుటెఱిఁగి - 2:100

క్రమ్ముట + ఏల = క్రమ్ముటేల - 10:63

కాచుట + ఒప్పదె = కాచుటొప్పదె - 6:19

లోపం రాని రూపాలు:-

చూచుట + ఉడిగి = చూచుట యుడిగి - 7:80

జనియించుటు + ఎఱుఁగనె = జనియించుటు మెఱుఁగనె - 6:65

పాటిబటు + ఏర్పడ = పాటిబటు మేర్పడ - 2:26

షష్ఠీ తత్పురుష సమాసాల్లో సంబంధార్థంలో వచ్చిన అకారానికి అచ్చు పరంగా ఉండగా లోపంరాదు.

మన + అన్వాయంబు = మనయన్వాయంబు - 4:41

అమ్మాఁడుమూర్తుల + అలవులు = అమ్మాఁడుమూర్తుల యలవులు - 1:65

తన + ఆశ్రమస్థలి = తనయాశ్రమస్థలి - 2:18

అప్సరోవనితల + ఆర్తిన్ = అప్సరోవనితలయార్తిన్ - 4:29

మన + ఇంటి = మనయింటి - 9:52

తరుణుల + ఇంద్రియంబులు = తరుణులయింద్రియంబులు - 8:51

సరసీరుహాంబుల + ఉపాంతమునన్ = సరసీరుహాంబుల యుపాంతమునన్ - 2:41

తన + ఎదన్ = తనయెదన్ - 8:101

భూతార్థక ధాతుజవిశేషణాల్లోని అకారం అచ్చు పరంగా ఉన్నప్పుడు సాధారణంగా లోపించదు.

లోపించని రూపాలు:

ఎక్కిన + అనుజున్ = ఎక్కినయనుజున్ - 1:81

కఱగిన + అది = కఱగినయది - 2:48

విషణ్ణుఁడైన + ఆతనికి = విషణ్ణుఁడైనయాతనికి - 6:77

చెప్పిన + ఆదికావ్యము = చెప్పినయాదికావ్యము - 10:43

కన్న + ఇమ్మహాపాతకంబునకున్ = కన్నయిమ్మహాపాతకంబునకున్ - 3:58.

కప్పిన + ఇంతటన్ = కప్పిన యింతటన్ - 6:39

ఎఱింగిన + ఈతనికిన్ = ఎఱింగిన యీతనికిన్ - 2:51

పేర్చిన + ఉభయానురాగమునన్ = పేర్చిన యుభయానురాగమునన్ - 1:69

పాసిన + ఎలగొమ్ము సత్తువవి = పాసిన యెలగొమ్ము సత్తువవి - 8:36.

మొత్తిన + ఒప్పు = మొత్తిన యొప్పు - 1:42

పుట్టిన + ఒడలు = పుట్టిన యొడలు - 9:23

పేర్చిన + ఔద్ధత్యము = పేర్చిన యౌద్ధత్యము - 3:113

అకారం లోపించిన రూపాలు:

ఘ్రానిన + అట్టి = ఘ్రానినట్టి - 1:45

ఎఱిఁగిన + అంత = ఎఱిఁగినంత - 4:30

ఉన్న + ఎడన్ = ఉన్నెడన్ - 7:78

వ్యతిరేకార్థకం లోని అకారానికి లోపం వైకల్పికంగా వస్తుంది.

లోపం వచ్చిన రూపాలు:

లేక + అతులబలుండైన = లేకతులబలుండైన - 6:122

కొఱంత లేక + ఆనందము = కొఱంత లేకానందము - 1:38

వెఱవక + ఇచటన్ = వెఱవకిచటన్ - 7:48

కాదనక + ఈభూషణంబులు = కాదనకీభూషణంబులు - 10:91

లేక + ఉనికి = లేకునికి - 3:69

రోయక + ఎందున్ = రోయకెందున్ - 1:62

కాక + ఒండుభంగిన్ = కాకొండుభంగిన్ - 1:40.

లోపం రాని రూపాలు:

కానక + అయ్యేడ = కానక యయ్యేడ - 2:25

పోవక + ఆకులితను = పోవక యాకులితను - 4:76

పోక + ఇది = పోకయిది - 4:7

కాక + ఈజవసత్త్వముల్ = కాకయీ జవసత్త్వముల్ - 1:54

నేరక + ఉన్నవి = నేరకయున్నవి. 1:18

తేఁకువ సేయక + ఎల్ల జాతులన్ = తేఁకువ సేయక యెల్ల జాతులన్ - 5:98

మోదయుం బలరింపలేక + ఏ పాలమును = మోదయుంబలరింప లేకయే పాలమును - 1:6

పాయక + ఒనరించు = పాయక యొనరించు - 5:112

ఓలమాసగానక + ఓలినార్చి = ఓలమాసగానక యోలినార్చి - 4:60.

నన్నెచోడుని భాషలో మాత్రం వ్యతిరేక క్త్వార్థక అకారం నిత్యంగా లోపిస్తుంది[10]

కొల్వక + ఎదలో = కొల్వకెదలో - 10:96

పోయక + ఏర్పడి = పోయకేర్పడి - 6:71

తత్సమ పదాల్లోని చివరి అత్తు లోపించదు.

శూర్పణఖ + అనుదాన = శూర్పణఖ యనుదాన - 1:75

లంక + అగుట = లంకయగుట - 2:79

లంక + ఆసపడుట = లంకయాస పడుట - 3:94

అంబిక + ఇచ్చెన్ = అంబికయిచ్చెన్ - 2:61

ఇంద్రజిత్ప్రముఖ్య + ఇచ్చితి = ఇంద్రజిత్ప్రముఖ్య యిచ్చితి - 7:13

అరవిందనయన + ఉన్మత్తు = అరవిందనయన యున్మత్తు - 2:84

ఆదురవస్థ + ఉన్న = ఆదురవస్థయున్న - 10:60

దూత + ఎడన్ = దూత యెడన్ - 4:33

అసుర + ఒడ్డన్ = అసుర యొడ్డన్ - 10:9

ఉజ్జ్వల నఖాంకుర చేష్ట + ఒనర్చున్ = ఉజ్జ్వల నఖాంకుర చేష్ట యొనర్చున్ - 10:47

పరపదార్థజ్ఞాపకము: సాధారణంగా సంధి జరిగినప్పుడు పూర్వ

పదాంత్యాచ్చు లోపిస్తుంది. కాని 'అది, అవి' అనేవి పరపదాలుగా వచ్చేటప్పుడు
వచ్చినప్పుడు పరపదాద్యచ్చు సాధారణంగా లోపిస్తుంది".

లోపించిన రూపాలు:

తన + అది = తనది - 6:21
దనుజుల + అది = దనుజులది - 3:100
నా + అది = నాది - 3:102
ఎట్టి + అది = ఎట్టిది - 10:73
ఇట్టి + అది = ఇట్టిది - 4:36.
చనునట్టి + అది = చనునట్టిది - 4:81
వచ్చెడి + అది = వచ్చెడిది - 6:109
ఇట్టి + అవి = ఇట్టివి - 9:74
నీ + అది = నీది - 4:97

అచ్చు లోపించని రూపాలు:

కోరిన + అది = కోరినయది - 8:125

ఇతరాలు: పూర్వపదాంత్య ఇకారం అచ్చు పరమైనప్పుడు పాక్షికంగా లోపిస్తుంది.

ఓటమి + ఇక = ఓటమిక - 5:27
శుచిని + ఏని = శుచినేని - 5:31
వేయి + ఏటికి = వేయేటికి - 6:17

లోపించని రూపాలు:

అలఁతి + అలఁతి = అలఁతియలఁతి - 1:16
కొడగాపు + అంతటన = కొడగాపుయంతటన - 9:91
వెండి + క్రియనిపుణనాథు = వెండియాయనిపుణనాథు - 7:3
పూఁబోడి + ఇట్లు = పూఁబోడియిట్లు - 6:64

ఏమటి + ఉనె్నెడన్ = ఏమటి యునె్నెడన్ - 7:78

పని + ఎయ్యది = పని మెయ్యది - 3:106

తనకాలఁది + ఎఱుంగక = తనకాలఁది మెఱుంగక - 7:60

పలుదెసలనుండి + ఏతెంచెన్ = పలుదెసలనుండి మేతెంచెన్ - 6:38

ఎక్కటి + ఏలుము = ఎక్కటి మేలుము - 6:63

కేలి + ఒనర్పు = కేలి మొనర్పు - 5:14

ఏకాలఁది + ఒకో = ఏకాలఁది మొకో - 7:97

చీకఁటి + ఒక్కో = చీకఁటి మొక్కో - 6:39

షష్ఠీ తత్పురుష సమాసంలో సంబంధార్థంలో వచ్చిన ఇకారం కొన్ని చోట్ల లోపిస్తుంది.

లోపించిన రూపాలు:

జమని + ఆటోపము = జమనాటోపము - 5:61

లోపించని రూపాలు:

వాని + అతిలోకదురాచరణంబులు = వానియతిలోకదురాచరణంబులు - 9:94

వారి + ఇచ్చ = వారియిచ్చ - 7:4

విభుని + అలరు = విభునియలరు - 1:38

ప్రత్యేకధాతుజ విశేషణాల్లోని ఇకారం లోపించదు.

ఎఱుంగని + అట్టులు = ఎఱుంగనియట్టులు - 4:95

వినని + అదియు = వినని యదియు - 5:6

పొలివోని + అలరులు = పొలివోనియలరులు - 8:38

తత్సమాల్లోని ఇకారానికి సంధిరాదు.

వివిధవిద్యా పరిశ్రమవేది + అనియు = వివిధవిద్యాపరిశ్రమవేదియనియు - 1:4

కృతి + ఉన్నవారికిన్ = కృతియున్నవారికిన్ - 1:5

తన కీర్తి + ఊడెడు = తన కీర్తి యూడెడు – 1:65.

సుభటకోటి + ఊర్ధ్వ = సుభటకోటి యూర్ధ్వ – 6:95

కవలి + ఇంపున్ = కవలి యింపున్ – 1:9

సుమాలి + ఉపేంద్రుపైన్ = సుమాలి యుపేంద్రుపైన్ – 3:23

వారి + ఉత్సాహంబు = వారి యుత్సాహంబు – 3:7

పతి + ఎదురేగి = పతి యెదురేగి – 2:8

హారాద్రి + ఎగయున్ = హారాద్రి యెగయున్ – 5:114

ధర్మవర్తిని + ఏనిన్ = ధర్మవర్తిని యేనిన్ – 5:31

ధారుణి + ఏతె = ధారుణి యేతె – 10:160

అభినవకాంతి + ఒసఁగన్ = అభినవకాంతి యొసఁగన్ – 7:11

సుమాలి + ఒకనాఁడు = సుమాలి యొకనాఁడు – 3:40

'ఏని' లోని ఇకారానికి సంధి వైకల్పికంగా వస్తుంది.

పర్వతమేని + ఇచ్చ = పర్వతమేనిచ్చ – 4:89

చెల్లెనేని + ఎల్లనేటి లోనన్ = చెల్లెనేని యెల్లనేటి లోనన్ – 5:108

'అది' అనే సర్వనామంలోని ఏమి అనే అవ్యయంలోని ఇకారం వైకల్పికంగా లోపిస్తుంది.

ఏమి + అనుఁడు = ఏమనుఁడు – 5:27

ఏమి + ఏమి = ఏమేమి – 10:17

నీది + అగు = నీదగు – 10:62

అది + ఏమి = అదేమి – 8:87

సంధి జరగని రూపాలు:

ఏమి + అనిన = ఏమి యనిన – 7:157

ఏమి + ఇఁక = ఏమి యిఁకన్ – 5:31

ఏమి + ఊతనిన్ = ఏమి యూతనిన్ – 5:134

ఏమి + ఒంటిమైన్ = ఏమి యొంటిమైన్ – 9:35

అది + అప్పుడున్ = అది యప్పుడున్ - 2:95

అది + ఎల్లను = అది మెల్లను - 5:26

ఎప్పటి + ఏనియున్ = ఎప్పటి మేనియున్ - 5:126

'అది' అనే సర్వనామంలోని ఇకారం నాచన సోమని భాషలో లోపించదు.

అది + ఎట్లు = అది మెట్లు - 2:185 కుమారసంభవం.[13]

ఇది, ఇవి, అవి, ఎద్ది, ఎవ్వి, మఱి శబ్దాల్లోని ఇకారానికి సంధి రాదు![14]

ఇది + అని = ఇది యని - 8:56

ఇది + ఆశనివాసదేశము = ఇది యాశనివాసదేశము - 4:82

ఇది + ఎల్లన్ = ఇది మెల్లన్ - 8:121

ఇది + ఏమి = ఇది మేమి - 5:134

ఇది + ఒప్పు = ఇది మొప్పు - 9:91

ఇవి + అమరంగన్ = ఇవి యమరంగన్ - 2:13

ఇవి + అవి = ఇవి యవి - 6:55

అవి + అవి = అవి యవి - 6:55

అవి + ఏటి = అవి మేటి - 7:101

అవి + ఒల్లక = అవి మొల్లక - 10:122

ఎద్ది + ఏనియు = ఎద్ది మేనియు - 7:44

ఎవ్వి + ఉన్ = ఎవ్వియున్ - 3:75

మఱి + ఏమఱితెంచి = మఱి మేమఱితెంచి - 7:31

మధ్యమ పురుష భూతకాలిక సమాపక క్రియల్లోని ఇకారానికి సంధి నిత్యంగా వస్తుంది!

మధ్యమ పురుష ఏకవచనం:

చెప్పితివి + అత్తెఱఁగు = చెప్పితివత్తెఱఁగు - 4:33

చూచితివి + ఇట్లు = చూచితివిట్లు - 10:128

చేసితి + గీస్తు = చేసితీస్తు - 10:33

త్రోచితి + ఎద = త్రోచితెద - 10:129

మధ్యమపురుష బహువచనం:

చెడితిరి + ఇప్పాలి = చెడితిరిప్పాలి - 6:11

కడఁగితిరి + ఎనిన్ = కడఁగితిరేనిన్ - 8:122

ప్రథమోత్తమ పురుష భూతకాలిక సమాపక క్రియల్లోని ఇకారం వైకల్పికంగా అచ్చుపరంగా ఉన్నప్పుడు లోపిస్తుంది[16].

ప్రథమపురుష బహువచనం:

చెప్పిరి + అరాతుల = చెప్పిరరాతుల - 2:88

పోయిరి + ఆదనుజులు = పోయిరాదనుజులు - 3:100

ఒసఁగిరి + ఇమ్మాడ్కి = ఒసఁగిరిమ్మాడ్కి - 7:123.

పుచ్చిరి + ఉపేంద్రు కడకు = పుచ్చిరుపేంద్రుకడకు - 2:100

సంస్తుతించిరి + ఎలమి = సంస్తుతించిరెలమి - 10:81

వచ్చిరి + ఏను = వచ్చిరేను - 6:127

అనిరి + ఏకవాక్యులై = అనిరేకవాక్యులై - 2:71

అరిగిరి + ఒండొక పద్మినిన్ = అరిగిరొండొక పద్మినిన్ - 8:45

ఉత్తమపురుష ఏకవచనం:

మెచ్చితిని + అంచు = మెచ్చితినంచు - 3:67

కావించితిని + ఆచార విజిత సంయములు = కావించితినా
చారవిజిత సంయములు - 10:138

కోరితిని + ఇది = కోరితినిది - 3:83.

ఉత్తమపురుష బహువచనం:

కంటిమి + అనుచున్ = కంటిమనుచున్ - 5:73

ఏతెంచితిమి + ఎచ్చో = ఏతెంచితిమెచ్చో - 7:42

ఓడితిమి + ఏము = ఓడితిమేము - 5:27

## సంధి జరగని రూపాలు

**ప్రథమపురుష బహువచనం:**

అనిరి + ఆదటన్ = అనిరియాదటన్ – 10:60

అనిరి + ఆనాప చంద్రునకున్ = అనిరియానాప చంద్రునకున్ – 10:123.

**ఉత్తమపురుష బహువచనం:**

పొడిచితిమి + అద్దోషవల్లి = పొడిచితిమి యద్దోషవల్లి.
విరా. 5:231

ఉత్తమపురుష ఏకవచనానికి సంధి జరగని రూపాలు కనిపించవు.

నన్నెచోడుని[17] కుమారసంభవంలోని ప్రథమ, మధ్యమ, ఉత్తమ పురుషల, నాచనసోమన[18] ఉత్తరహరివంశంలోని ఉత్తమ మధ్యమ పురుషల భూతకాలిక సమాపక క్రియల్లోని ఇకారం నిత్యంగా లోపిస్తుంది.

మధ్యమపురుషైకవచనంలో భూతకాలిక సమాపక క్రియల్లోని పురుష ప్రత్యయం లోపించిన స్థలాలు చాల ఎక్కువగా ఉండగా ఉత్తమపురుష ఏకవచనంలో పురుషప్రత్యయం లోపించినవి ఒకటి రెండు స్థలాలకంటే ఎక్కువ లేవు.

వింటి∅ – 9:55

కంటి∅ – 5:42

క్త్వార్థక-ఇకారానికి సంధి రాదు. కాని క్త్వార్థక ఇకారానికి సంధి వచ్చిన రూపాలు కూడ నిర్వచనోత్తర రామాయణంలో ఉన్నాయి.

**సంధి రాని రూపాలు:**

ఉద్భవించి + అనవద్య = ఉద్భవించి యనవద్య – 1:19

కోరి + ఉదరంబున = కోరి యుదరంబున – 3:3

కోపించి + ఇంద్రుండు = కోపించి యింద్రుండు – 7:105

పాటించి + ఈతనితో = పాటించి యీతనితో – 3:61

కొనివచ్చి + ఉజ్జ్వలాననలత = కొనివచ్చియుజ్జ్వలాననలత - 2:8

ఉండి + ఊర్ధ్వబాహుండై = ఉండియూర్ధ్వబాహుండై - 3:64

కని + ఎస్గక్ = కనిమెస్గక్ - 2:93

ఏడ్చి + ఏడ్చి = ఏడ్చిమేడ్చి - 10:53

చని + ఒకప్పురము = చనిమొకప్పురము - 3:110

పిలిచి + ఓరి = పిలిచిమోరి - 7:57.

సంధి వచ్చిన రూపాలు:

పట్టి + ఈక = పట్టీక - 2:93

వెలుచి + ఇళ్లు = వెలుచిళ్లు - 5:88.

క్త్వార్థకేకారానికి నన్నయ భాషలో ఎక్కడా సంధి జరగలేదు. కాని క్త్వార్థక ఇకారానికి సంధి జరిగిన రూపాలు నాచనసోమని ఉత్తరహరివంశంలోను, నన్నెచోడ[19], శ్రీనాథుల[20] భాషల్లోను ఉన్నాయి.

ఉండి + ఇచ్చె = ఉండిచ్చె - 1:143. కుమారసంభవం.

ఉండి + ఈక = ఉండీక - కాశీ. 5:161.

ఏదంతాలు:

పూర్వపదాంత్య 'ఎ' కారానికి అచ్చు పరంగా ఉన్నప్పుడు సంధి రాదు.

ఒకత్తె + అలరులన్ = ఒకత్తెయలరులన్ - 8:39

వచ్చినఁగానఁడె + ఆహావమున = వచ్చినఁగానఁడె యాహావమున - 1:33

తప్పె + ఇది = తప్పెయిది - 6:20

చేయులఁతమె + ఈమెడ = చేయులఁతమెయీమెడ - 4:84

తీఁగె + ఉయ్యెలలు = తీఁగెయుయ్యెలలు - 8:30

కలదె + ఎవ్వరికయినన్ = కలదెమెవ్వరికయినన్ - 10:88

ఒక్కతె + ఏఁగుదెంచె = ఒక్కతెమేఁగుదెంచె - 1:72

ఎరవకాదె + ఒరులసొమ్ము = ఎరవకాదెమొరులసొమ్ము - 10:139

ఒదంతాలు: క్రియా పదాంత్య ఒకారం అచ్చు పరంగా ఉన్నప్పుడు లోపించదు

చాలఁడొక్కొ + అనుమాట = చాలఁడొక్కొ యనుమాట - 6:83

చేసిరొ + ఇలన్ = చేసిరొయిలన్ - 1:40.

దీర్ఘాచ్చులకు అచ్చు పరమైనప్పుడు సంధి రాదు.

ఆ: మా + అయ్య = మాయయ్య - 5:7

నా + అభాగ్యంబు = నాయభాగ్యంబు - 9:22

నా + ఆన = నాయాన - 8:122

ఆ + ఇక్ష్వాకకులంబున = ఆయిక్ష్వాకకులంబున - 1:21

నా + ఉన్న = నాయున్న - 4:96.

నా + ఎదురన్ = నాయెదురన్ - 5:27

ఆ + ఏడ్పు = ఆయేడ్పు - 2:59

ఈ:

ఈ + అకవాతంబు = ఈయకవాతంబు - 2:26

నీ + ఆనమె = నీయానమె - 3:70

నీ + ఇలు = నీయిలు - 6:16

నీ + ఉత్తమకాలదండము = నీయుత్తమకాలదండము - 5:65

ఈ + ఎడ = ఈయెడ - 4:84.

నీ + ఒద్దకున్ = నీయొద్దకున్ - 4:26

ఏ:

అప్పుడే + అరిగి = అప్పుడేయరిగి - 9:104

పలుపఁడే + ఆగ్రహములన = పలుపఁడేయాగ్రహములన - 1:33

ఎదురే + ఇంకన్ = ఎదురేయింకన్ - 5:39

చెడఁడే + ఈతఁడు = చెడఁడేయీతఁడు - 4:86

తలంతురే + ఉత్తములు = తలంతురేయుత్తములు - 4:36.

ఉదా:

చంపునాకో + ఉక్కటు = చంపునాకో యుక్కటు - 5:102

ఘటించెనో + ఉమాతదీధితి = ఘటించెనో యుమాత దీధితి - 6:52

అచ్చు + హల్లు (Vowel + Consonant): దూరసమీపవర్తి సర్వనామాంగాలైన 'అ, ఈ' అనే వాటికి ప్రశ్నార్థక సర్వనామాంగమైన 'ఏ' అనేదానికి అసంయుక్తమైన హల్లు పరంగా ఉంటే హల్లుకి ద్విత్వం బహుళంగా వస్తుంది.[21] అ, ఈ, ఏ అనే స్వరాలకి ద్విరుక్తమైన హల్లు పరంగా ఉంటే హ్రస్వం వస్తుంది.[22]

ద్విత్వం వచ్చిన రూపాలు:

అ + హల్లు > అ + హల్లుద్విత్వం.

అ + కుమారుఁడు = అక్కుమారుఁడు - 1:70

అ + చోటన్ = అచ్చోటన్ - 1:47

అ + జనపాలున్ = అజ్జనపాలున్ - 7:64

అ + తటి = అత్తటి - 1:66

అ + దివిజమర్దనుఁడున్ = అద్దివిజమర్దనుఁడున్ - 1:77

అ + నరపతి = అన్నరపతి - 2:3

అ + పురంబున = అప్పురంబున - 1:52

అ + ముని = అమ్ముని - 1:18

అ + వనితన్ = అవ్వనితన్ - 3:54

ఈ + హల్లు > ఇ + హల్లుద్విత్వం.

ఈ + కన్య = ఇక్కన్య - 5:7

ఈ + గురుగర్భసంపద = ఇగ్గురుగర్భసంపద - 8:87

ఈ + చోటు = ఇచ్చోటు - 4:85.

ఈ + జగంబునన్ = ఇజ్జగంబునన్ - 5:142

ఈ + జగతిన్ = ఇజ్జగతిన్ - 6:39

ఈ + తరుణి = ఇత్తరుణి - 2:28

ఈ + దెసకున్ = ఇద్దెసకున్ - 7:91

ఈ + నగమునన్ = ఇన్నగమునన్ - 6:62

ఈ + పురి = ఇప్పురి - 3:100

ఈ + మహిన్ = ఇమ్మహిన్ - 3:119

ఈ + విధమునన్ = ఇవ్విధమునన్ - 1:68

ఏ + హల్లు > ఎ + హల్లు ద్విత్వం:

ఏ + కాలమున్ = ఎక్కాలమున్ - 7:152

ఏ + చోటికిన్ = ఎచ్చోటికిన్ - 6:59

ఏ + తతిన్ = ఎత్తతిన్ - 1:11

ఏ + దెసన్ = ఎద్దెసన్ - 4:83

ఏ + పాటున్ = ఎప్పాటున్ - 7:151

ఏ + మెయిన్ = ఎమ్మెయిన్ - 2:24

ఏ + విధిన్ = ఎవ్విధిన్ - 5:5

ఏ + వలనికి = ఎవ్వలనికి - 5:23

ద్విత్వం రాని రూపాలు:

ఈ + హల్లు > ఈ + హల్లు

ఈ + కైకసిన్ = ఈ కైకసిన్ - 3:43

ఈ + కుమారకున్ = ఈ కుమారకున్ - 4:16

ఈ + గిరిజాపాదమేచులాఁడన్ = ఈ గిరిజాపాదమేచులాఁడన్ 10:7

ఈ + చతురాస్యుఁడు = ఈ చతురాస్యుఁడు - 5:12

ఈ + జమునిన్ - ఈజమునిన్ - 5:44

ఆ + తెలుంగునన్ = అతెలుంగునన్ - 9:35

ఆ + దురితములు = అదురితములు - 10:91

ఆ + నెలకువ = అనెలకువ - 2:11

ఆ + పులస్త్యమనుమఁడు = అపులస్త్యమనుమఁడు - 5:15

ఆ + మువ్వురన్ = అమువ్వురన్ - 2:66

ఆ + విధము = అవిధము - 7:42

ఈ + హల్లు > ఇ + హల్లు

ఈ + కార్యము = ఇకార్యము 3:107

ఈ + గిరితటభూమికిన్ = ఇగిరితటభూమికిన్ - 6:30

ఈ + తలోదరిన్ = ఇతలోదరిన్ - 4:5

ఈ + నెఱిదప్పిన = ఇనెఱిదప్పిన - 6:67

ఈ + పురికి = ఇపురికి - 5:28

ఈ + మాట = ఇమాట - 4:38

ఈ + వారిజనయన = ఇవారిజనయన - 4:8

ఏ + హల్లు > ఎ + హల్లు

ఏ + కార్యము = ఎకార్యము - 10:15

ఏ + దిక్కును = ఎదిక్కును - 10:21

ఏ + ప్రొద్దున్ = ఎప్రొద్దున్ - 5:37

ఏ + మునికవితతము = ఎమునికవితతము - 10:123

త్రికాలకు మహాప్రాణస్పర్శాలు పరంగా ఉంటే ద్విత్వం సాధారణంగా రాదు. మహాప్రాణాలకి ద్విత్వం వచ్చిన రూపాలు కొన్ని నిర్వచనోత్తరరామాయణంలో ఉన్నాయి.

ఆ + ధనపతి = అద్ధనపతి - 4:24

ఈ + ధరణిన్ = ఇద్ధరణిన్ - 1:24

మహాప్రాణ స్పర్శాలు ద్విత్వాన్ని పొందిన రూపాలు శ్రీనాథుని భాషలో కూడా ఉన్నాయి.[23]

ఆ + ధాత్రీ దేవుడు = అద్ధాత్రీదేవుడు - కాశీ. 7:234
ఆ + భానుండు = అబ్భానుండు - కాశీ. 4:261.

సంధి నివారకాగమంగా వచ్చే యకారం కూడా వైకల్పికంగా ద్విత్వాన్ని పొందుతుంది.

ద్విత్వం వచ్చిన రూపాలు:

ఆ + ఎడన్ = అయ్యెడన్ - 2:25
ఈ + ఎడకు = ఇయ్యెడకు - 3:52
ఏ + అదియున్ = ఎయ్యదియున్ - 2:26
ఏ + ఎడన్ = ఎయ్యెడన్ - 1:14

ద్విత్వం రాని రూపాలు:-

ఆ + ఇక్ష్వాకు కులంబున = ఆయిక్ష్వాకు కులంబున - 1:21
ఈ + అగచరాగ్రణికిన్ = ఈయగచరాగ్రణికిన్ - 7:123

ఊష్మ రేఫలకు ద్విత్వం రాదు.

ఆ + రఘువంశంబున = ఆరఘువంశంబున - 1:23
ఈ + రుచిరయానము = ఈరుచిరయానము - 2:44
ఏ + రూపున = ఏరూపున - 3:83
ఆ + సుకృతంబు = ఆసుకృతంబు - 1:68
ఈ + సమయంబున = ఈసమయంబున - 5:126
ఆ + శివుడు = ఆశివుడు - 5:136
ఈ + శౌర్యము = ఈశౌర్యము - 4:66
ఈ + వారిసత్తమునకున్ = ఈవారిసత్తమునకున్ - 7:123

వాళ్లు పరంగా ఉన్నప్పుడు అపదాంతాలైన అసంయుక్తాలైన డు, ను,

ట, రు లలోని ఉకారం పాక్షికంగా లోపిస్తుంది

-డ్:

వీడు + కొలిపి = వీడ్కొలిపి - 7:152

తోడు + తెమ్ము = తోడ్తెమ్ము - 2:7

చేడు + పడు = చేడ్పడు - 5:9

కీడు + పడక = కీడ్పడక - 6:134

కీడు + పడు = కీడ్పడు - 2:62

-న్: కను + కొని = కన్గొని - 2:26

కొల్యాంబును + మునీంద్రుండు = కొల్యాంబున్మునీంద్రుండు - 10:14[illegible]

పెను + వలద = పెన్వలద - 5:119

(ప్రొద్దుపు) చ్చెను + సముచితాల్పపరిజనంబులతోడన్ = ప్రొద్దుపుచ్చె న్సముచితాల్పపరిజనంబులతోడన్ - 10:96.

-ల్:

కేలు + బిగియించు = కేల్బిగియించు - 8:80

జాలములు + మలుపు = జాలముల్మలుపు - 2:86

లోకములు + వెలుఁగన్ = లోకముల్వెలుఁగన్ - 2:33

పలుకులు + సరి = పలుకుల్సరి - 1:5

-ఱ్/-ర్:

1. మాఱు + కొను = మాఱ్కొను - 4:50
2. కారు + చిచ్చులు = కార్చిచ్చులు - 1:42
3. వేఱు + వేఱు = వేర్వేఱు - 10:108

1, 3 ఉదాహరణల్లోని శకటరేఫ వాల్యం యోగంలో సాధు రేఫగా మారింది.

ప్రథమమీది పరపదాది పరుషాలు (క, చ, ట, త, ప) గసడదవ

బగా మారలాయి.[24] ఈ మార్పు వైకల్పికం.

రణవిజయము + కైకొని = రణవిజయము గైకొని - 5:79

బుద్ధులు + చెప్పెటు = బుద్ధులు సెప్పెటు - 4:33

రుద్రత్వము + తాల్చి = రుద్రత్వముదాల్చి - 3:36

మోదంబు + పొందంగ = మోదంబువొందంగ - 1:24

కచటతపలు గసడదవలుగా మారని రూపాలు:

తపము + చేసిన = తపము చేసిన - 2:16

దేవాసురసిద్ధమునీంద్రావళి + తనధర్మనియుతికి = దేవాసురసిద్ధ మునీంద్రావళి తనధర్మనియుతికి - 2:38

ఇటు + పొలుతెంచితివి = ఇటుపొలుతెంచితివి - 2:26

ఈ గసడదవాదేశసంధిలో 'ట' కారం 'డ' కారంగా మారిన రూపాలు నిర్వచనోత్తర రామాయణంలో లేవు.

ద్వంద్వ సమాసాల్లో గసడదవాదేశం వైకల్పికంగా వస్తుంది.[25]

ముక్కు + చెవులు = ముక్కు సెవులు - 1:73

గసడదవాదేశం కాని రూపం:

అప్పా + చెల్లెండ్రు = అప్పాచెల్లెండ్రు - 3:96.

తెలుగుల మీది సాంస్కృతిక పరుషాలకి సాధారణంగా గసడదవాదేశం రాదు.[26] కాని నిర్వచనోత్తర రామాయణంలో తెలుగుల మీది సాంస్కృతిక పరుషాలకి సంబంధించిన 'క, త, ప' అనేవి 'గ, ద, వ' లుగా మారిన రూపాలు కొన్ని ఉన్నాయి.

పశ్చిమంబువారు + కశ్యపజమదగ్ని = పశ్చిమంబువారుగశ్యపజమదగ్ని - 2:4

చిరము + కృష్ణాజినమున్ = చిరము గృష్ణాజినమున్ - 5:4

రాముడు + కౌతుకంబునన్ = రాముడు గౌతుకంబునన్ - 5:22

ఇట్లు + తపంబు = ఇట్లు దపంబు - 5:8

పృథివీ సురల్ + తపంబు = పృథివీ సురల్ దపంబు - 10:61

నన్నయభాషలో ఇలాంటి మార్పులేదు. నాచనసోమనాథుడు[27], నాచనసోమన[28] శ్రీనాథుల భాషల్లో సాంస్కృతిక పరుషాలకి గసడదవాదేశం వచ్చిన రూపాలు ఉన్నాయి.

ఏమి + చిత్రము = ఏమి సిత్రము [ కు.సం. 5-88 ]

నీవు + తపము = నీవు దపము - కు.సం. 6:7

ఎవ్వండు + పఠించును = ఎవ్వండు వఠించును - కాశీ. 6:260

వీరల్ + కోపించిన = వీరల్గోపించిన - ఉ.హరి. 4:53

ఈ క్రింది ఉదాహరణలో గసడదవాదేశం రావలసియుండగా సరళాదేశం రావటం విశేషం.

నిశాచరుల్ + పరాక్రాంతి = నిశాచరుల్బరాక్రాంతి - 6:87

కొన్ని అవ్యయాల మీద ఈ గసడదవాదేశం వైకల్పికంగా వస్తుంది.

గసడదవాదేశంవచ్చినరూపాలు:

అట్లు + కాకయున్ = అట్లుగాకయున్ - 10:12

ఎంత + కల్గినన్ = ఎంతగల్గినన్ - 9:76

అకట + కల్గనాకొర = అకటగల్గనాకొర - 3:41

ఇంచుక + కొంకక్ = ఇంచుకగొంకక్ - 8:47

అట్టులు + చెప్పి = అట్టులు సెప్పి - 5:125

ఏమి + చెప్పెదు = ఏమి సెప్పెదు - 5:123

ఇట్లు + చేసిన = ఇట్లు సేసిన - 4:28

అట్లు + తేరకొనంగ = అట్లు దేరకొనంగ - 4:85

మరి + తనయుండన = మరిదనయుండన - 5:3

ఇట్లు + పల్కగా = ఇట్లు వల్కగా - 8:108

ఎట్టు + పోయిననున్ = ఎట్టువోయిననున్ - 10:57

ఎంతయు + పుట్టెన్ = ఎంతయువుట్టెన్ - 2:99

ఎదురు + పోయి = ఎదురువోయి - 9:47

అక్కడ + పడన్ = అక్కడవడన్ - 8:64

గసడదవాదేశం రాని రూపాలు:

ఎంత + కాలంబు = ఎంత కాలంబు - 10:139

ఏమి + కొలంత = ఏమి కొలంత - 5:126

అట్టులు + చేసి = అట్టులు చేసి - 7:86

ఇంత + పొడవు = ఇంత పొడవు - 1:48

సంఖ్యా వాచక విశేషణాల మీద గసడదవాదేశం

నల్ + కడల్ = నల్గడల్ - 3:63

క్త్వార్థకం మీద గసడదవాదేశం వచ్చిన రూపం ఒకటి నిర్వచనోత్తర రామాయణంలో ఉంది.

కదిసియార్చి + తగన్ = కదిసియార్చిదగన్ - 4:52

శత్రర్థక క్త్వార్థకం మీద కూడ గసడదవాదేశం వచ్చిన రూపం నిర్వచనోత్తర రామాయణంలో ఉంది.

వారక + చేయుచున్నవాఁడు = వారకసేయుచున్నవాఁడు - 10:62

శబ్దపల్లవాల్లోని గసడదవాదేశం గురించి క్రియారూప విజ్ఞానం (verb morphology) లో చెప్పబడుతుంది.

పద్యాదులు పరంగా ఉన్నప్పుడు లుప్త ప్రథమా బిందువులు వైకల్పికంగా వస్తాయి.

భంగము + పడు = భంగపడు - 1:74

విజయము + చేయు = విజయం చేయు - 7:135

హల్లు + అచ్చు (Consonant + Vowel): తెలుగులో పదాంతంలో ఎక్కువగా వచ్చే హల్లు 'న' కారమొక్కటే. దీనిని ద్రుతం అంటారు. పదాంతంలో ఉన్న నకారం సాధారణంగా పరపదాది అచ్చుతో కలిసిపోతుంది.

ఉదా: తిలమెయిన్ + ఆడునెడన్ = తిలమెయినాడునెడన్ - 8:56

క్రమ్ముటంగన్ + అదిగి = క్రమ్ముటంగనదిగి - 8:56

ఇకారాదులకు ప్రథమేతర విభక్తి శత్రర్థ చువర్ణాల్లోని ఉకారానికి తప్ప ద్రుతప్రకృతికాలకు సంధిలేదు. వీటికి మాత్రం సంధి వైకల్పికం.

సంధి వచ్చిన రూపాలు:

I ఇంకన్ + ఇటు = ఇంకిటు - 2:8

ఇంకన్ + ఏమి = ఇంకేమి - 9:13

II నన్నున్ + అడిగినన్ = నన్నడిగినన్ - 3:107

మాకున్ + అభీష్టముల్ = మాకభీష్టముల్ - 2:71

సూరులకున్ + ఇవ్విధము = సూరులకివ్విధము - 1:14

చిత్తమునకున్ + ఇంపు = చిత్తమునకింపు - 1:3

నాకున్ + ఈవిన్ = నాకీన్ - 1:3

మాకున్ + ఒనర్పుము = మాకొనర్పుము - 2:75

పురవరమునందున్ + ఉండున్ = పురవరమునందుండున్ - 1:63

ఎందున్ + అరుగుటయున్ = ఎందరుగుటయున్ - 6:111

III నిరీక్షించుచున్ + ఒగిన్ = నిరీక్షించుచొగిన్ - 2:59

సంధి రాని రూపాలు:-

ఇంకన్ + అని = ఇంకనని - 9:16

ఇంకన్ + ఆతని = ఇంకనాతని - 5:124

ఇంకన్ + ఊరకుండన్ = ఇంకనూరకుండన్ - 3:95

ఇంకన్ + ఎనసున్ = ఇంకనెనసున్ - 4:29

ఇంకన్ + ఏటికి = ఇంకనేటికి - 4:69

ఇంకన్ + ఓడిఁగినన్ = ఇంకనోడిఁగినన్ - 5:90

II ననున్ + ఇమ్మెయి = ననునిమ్మెయి - 6:62

నన్నున్ + ఇద్దెసకున్ = నన్ను నిద్దెసకున్ - 7:91

అఖిలభాగములకున్ + ఆస్పదంబు = అఖిలభాగములకునాస్పదంబు - 1:46

నాకున్ + ఈన్ = నాకునీన్ - 4:8

మాకున్ + ఉనికికి = మాకునునికికి - 2:80

చెవులకున్ + ఎక్కినన్ = చెవులకు నెక్కినన్ - 1:9

రూపగుణములందున్ + అనురూపత = రూపగుణములందు ననురూపత - 3:41

ఎందున్ + అరుగంగఁజాలని = ఎందునరుగంగఁజాలని - 5:100

భావమందున్ + ఉగ్రముగ = భావమునందునుగ్రముగ - 5:112

III విడుచుచున్ + ఒక్కొక = విడుచుచునొక్కొక - 3:9

కొన్ని చోట్ల ద్రుతనకారానికి అచ్చుపరంగా ఉన్నప్పుడు ద్విత్వం వస్తుంది.

ఆజగంబులకున్ + అల = ఆజగంబులకున్నల - 6:88

అన్ + ఉర్వీశుఁడు = అన్నుర్వీశుఁడు - 5:

కన్ + ఇకు = కన్నికు 5:128

సముచ్చయార్థక 'ఉన్' ప్రత్యయానికి పూర్వమున్న 'ఏనిన్' లోని ద్రుతం ఎల్లప్పుడు లోపిస్తుంది.

ఇంచుకేనిన్ + ఉన్ = ఇంచుకేనియున్ - 8:105

ద్రుతాంతమైన షష్ఠీ విభక్తిప్రత్యయమైన 'కి' కి అచ్చు పరంగా ఉన్నప్పుడు ద్రుతానికి లోపం వైకల్పికంగా వస్తుంది.

<u>లోపం వచ్చిన రూపాలు:</u>

వీరికిన్ + అనఁగన్ = వీరికనఁగన్ - 1:40.

ఒప్పుమికిన్ + అమ్మనుజేంద్రుఁడు - ఒప్పుమికమ్మనుజేంద్రుఁడు - 8:136

ఎవ్వరికిన్ + ఆచరితంబు = ఎవ్వరికాచరితంబు - 1:32

అర్థికిన్ + ఇచ్చియు = అర్థికిచ్చియు - 1:37

దాశరథికిన్ + ఈవు = దాశరథికీవు - 2:5

అమ్మునికిన్ + ఉద్భవించె = అమ్మునికుద్భవించె - 1:18

వానికిన్ + ఉచితంబుగ = వానికుచితంబుగ - 3:36

గుణోన్నతికిన్ + ఐద = గుణోన్నతికైద - 2:3

ఈపురికిన్ + ఏఁగుదెంచి = ఈపురికేఁగుదెంచి - 5:28

పైకిన్ + ఒయ్యన = పైకొయ్యన - 9:8

లోపంరాని రూపాలు:

మతికిన్ + అఖిలశత్రుక్ష్మాప = మతికినఖిలశత్రుక్ష్మాప - 5:144

పోరికిన్ + అర్జును = పోరికినర్జును - 7:19

దైత్యపతికిన్ + ఆశీర్వాదంబు = దైత్యపతికినాశీర్వాదంబు - 5:133

వానికిన్ + ఇట్టులు = వానికినిట్టులు - 10:19

జనపతికిన్ + ఇంక = జనపతికినింక - 9:26

ప్రోలికిన్ + ఎక్కుఁడు = ప్రోలికినెక్కుఁడు - 1:46

తేరికిన్ + ఎదురుగా = తేరికినెదురుగా - 6:131

జనకోటికిన్ + ఏలిన్ = జనకోటికినేలి - 8:15

సలిలకేళికిన్ + ఒలసియున్ = సలిలకేళికినొలసియున్ - 8:57

హల్లు + హల్లు (Consonant + Consonant): ద్రుతనకారం ఒకటే పదాంతంలో వచ్చే హల్లు. ద్రుతం తరువాత వచ్చే పరుషాలు (శ్వాస స్పర్శాలయిన కచటతపలు) సరళాలుగా (నాదస్పర్శాలయిన గజడదబలు)గా మార్పు చెందుతాయి. దీనినే సరళాదేశమని వ్యాక

త్తలు నిర్వచించారు. ద్రుత నకారం నాదం. అందుచేత ఈ నాదా 
క్షరం మీద ఉన్న శ్వాస స్పర్శాలు నాద స్పర్శాలుగా వర్ణసమాకర
ణ నియమం వల్ల మారతాయి. ఈ నాద స్పర్శాలుగా మారిన 'గజడ
దబ'లకు ముందున్న నకారం ఆయా వర్గ పంచమాక్షరాలుగా
మార్పు చెందుతుంది. వర్గ పంచమాక్షరాల స్థానంలో పూర్ణాను
స్వారం వ్రాయడం లేఖనాచారంగా ప్రారంభమైంది. లేఖనంలో
వచ్చిన ~~ఈ~~ మార్పుని సూరి సూత్రాలద్వారా సాధించారు. తరువాత
కాలంలో ఈ అనునాసిక్యం పూర్వమందున్న స్వరంతో కలిసిపోయింది.[32]
పూర్వమందున్న స్వరంతో కలిసిపోయిన అనునాసిక్యానికి గుర్తుగా
అర్థానుస్వారం లేఖనంలో వ్రాయబడింది.

క > గ.

వారికపపన్ + కవితా విలాస విస్తర = వారికపపం గవితా విలస విస్తర - 1:2

సుభగున్ + కావించుటకు = సుభగుఁ గావించుటకు - 1:4

చ > జ.

పొగడన్ + చతుశ్శ్రాలు = పొగడం జతుశ్శ్రుతులు - 1:18

వినుతిసేయున్ + చాలి = వినుతిసేయుఁ జాలి - 1:46

త > ద:

సారంగున్ + తోలి = సారంగుందోలి - 1:43

దీనికిన్ + తగన్ = దీనికిఁ దగన్ - 1:3

ప > బ

శిల్పములనన్ + పారగుఁడన్ = శిల్పములనం బారగుఁడన్ - 1:13

ఎందున్ + పరిణతి = ఎందుఁ బరిణతి - 1:9

తాను, నేను అనే పదాల్ని ద్రుతానికి సంశ్లేష లేదు.[33]

తాను + చెరుదు = తా చెరుదు - 1:28

నేను + కరంబు = నేనుగరంబు - 4:7

నేను + శక్తుఁడనై = నేశక్తుఁడనై - 5:68

ద్రుతానికి సరళంగాని స్థిరంగాని పరంగా ఉన్నప్పుడు ద్రుతానికి లోపం వికల్పంగా వస్తుంది[34].

సంధిరూపం:

తల(ఫు)న్ + దళంబులన్ = తల(ఫు)న్దళంబులన్ - 1:5

లోపం వచ్చిన రూపాలు:

తనకున్ + బంటుపాలమ్ముగ = తనకుబంటుపాలమ్ముగ - 1:25

విచ్చలవిడిన్ + మదలీల = విచ్చలవిడిమదలీల - 1:62

ఎందునున్ + లేక = ఎందునులేక - 1:25

కాఁగన్ + రంగత్తరంగ = కాఁగరంగత్తరంగ - 1:50

వినిపించెన్ + సీత = వినిపించెసీత - 1:77.

## ఆగమ సంధులు

ఆఙ్పూర్వక 'గమ్' ధాతువుకి రాక వచ్చుట అని అర్థం. వ్యాకరణ శాస్త్రంలో అధికంగా వచ్చే వర్ణమని అర్థం[35]. ఆగమం మూల పదానికి ఏ విధమైన హాని కలగనివ్వకుండా వచ్చి చేరుతుంది. ఆగమాలు సాధారణంగా ప్రకృతిభావనివారణ కోసమే వస్తాయి. తెలుగులో సంధి నివారకాగమంగా యకారాన్ని అంగీకరించవచ్చు. కాని ఆగమాలు పదాల మధ్యలో పూర్వపరపదాలకు మధ్య నున్న సంబంధాన్ని తెల్పటానికై వస్తాయి. 'న్, ట్, మ్, ర్, దు' అనే ఆగమాలు నిర్వచనోత్తరరామాయణం భాషలో వస్తాయి.

నకారాగమం: ఉదంత తద్ధర్మార్థక ధాతుజ విశేషణానికి అచ్చు[36] పరంబగునపుడు నకారం ఆగమంగా వస్తుంది.

తునుము + అప్పుడు = తునుమునప్పుడు - 1:42

అందెడు + అర్థులందున్ = అందెడునర్థులందున్ - 1:38

పర్వెడు + ఈతమంబు = పర్వెడునీతమంబు - 6:109

షష్ఠీ సమాసములందు కాగవలనకు అచ్చు పరంగా ఉన్నప్పుడు నకారం ఆగమంగా వస్తుంది.[37]

పల్లవోర్వీశు + ఉల్లాసంబు = పల్లవోర్వీశునుల్లాసంబు - 1:26
హైమవతీశు + అమంగ(గొండ = హైమవతీశునమంగ(గొండ - 1:58
వసిష్ఠు + ఆశ్రమము నందు = వసిష్ఠునాశ్రమమునందు - 9:59
పంక్తికంఠు + ఉద్వృత్తాత్మన్ = పంక్తికంఠునుద్వృత్తాత్మన్ - 1:66
రావణు + ఇంటన్ = రావణునింటన్ - 8:116

కొన్నిచోట్ల షష్ఠీ సమాసము నందు ఉకారానికి అచ్చు పరంగా ఉన్నప్పుడు 'ని' గాగమం వస్తుంది.

కంధివిభు + పురము = కంధివిభునిపురము - 5:80

సమాసాల్లో ఉకారాంత స్త్రీసమాలకు పుంప్వులకు పరుషాలు పరంగా ఉన్నప్పుడు 'న' కారం ఆగమంగా వస్తుంది.

చిగురు + ప్రోవు = చిగురు(బ్రోవు - 8:28
సింగపు + కొదమ = సింగపుంగొదమ - 10:29
గర్వపు + పలుకుల్ = గర్వపు(బలుకుల్ - 10:26
మవ్వంపు + తీ(గె = మవ్వంపు(దీ(గె - 6:75
గారవంపు + పలుకులన్ = గారవంపు(బలుకులన్ - 3:45

ఉదంత స్త్రీసమాలకి పుంప్వులకు అదంత గుణవాచకాలకు 'తనము' పరంగా ఉన్నప్పుడు 'న' కారం ఆగమంగా వస్తుంది.[38]

బెడిదంపు + తనము = బెడిదంపు(దనము - 4:22
చిక్కి + తనము = చిక్కి(దనము - 7:28
చులుక + తనము = చులుక(దనము - 6:61
పస + తనము = పస(దనము - 10:156.

ఉకారాంత పదాలకు సప్తమీ విభక్తి ప్రత్యయం అయిన

అందు పరంగా ఉన్నప్పుడు 'న' కారం ఆగమంగా వస్తుంది.

అతనికులంబు + అందు = అతనికులంబునందు - 1:27

ముగాగమం: ధ్వన్యనుకరణ శబ్దాలకి అను ధాతువు పరంగా ఉన్నప్పుడు ముగాగమం వస్తుంది.[39]

తలతల + అను = తలతలమను - 1:44.

టుగాగమం: కర్మధారయ సమాసాల్లో పూర్వపదాంత్యమైన హ్రస్వమైన ఉకారానికి అచ్చు పరంగా ఉన్నప్పుడు టుగాగమం వస్తుంది.[40]

మ్రగ్గ + అడవులన్ = మ్రగ్గటడవులన్ - 4:76

కఱకు + అసుర = కఱకుటసుర - 5:102

తోరము + ఊరుల = తోరపుటూరుల -

అరుపు + ఎలుఁగున = అరుపుటెలుఁగున - 6:112

చోరువు + ఆకుల = చోరువుటాకుల - 3:32

కర్మధారయ సమాసంలో పేర్వాది శబ్దాలకి అచ్చుపరంగా ఉన్నప్పుడు టుగాగమం వికల్పంగా వస్తుంది.[41]

టుగాగమం రాని రూపాలు:

చిగురు + ఆకు = చిగురాకు - 8:38

పొదరు + ఇండ్లన్ = పొదరిండ్లన్ - 8:35.

టుగాగమం వచ్చిన రూపాలు:

పేరు + అడవి = పేరుటడవి - శ్రీ. 2:9

రుగాగమం: కర్మధారయంబునందు తత్సమాలకు ఆలు శబ్దం పరంగా ఉన్నప్పుడు అత్వానికి ఉత్వమూ రుగాగమమూ వస్తాయి.[42]

ఉత్తమ + ఆలు = ఉత్తమురాలు - 9:12

దుగాగమం: షష్ఠీ సమాసాల్లో తాను, నేను, నీవు అనే పదాల యొక్క ద్వితీయా విభక్త్యంగాలైన తన, నా, నీ అనే శబ్దాలు పూర్వపదాలుగా ఉన్నప్పుడు దుగాగమం వస్తుంది.[43]

తన + విన్నపువు = తనదు విన్నపువు - 1:54
తన + వర్తనము = తనదు వర్తనము - 7:109
తన + తేజము = తనదు తేజము - 2:63
తన + ప్రభావంబునన్ = తనదు ప్రభావంబునన్ - 2:44
నా + కూర్మినందన = నాదు కూర్మి నందన - 2:28
నా + తపము = నాదు తపము - 4:10
నా + వక్షము = నాదు వక్షము - 5:14
నా + నిశితశరము = నాదు నిశితశరము - 10:22
నీ + సంతతికిన్ = నీదు సంతతికిన్ 3:58
నీ + నెమ్మనము = నీదు నెమ్మనము - 5:124
నీ + వరసుతుండు = నీదు వరసుతుండు - 5:135
నీ + పావన చరితంబు = నీదు పావన చరితంబు - 9:43
నీ + గర్భము = నీదు గర్భము - 9:45
నీ + చెయ్వులు = నీదు చెయ్వులు - 8:86.

ఇగాగమము: సమాసంలో 'తోడు' అనేదానికి ఇగాగమం వస్తుంది.[44]
వారలతోడి + వైరము = వారలతోడి వైరము - 3:97

## ఆదేశసంధులు

ఒక వర్ణం స్థానంలో వచ్చిన వర్ణాదిక్యమే ఆదేశం.[45] అలాంటి వర్ణాదిక్యాన్ని స్థానివత్తుగానే వ్యాకరణంలో పరిగణించాలని పాణిని ఉపదేశం.[46] ప్రాతిశాఖ్యల్లో కూడా ఈ సంజ్ఞ ఉపయోగించ

బడింది.[47] ఒక వర్ణానికి మారుగా ఇంకొక వర్ణాన్ని ఉంచటం వికారమని అనేక వర్ణకార్య మాదేశమని[48] ఆపిశలీయమతం. కాళిదాసాది మహాకవులు ఈయా కథా సందర్భాల్లో ఈ శాస్త్ర సంజ్ఞని ఉపయోగించారు. 'శత్రువదాదేశః, మిత్రవదాగమః' అనే శాస్త్రోక్తి అందరికీ తెలిసిందే. నిర్వచనోత్తర రామాయణపు భాషలో 'ట్, ంప్, పు, ంపు' అనేవి ఆదేశంగా వస్తాయి.

'ట్' ఆదేశం: కర్మధారయ సమాసంలో చిఱు, కడు, నిడు శబ్దాల మీది ఱ, డ లకచ్చు పరంగా ఉన్నప్పుడు 'ట్' ఆదేశంగా వస్తుంది.[49]

చిఱు + ఉనికి = చిట్టునికి - 7:121

కడు + ఎదురు = కట్టెదురు - 2:69

నిడు + ఊర్పు = నిట్టూర్పు - 5:112

'ంప్' ఆదేశం: సమాసంలోని 'అమ్ము' శబ్దంలోని 'మ్ము' కి 'ంప్' ఆదేశంగా వస్తుంది.

అమ్ము + పాది = అంపపాది - 8:46

అమ్ము + పెల్లున = అంపపెల్లున - 5:13

పుంప్వాదేశం: కర్మధారయ సమాసంలోని పూర్వపదాంత్య మువర్ణకానికి 'పు, ంపు' లు ఆదేశంగా వస్తాయి.[50]

పు:

తోరము + ఊరులు = తోరపుటూరులు - 1:51

హీనము + జాతుల = హీనపుజాతుల - 3:70

కొంచెము + నగవుల = కొంచెపునగవుల - 3:4

ఉత్తాలము + దేవగేహము = ఉత్తాలపుదేవగేహము - 6:27

ంపు:

మువ్వము + మేనుల = మువ్వంపుమేనుల - 1:55

బెడిదము + తేనను = బెడిదంపుఁదేనను – 4:22

ఉచితము + మాటలన్ = ఉచితపుమాటలన్ – 6:6

నభశ్చరము + పురమున్ = నభశ్చరంపుఁబురము – 2:60.

షష్ఠీ తత్పురుష సమాసంలో కూడా కొన్నిచోట్ల ము వర్ణకానికి ంపు ఆదేశంగా వస్తుంది.

చకోరము + పిల్లగములు = చకోరంపుఁబిల్లగములు – 6:46

సింగము + కొదమ = సింగంపుఁగొదమ – 10:29

షష్ఠీ తత్పురుష సమాసంలోని ము వర్ణకానికి ఒకచోట 'ంబు' ఆదేశంగా వస్తుంది.

చంద్రాతపము + కాలువలలోన్ = చంద్రాతపంబు కాలువలలోన్ – 6:48

షష్ఠీ తత్పురుష సమాసంలో పుంప్వాదేశం నన్నయభాషలో లేదు. నన్నెచోడ[51], శ్రీనాథుల[52] భాషల్లో ఉంది.

గుజ్జము + దడంబులు = గుజ్జపు దడంబులు – కు.సం. 11:5

సింగము + వేటలు = సింగపు వేటలు – కు.సం. 4:62

ఉత్తమాంగము + మాంసము = ఉత్తమాంగపు మాంసము – హర. 2:127

నారికేడము + భాండాలు = నారికేడంపు భాండాలు – హర. 6:55

అందుకు ప్రభవతులు యథాప్రయోగంబుగ గ్రాహ్యములు.[53]

తమ్ముని యలుగాన్ – 3:19

చెల్లా చెదురై – 4:75

ఆమ్రేడితాలు (Iteratives): ద్విరుక్తం యొక్క పరరూపాన్ని ఆమ్రేడితం అంటారు. ద్విరుక్త మగుట భావశార్థంలో జరుగుతుంది. ఆమ్రేడితం పరంగా ఉన్నప్పుడు విభక్తి ప్రత్యయానికి లోపం వైకల్పికంగా వస్తుంది.[54]

సారెకున్ + సారెకున్ = సారె సారెకున్ – 4:68

అంతకున్ + అంతకున్ = అంతంతకున్ - 4:7

<u>లూపంరాని రూపాలు:</u>

అంతకున్ + అంతకున్ = అంతకంతకున్ - 8:73

అచటున్ + అచటున్ = అచటునచటున్ - 5:34

ఆమ్రేడితం పరంగా ఉన్నప్పుడు మధ్యమ పురుష సమాపక క్రియలలోని ప్రగాసాగక ప్రత్యయాంతరూపాలు, లేదు లభిస్తాయి.[55]

నిలుము + నిలుము = నిలునిలుము - 6:115

పదండు + పదండు = పదపదండు - 6:92

<u>సమాసాల్లో ప్రాచీనరూపాల ఉనికి</u> (Existence of older forms in Compounds): భాషలోని ప్రాచీనరూపాలు సమాసాల్లో నిలిచి ఉండటం సహజం. అవి స్వతంత్రరూపాలుగా ప్రయుక్తాలైనప్పుడు మార్పు చెందుతాయి.

తే. స్వతంత్ర రూపం. తేట.

తేఁగొమ్మలు - 6:51

తేఁజప్పుడు - 6:58

తేఁబారల్ - 8:38

పు. స్వతంత్రరూపం. పువ్వు / పూవు / పూ.

పుప్పొడి - 8:62

కెమ్. స్వతంత్రరూపం. కెంపు

కెందవిరులు - 4:74

కెంజిగురు - 8:28

కెంగేలు - 8:38

చెన్. స్వతంత్రరూపం. చెనుఁ

చెంగలువ - 6:51

చెందొవ - 8:62

క్రొ. స్వతంత్రరూపం. క్రొత్త

క్రొత్తావి - 8:25

క్రొవ్విరులు - 8:32

క్రొన్నెత్తురు - 2:98

నె. స్వతంత్రరూపం. నెఱ.

నెన్నుదురు - 2:41

నెమ్మది - 2:22

నెమ్మనము - 10:72

నెచ్చెలి - 6:20

నెవ్వగ - 9:69.

నెత్తావి - 8:36.

నెత్తమ్మి - 6:75

నివ్వెఱ - 8:111

పెన్. స్వతంత్రరూపం. పెనుపు

పెంజలంబు - 1:41

పెన్వఱద - 5:119

పెన్మొటులు - 9:90

పెంజిమటు - 6:59

బెర్ < *పెర్. స్వతంత్ర రూపం. పెద్ద.

బెర్ + పులి = బెబ్బులి - 1:42 (: వర్ణసమీకరణం).

నల్. స్వతంత్రరూపం. నాలుగు.

నల్గడలు - 1:62

నల్దిక్కులు - 3:32

వా. స్వతంత్ర రూపం - వాయి

వావిడిచి - 9:32

మున్. స్వతంత్రరూపం - ముందు

ముంగల - 8:68

మున్నీరు - 7:76

రా. స్వతంత్రరూపం. రాచె

రాలచ్ఛి - 9:93

లాన్. స్వతంత్ర రూపం - లాఙ్గది.

లాంబడి - 8:84

క్రే. స్వతంత్రరూపం. క్రేవ.

క్రేగన్నుల - 1:55.

# సంధి విజ్ఞానము

1. గంటి జోగి సోమయాజి. ఆంధ్ర భాషా వికాసము. పుట. 309
2. పాణిని నియమము - 1-4-109
3. "సంహితైకపదే నిత్యా నిత్యా ధాతూపసర్గయోః
   నిత్యా సమాసే వాక్యే తు సా వివక్షామపేక్షతే" - శబ్దకౌస్తుభం.
4. కేతన. ఆంధ్రభాషాభూషణం. పుట. 12. పద్యం 44
5. పెద్దన. కావ్యాలంకారచూడామణి. పుట. 165. పద్యం. 45
6. బాలవ్యాకరణం. సంధి పరిచ్ఛేదం. సూత్రం. 1
7. పి. యస్. సుబ్రహ్మణ్యం. ఆధునిక భాషాశాస్త్ర సిద్ధాంతాలు. పుట. 75.
8. బాలవ్యాకరణం. సంధిపరిచ్ఛేదం. సూత్రం. 1
9. బాలవ్యాకరణం. సంధిపరిచ్ఛేదం. సూత్రం. 4
10. L. B. Sankara Rao. A Study of the language of Nannechodadeva's Kumara Sambhavamu. page. 28.
11. బాలవ్యాకరణం. సంధిపరిచ్ఛేదం. సూత్రం. 45
12. Ibid ,, సూత్రం. 5
13. పి. శశికళ. నాచన సోముని ఉత్తర హరివంశము - భాషానుశీలనము
    పుట. 29.
14. బాలవ్యాకరణం. సంధి పరిచ్ఛేదం. సూత్రం. 5
15. Ibid. ,, ,, . 7
16. Ibid ,, ,, 6.
17. L. B. Sankara Rao. A Study of the language of Nannechodadeva's Kumara Sambhavamu. page. 25.
18. పి. శశికళ. నాచన సోముని ఉత్తరహరివంశము - భాషానుశీలనము. పుట. 30.

19. L. B. Sankara Rao. A Study of the language of Nannechodadeva's Kumara Sambhavamu. page. 27
20. నేతి అనంతరామశాస్త్రి. శ్రీనాథభాషా పరిశీలన. పుట. 36.
21. బాలవ్యాకరణం. సమాసపరిచ్ఛేదం. సూత్రం. 14
22. Ibid " " 13.
23. నేతి అనంతరామశాస్త్రి. శ్రీనాథభాషాపరిశీలన. పుట. 39.
24. బాలవ్యాకరణం. సంధి పరిచ్ఛేదం. సూత్రం. 13.
25. Ibid " " 15.
26. Ibid " " 14
27. L. B. Sankara Rao. A Study of the Language of Nannechoda-deva's Kumara Sambhavamu. page. 31
28. పి. శశికళ. ఉత్తరహరివంశము - భాషానుశీలనము. పుట. 40.
29. బాలవ్యాకరణం. సంధిపరిచ్ఛేదం. సూత్రం. 46.
30. Ibid " " 9
31. " " " 2
32. బుదరాజు రాధాకృష్ణ. 'ప్రాచీనాంధ్రం - శాసనభాషా పరిణామం'. తెలుగుభాషాచరిత్ర. సం. భద్రిరాజు కృష్ణమూర్తి. పుట. 63.
33. బాలవ్యాకరణం. సంధి పరిచ్ఛేదం. సూత్రం. 23.
34 Ibid " " 18
35 సూర్యరాయాంధ్రనిఘంటువు. సం॥ 1. పుట. 362
36. బాలవ్యాకరణం. సంధిపరిచ్ఛేదం. సూత్రం. 33
37. Ibid " " 34
38. " " " 35
39. ప్రౌఢవ్యాకరణం. సంధి పరిచ్ఛేదం. సూత్రం. 19.

40. బాలవ్యాకరణం. సంధిపరిచ్ఛేదం. సూత్రం. 28
41. Ibid " " 29.
42. " " " 31.
43. " సమాసపరిచ్ఛేదం. " 11.
44. " సంధిపరిచ్ఛేదము " 43
45. సూర్యరాయాంధ్ర నిఘంటువు. సంపుటం. పుట.
46. 'స్థానివదాదేశో2నల్విధౌ' పాణినీయము. 1-1-56.
47. AP 1-63 (M. Cr.); T.T. of Skt. Gr. P. 273.
బొడ్డుపల్లి పురుషోత్తము 'తెనుగు వ్యాకరణవికాసం'. పుట. 429
48. 'ఏకవర్ణ కార్యం వికారః, అనేకవర్ణ కార్యమాదేశః', ఇత్యాపిశలీయ మతమ్. T.T. of Skt. Gr.). బొడ్డుపల్లి పురుషోత్తం. తెనుగు వ్యాకరణవికాసము. పుట. 429
49. బాలవ్యాకరణం. సంధిపరిచ్ఛేదం. సూత్రం. 12
50. Ibid " 32
51. L. B. Sankara Rao. A Study of the Language of Nannechoda deva's Kumara Sambhavamu. page. 38.
52. వేల అనంతరామశాస్త్రి. శ్రీనాథభాషాపరిశీలన. పుట. 54
53. బాలవ్యాకరణం. సంధిపరిచ్ఛేదం. సూత్రం. 42
54. Ibid " " 41
55. " " " 49.

# నామ రూప విజ్ఞానం

# నామరూప విజ్ఞానం (NOUN MORPHOLOGY)

తెలుగులోని నామప్రాతిపదికలకు సాధారణంగా స్వాభావికమైన ప్రత్యయాలు ఏవీ అంతంలో చేరవు. కాని కొన్ని నామప్రాతిపదికలకు మాత్రం లింగవచనబోధకప్రత్యయాలు చివర చేరతాయి.

మహద్వాచకఏకవచనం: -ండు, -డు

మహతీవాచక ఏకవచనం: -అలు

అమహద్వాచక ఏకవచనం: -ంబు, -మ్ము, -ము

పైన వివరించిన మహద్వాచక, అమహద్వాచక ప్రత్యయాలే తత్సమ ప్రాతిపదికల చివర కూడా చేరతాయి. కాని ఇకారాంతప్రాతిపదికలకు మూడులింగాల్లోను ఎటువంటి ప్రత్యయం చేరదు. కాని ఉకారాంత అమహద్వాచకాలకు మాత్రం కొన్ని చోట్ల 'వు' వర్ణకం చేరుతుంది.

దేశ్య నామప్రాతిపదికలను ప్రధానంగా రెండురకాలుగా విభజించవచ్చు.

I ప్రాథమికనామాలు (Primary Nouns): ఈ నామాలను ధాతువులు ప్రత్యయాలు అని ప్రత్యేకంగా విశ్లేషించడం కుదరదు. అయితే అలా చేయడానికి వీలైనవి కొన్ని ఉన్నాయి. కాని వీటి సంఖ్యాబలం స్వల్పం

II నిష్పన్న నామాలు (Secondary Nouns): ఇవి క్రియాధాతువుల నుంచి, నామవాచకాల నుండి ఏర్పడతాయి. క్రియాధాతువులనుంచి ఏర్పడ్డ వాటిని కృదంతాలని, నామవాచకాలనుంచి ఏర్పడ్డ వాటిని తద్ధితాలని మన వ్యాకర్తలు పేర్కొంటున్నారు.

ప్రాథమికనామాలు (Primary Nouns):

లింగవచనప్రత్యయాలు లేనివి:

మహద్వాచకము: అన్న, కొడుకు, తండ్రి, తాత, మామ, అయ్య

మహతీవాచకము: అలివ, ఉగ్గలి, తల్లి.

మహతీతర అమహద్వాచకములు: అడవి, రేకు, కొమ్మ, గుత్తి

లింగవచనప్రత్యయాలతో కూడినవి:

మహద్వాచకము:- తమ్ము-ండు, మనుమ(డు

మహతీవాచకము: కోడలు, ప్రల్లదురాలు

మహతీతర అమహద్వాచకము: అందంబు, పాల-మ్మ, డెందము

నిష్పన్న నామాలు (Secondary Nouns): క్రియాధాతువుల నుంచి నిష్పన్నమైన నామాలను సాంప్రదాయికంగా కృదంతాలని వ్యవహరిస్తారు.

తెలుగు భాషలో పెక్కు క్రియలు ఎట్టి ప్రత్యయం లేకుండానే నామవాచకాలుగా వ్యవహరింపబడతాయి. వీటిని మనం ఉభయ ధాతువులుగా పరిగణించవచ్చు.

| | క్రియ | నామము |
|---|---|---|
| అలరు = | సంతోషించు (7:69) | పుష్పము (1:38) |
| డిప్ప — | తగు (4:74) | సత్యము (3:109) |
| పండు — | ఫలించు (10:160) | ఫలము (7:101) |
| పలుకు — | వచించు (1:44) | మాట (1:3) |
| బ్రదుకు — | జీవించు (10:82 | జీవనము (5:66) |

నిష్పాదకప్రత్యయాలు చేరటానికి ముందు ధాతువుల్లోని అంత్యాక్షరం లోపిస్తుంది.

పాడు + ట > పాట - 6:122

కృత్ప్రత్యయాలు:

అ: కాయు + అ > కాయ - 10:122

అకము: ఎసగు + అకము > ఎసకము - 6:28

అన: దీవించు + అన > దీవన - 7:69

మన్నించు + అన > మన్నన - 9:99

అము: అద్దు + అము > అద్దము - 3:11

చుట్టు + అము > చుట్టము - 4:36.

అడ: కట్టు + అడ > కట్టడ - 10:120

అమిక: ఓటు + అమిక > ఓటమిక - 5:27

అవు: తెగు + అవు > తెగవు - 5:25

తొడుగు + అవు > తొడవు - 7:12

నగు + అవు > నగవు - 4:92

అఱు: చూచు + అఱు > చూపఱు - 3:10

ఇ: చేయు + ఇ > చేయి - 5:88

ఇక/ఇకి: కోరు + ఇక > కోరిక - 5:7

కోరు + ఇకి > కోర్కి - 5:13

చూడు + ఇకి > చూడ్కి - 7:80

పోలు + ఇకి > పోల్కి - 1:55

ఇతము: పోరు + ఇతము > పోరితము - 8:135

ఇమి: కలుగు + ఇమి > కలిమి - 8:86

కూరుచు + ఇమి > కూరిమి - 2:55

పేరు + ఇమి > పేర్మి - 8:73

వేల్చు + ఇమి > వేలిమి - 7:9

ఉక: కినియు + ఉక > కినుక - 3:24

క: ఊఁగు + క > ఊఁక - 7:51

కడఁగు + క > కడఁక - 8:78

మునుగు + క > మునుక - 6:55

వీఁగు + క > వీఁక - 5:75

కువ : తెగు + కువ > తేకువ - 5:98

గడ : విడు + గడ > విడుగడ - 7:12

ట : క్రిదు + ట > క్రిట - 8:63

చెమరు + ట > చెమట - 6:59

ఆవ్వరు + ట > ఆవ్వట - 8:32

పొందు + ట > పొంట - 6:122

టు : ఏయు + టు > ఏటు - 4:48

చెడు + టు > చేటు - 9:52

ఁత : ఈఁదు + ఁత > ఈఁత - 8:49

ఊఁదు + ఁత > ఊఁత - 3:10

చేయు + ఁత > చేఁత - 8:116

తలపోయు + ఁత > తలపోఁత - 8:76

వ్రాయు + ఁత > వ్రాఁత - 1:55

త : పొగడు + త > పొగడ్త - 10:93

దల : తెగు + దల > తెగుదల - 9:53

పము : పొలయు + పము > పొలపము - 8:55

పు : ఇంచు + పు > ఇంపు - 5:136

ఏడ్చు + పు > ఏడ్పు - 2:59

ఏచు + పు > ఏపు - 5:20

కుదుచు + పు > కుదుపు - 6:35

నెఱచు + పు > నెఱపు - 5:95

చూంచు + పు > చూంపు - 8:22

తలంచు + పు > తలంపు - 9:25

మఱచు + పు > మఱపు - 8:79

పాటు: నగు + పాటు > నగుబాటు - 10:11

పడుధాతువు మీద నుంచి పాటు ఏర్పడుతుంది.

ప్పి: దయ్యు + ప్పి > దప్పి - 6:144

వ: తెగు + వ > తెగువ - 8:114

దిగు + వ > దిగువ - 6:71

వడి: నడచు + వడి > నడవడి - 10:149

వలి: కాచు + వలి > కావలి - 6:76

వి: తనియు + వి > తనివి - 8:76

తెలియు + వి > తెలివి - 9:18

వు: ఉలియు + వు > ఉలివు - 5:117

కొలుచు + వు > కొలువు - 10:95

తడయు + వు > తడవు - 7:134

మను + వు > మనువు - 9:87

వెలుచు + వు > వెలువు - 1:55

అలయు + వు > అలవు - 3:9

చచ్చు + వు > చావు - 3:69

పుట్టు + వు > పుట్టువు - 4:26

వ్వు: నగు + వ్వు > నవ్వు - 7:95

నొచ్చు + వ్వు > నొవ్వు - 4:93

శబ్దపల్లవాల్లోని పడు ధాతువుకి 'పాటు', 'కాను' ధాతువుకి కోలు ఆదేశంగా వస్తాయి.

పాటు: అగపడు > అగపాటు - 10:12

ఆశ్చెరువడు > ఆశ్చెరువాటు - 8:5

కొందలపడు > కొందలపాటు - 6:80.

తలపడు > తలపాటు – 10:11

వెక్కసపడు > వెక్కసపాటు – 2:22

కోలు: ఇచ్చుకొను > ఇచ్చుకోలు – 8:133

ఎత్తుకొను > ఎత్తుకోలు – 10:57

తద్ధితాలు: నామవాచకాల నుండి నిష్పన్నమైన నామాలను తద్ధితాలు అంటారు. ఈ తద్ధిత ప్రత్యయాలు భావార్థ, స్వార్థ, మత్వర్థ, తద్ధర్మార్థాల్లో వస్తాయి.

భావార్థం:

ఇమి: చెలిమి – 8:38 (చెలి+ఇమి)

మగఁటిమి – 5:109 (మగ+ఇమి)

పేఁడిమి – 7:102 (పేఁడి+ఇమి)

తనము: చులకఁదనము – 6:61 (చులక + తనము)

చిక్కఁదనము – 9:88 (చిక్క + తనము)

పసఁదనము – 10:156 (పస + తనము)

బెడిదంపుఁదనము – 4:22 (బెడిదము + తనము)

న: తెల్లన – 1:55 (తెల్ల+న)

ఒయ్యన – 4:3 (ఒయ్య+న)

చయ్యన – 7:22 (చయ్య+న)

మెల్లన – 9:71 (మెల్ల-న)

విడి: విచ్చలవిడి – 1:62[1] (విచ్చలు+విడి)

టి: ఒంటి – 9:35, 4:45.

ఒండు – అంత్యవర్ణం లోపిస్తుంది.

ఱికము: చుట్టఱికము – 3:95. (చుట్టము + ఱికము)

స్వార్థం:

అడి : క్రొఱడి - 9:87 (క్రొఱు + అడి)

అము : చెలువము - 4:86 (చెలువు + అము)

ఇదము: ఒప్పిదము - 1:15 (ఒప్పు + ఇదము)

పెల్లిదము - 3:23 (పెల్లు + ఇదము)

ఇడి : బలువిడి - 1:42 (బలువు + ఇడి)

కట్టిడి - 5:106 (కట్టు + ఇడి)

ఇక : అగ్గలిక - 5:123 (అగ్గలము + ఇక)

ఉమ్మలిక - 9:27 (ఉమ్మలము + ఇక)

ఉక : నెలఁతుక - 8:76 (నెలఁత + ఉక)

పడఁతుక - 6:62 (పడఁతి + ఉక)

పొలఁతుక - 6:61 (పొలఁతి + ఉక)

మంచుక - 3:26 (మంచు + ఉక)

మెల్తుక - 10:131 (మెలఁత + ఉక)

కాఁడు: రిత్తగాఁడు - 3:92 (రిత్త + కాఁడు)

పరికాఁడు - 7:55 (పరి + కాఁడు)

మతుబర్థం:

అరి : వెరవరి - 8:28 (వెరవు + అరి)

నేర్పరి - 5:81 (నేర్పు + అరి)

అ : చెలువ - 8:59 (చెలువు + అ)

ధర్మార్థం:

కాలఁడి : లతనకాలఁడి - 7:60 (లతన + కాలఁడి)

బంటి : పుక్కిటిబంటి - 8:75 (పుక్కిలి + బంటి)

కుత్తుకబంటి - 3:63 (కుత్తుక + బంటి)

స్త్ర్యర్థంలో:

తె: ఒక్కతె - 8:36 (ఒక్క + తె)

ఆలు: కోడలు - 6:64 (కొడుకు + ఆలు)

భావార్థకాలు (Verbal Nouns): క్రియాధాతువులకు ట, డ అనే ప్రత్యయాలు చేరడంవల్ల భావార్థకాలు ఏర్పడుతున్నాయి.

ట: ఇడుట - 4:96 (ఇడు + ట)

ఒనర్చుట - 9:28 (ఒనర్చు + ట)

పోలుట - 3:5 (పోలు + ట)

నిలుచుట - 7:28 (నిలుచు + ట)

డ: ఎక్కుడు - 1:44 (ఎక్కు + డు)

నన్నయ[2], నన్నెచోడుల[3] భాషలో ట, డు అనే రెండు వర్ణాలతోను భావార్థక రూపాలున్నాయి. కాని నాచన సోమని[4] కాలంలో 'ట' కంటె 'డు' తో కూడి రూపాలు తక్కువ. అదే విధంగా తిక్కనలో కూడ.

వ్యతిరేక భావార్థకాలు: క్రియా ధాతువుకి 'అమి' అనే ప్రత్యయం చేరడంవల్ల వ్యతిరేక భావార్థకాలు ఏర్పడుతున్నాయి.

చాలమి - 7:94 (చాలు + అమి)

ఒప్పమి - 9:6 (ఒప్పు + అమి)

పోలమి - 10:56 (పోలు + అమి)

## తత్సమపదనిర్మాణము (Formation of Tatsamas)

సంస్కృతంలో శబ్దాన్ని అనుసరించి లింగవిభజన రూపొందగా తెలుగులో అర్థాన్ని అనుసరించి లింగవాచక విభాగమేర్పడినది. లింగనిర్మాణంలో ఇలాంటి భేదం ఉండటంవల్ల సంస్కృతప్రాతిపదికలకు తెలుగులో లింగబోధకప్రత్యయాలు చేరి తత్సమాలు ఏర్పడుతున్నాయి. సంస్కృతంలోని ప్రకృతులు తత్సమంలో ప్రకృతులయ్యేటప్పుడు కొన్ని చోట్ల కొన్ని మార్పులకు లోనవుతాయి. వాటిని

గమనించినట్లయితే తత్సమ పదాల రూపసాధనక్రమం సులభంగా తెలుస్తుంది. నిర్వచనోత్తర రామాయణంలోని తత్సమ పదనిర్మాణం ఇక్కడ ఉదాహరించబడుతుంది.

అజంత ప్రాతిపదికలు:

అకారాంత మహద్వాచకాలు:- సంస్కృతంలోని పుంలింగ ప్రాతిపదికలు సాధారణంగా తెలుగులో మహద్వాచకాలైనప్పుడు వాటికి '-ండు/ ఁడు' అనే లింగబోధక ప్రత్యయాలు చేరతాయి. అప్పుడు స్వరసామరస్యం (Vowel Harmony) వల్ల ప్రాతిపదికాంతమైన అకారం ఉకారంగా మారుతుంది.

1. పరుష పరాక్రముండు - 1:28
2. కేశవ సన్నిభుండు - 1:32
3. లక్ష్మణుండు - 1:72
4. రఘునందనుండు - 1:84
5. యశోధనుండు - 1:23
6. బుధనిస్తారకుఁడు - 1:23
7. దశరథ భూపాలుఁడు - 1:64
8. గంభీరుఁడు - 1:86 మొ॥

అకారాంత పుంలింగ శబ్దాలు కొన్ని మహద్వాచకాలైనప్పుడు వాటికి ఏ లింగబోధక ప్రత్యయాలు చేరకుండా కూడా రూపాలు ఏర్పడతాయి.

మాత - 2:100

మాంధాత - 10:33.

3. సుర, అసుర శబ్దాలు వ్యస్తంగా ఉన్నప్పుడు వాటికి స్త్రీత్వం వైకల్పికంగా వస్తుంది. కాని సంస్కృత సమాసంలో మాత్రం స్త్రీతుల్యత్వం నిత్యంగా రాదు. సురశబ్దానికి ఏకవచన ప్రయోగం లేదు. కాగా అసుర శబ్దం ఏకబహువచనాలు రెంటిలోనూ ప్రయోగించబడుతుంది.

సుర:

సురలు - 7:123

సురులు - 2:45

అసుర:

అసుర - 5:25

అసురలు - 1:75

అసురులు - 7:148

సమాసం:

మహీసురులు - 10:133

వసుమతీసురులు - 10:32

అనేకభూసురులు - 3:78

వికటప్రమథాసురులు - 4:62

రావణాసురుడు - 5:48.

ఇకారాంత మహద్వాచకాలు: సంస్కృతంలోని ఇకారాంత పుంలింగ ప్రాతిపదికలు తత్సమాలైనప్పుడు ఎలాంటి మార్పుని పొందవు. లింగ బోధక ప్రత్యయం కూడ చేరదు.

ధూర్జటి - 2:93 మౌని - 3:51

హరి - 7:2 కపి - 7:103

వాల్మీకి - 8:126.

ఉకారాంత మహద్వాచకాలు: సంస్కృతంలోని ఉకారాంత పుంలింగ ప్రాతిపదికలు తత్సమాలైనప్పుడు '-వు' వర్ణకంగాని -ండు / -ఁడు ప్రత్యయంగాని అంతమందు చేరుతుంది.

-వు: ప్రభువు - 3:98 గురువు - 2:15

శత్రువు - 10:78 రఘువు - 1:21

-ండు: ఇక్ష్వాకుండు - 1:20

కరికాలక్ష్మివిభుండు - 1:26

విష్ణుండు - 3:5.

-ఁడు: గురుఁడు - 9:29

విష్ణుఁడు - 5:21

శత్రుఁడు - 7:18

'రాము' శబ్దానికి 'వు' వర్ణకం చేరదు. రాము - 7:102.

'మను, కేతు' శబ్దాలు తత్సమాలైనప్పుడు -ండు/-ఁడు చేరినరూపాలు కానరావు. వీటికి ఎల్లప్పుడు 'వు' అంతంలో చేరుతుంది.

మనువు - 1:19 - కేతువు - 9:25

ఋకారాంత మహద్వాచకాలు: ఋకారాంత సంస్కృత ప్రాతిపదికలు తత్సమాలైనప్పుడు ప్రథమైకవచనంలోని దీర్ఘం హ్రస్వమౌతుంది.

శూర్పణఖాభ్రాతా > శూర్పణఖాభ్రాతా > శూర్పణఖాభ్రాత - 7:40

ఫలదాతా > ఫలదాతా > ఫలదాత - 5:11

త్రిదికర్తా > త్రిదికర్తా > త్రిదికర్త - 5:11

సంస్కృతంలోని కొన్ని ఋకారాంత పుంలింగ ప్రాతిపదికలు తత్సమాలైనప్పుడు లింగబోధక ప్రత్యయంకూడ చేరుతుంది.

సవితృఁడు - 10:162

మహతీవాచకాలు: సంస్కృతంలోని ఆకారాంత ఈకారాంత స్త్రీలింగ ప్రాతిపదికల్లోని దీర్ఘాచ్చులు తత్సమాలైనప్పుడు హ్రస్వమౌతాయి. ఆ > అ.

భారతీకన్యకా > భారతీకన్యక - 1:3

వనితా > వనిత - 1:72

శూర్పణాఖా > శూర్పణఖ - 1:75

దేవతా > దేవత - 2:75

ముగ్ధా > ముగ్ధ - 9:53

ఈ > ఇ.

భారతీ > భారతి - 3:79

వాణీ > వాణి - 3:80

మైథిలీ > మైథిలి - 9:52

బాలకీ > బాలకి - 3:42

సుందరీ > సుందరి - 2:83

దీర్ఘాచ్చు అంతమందున్న ఏకాచ్చు సంస్కృతప్రాతిపదికలు తత్సమాలైనప్పుడు ఎలాంటి మార్పుని పొందవు.

శ్రీ - 2:90 స్త్రీ - 4:21

సంస్కృతంలోని ఇకారాంత స్త్రీలింగ ప్రాతిపదికలు ఎలాంటి మార్పుని పొందకుండానే తెలుగులో మహతీ వాచకాలవుతాయి.

దితి - 3:96, అదితి - 3:96.

మహతీతర అమహద్వాచకాలు: అదంత సంస్కృతప్రాతిపదికలు నపుంసకలింగాలైనా, లేదా పుంలింగాలైనా అవి తెలుగులో అమహద్వాచకాలను తెలియజేసేటప్పుడు వాటికి -'ము, - మ్ము / - ంబు' అనే ప్రత్యయాలు చేరతాయి.

నపుంసకలింగాలు:

ఉ: చిత్రము - 1:3

సౌరభము - 1:5

తెలుగు కవిత్వము - 1:7

తాత్పర్యము - 1:10

భూచక్రము - 1:24

మ్ము: శౌర్యమ్ము - 2:16
ఉచితమ్ము - 2:28
ప్రియమ్ము - 6:28
ఇందుబింబమ్ము - 6:51

ంబు: ప్రకటంబు - 1:5
హృదయంబు - 1:6
సామర్థ్యంబు - 1:34
శృంగారంబు - 1:43

పుంలింగాలు:

ము: ప్రకారము - 1:14
వంశము - 1:17
అవగాహనము - 1:50

మ్ము: అభ్యుదయమ్ము - 1:45
అమరశ్రేష్ఠ నివహమ్ము - 2:40
సమ్మోదమ్ము - 2:55
హాస్యమ్ము - 10:6
కోపమ్ము - 10:6.

ంబు: హాసంబులు - 1:7
మోదంబు - 1:24
నిజదర్పంబు - 1:34
విషాదంబు - 6:4
అనురాగంబు - 6:59

ఈ క్రింది నపుంసకలింగ పుంలింగ శబ్దాలకి ము వర్ణకం కాని చోట్ల కనిపించదు.

| ము వర్ణకం రాని రూపాలు | ము వర్ణకం వచ్చిన రూపాలు |
|---|---|
| **నపుంసక లింగాలు:** | |
| వర్ణన - 1:15 | — |
| బిరుదు - 1:28 | — |
| స్ఫురణ - 6:85 | విస్ఫురణము - 6:145 |
| అవారణ - 6:107 | అవారణము - 8:18 |
| విచక్షణ - 7:68 | — |
| గణన - 7:148 | — |
| కీర్తన - 10:77 | బంధనము - 6:145 |
| **పుంలింగాలు:** | |
| పులకలు - 7:12 | పులకములు - 10:140 |
| రక్షోవధ - 3:3. | — |

నపుంసకలింగ శబ్దమైన 'మిత్ర' శబ్దం మహదాచకమైనప్పుడు దానికి 'ండు' అనే లింగబోధక ప్రత్యయం చేరుతుంది.

అకుటిల చిత్రప్రచార వారి మిత్రుండు - 1:87.

సంస్కృతంలోని స్త్రీలింగ ప్రాతిపదికలు తెలుగులో అమహదాచకాలైనప్పుడు వాటికి ఏ ప్రత్యయం చేరదు.

శీఘ్రత - 7:46

బల నిర్జరేశ్వరాకారత - 7:53

నిర్దయత - 7:55

సలిల కణార్ద్రత - 7:102

అకారాంత ప్రాతిపదికలైన రూప, నగర శబ్దాలకి -ము/-ంబు ప్రత్యయాలు చేరతాయి. ఆ విధంగా ఈ ప్రత్యయాలు చేరని ఎడల ప్రాతిపదికాంతంలోని అకారం ఉకారంగా మారుతుంది. అప్పుడింక ఏ ప్రత్యయం

చేరదు

రూపము - 6:53 | రూపు - 8:80

రూపంబు - 4:17

నగరము - 2:76 | నగరు - 8:110

నగరంబు - 1:46

<u>ఇదంతాలు</u>: సంస్కృతంలోని ఇకారాంత పుంలింగ స్త్రీలింగ ప్రాతిపదికలు తెలుగులో అమహద్వాచకాలైనప్పుడు వాటికి ఏ ప్రత్యయం చేరదు.

<u>పుంలింగాలు</u>: రజతాద్రి - 6:26
జలనిధి - 6:86

<u>స్త్రీలింగాలు</u>: దీప్తి - 6:46
కిరీటఘృణి - 6:30.
మహీజ - 1:76
మధుపావళి - 1:62
బహురత్నవితతి - 1:50.

<u>ఉదంతాలు</u>: సంస్కృతంలో ఉకారాంతాలైన నపుంసకలింగ పుంలింగ స్త్రీలింగ ప్రాతిపదికాలు తెలుగులో అమహద్వాచకాలైనప్పుడు వాటికి 'వు' వర్ణకం చేరుతుంది.

<u>నపుంసకలింగాలు</u>: వస్తువు - 1:56

<u>పుంలింగాలు</u>: మృత్యువు - 1:42
దుఃఖహేతువు - 8:124
బిందువు - 6:42

<u>స్త్రీలింగాలు</u>: తనువు - 10:5

వకారాంత. స్త్రీలింగమైన 'దివ్' శబ్దం తత్సమంగా మారేప్పుడు 'దివి' అనే సప్తమ్యంతరూపంగా నిష్పన్నమవుతుంది.

దివ్ > దివి - 7:45

సంస్కృతంలో ఆకారాంత, ఈకారాంత స్త్రీలింగ ప్రాతిపదికలు తెలుగులో అమహద్వాచకాలైనప్పుడు అవి హ్రస్వాంతాలు అవుతాయి.

ఆకారాంత స్త్రీలింగాలు:

పాంథకళత్రాభిఖ్యా > పాంథకళత్రాభిఖ్య - 1:35
కథా > కథ - 1:45
నిద్రా > నిద్ర - 6:43
సత్సేవా > సత్సేవ - 10:135

ఈకారాంత స్త్రీలింగాలు:

ధరణీ > ధరణి - 1:24
కావేరీ > కావేరి - 1:26
వీథీ > వీథి - 1:62
పృథివీ > పృథివి - 5:116
కౌముదీ > కౌముది - 6:54

ఆకారాంత స్త్రీలింగ ప్రాతిపదికలు కొన్నిచోట్ల అమహద్వాచకాలైనప్పుడు హ్రస్వాంతాలైన తరువాత వాటికి ము వర్ణకం వచ్చిన రూపాలు కూడ ఉన్నాయి.

మహోల్కములు - 2:98 - ఉల్కలు - 3:56

## హలంత ప్రాతిపదికలు

హలంత శబ్దాలు తత్సమాలుగా ఏర్పడేప్పుడు చాలవరకు ప్రథమైకవచన రూపాలే ప్రాతిపదికలుగా గ్రహింపబడుతాయి. కొన్నిచోట్ల ద్వితీయైకవచనంలోని చివరి 'మ్' లోపించిన రూపాలు

కూడా ప్రాతిపదికలుగా వ్యవహరింపబడుతున్నాయి.

<u>మహద్వాచకాలు:</u>

<u>నకారాంత ప్రాతిపదికలు:</u> నకారాంత ప్రాతిపదికల ప్రథమైకవచన రూపాల్లోని తుది దీర్ఘం హ్రస్వమై తత్సమరూపాలు ఏర్పడుతున్నాయి.

విశ్వకర్మన్ > విశ్వకర్మా > విశ్వకర్మ - 2:48
బ్రహ్మన్ > బ్రహ్మా > బ్రహ్మ - 6:83
పరిశ్రమవేదిన్ > పరిశ్రమవేదీ > పరిశ్రమవేది. 1:4
విభవభాసిన్ > విభవభాసీ > విభవభాసి - 1:27
శూలిన్ > శూలీ > శూలి - 2:13
సురద్రోహిన్ > సురద్రోహీ > సురద్రోహి - 3:81

నకారాంత ప్రాతిపదికల్లోని ప్రథమైకవచనరూపాల్లోని తుది దీర్ఘం హ్రస్వమై వాచకప్రత్యయం చేరుతుంది.

దుర్జనతానిగ్రహతత్పరాత్మన్ > దుర్జనతానిగ్రహతత్పరాత్మా > దుర్జనతానిగ్రహతత్పరాత్ముడు - 1:24
నిర్ఘృణాత్మన్ > నిర్ఘృణాత్మా > నిర్ఘృణాత్ముడు - 1:71
సహస్రధామన్ > సహస్రధామా > సహస్రధాముడు - 2:1

'రాజన్' శబ్ద ప్రథమైకవచనంలోని తుది దీర్ఘం హ్రస్వమై ఉదంతత్వాన్ని పొందుతుంది.

రాజన్ > రాజా > రాజు - 1:33.

జకార, తకార, దకార, సకారాంత శబ్దాల ద్వితీయైకవచనాల్లోని తుది మకారం లోపించగా ఏర్పడిన ప్రాతిపదికాంతమైన అకారానికి ఉకారం వచ్చి విభక్తి ప్రత్యయం చేరుతుంది.

జ: ఋత్విజమ్ > ఋత్విజులు - 10:103
త: బలవంతమ్ > బలవంతుడు - 2:73

మాల్యవంతమ్ > మాల్యవంతుఁడు - 2:73

పుణ్యవంతమ్ > పుణ్యవంతుఁడు - 6:149

ధీమంతమ్ > ధీమంతుఁడు - 6:149

హనుమంతమ్ > హనుమంతుఁడు - 7:121

బుద్ధిమంతమ్ > బుద్ధిమంతుఁడు - 7:127

ద: కళావిదమ్ > కళావిదుఁడు - 1:13

అఖిలవిద్యావిదమ్ > అఖిలవిద్యావిదుఁడు - 2:38.

స: దివౌకసమ్ > దివౌకసులు - 1:22

విశ్రవసమ్ > విశ్రవసుండు - 2:31

ప్రాచేతసమ్ > ప్రాచేతసుఁడు - 10:109

ఋక్షరజసమ్ > ఋక్షరజసుండు - 7:129

తకారాంతమైన ఇంద్రజిత్, సకారాంతాలైన 'వేధస్, అర్చిస్' శబ్దాల్ని చివరి తకార సకారాలు లోపించి మహద్వాచక రూపాలు ఏర్పడుతున్నాయి.

ఇంద్రజిత్ > ఇంద్రజి - 1:81

వేధస్ > వేధ - 5:56

సప్తార్చిస్ > సప్తార్చి - 8:139

<u>స్త్రీలింగప్రాతిపదికలు</u>:- సకారాంత ప్రాతిపదికల తుది సకారం లోపిస్తుంది

అప్సరస్ > అప్సర - 6:69

<u>అమహద్వాచకాలు</u>:- జకారాంత స్త్రీలింగ ద్వితీయైకవచన ప్రాతిపదికల్ని తుది మకారం లోపించి అమహద్వాచక రూపాలు ఏర్పడుతున్నాయి.

ఘోరరుజులు - 5:40

తకారాంత పుంలింగ ప్రాతిపదిక తత్సమమైనప్పుడు దాని ద్వితీయైక వచనంగాని తుది మకారం లోపించగా దానికి లింగబోధక ప్రత్యయం

చేరి అమహద్వాచకరూపం ఏర్పడుతుంది.

హిమవంతంబు - 5:4

తకారాంత నపుంసకలింగప్రాతిపదికల్లోని చివరితకారం లోపించగా దానికి విభక్తిప్రత్యయంచేరి అమహద్వాచకరూపాలుఏర్పడతాయి.

జగము - 1:24    జగంబు - 2:43

ద్ కారాంత స్త్రీలింగప్రాతిపదికల ద్వితీయా విభక్త్యేకవచనంలోని చివరి 'మ్' కారం లోపించగా విభక్తిప్రత్యయం చేరి, చేరక అమహద్వాచకాలు ఏర్పడుతున్నాయి.

విభక్తిప్రత్యయం చేరినరూపాలు:

ముద్: ముదమ్ > ముదంబు - 1:84

" " > ముదము - 2:41

విభక్తిప్రత్యయం చేరనిరూపాలు:

సంపద్: సంపదమ్ > సంపద - 1:85

ఆపద్: ఆపదమ్ > ఆపద - 7:123

నకారాంత పుంలింగశబ్దాలు అమహత్తులను బోధించేటప్పుడు వాటి ప్రథమైకవచనంలోని దీర్ఘానికి హ్రస్వం వచ్చి అమహద్వాచకరూపాలు ఏర్పడతాయి. వాటికి లింగబోధకప్రత్యయం వైకల్పికంగా చేరుతుంది

ప్రత్యయం చేరినరూపం:

మహిమన్ > మహిమా > మహిమ - 1:38

ప్రత్యయం చేరనిరూపం:-

గరిమన్ > గరిమా > గరిమ - ంబు - 2:29

నకారాంత నపుంసకలింగ శబ్దాలు అమహత్తులను బోధించేటప్పుడు వాటిప్రథమైక వచనంలో లింగబోధకప్రత్యయం చేరుతుంది.

మన్మథనామంబు - 1:35 < ... నామ < ... నామన్

భవ్యనామము - 2:31 < భవ్యనామ < భవ్యనామన్

జన్మము - 4:4 < జన్మ < జన్మన్

పర్వము - 7:102 < పర్వ < పర్వన్

శకారాంత ప్రథమైకవచన ప్రాతిపదికల తుది వర్ణానికి ఉత్వ దీర్ఘాలు వస్తాయి. ఆకారాంత స్త్రీలింగ శబ్దం యొక్క తుది దీర్ఘం హ్రస్వమై కూడా రూపాలు ఏర్పడతాయి.

దిక్కు - 2:4

దిశా > దిశ · 3:4

హ్రస్వోకారం ఉపధగా కలిగిన సకారాంత పుంలింగ ప్రాతిపదికల తుది సకారం లోపించి దానికి ప్రథమైకవచనంగా చేరగా అమహద్వాచక రూపం ఏర్పడుతుంది.

జటాయుస్ > జటాయువు - 1:79

సకారాంత నపుంసకలింగ ప్రాతిపదికలలోని చివరి సకారం లోపించి దానికి -ము/-ంబు చేరగా అమహద్వాచక రూపాలు ఏర్పడతాయి.

| | |
|---|---|
| తపము - 5:34 | |
| మనము - 1:10 | మనంబు - 2:26 |
| ఉరము - 4:55 | ఉరంబు - 1:37 |
| నభము - 3:14 | నభంబు - 7:56 |
| శిరము - 3:24 | శిరంబు - 3:67 |
| తేజము - 3:60 | - |
| వక్షము - 5:14 | వక్షంబు - 7:114 |
| తమము - 6:39 | తమంబు - 6:109 |

## తద్భవాలు

తెలుగుభాష మీద పూర్వకాలం నుంచి ఆర్యభాషల ప్రభావం ఉంది. సంస్కృతప్రాకృతాల ప్రభావం మరీ అధికంగా ఉందని వేరే చెప్ప నక్కర్లేదు. ఈ ప్రభావం 'తెలుగు సంస్కృత భాషాజన్యం' అని మనం చాల కాలం దృఢంగా నమ్మిన భాషా సిద్ధాంతానికి దారితీసింది. ఈ సంస్కృత ప్రాకృత భాషలనుంచి శబ్దాలు తెలుగులోకి తత్సమ తద్భవ రూపాలుగా ప్రవేశించినాయి. పదాలు కేవలం ప్రత్యయాలను మాత్రం గ్రహించి శాబ్దికంగా ఏ మార్పును పొందనట్లయితే వాటిని తత్సమాలని శాబ్దికమైన మార్పుని పొందినట్లయితే వాటిని తద్భవాలని అంటారు. ఈ తద్భవాలను నిరూపించేటప్పుడు సంస్కృతప్రాకృత సమీప మాతృకలని స్వీకరించాలి. ఈ తద్భవాలను సంస్కృతభవాలని ప్రాకృతభవాలని రెండు రకాలుగా విభజించవచ్చు. నిర్వచనోత్తర రామాయణ భాషలోని తద్భవాలు ఏర్పడే విధానం గురించి చర్చించ బడుతుంది.

### I ప్రాకృతసమ ప్రాకృతభవముల ధ్వని పరిణామం:

**పదాది స్వరాలు:**

అ > అ. సమీప మాతృకలోని పదాది అకారం తెలుగులో అకారంగానే నిలుస్తుంది.

| సంస్కృతం. | ప్రాకృతం. | తెలుగు |
|---|---|---|
| అంతః | అంతో | అందము - 6:128 |
| అకృష్టమ్ | అకట్ఠ | అకటు - 2:59 |
| అక్ష | అక్ఖ | అక్కు - 2:24 |
| అగ్రియ, అగ్ర్య | అగ్గ | అగ్గము - 5:104 |
| అగ్ర + ల | అగ్గల | అగ్గలము - 5:112 |

| | | |
|---|---|---|
| అగ్ని | అగ్గి, అగ్గి | అగ్గి - 3:63 |
| అటవీ | అడవీ | అడవి - 9:51 |
| అలీక | అలియ, అలిగ<br>అలీయ | అలి - 4:84 |
| అనీక | అణీయ<br>అణీయ | అని - 2:12 |
| అనుకూలమ్ | అణుగూల | అనుగులము - 8:105 |
| ఆర్య | అయ, అయ్య | అయ్య - 5:7 |

పదాది మకారలోపం: సమీపమాతృకలలోని పదాది మకారం లోపించి అజాది రూపంగా తెలుగులో ఏర్పడుతుంది.

| సంస్కృతం | ప్రాకృతం | తెలుగు |
|---|---|---|
| మాంసః | మాంసో | అంచ - 8:29 |

ఆ > ఆ. సమీపమాతృకలలోని పదాది 'ఆ'కారం తెలుగులో ఆకారంగానే ఉంటుంది.

| సంస్కృతం | ప్రాకృతం | తెలుగు |
|---|---|---|
| ఆకాశః | ఆకాస | ఆకసము - 2:98 |
| ఆజ్ఞా | ఆణ, ఆణా | ఆన - 8:122 |
| ఆజ్ఞప్తి | ఆణత్తి | ఆనతి - 4:31 |
| ఆలావర్తః | ఆలావట్ట | ఆలవట్టంబు - 8:62 |
| ఆశా | ఆసా | ఆస - 4:42 |

ఇ > ఇ. సమీపమాతృకలలోని ఇకారం తెలుగులో ఇకారంగానే ఉంటుంది.

| సంస్కృతం | ప్రాకృతం | తెలుగు |
|---|---|---|
| స్త్రీ | ఇత్థీ | ఇంతి - 9:47 |

ఈ>ఈ. సమీపమాతృకలోని 'ఈ' కారం తెలుగులో ఈకారంగానే ఉంటుంది.

| సంస్కృతం. | ప్రాకృతం. | తెలుగు - |
|---|---|---|
| ఈర్ష్య | గఃసిగ | గఃసు - 6:13 |

అ>ఉ. సమీపమాతృకలోని పదాది అకారం తెలుగులో కొన్ని చోట్ల ఉకారంగా మారుతుంది.

| సంస్కృతం | ప్రాకృతం. | తెలుగు |
|---|---|---|
| అంగులీయక | అంగుళీయ | ఉంగరము - 1:83 |
| అంగుష్ఠ | అంగుట్ఠ | ఉంగటము - 4:92 |

ఉ>ఉ. కొన్ని చోట్ల సమీపమాతృకలోని పదాది ఉకారం తెలుగులో ఉకారంగానే ఉంటుంది.

| సంస్కృతం. | ప్రాకృతం | తెలుగు |
|---|---|---|
| ఉత్క్షేప | ఉక్ఖేవ | ఉక్కివంబు - 4:42 |
| ఉద్భావ | ఉద్భా | ఉద్భవిడి - 5:80 |
| ఉత్పత్తిః | ఉప్పత్తి | ఉప్పతిల్లు - 3:18 |
| ఉష్మన్, ఊష్మన్ ఊష్మక, ఊష్మా | ఉమ్హా, ఉమ్హా | ఉమ్మలము - 8:134 |
| ఉరు | ఉరు | ఉరు(వు) - 2:80 |

ఎ>ఎ. సమీపమాతృకలోని పదాది ఎకారం తెలుగులో ఎకారంగానే ఉంటుంది.

| సంస్కృతం. | ప్రాకృతం. | తెలుగు |
|---|---|---|
| ఎకస్థ | ఎక్కట్ఠ | ఎక్కటి - 6:63 |

ఏ>ఏ. సమీపమాతృకలోని ఏకారం తెలుగులో ఏకారంగానే ఉంటుంది.

| | | |
|---|---|---|
| ఏకాంత | ఏకంత | ఏకతంబు - 8:110 |

ఒ > ఒ. సమీప మాతృకలలోని పదాది ఒకారం ఒకారంగానే ఉంటుంది

ఉపాధ్యాయః  ఒజ్ఝఅ  ఒజ్ఝ - 7:128

అవ > ఓ:

అపర, అవర  అవర  ఓర - 3:15

ఉవ > ఓ: సమీపమాతృకలలోని 'ఉవ' ఓకారంగా మారుతుంది.

ఉపలాయ  ఉవలా  ఓలము - 4:60

ఓ > ఓ. సమీపమాతృకలలోని పదాది ఓకారం ఓకారంగానే కాని పదాల్లో ఉంటుంది.

ఓలిః  ఓలి  ఓలి - 8:49

<u>పదాది వ్యంజనాలమీది స్వరాల మార్పు:</u>

అ > అ. సమీప మాతృకలలోని పదాది అకారం అకారంగానే ఉంటుంది.

| | | |
|---|---|---|
| కల్ప | కప్ప | కప్పము - 5:72 |
| ఖనిః | ఖణీ | గని - 1:61 |
| స్తన | థణ | చను - 8:78 |
| యజ్ఞ | జణ్ణో, జన్న | జన్నము - 5:128 |
| తరంగః | తరంగో | తరఁగ - 8:53 |
| దలమ్ | దలం | దడము - 1:44 |
| పద్యా | పజ్జా | పజ్జ - 8:57 |
| భంగః | భంగ | బన్నము - 6:12 |
| మతిః | మది | మది - 6:57 |
| రాక్షసీ | రక్ఖసీ | రక్కసి - 5:121 |
| లజ్జా | లజ్జా | లజ్జ - 8:32 |
| శంఖలా | సంఖలిఅ | సంకలియ - 8:65 |

ఓ > ఉ. సమీప మాతృకలోని 'ఓ' తెలుగులో ఉకారంగా మారుతుంది

| | | |
|---|---|---|
| యౌవన | జోవ్వణామ్<br>జోవ్వనమ్ | జువ్వనము - 2:61 |

ఆ > ఆ. సమీప మాతృకలోని 'ఆ' కారం తెలుగులో ఆకారంగానే ఉంటుంది.

| | | |
|---|---|---|
| దాయాదః | దాయాద | దాయలు - 3:97 |
| పాటీ | పాడీ | పాడి - 3:53 |
| బాలిశః | బాలిస | పాలసుండు - 10:77 |
| మాంస | మాంసా | మంసు - 9:42 |
| రాజపుత్రః | రాఉత్తో | రావుతు - 3:19 |
| శాణః | సాణా | సాన - 6:43 |

అ > ఆ. సమీప మాతృకలోని అకారం తెలుగులో ఆకారంగా మారుతుంది.

| | | |
|---|---|---|
| నప్త్రీ | ణత్తీ | నాతి - 5:21 |
| సార్థ | సట్ట | సాటి - 3:61 |

ఇ > ఇ. సమీప మాతృకలోని 'ఇ' తెలుగులో 'ఇ' గా ఉంటుంది.

| | | |
|---|---|---|
| చిత్ర | చిత్త | చిట్ట - 7:99 |
| తీక్ష్ణ | తిణ్హా | తిన్నని - 7:95 |
| స్థిర | థిర | తిరంబు - 5:51 |
| పిండః | పిండో | పిండు - 3:21 |
| విరుద, బిరుద | బిరుదం | బిరుదు - 5:40 |
| విజ్ఞాపన | విణ్ణప్పం | విన్నపము - 10:153 |
| సింహః | సింఘు | సింగము - 10:29 |
| రిక్తః | రిత్త | రిత్త - 6:83 |

ఇ > ఈ. సమీప మాతృకలోని 'ఇ' తెలుగులో 'ఈ' గా మారుతుంది.

| | | |
|---|---|---|
| పింజమ్ | పింజ | పీఁచము - 9:86 |

ఈ > ఈ.

| | | |
|---|---|---|
| వీర, వీర్యమ్ | వీర | బీరము - 4:84 |

ఋ > ఉ.

| | | |
|---|---|---|
| పృథివీ, పృథ్వీ | పుఢవి, పుఢవీ | పుడమి - 5:118 |
| ముగ్ధ } ముగ్ధా | ముద్ధ } ముగ్ధా | ముద్దియ - 10:142 |

ఇ > ఎ.

| | | |
|---|---|---|
| దిశా | దిసా, దిసి | దెస - 4:35 |
| నిభః, నిభమ్ | ణిభ | నెపంబు - 8:21 |

ఏ/ఇ > ఎ.

| | | |
|---|---|---|
| స్నేహా | ణేహా | నెయ్యము - 10:92 |

ఏ > ఎ.

| | | |
|---|---|---|
| చేటికా, చేటీ | చేడిఆ, చేడీ | చేడియ - 6:20 |
| దేవః | దెవ్వో, దేవ | దేవర - 7:42 |
| మర్యా, మిరా | మేరా | మేర - 8:117 |

ఆ > ఎ.

| | | |
|---|---|---|
| రామా | లామ | లేమ - 8:80 |

ఒ > ఒ.

| | | |
|---|---|---|
| కుండల | గొండలం } గుండలం | కొండలము - 5:5 |

ఓ > ఒ.

| | | |
|---|---|---|
| ధుర్య, ధౌరేయ | ధోరేయ | దొర - 4:32 |
| మహౌఘః | మోహారం | మొగ్గరము - 5:123 |

ఉ > ఒ.

| | | |
|---|---|---|
| ముఖం | ముఖమ్ | మొగంబు - 8:88 |

ఓ > ఓ.

| | | |
|---|---|---|
| కోణః | కోణ | కోన - 9:89 |
| ద్వయం | దో ఇ | దోయి - 5:14 |

అపదాదిస్వరాల మార్పులు :-

ఆ > అ.

| | | |
|---|---|---|
| ఆకాశః | ఆకాస | ఆకసము - 2:98 |
| ఆలావర్తః | ఆలావట్ట | ఆలవట్టంబు - 8:62 |
| శబ్దాల | సద్దాల | చదలు - 6:48 |
| పతాకా, పటాకా | పడాగా | పడగ 6:91 |
| ప్రయాణమ్ | పయాణం | పయనము - 5:96 |

అ > ఇ.

| | | |
|---|---|---|
| ఆయత్త | ఆయత్త | ఆయితము - 4:44 |

ఈ > అ.

| | | |
|---|---|---|
| అంగులీయ / అంగులీయక | అంగురీయ | ఉంగరము - 1:83 |

ఊ > ఉ.

| | | |
|---|---|---|
| అనుకూలం | అణుగూల | అనుగులంబు - 8:105 |

ఏ > ఇ.

| | | |
|---|---|---|
| ఉత్క్షేప | ఉక్ఖేవ | ఉక్కివంబు - 4:42 |

ఓ > ఒ.

| | | |
|---|---|---|
| సంతోష | సంతోస | సంతొసము - 7:14 |

ఓ > అ.

| | | |
|---|---|---|
| సంతోష | సంతోస | సంతసంబు - 4:98 |

<u>పదాది హల్లులు:</u>

| | | | |
|---|---|---|---|
| క>క. | కర్త్రీ | కత్తెరా | కత్తె - 5:17 |
| ఖ>క. | ఖండః | ఖండ | కండ - 5:106 |
| గ>క. | గుందల | గొందలం<br>గుందలం } | కొందలము - 5:59 |

సమీప మాతృకలోని పదాది నాదస్పర్శాలు కల రూపాలను శ్వాసస్పర్శ రూపాలుగా ఎరవు తెచ్చుకోవడం తెలుగు భాషలోని ప్రాచీనమైన లక్షణం. ద్రావిడ భాషల్లో అసలు పదాది నాదస్పర్శ వర్ణాలుగల రూపాలు లేవు. అందు చేత నాదస్పర్శ ఘటితరూపాలు ఉన్న భాష లోంచి పదాలను ఎరవు తెచ్చుకొన్నప్పుడు వాటిని శ్వాసస్పర్శ రూపాలుగా మార్చి ఎరవు తెచ్చుకొని ఉంటారని ఊహించవచ్చు. ఈ లక్షణం కకారాదులకే కాక పకారాదులకు తకారాదులకు కూడ వర్తిస్తుంది.

ఖ>గ. సమీప మాతృకలోని పదాది మహాప్రాణ శ్వాసస్పర్శం అల్పప్రాణ నాదస్పర్శంగా మారుతుంది. ఈ ధ్వని పరిణామం చాల తక్కువ పదాల్లో మాత్రమే జరుగుతుంది.

| | | | |
|---|---|---|---|
| | ఖనిః | ఖని | గని - 1:61 |
| గ>గ: | గౌరవ | గారవం | గారవము - 4:14 |

స>చ. మూలద్రావిడ భాషలో సకారం లేదని భాషాశాస్త్రజ్ఞుల అభిప్రాయం. ఆర్య భాషల నుంచి ఎరవు తెచ్చుకొన్న పదజాలం నుంచి తెలుగు మొదలైన ద్రావిడ భాషల్లో 'స' కారం ప్రవేశించింది. ప్రాచీన తద్భవాల్లో సకారం లేదు. కాని దానికి బదులు చకారం కనిపిస్తుంది. సమీప మాతృకలోని పదాది సకారం తెలుగులో చకారంగా మారుతుంది.

| | | |
|---|---|---|
| — | సక్కె అ | చక్కె - 9:70 |

థ > చ.

| | | |
|---|---|---|
| స్తన | థణ | చను - 8:78 |

ఛ > చ. మహాప్రాణం అల్పప్రాణంగా మారుతుంది.

| | | |
|---|---|---|
| ఛలం | ఛల | చలము - 7:31 |

చ > చ.

| | | |
|---|---|---|
| చిత్ర | చిత్త | చిట్టు - 9:87 |
| చేటికా, చేటీ | చేడిఅ | చేడియ - 6:20 |

జ > జ.

| | | |
|---|---|---|
| యమ | జమో | జముఁడు - 5:69 |
| యజ్ఞ | జణ్ణో, జన్నో | జన్నము - 5:128 |
| యౌవన | జొవ్వణమ్, జొవ్వనమ్ | జవ్వనము - 2:61 |

త > త.

| | | |
|---|---|---|
| తరంగః | తరంగో | తరఁగ - 8:53 |

థ > త.

| | | |
|---|---|---|
| స్థలమ్ | థలమ్ | తల - 6:147 |

థ > త.

| | | |
|---|---|---|
| స్థిర | థిర | తిరంబు - 5:51 |

ద > ద.

| | | |
|---|---|---|
| దండః | దండో | దండు - 5:58 |
| దలమ్ | దలం | దడము - 1:44 |

ధ > ద

| | | |
|---|---|---|
| ధావియమ్ | ధావ | దవ్వు - 3:108 |

ణ > న.

| | | |
|---|---|---|
| నప్త్రీ | ణత్తీ | నాతి - 5:21 |

| | | |
|---|---|---|
| నిభః | ణిభ | నెపంబు - 8:21 |
| స్నేహా | ణేహా | నెయ్యము - 10:92 |

మూర్ధన్య అనునాసికమైన ణకారం పదాదిలో ఉండదు. అంతే కాకుండా ప్రాచీనద్రావిడంలోని పదాది ణకారం సహితం నకారంగా మారడం ఉంది. కాబట్టి ప్రాకృత మాతృకలోని 'ణ'కారం తెలుగులో నకారంగా మారి ఉంటుంది.

ప > ప.

| | | |
|---|---|---|
| ప్రకృతి | పకిది | పగిది - 1:76 |
| పద్యా | పజ్జా | పజ్జ - 8:57 |
| పతాకా } పటాకా } | పడాగా } పడాయా } | పడగ - 6:91 |
| ప్రయాణ | పయాణం | పయనము - 5:96 |

బ > ప.

| | | |
|---|---|---|
| బాలిశః | బాలిస | పాలసుండు - 10:77 |

ప > బ

| | | |
|---|---|---|
| పోతః | పోఅ | బోద - 5:105 |

వ > బ.

| | | |
|---|---|---|
| విరుద, బిరుద | బిరుదం | బిరుదు - 5:40 |

భ > బ:

| | | |
|---|---|---|
| భంగః | భంగ | బన్నము - 6:12 |
| భావకః | భవ్వో, భావో | బావ - 6:24 |
| భ్రూ | భుమ | బొమ - 6:10 |

మ > బ

| | | |
|---|---|---|
| మహానస | మహాణసం. | బానసంబు - 4:61 |

ఒకారాది దేశ్య క్రియలు ప్రాచీనద్రావిడంలోని మకారాది రూపాల నుండి ఏర్పడినవని ఆచార్య శ్రీ భద్రిరాజు కృష్ణమూర్తి గారి నిర్ణయం.[5] కాబట్టి వైకృత పదాల్లోని పై మార్పు ఈ దేశీయమైన నియమానికి అనుగుణంగానే జరిగిందని నిర్ణయించవచ్చు.

వ > ఒ. తెలుగులో ఈ విధమైన ధ్వని పరిణామం కన్నడ భాషా ప్రభావంవల్ల ఏర్పడి ఉంటుందని పరిశీలకుల అభిప్రాయం.[6]

| | | |
|---|---|---|
| వీర, వీర్యమ్ | వీర | బీరము - 4:84 |

మ > మ.

| | | |
|---|---|---|
| మత్సరః | మచ్ఛరో | మచ్చరము - 3:11 |
| మతిః | మది | మది - 6:57 |
| మారః | మారో | మరుడు - 6:43. |

ర > ర.

ద్రావిడభాషల్లో పదాదిలో 'ర' లేదు. అనంతరకాలంలో పదాది స్వరం తరువాత ఉన్న 'ర' వర్ణవ్యత్యయం వల్ల పదాదికి వచ్చింది. ప్రాచీనదశలో 'ర' వర్ణాది పదాలను ఎరువు తెచ్చుకొన్నప్పుడు దానికి ముందు ఒక స్వరాన్ని చేర్చి పలికేవారు. అయితే రవర్ణాది పదాలు తెలుగులో స్థిరపడ్డాక 'ర' వర్ణాది పదాలు యథాతథంగా తెలుగులో స్వీకరించబడ్డాయి.

| | | |
|---|---|---|
| రాక్షసీ | రక్ఖసీ | రక్కసి - 5:121 |
| రాజపుత్రః | రాఉత్తో | రావుతు - 3:19 |

ల > ల.

| | | |
|---|---|---|
| లజ్జా | లజ్జా | లజ్జ - 8:32 |
| రామా | లామ | లేమ - 8:80 |

వ > వ.

| | | |
|---|---|---|
| | విణ్ణాణం / విన్నాణం } | విన్ననువు - 1:54 |

| | | |
|---|---|---|
| విజ్ఞాపనం | విన్నప్పం | విన్నపము - 10:153 |
| వివాహ, వైవాహిక | విఆవా | వియ్యము - 1:58 |
| ష > స. | | |
| సంతోష | సంతోస | సంతోసము - 7:14 |
| సంధాన | సంధణ | సందడి - 8:50 |
| సందేహ | సందేహో | సందియము - 3:98 |
| సదృక్, సదృశ | సరి | సరి - 2:60 |

<u>అపవాదివ్యంజనాలు:</u>

| | | |
|---|---|---|
| క > త. | | |
| ఆః కష్టమ్ | అకట్ఠ | అకట - 2:59 |
| ఆకాశః | ఆతాస | ఆకసము - 2:98 |
| క > గ. | | |
| ప్రకృతి | పకిడి | పగిది - 1:76 |
| స > చ. | | |
| — | పలసు | పలచము - 1:33 |
| ఠ > ట. | | |
| ఆః కష్టమ్ | అకట్ఠ | అకట - 2:59 |
| అంగుష్ఠ | అంగుట్ఠ | ఉంగటము - 4:92 |
| కష్ట | కట్ఠం | కటాం - 5:103 |
| ట్ఠ > ట | | |
| సార్థ | సట్ఠ | సాటి - 3:61 |
| ట > డ. | | |
| అటవి, అటవీ | అడవీ | అడవి - 9:51 |
| చేటికా, చేటీ | చేడిఅ, చేడీ | చేడియ - 6:20 |

| | | |
|---|---|---|
| పతాకా, పటాకా | పడాగా | పడగ - 6:91 |
| పాటీ | పాడ్డీ | పాడి - 3:53 |
| థ > ఢ. | | |
| పృథివీ, పృథ్వీ | పుఢవీ | పుడమి - 5:118 |
| ణ > డ. | | |
| సంధాన | సంధణ | సందడి - 8:50. |
| ల > డ. | | |
| అలీక | అలీగ, అలీయ | అడి - 4:84 |
| దలమ్ | దలం | దడము - 1:44 |
| త్ర > త. | | |
| నప్తృ | ణత్తి | నాతి - 5:21 |
| వ > బ. | | |
| విరుద, బిరుద | బిరుదం | బిరుదు - 5:40 |
| ణ > న. | | |
| అనీక | అణీయ<br>అణీయ | అని - 2:12 |
| అనుకూలం | అణుగూల | అనుగులంబు - 8:105 |
| ప్రజ్ఞప్తి | పణత్తి | ప్రనతి - 4:31 |
| క్షోణిః | కోణ | కోన - 9:89 |
| ఖనిః | ఖణి, ఖణీ | గని - 1:61 |
| స్తన | థణ | చను - 8:78 |
| శాణిః | సాణ | సాన - 6:43 |
| ప్ప > ప. | | |
| విజ్ఞాపన | విణ్ణప్పం | విన్నపము - 10:153 |

| | | |
|---|---|---|
| **భ > హ.** | | |
| నిభం, నిభమ్ | ణిహ | నెపంబు - 8:21 |
| **మ > వ.** | | |
| యమ | జమో | జముఁడు - 5:69 |
| **వ > మ.** | | |
| పృథివీ, పృథ్వీ | పుహవీ | పుడమి - 5:118 |
| **య > య.** | | |
| కియత్త | కియత్త | కయితము - 4:44 |
| దాయాదః | దాయాఅ | దాయ - 3:97 |
| ప్రయాణ | పయాణం | పయనము - 5:96 |
| **ర > ర.** | | |
| తరంగః | తరంగో | తరఁగ - 8:53 |
| స్థిర | థిర | తిరంబు - 5:51 |
| మర్యా, మరా | మేరా | మేర - 8:117 |
| **ర > ఱ** | | |
| ఉరు | ఉరు | ఉఱువు - 2:80 |
| **ల > ల** | | |
| కలావర్తః | కలావట్ట | కలవట్టంబు - 8:62 |
| కేలిః | కేలీ | కేలి - 8:49 |
| స్థలమ్ | థలమ్ | తల - 6:147 |
| **వ > వ.** | | |
| కలావర్తః | కలావట్ట | కలవట్టంబు - 8:62 |
| దీపికా | దీవిఆ | దివియ - 6:39 |

ష>స

| | | |
|---|---|---|
| ఈర్ష్యా, ఈర్ష్య | ఈసా | ఈసు - 6:13 |
| కషాయ | కసాఇ, కసాయ | కసరు - 10:122 |
| సంతోష | సంతోస | సంతోసము - 7:14 |

అపదాదివ్యంజనాలు (అనునాసిక యుక్త వర్ణాలు):

| | | | |
|---|---|---|---|
| ంఖ>ంక. | శృంఖల | సంఖలిఅ | సంకలియ - 8:65 |
| ంగ>ంగ. | అంగులీయ<br>అంగులీయక | అంగులిఅ | ఉంగరము - 1:83 |
| | అంగుష్ఠ | అంగుట్ఠ | ఉంగటము - 4:92 |
| | తరంగః | తరంగో | తరఁగ - 8:53 |
| ంఘ>ంగ. | | | |
| | సింహః | సింఘ | సింగము - 10:29 |
| ంజ>ఁచ. | | | |
| | పింజమ్ | పింజ | పీఁచము - 9:86 |
| ంస>ంచ. | | | |
| | హంసః | హంసో | అంచ - 8:29 |
| ంజ>ంజ. | లంజికా | లంజిఅ | లంజియ - 6:71 |
| ండ>ండ | తుండ | తుండం, తొండం. | తొండంబు - 10:29 |
| ంత>ంత. | సంతోష | సంతోస | సంతోసము - 7:14 |
| త్థి>ంతి. | స్త్రీ | ఇత్థీ | ఇంతి - 9:47 |
| ంత>ంద. | అంతః | అంతో | అందము - 6:128 |
| ంధ>ంద. | సంధాన | సంధణ | సందడి - 8:50 |

అపదాది వ్యంజనాలు (ద్విరుక్తాలు)

| | | | |
|---|---|---|---|
| క్క>క్క. | | | |
| | ఏకస్థ | ఎక్కట్ఠ | ఎక్కటితె - 6:63 |

| | | |
|---|---|---|
| | సక్కఅ | చక్కి - 9:70 |

క్ష > క్క.

| | | |
|---|---|---|
| ఉత్క్షేప | ఉక్షేప | ఉక్కిపంబు - 4:42 |
| రాక్షసి | రక్షసి | రక్కసి - 5:121 |
| తేక్ష | తేక్ష | తెక్క - 1:48 |

గ్న > గ్గ.

| | | |
|---|---|---|
| అగ్రము, అగ్ర్య | అగ్గ | అగ్గము - 5:104 |
| అగ్ర+ల | అగ్గల | అగ్గలము - 5:112 |
| అగ్ని | అగ్గి | అగ్గి - 3:63 |
| లగ్న | లగ్గ | లగ్గ - 4:54 |

శ్చ > చ్చ.

| | | |
|---|---|---|
| | అచ్ఛెర | అచ్చెరువు - 2:70 |

ఝ > జ్ఝ

| | | |
|---|---|---|
| ఉపాధ్యాయః | ఒజ్ఝఅ | ఒజ్జ - 7:128 |

జ్ఝ > జ్జ.

| | | |
|---|---|---|
| పద్య | పజ్ఝు | పజ్జ - 8:57 |

ష్ఠ > ట్ఠ

| | | |
|---|---|---|
| కాష్ఠం, కాష్ఠికా | కట్ఠియా | కట్టియ - 5:96 |

త్త > త్త.

| | | |
|---|---|---|
| నేత్ర | ణేత్త | నెత్తము - 8:21 |
| రిక్తః | రిత్త | రిత్త - 6:83. |

ద్ధ > ద్ద.

| | | |
|---|---|---|
| ఉద్ధావ, ఉద్ధావతి. | ఉద్ధా | ఉద్దవిడి - 5:80. |

ంగ > న్గ. బిందువుతో గకారం సమీకరణాన్ని పొందుతుంది.

| | | |
|---|---|---|
| భంగః | భంగ | బనగము - 6:12 |

జ్ఞ > న్గ.

| | | |
|---|---|---|
| యజ్ఞ | జణ్ణో | జన్నము - 5:128 |
| | విణ్ణాణం | విన్నను(వు) - 1:54 |

క్ష్ణ > ణ్హ.

| | | |
|---|---|---|
| తీక్ష్ణ | తిణ్హ | తిన్న - 7:95 |

ప్త > ప్ప.

| | | |
|---|---|---|
| ఉత్పత్తిః | ఉప్పత్తి | ఉప్పతిల్లు - 3:18 |
| కల్ప | కప్ప | కప్పము - 5:72 |

ర్ప > ప్ప.

| | | |
|---|---|---|
| అర్పణ | అర్పణం | అప్పనము - 7:57 |

ష్మ > మ్హ.

| | | |
|---|---|---|
| ఊష్మన్ | ఉమ్హ | ఉమ్మలము - 8:134 |

ర్య > య్య.

| | | |
|---|---|---|
| ఆర్య | అయ్య | అయ్య - 5:7 |
| కలహ | కయ్య | కయ్యంబు - 1:44 |

ల్లి > ల్లి.

| | | |
|---|---|---|
| పల్లీ | పల్లీ | పల్లె - 9:107. |

వ్వ > వ్వ.

| | | |
|---|---|---|
| యౌవన | జోవ్వణమ్ / జోవ్వనమ్ | జవ్వనము - 2:61 |

| | | |
|---|---|---|
| స్య > స్స వేశ్యా | వేస్సా | వెస్స - 2:62 |

అసలు ప్రాచీనద్రావిడ భాషలో సకారం లేదు. అది అనంతర

కాలంలో కొన్ని భాషల్లో ఏర్పడింది. అందువల్ల సకారద్విత్వము న్న పదాలను ఎరవు తెచ్చుకొన్నప్పుడు 'చ్ఛ' గా మార్చుకొనే వారు. రాను రాను 'స'కారం తెలుగులో స్థిర పడడం జరిగి ఉంటుంది. దానితోపాటు సకారద్విత్వరూపాలు కూడ స్థిరపడి ఉంటాయి. ఇది ప్రాచీన ద్రావిడభాషా నిసర్గ నిర్మాణానికి విజాతీయమైన లక్షణం.

## సంస్కృతతద్భవాలు - ధ్వని పరిణామం

పదాది అచ్చులు: ప్రాచీనద్రావిడభాషలో పదాదిలో రేఫ లేదు. కాబట్టి రేఫ ఆదిగాగల పదాలను ఇతరభాషలనుంచి ఎరవు తెచ్చుకొన్నప్పుడు దానికి ముందు ఒక అచ్చు చేర్చుకొనే వారు. ఈ పరిణామాన్నే అగ్రాగమం (Prothesis) అంటారు.

రథః > అరదము - 6:118

సంస్కృతతద్భవాల్లోని పదాది యకారం కొన్ని చోట్ల లోపిస్తుంది.

యువతీ > ఉవిద - 6:8

పదాది హకారం కొన్ని చోట్ల లోపిస్తుంది.

హారితక్య > ఎల్లిదులు - 8:7

స్వరభక్తి లేక విప్రకర్ష (Anaptyxis):

చంద్రః > చందురుండు - 5:117

పదాది వర్ణాలు: మహాప్రాణాలు అల్పప్రాణాలుగా మారతాయి.

ఖరశాణం > కరసాన - 6:43

పదాది యకారం జకారంగా మారుతుంది.

యోషిత్ > జోటి - 2:22

యోధః > జోదు - 3:19

సంయుక్తాక్షరాల్లోని రెండో అక్షరమైన రేఫ వైకల్పికంగా లోపిస్తుంది

ప్రసాదనమ్ > పసదనము - 10:156
నాదస్పర్శం శ్వాస స్పర్శంగా మారుతుంది.
పోత్రః > బోద - 5:105
క్ష > స: క్షేమమ్ > సేమము - 4:24
స్వ > సా: స్వమ్ > సామ్ము - 10:139

పదాది వ్యంజనాల ఆది స్వరాల మార్పు.

ఉ > ఒ. ముఖమ్ > మొగంబు - 8:88

పదమధ్య వ్యంజనాల మార్పు:

థ > ద. రథః > అరదము - 6:118
త > ద. యువతీ > ఉవిద - 6:8
పోత్రః > బోద - 5:105
ఖ > గ. ముఖమ్ > మొగంబు - 8:88
శ > స ఖరణాశాణాః > కరసాన. 6:43.

## సర్వనామాలు (PRONOUNS)

తెలుగులో సర్వనామం ఒక ప్రాతిపదికపదం. నిర్మాణాన్ని బట్టి పరిశీలిస్తే సర్వనామాలన్నీ నామవాచకాలవంటివే. కాని రూపనిర్మాణంలోను వ్యాకరణప్రణాళికలోను సర్వనామాలకి ఇతర నామవాచకాలకంటె కొంత భేదం ఉంది. సర్వనామాలని ముఖ్యంగా నాలుగు రకాలుగా విభజించవచ్చు.

1. పురుషవాచక సర్వనామాలు (Personal pronouns)
2. ఆత్మార్థక సర్వనామాలు (Reflexive pronouns)
3. నిర్దేశార్థక సర్వనామాలు (Demonstrative pronouns)
4. ప్రశ్నార్థక సర్వనామాలు (Interrogative pronouns)

ఉత్తమ మధ్యమ పురుష సర్వనామాలు స్త్రీలింగంలోను, పుంలింగంలోను

ఒకే రకమైన రూపాలను కలిగి ఉంటాయి. కాని ప్రథమపురుషలో మాత్రం పుంలింగ ఏకవచనం ఒకరకంగాను, మహతీ, అమహత్ ఏకవచనాలు ఒకరకంగాను, మహతీ, మహత్ బహువచనాలు ఇంకో రకంగాను ఉంటాయి. ఆత్మార్థక సర్వనామాలు మాత్రం అన్ని పురుషల్లోను, అన్ని లింగాల్లోను ఒకేరకమైన రూపాలను కలిగి ఉంటాయి. నిర్దేశార్థక ప్రశ్నార్థక సర్వనామాల్లో లింగభేదాన్ని అనుసరించి రూపాలు ఉంటాయి. సర్వనామ ప్రాతిపదికల ద్వితీయ తృతీయాది విభక్త్యంగ ప్రాతిపదికలు ఈ క్రింది విధంగా ఉంటాయి.

1. ఉత్తమ పురుష ఏకబహువచన సర్వనామాలైన 'నే-ను, మే-ము' లలోని అంత్యవర్ణాలు లోపించి పరిణతి పొంది 'నా, మా' అనే తృతీయా విభక్త్యంగ రూపాలు ఏర్పడగా, మధ్యమపురుష ఏకబహువచన సర్వనామాలైన 'నీ-వు, మీ-రు' లలోని అంత్యవర్ణాలు లోపించి తృతీయా విభక్త్యంగ రూపాలైన 'నీ, మీ' అనే రూపాలు ఏర్పడుతున్నాయి.

2. ద్వితీయా విభక్త్యంత ప్రత్యయాలైన 'ను, ము' లు ద్విత్వాన్ని పొందినప్పుడు విభక్త్యంగంలోని దీర్ఘంబచ్చు ద్వితీయా విభక్త్యంగంలో హ్రస్వమై నన్ను, మమ్ము, నిన్ను, మిమ్ము అనే రూపాలు ఏర్పడుతున్నాయి. తరువాత ద్విత్వం లోపించిన రూపాలు కూడ ద్వితీయా విభక్త్యంగ రూపాలుగా వాడబడుతున్నాయి. ఉత్తమపురుష ఏకవచనంలో ద్విత్వలోపం తరువాత స్వరం లోపించి కూడ ద్వితీయా విభక్త్యంగా వాడబడుతుంది.

3. ప్రథమపురుష ఏకబహువచన సర్వనామాలకు ఔపవిభక్తిక ప్రత్యయమైన 'ఇ' చేరడం వల్ల వాని, వారి, దాని అనే ద్వితీయాది విభక్త్యంగ రూపాలు ఏర్పడుతున్నాయి.

4. ఆత్మార్థక సర్వనామ ఏకవచన బహువచనరూపాలైన తాను, తాము, అనే వాటిలోని అంత్య వర్ణాలు ద్విత్వాన్ని పొంది. గా పూర్వస్వరాలు హ్రస్వాలై ద్వితీయా విభక్త్యంగ రూపాలు ఏర్పడుతున్నాయి. ద్విత్వం లోపించగా ఏర్పడిన ఏకవచనరూపమైన 'తను' అనే దానిలోని 'ను' లోని స్వరం లోపించగా 'తన్' అనే రూపం ఏర్పడుతుంది. ఇది కూడ ద్వితీయా విభక్త్యంగ రూపంగా వాడబడుతుంది.

5. నిర్దేశార్థక ప్రశ్నార్థక సర్వనామాలకి షష్ఠీ విభక్తిక ప్రత్యయమైన 'ఇ' చేరడం వల్ల వాటి ద్వితీయాది విభక్త్యంగ రూపాలు ఏర్పడుతున్నాయి.

6. ప్రథమ పురుష బహువచనరూపాలైన వారలు, వీరలు అనే వాటికి ఉభయార్థక ఉత్తమపురుష బహువచనానికి 'అ' అనే షష్ఠీ విభక్తిక ప్రత్యయం చేరడం వల్ల తృతీయా విభక్త్యంగ రూపాలు ఏర్పడుతున్నాయి.

7. ఆత్మార్థక సర్వనామాలైన తాను, తాము అనే వాటిలోని దీర్ఘ స్వరాలు హ్రస్వాలు కాగా చివర షష్ఠీ విభక్తిక ప్రత్యయమైన 'అ' చేరగా 'తన, తమ' అనే తృతీయా విభక్త్యంగ రూపాలు ఏర్పడుతున్నాయి.

## పురుషవాచక సర్వనామాలు (personal Pronouns)

| ఉత్తమపురుష: | ఏకవచనం | బహువచనం. |
|---|---|---|
| ప్రథమా విభక్తి: | ఏన్ - 3:70 | ఏము - 5:27 |
| | ఏను - 4:65 | మేము - 10:124 |
| | నే - 3:39 | మనము - 2:94 |
| | నేన్ - 6:20 | (ఉభయార్థకం) |
| | నేను - 6:72 | |

ద్వితీయా విభక్తి: నన్ - 5:7

నను - 3:80

నను-న్ - 7:81

నన్ను - 5:26

నన్ను-న్ - 7:60.

మము-న్ - 10:100

మమ్ము - 5:100

మనగాన్ - ?:93.

(ఉభయార్థకం).

తృతీయా విభక్త్యంగం: నా - 3:75

మా - 3:81

మన - 4:41

(ఉభయార్థకం)

విశేషమైన షష్ఠీ విభక్తి రూపం. నాదు - 7:22

| మధ్యమ పురుష: | ఏకవచనం | బహువచనం |
|---|---|---|
| ప్రథమా విభక్తి: | ~~ఈవు~~ - 4:38 | మీరు - 8:113 |
| | నీవు - 3:46 | మీరలు - 4:32 |
| ద్వితీయా విభక్తి: | నిన్ - 6:62 | మిము-న్ - 10:49 |
| | నిను - 3:37 | మిమ్ము - 3:50 |
| | నిను-న్ - 8:31 | మిమ్ము-న్ - 4:89 |
| | నిన్ను - 5:19 | |
| | నిన్ను-న్ - 5:15 | |
| తృతీయా విభక్త్యంగం: | నీ - 5:19 | మీ - 5:26 |

విశేషమైన షష్ఠీ విభక్తి రూపం. నీదు - 8:41

ఉత్తమ మధ్యమ పురుషల ఏకబహువచనాల్లో అజాదిరూపాలు ప్రథమా విభక్తి లోనే ప్రయోగించబడుతున్నాయి.

| ప్రథమ పురుష: | ఏకవచనం | బహువచనం |
|---|---|---|
| మహద్వాచకం: | | |
| ప్రథమా విభక్తి: | వాఁడు - 5:42 | వారు - 3:11 |
| | | వారలు - 4:49 |

ద్వితీయా విభక్తి: వాని-న్ - 2:11 వారి-న్ - 3:118

ద్వితీయాది విభక్త్యంగం: వాని - 3:36 వారల-న్ - 8:67

వారి - 7:147

వారల - 8:106

మహతీ వాచకం:

ప్రథమా విభక్తి: అది - 6:59

ద్వితీయా విభక్తి: దాని-న్ - 4:5

మహద్వాచక బహువచనరూపాలే మహతీవాచక బహువచనాలుగా కూడ వాడబడుతున్నాయి.

మహతీతర (అమహద్వాచకం): అది - 2:78 అవి - 5:37

ద్వితీయా విభక్తి: దాని-న్ - 9:27 వాని-న్ - 4:27

ద్వితీయాది విభక్త్యంగం: దాని - 1:82, 6:68 వాని - 6:83

ఆత్మార్థక సర్వనామాలు (Reflexive pronouns)

| | ఏకవచనం | బహువచనం |
|---|---|---|
| ప్రథమా విభక్తి | తాం - 1:28 | తారు - 3:18 |
| | తాన్ - 4:64 | తాము - 5:126 |
| | తాను - 3:47. | |
| ద్వితీయా విభక్తి: | తన్ - 9:9 | తము-న్ - 7:15 |
| | తను-న్ - 5:77 | తమ్ము - 5:49 |
| | తన్ను-న్ - 1:85 | |
| ద్వితీయాది విభక్త్యంగం: | తన - 2:65 | తమ - 3:34 |

విశేషమైన షష్ఠీ విభక్తి ఏకవచనరూపం: తనదు - 3:40.

నిర్దేశార్థక సర్వనామాలు: నిర్దేశ వాచకాలైన 'ఆ, ఈ' అనేవాటికి లింగ వచన బోధక ప్రత్యయాలు చేరడం వల్ల నిర్దేశార్థక సర్వనామాలు ఏర్పడుతున్నాయి. 'ఆ' దూరవర్తి (Remote)ని, 'ఈ' సమీపవర్తి (Proximate)ని

తెలియజేస్తున్నాయి.

దూరవర్తిని నిర్దేశించే సర్వనామాలు:

| మహద్వాచకం: | ఏకవచనం | |
|---|---|---|
| ప్రథమావిభక్తి: | అతండు - 6:77 | ఆయన - 6:22 |
| | అతఁడు - 4:44 | |
| | ఆతండు - 6:11 | |
| | ఆతఁడు - 2:13 | |
| | వాఁడు - 5:42 | |
| ద్వితీయావిభక్తి: | అతని-న్ - 2:96 | |
| | ఆతని-న్ - 2:94 | |
| | వాని-న్ - 2:11 | |
| ద్వితీయాది విభక్త్యంగం: | అతని - 10:126 | ఆయన - 6:22 |
| | ఆతని - 9:67 | |
| | వాని - 3:36. | |

మహద్వాచక ప్రథమ పురుష బహువచన రూపాలే దూరవర్తిని నిర్దేశించే బహువచన రూపాలని చెప్పవచ్చు.

మహతీవాచకం:

ప్రథమా విభక్తి: అది - 6:59

ద్వితీయావిభక్తి: దాని-న్ - 4:5

మహద్వాచక బహువచన రూపాలే మహతీవాచక బహువచనాలుగా వాడబడుతున్నాయి.

| అమహద్వాచకం: | ఏకవచనం | బహువచనం |
|---|---|---|
| ప్రథమావిభక్తి: | అది - 2:78 | అవి - 5:37 |
| ద్వితీయావిభక్తి: | దాని-న్ - 9:27 | వాని-న్ - 4:27 |
| ద్వితీయాది విభక్త్యంగం: | దాని - 6:68. | |

## సమీపవర్తిని నిర్దేశించే సర్వనామాలు:

| మహద్వాచకం | ఏకవచనం | బహువచనం |
|---|---|---|
| ప్రథమా విభక్తి: | ఇతండు - 4:8 | వీరు - 9:100 |
| | ఇతఁడు - 3:60 | వీరలు - 10:124 |
| | ఈతండు - 5:45 | (గౌరవార్థకబహు |
| | ఈతఁడు - 3:85 | వచనం) |
| | వీఁడు - 5:106 | |
| ద్వితీయా విభక్తి: | ఇతని-న్ - 5:91 | |
| | ఈతని-న్ - 5:134 | వీరి-న్ - 7:151 |
| | వీని-న్ - 9:55 | |
| ద్వితీయాది విభక్త్యంగం: | ఇతని - 3:5 | వీరి - 7:146 |
| | ఈతని - 6:109 | వీరల - 9:97 |
| | వీని - 7:68 | |

మహతీవాచకం:

| | | |
|---|---|---|
| ప్రథమా విభక్తి: | ఇది - 8:56 | |
| ద్వితీయా విభక్తి: | దీని-న్ - 2:82 | |
| ద్వితీయాది విభక్త్యం: | దీని - 4:6 | |

మహద్వాచక బహువచన రూపాలే మహతీవాచక బహువచనానికి కూడా వస్తాయి.

మహతీతర అమహద్వాచకం:

| | | |
|---|---|---|
| ప్రథమా విభక్తి: | ఇది - 2:24 | ఇవి - 2:13 |
| ద్వితీయా విభక్తి: | దీని-న్ - 8:108 | |
| ద్వితీయాది విభక్త్యంగం: | దీని - 3:75 | వీని - 9:55 |

## ప్రశ్నార్థక సర్వనామాలు:

**మహద్వాచకం:**

| | | |
|---|---|---|
| ప్రథమావిభక్తి: | ఎవ్వండు - 7:104 | ఎవ్వరు - 3:102 |
| ద్వితీయా విభక్తి: | — | ఎవ్వరిన్ - 8:61 |
| ద్వితీయాది విభక్త్యంగం: | ఎవ్వని - 10:3 | ఎవ్వరి - 9:74 |
| | | ఏరి - 10:82 |

**మహతీవాచకం:**

| | | |
|---|---|---|
| ప్రథమావిభక్తి: | ఎవ్వతె - 6:59 | |
| ద్వితీయావిభక్తి: | ఎవ్వతెన్ - 6:77 | |
| అమహద్వాచకం: | ఎద్ది - 3:47 | ఎవ్వి - 3:75 |
| | ఎయ్యది - 9:91 | |
| | ఏది - 9:35 | |

1. ద్వితీయాది తృతీయాది విభక్త్యంగరూపాలే సమాస పూర్వావయవాలుగా కూడ వాడబడతాయి.

2. నన్నెచోడుని భాషలో ఈరు, మేము అనే సర్వనామ రూపాలు లేవు. కాని తిక్కన భాషలో 'మేము' ఉంది. ఈరు అనే రూపం నిర్వచనోత్తర రామాయణంలో లేకపోయినా భారతంలో మాత్ర 6సార్లు ప్రయోగించబడింది.[7]

3. ఉత్తమ మధ్యమ పురుషల ఏకవచనాల్లో నా, నీ, అనే రూపాలు నప్పటికి వీటికి షష్ఠీ విభక్తిలో మాత్రం నాదు, నీదు అనే విశేష రూపాలు కూడ ఉన్నాయి.

   ఉదా: నాదు కూర్మి - 2:28
   నీదు చెయ్వులు - 8:86

4. ఆత్మార్థక షష్ఠీ ఏకవచన రూపమైన 'తనదు' అనేది నన్నెచోడు,

నాచన సోమన ప్రయోగించక పోగా[8] తిక్కన ప్రయోగించాడు

తనను కూడియు - 2:82

తనను తమ్ములని - 8:112

5. ఆత్మార్థక ప్రథమా బహువచన రూపమైన 'తాము' నన్నయ[9] నన్నెచోడుల[10] భాషల్లో లేదు. నాచన సోమన భాషలో ఇది లేకపోయినా దీని ద్వితీయా విభక్త్యంగ రూపమైన 'తమ' అనేది ప్రథమా విభక్తి స్థానంలో వాడబడింది". నిర్వచనోత్తర రామాయణంలో 'తాము' అనే రూపం వాడబడింది.

6. ఉత్తమపురుష ఏకవచన ద్వితీయా విభక్త్యంగ రూపమైన 'నా' ఉభయార్థక బహువచన ద్వితీయా విభక్త్యంగమైన 'మన' మధ్యమపురుష ఏక బహువచన ద్వితీయా విభక్త్యంగాలైన నీ, మీ, ఆత్మార్థక సర్వనామ ఏకవచన ద్వితీయా విభక్త్యంగమైన 'తన' అనేవి ప్రథమా విభక్తిలో వాడబడ్డాయి.

నా: నాపిలిచిన యప్పుడు నేను పరతంత్రత వహింప వలయుంజుమ్మీ - 7:150

మన: మన చేయువో నిత్తె - 2:99

నీ: 1. ఈ వచనము సెల్లనిచ్చితి -
నీ చెప్పిన యట్ల యతని నేఁగనిమ్మెద - 6:23

2. రఘువరానుజ! నీ సేసిన ఏకవింశతి సంగ్రామములు - 10:34

3. నీ కోరిన యట్ల యిచ్చెదము - 10:82

మీ: 1. మీ చెప్పుడు ఖండింపఁజూడ - 2:15

2. మీ తెచ్చిన వస్తుకోటి - 7:146

తన: 1. తన చేసిన యట్టులు సెప్పి - 5:125

2. తన నిర్వర్తించిన పని - 9:73.

7. వారు, వీరు, మీరు అనే బహువచనాల మీద మరల బహువచన

ప్రత్యయమైన 'లు' చేరిన రూపాలున్నాయి.

1. వారలు: వారలు గూలఁగ సంయోధ కంటకుఁడు వడిఁ దాఁకెన్ - 4:49
2. వీర-లు: ఈ సందర్భము వీరలు సేసిన యది - 10:124
3. మీర-లు: మీరలక్కట! దారయుం దూతయునఁట - 4:32

'మీరలు, వీరలు' అనే బహువచనరూపాలు గౌరవ సూచకంగా ఏకవచనానికి బదులుగా వాడబడ్డాయి.

<u>మీరలు</u>: మీరలు నివాసదేశముఁ గారుణ్యము సేయుఁడు - 2:46
<u>వీరలు</u>: ఈ సందర్భము వీరలు సేసిన యది - 10:124

8. ప్రథమ పురుష సర్వనామాలైన వాఁడు, వీఁడు, మహతీవాచక సర్వనామమైన 'అది' అనేవి అగౌరవార్థకంగా ప్రయోగించబడలేదు
1. వాని వర్తనముఁ జెప్పం జిట్టెలు - 7:99
(హనుమంతున్ని ఉద్దేశించి నారదుఁడు చెప్పడం)
2. అనింద్యుఁడు వీఁడు - 9:54
(రామునుద్దేశించి)
3. 'అది' అంభోజంబు చందాన - 6:59
(రంభనుద్దేశించిన వాక్యం)

9. దూరవర్తిని నిర్దేశించే 'ఆ' అనే ప్రాతిపదికకు 'అన' అనే ప్రత్యయం చేరడంవల్ల 'ఆయన' - 6:22 అనే రూపమేర్పడుతుంది.

10. ప్రశ్నార్థక సర్వనామాలైన 'ఏది, ఏవి' అనేవి ఎద్ది, ఎవ్వి అనే విధంగా మారతాయి. అంటే చివరి హల్లులపై ఊనిక ఎక్కువ పడగా అవి ద్విత్వాన్ని పొందగా వాటికి ముందున్న స్వరాలమీద ఊనిక తక్కువ అవడంవల్ల హ్రస్వాలవుతాయి.

# సంఖ్యావాచకాలు (Numerals)

సంఖ్యావాచక శబ్దాలు విశేష్యాలుగాను, విశేషణాలుగాను ఉంటాయి. ద్రావిడ భాషల్లో సంఖ్యావాచకాలు ఒకటి నుంచి పదివరకు పది నుంచి పదేసి చొప్పున నూరువరకు మాత్రమే ఉన్నాయి. తెలుగు భాషలో ఇతర ద్రావిడ భాషల్లో లేని 'వేయి' అనే సంఖ్యావాచకం ఉంది. కోటి మొదలైన సంఖ్యావాచకాలు సంస్కృతంనుంచి ఎరువు తెచ్చుకోబడ్డాయి. నిర్వచనోత్తర రామాయణంలో ప్రయోగించబడిన సంఖ్యావాచకాలు క్రింద ఇవ్వబడ్డాయి.

ప్రాథమిక సంఖ్యావాచకాలు (Cardinals):

మహద్వాచకం:

ఏకవచనం: ఒకండు - 5:31, 5:92

ఒకఁడు - 4:67

ఒకరుండు - 4:81; ఒకరుఁడు - 6:10

ఒక్కఁడు - 10:54

ఒక్కరుఁడు - 6:122

ఒరుండు - 5:71

బహువచనం: ఒండొరువులు - 4:51

స్త్రీ, పుం సామాన్య బహువచనం (Epicene plural):

ఒరులు: హనుమంతుం బాలి నలవియగునె యొరులకున్ - 7:128

ఇక్కడ 'ఒరులు' అనేది ఇతరులు అనే అర్థంలో ప్రయుక్తమైంది.

ఒండొరువులు: ఒండొరువులఁ గడవఁగేలి చతురతలు వెలయన్ - 8:74

'ఒండొరువులు' అనేది 'ఒకరినొకరు' అనే అర్థంలో ప్రయుక్తమైంది.

మహతీవాచకం: ఒకర్తు - 6:58

ఒక్కతె - 8:39

ఒక్కెర్తు - 2:20

ఓర్తు - 8:38

ఓర్తోర్తు - 8:49

అమహద్వాచకం: ఒండు - 4:77

ఒకటి - 5:38

రెండు - 10:61

మూఁడు - 1:65

ఐదు - 3:64

ఏడు - 10:51

ఎనిమిది - 6:55

తొమ్మిది - 8:84

పది - 5:86

పదునాకండు - 9:61

ఇరువది - 3:68

తొంబది - 8:84

నూరు - 8:84

వేవురు - 8:117

వేయి - 5:86

'రెండు' అనే అర్థంలో 'దోయి' అనేది కూడ వాడబడుతుంది.

ఈ క్రింది రూపం అనిర్ధారకంగా వాడబడింది.

ఏడెనిమిది దివసములలోన్ - 10:51

ప్రాథమిక సంఖ్యావాచకాలన్నీ అమహత్తులనుంచి ఏర్పడినవే.

మహద్వాచకం:

ఏకవచనం:

ఒకఁడు: వనజాక్షుఁడొకఁడు - 3:35

నీవొకఁడుగకె - 4:67

ఒకండు: దివ్యావతారుండొకండు - 5:31

ఎచటనైన నాకండును గల్గనేర్చునే - 5:92

ఒక్కఁడు: తనయుఁడొక్కఁడు - 10:54

ఒకరుఁడు: మనవీఁడొకరుఁడు సాక్షైనె - 6:10

ఒకరుండు: యక్షసత్తములఁదొకరుండు - 4:81

ఒక్కరుఁడు: ప్రతి వీరుఁడొక్కరుఁడు లేఁడు - 6:122

బహువచనం:

ఒండొరువ్వులు: ఇరువురశరజాలములొండొరువ్వుల తురగములు - 4:51

మహతీవాచకం:

ఏకవచనం: ఒకర్తు - అప్పుడొకర్తు కాంచెనుగ - 6:58

ఒక్కతె - చెలి చెక్కు చెమట యొక్కతె - 8:39

ఒక్కర్తు - ఒక్కర్తు విధివశంబున వినయిన్ - 2:20

ఓర్తు - చతురమగవార్తు ప్రస్తావయము చేసె - 8:38

అమహద్వాచకం:

ఒండు: ఒండు (ఇతరము) సేయుంగ నొల్లక - 4:77

శ్రీరసి చూడ నొండు (ఇతరము) వేరు - 6:138

ఒకటి: నీకు నాకటి సెప్పెద - 5:38.

ఒండు, ఒరుండు/ ఒరుఁడు, ఒరులు అనే రూపాలు, 'ఇతరము, ఇతరుఁడు, ఇతరులు' అనే అర్థాల్లోనే ప్రయోగించబడ్డాయి.

ద్వితీయాది విభక్త్యంగం: షష్ఠీ విభక్తిక ప్రత్యయాలు చేరడం వల్ల సంఖ్యావాచకాలకు ద్వితీయాది విభక్త్యంగ మేర్పడుతుంది.

ఒంటు - 4:10

ఒంటి-కి - 2:56

ఒండొంటి - తోడ - 4:45

ఒండొకటి - కిన్ - 10:100

ఒకట-న్ - 6:63

రెంటి - 8:39

పదిటున్ - 5:86

నూటి - 8:84

## సంయుక్త సంఖ్యావాచకాలు (Compound Numerals)

సంకలనంవల్లగాని గుణకారంవల్లకాని సంయుక్త సంఖ్యావాచకాలు ఏర్పడుతున్నాయి.

సంకలనం (Addition): ఒకటి నుంచి తొమ్మిది వరకుగల సంఖ్యలలో ఏ సంఖ్య అయినా పదితో గాని, పదితో గుణకారాన్ని పొందిన అంకెలతోగాని కలిపినట్లయితే సంకలనం ఏర్పడుతుంది.

పదునొకండు - [10+1=11] - 9:61

పన్నిరువురు [10+2=12] - 1:28

పదుమువ్వురు [10+3=13) - 1:28

తొంబదితొమ్మిది [9×10+9=99] - 8:84

గుణకారం (Multiplication): సంఖ్యావాచక విశేష్య విశేషణ రూపాలకి రెండునుంచి పది వరకుగాని, నూరు, వేయి మొదలైన సంఖ్యావాచకాలుగాని రెండో అవయవంగా ఉండి గుణకారాన్ని పొంది 'ఇరువది' మొదలైన రూపాలు ఏర్పడతాయి.

ఇరువది. [2×10 = 20] - 3:68

ఐదువేలు [5×1000 = 5000] - 3:64

తొమ్మనూరు [9×100 = 900] - 8:84

తొమ్మిదివేలు [9×1000 = 9000] - 3:65

తొంబది. [9×10 = 90] 8:84

పదివేలు [10×1000 = 10000] - 3:63

పదియువేలు [10×1000 = 10000] - 5:86

పదునొకండు వేలు [11×1000 = 11,000] - 9:61

విశిష్టమైన సంఖ్యావాచకం.

తొమ్మనూట తొంబది తొమ్మిది - 8:84

(9×100) + (9×10) + 9 = 900 + 90 + 9 = 999.

సంఖ్యావాచక విశేషణాలు (Numeral Adjectives): 'ఒకటి' అనే సంఖ్యావాచకం తప్ప మిగిలిన సంఖ్యావాచకాలన్నీ ఏవిధమైన మార్పును పొందకుండా ఇతర నామాల ముందు చేరి విశేషణాలుగా వాడబడుతున్నాయి.

ఒండు (ఇతరము) తలపులు - 4:31

రెండు - జాతులు - 10:61

రెండు దళములందు - 1:44

మూడు - లోకములకు - 1:80

మూడు - మొగంబుల - 3:30

ఏనిమిది - దిక్కులు - 6:55

పది - తలలు - 3:55

ఇరువది - కన్నులు - 4:37

ఇరువేలేడులు - 3:64

సమాసాల్లో 'ఒక, ఒక్క, ఒక్కొక్క, ఇరు, ము, నలు/నల్, వే' అనే సంఖ్యావాచక రూపాలు నామాలకు ముందు చేరి సంఖ్యావాచకవిశేషణాలుగా ఏర్పడుతున్నాయి.

ఒక - కీడు - 8:117

ఒక్క - కొడుకయు - 10:154

ఒక్కొక్క - బాఱు - 4:61

ఇరు - వెలుగు - 3:96

ఇరు - వాగు - 5:73

ము - య్యందంబు - 8:62

నలు - దిక్కులు - 3:21

నల్గడన్ - 3:63

వే - భంగుల - 7:135

సమాసం లోకాక సంఖ్యావాచకనామాలు నామాల తరువాత చేరి విశేషణాలుగా వాడబడుతున్నాయి.

తనయుండొక్కఁడు - 10:54

దివ్యావతారుండొకండు - 5:31

కరపద్మము లిరువదియును - 3:68

వచనంతో కూడిన అనుబంధ నామాలు (Appelative Nouns of Number).

ఇరు, ము, నల్ మొ॥ కుఱుచ రూపాలుగల సంఖ్యావాచకవిశేషణాలకి - వురు, -గురు అనే ప్రత్యయాలు చేరడం వల్ల వచనంతో కూడిన అనుబంధ నామాలు ఏర్పడుతున్నాయి.

-వురు:

ఇరువురు - 9:64

ముప్వురు - 9:64

నలువురు - 2:84

వేవురు - 8:114

పన్నిరువురు - 1:28

గురు:

ముగ్గురు - 9:64

నాచనసోమన[12], నన్నయ[13] భాషల్లో -వ్రు, -గురు అనే రెండింటితోను రూపాలుండగా నన్నెచోడుని[14] భాషలో -'వ్రు'తో మాత్రమే రూపాలున్నాయి. ఈ 'వ్రు' అనేదే తరువాత కాలంలో 'గురు'గా మారింది. తిక్కన రెండు రకాల రూపాలను ప్రయోగించినారు.

'ఇద్దఱు' అనే అనుబంధ నామం ఇర + ఆరు (త్ర్యర్థక సర్వనామం) కలిసి ఏర్పడిందని చెప్పవచ్చు.

ఇద్దఱు - 4:76.

<u>సాంఖ్యానామిక విశేషణాలు (ordinals)</u>: సంఖ్యావాచక విశేషణాలకి 'అగు' 'అవ' అనేవి చేరడం వల్ల ఈ సాంఖ్యానామిక విశేషణాలు ఏర్పడుతున్నాయి.

పదియగు వేలు - 3:67

నాలవ వాఁడు - 7:68

నాచనసోముని భాషలో 'అవ' అనే దానితో మాత్రమే సాంఖ్యానామిక సంఖ్యా విశేషణాలు ఏర్పడుతున్నాయి. నన్నెచోడుని భాషలో అగు, అవ అనే వాటితో ఈ సాంఖ్యానామిక విశేషణాలు ఏర్పడుతున్నాయి. నన్నెచోడుని భాషలో వలెనే తిక్కన భాషలో కూడ ఈ రెంటితోనూ ఈ సాంఖ్యానామిక సంఖ్యా విశేషణాలు ఏర్పడుతున్నాయి.

'కోటి' అనే సంస్కృత సంఖ్యావాచకం వాడబడింది.

అసురకోటి - 4:48

విప్రకోటి - 1:60

'రెండింతలు' అనే అర్థంలో 'రెట్టి' అనే పదం వాడబడింది

'రెట్టిగని - 9:99.

# విశేషణాలు

విశేష్యాలకు అర్థవ్యాప్తిని కల్పించేవి వ్యక్తివాచక పదాల గుణాలను వర్ణించేవి జాతివాచకపదాలను తెలిపేవి వస్తువుల ధర్మాన్ని నిరూపించేవి అయిన పదాలను విశేషణాలు అంటారు. అంటే ~~ఈ~~ విశేషణాలు ఏ విధంగానైనా విశేష్యాల యొక్క అర్థవ్యాప్తిని సంకుచితం చేస్తాయన్నమాట. సంస్కృతంలోని విశేషణాలకి తెలుగులోని విశేషణాలకి ఒకముఖ్యభేదం ఉంది. సంస్కృతంలోని విశేషణాలకు ఏ లింగం, ఏ విభక్తి ఏ వచనం అయితే ఉన్నాయో అవే లింగ విభక్తి వచనాలు విశేష్యాలకి కూడ వస్తాయి. కాని తెలుగులో ఈ నియమం లేదు.

తెలుగులో విశేషణ విశేష్యాలకు ముఖ్యమైనభేదం ఏమీ లేదు. అంటే ఒకపదం స్థానాన్నిబట్టి విశేషణంగాను విశేష్యంగాను కూడ వాడబడుతుందన్నమాట. ఉదాహరణకి 'కుక్కపిల్ల' అనేదాన్ని తీసుకుందాం. 'కుక్కపిల్ల' అన్నప్పుడు 'కుక్కయొక్క పిల్ల' అని అర్థం. ఇక్కడ 'కుక్క' విశేషణం. పిల్ల విశేష్యం. ఆ పదాలనే వ్యత్యస్తం చేస్తే 'పిల్లకుక్క' అని అవుతుంది. చిన్నదైన కుక్క అని దీనికర్థం. ఇక్కడ 'పిల్ల' విశేషణం. కుక్క విశేష్యం అయ్యింది. అంటే ఇక్కడ ఏ విధమైన ప్రత్యయం చేరకుండానే ఒకేపదం విశేషణంగాను, విశేష్యంగాను స్థానాన్ని బట్టి గుర్తించబడుతుందన్నమాట.

విశేషణాలని వాటి నిర్మాణక్రమాన్ని బట్టి ముఖ్యంగా రెండురకాలుగా విభజించవచ్చు.

1. స్వతస్సిద్ధ విశేషణాలు (Original Adjectives)
2. నిష్పన్న విశేషణాలు (Derived Adjectives)

స్వతస్సిద్ధ విశేషణాలు: సహజంగా కాని మూలగాంతుమానాకే విశేషణాలుగా వాడబడ్డాయి.

1. అడి - యూస - 4:42
2. అర - వాలు - 4:15
3. అర - విరులు - 8:28
4. అల - కారులు - 5:104
5. అల - చేతులు - 2:51
6. అలఁత - తునియలు - 1:16
7. వెడ - మాటలు - 4:68
8. ఎల - గొమ్మసుత్త్ర - 8:36
9. కట్టెదుర - 3:67
10. కడ కంటి చూపు - 7:80
11. క్రేఁ - గన్నులు - 1:55
12. కెం - గేలు - 8:57
13. కెం - జిగురు - 8:28
14. కొల - సంది - 10:29
15. కొల - గండి - 9:91
16. క్రొ - న్నెత్తురు - 3:78
17. క్రొ - వ్విరులు - 8:35
18. చెం - గలువ - 5:54
19. నిలు - సేద - వాసు - 2:81
20. నుం - జెమట - 7:36
21. మూఁగ సునాగ వేఁ గొమ్మలు - 6:51
22. నె - చ్చెలి - 5:14

23. నె-త్తమ్మి - 6:76
24. నె-మ్మది - 2:22
25. నె-మ్మదారు - 2:41
26. నె-మ్మనంబు - 8:67
27. నెఱ-వేసవి - 8:61
28. నె-మ్మగ - 9:69
29. పలు-మఱు - 1:40
30. పిడి - మొనగలు - 7:47
31. పిన్నె - లతమునిన్ - 9:98
32. పెం- జలంబు - 1:41
33. పెం-జమటు - 6:59
34. పెడ-కేలు - 7:51
35. పెను-గ్రద్దలు - 6:116
36. పెను- మంచు - 3:63
37. పెన్నిధి - 8:86
38. పెన్మొటలు - 9:90
39. పెఱ-బాయులు - 6:52
40. పెఱ- వారలు - 8:106
41. పేర-ఉవ్రులు - 1:40
42. ప్రా - మోటన్ - 1:39
43. బలు-గాలి - 1:42
44. బలు-మాటలు - 7:22
45. బలు-మేను - 3:55
46. బె-బ్బులి - 1:42

47. మఱు - నాడు - 6:25

48. మఱు - మాట - 4:69

49. వేఁ-గామ్ములు - 6:51

50. వేఁజుప్పడు - 6:58

51. వేఁ-మూఁడులు - 8:30

52. వెఱ - మాటలు - 4:68

53. కడింది - మగలు - 5:96

54. కడిఁది - మగలు - 2:15

55. గాడిలి - తనయుల్ - 5:128

56. గాడిలి - సుతున్ - 10:73

57. తెప్పు - పువ్వులు - 8:31

స్వతస్సిద్ధ విశేషణాలను మనం ఎనిమిది రకాలుగా విభజించవచ్చు. అవి:

1. గుణవాచక విశేషణాలు
2. నిర్దేశార్థక విశేషణాలు (Demonstrative Adjectives)
3. ప్రశ్నవాచక విశేషణాలు (Interrogative Adjectives)
4. పరిమాణాత్మక విశేషణాలు (Quantitative Adjectives)
5. ప్రకారార్థక విశేషణాలు (Qualitative Adjectives)
6. పరిగణనార్థక విశేషణాలు (Adjectives of Totality)
7. అనిశ్చిత విశేషణాలు (Indefinite Adjectives)
8. సంఖ్యావాచక విశేషణాలు (Numeral Adjectives)

గుణవాచకవిశేషణాలు:

ఒడి - బేరము - 4:84 (క్రొత్త - సొంపు) - 8:50

పెద్ద - కొలువు - 8:2 వేఁత - నవ్వు - 8:87

నిర్దేశార్థక విశేషణాలు:-

దూరవర్తి: ఆ - త్రుటి - 1:66 ; ఆ - జమునిన్ - 5:44 ; ఆ. స్పుర్ధియ - 5:120 ; ఆ - వేళమిన్ - 7:9

సమీపవర్తి: ఇ. త్రోలుగు - 9:12 ; ఈ - చవవ్వ - 6:23.

ప్రశ్నవాచక విశేషణాలు: ఏ - త్రుటిన్ - 1:11 ; ఏ - కార్యము - 7:89 ; ఏమి - పని - 3:49 ; ఏ - వ్యధి - 8:114 ; ఏ - రూపంబు - 8:94

పరిమాణార్థక విశేషణాలు:

1. అంత - తెక్కలన్ - 1:48 ; అంతలు - పనులు - 7:65
2. ఇంత - పెంపు - 4:28 ; ఇంత పాడన్న - 1:48
   ఇంతలింతలు పనులు - 7:65
3. ఎంత - పెద్ద - 2:10 ; ఎంత - పనులు - 2:13
4. కొంత - కాలంబు - 3:54 ; కొంతపడి - 6:38

ప్రకారార్థక విశేషణాలు:

అట్టి - వాడు - 5:126 ; ఇట్టి సంతతి - 3:58
ఎట్టి - కవి - 1:9

పరిగణనార్థక విశేషణాలు:

అందలు - 7:136 ; ఇందలు - 2:5
కొందలు - 5:50

అనిశ్చిత విశేషణాలు:

అన్ని - రూపంబులు - 6:133 ; ఇన్ని - తెఱగులు - 1:40
ఎన్ని - భంగులు - 10:20 ; కొన్ని - మాటలు - 8:97
పెక్కు - తెఱంగులు - 5:107 ; పలు - మాటలు - 10:54

ఇవి పైన సూచించిన పరిమాణాత్మక పరిగణనార్థక విశేషణాల

ల్లోనే ఇవి అంతర్భవిస్తాయి.

సంఖ్యావాచక విశేషణాలు: ఈ సంఖ్యావాచక విశేషణాలను గురించి పుటలు 133-135 లలో వివరించబడింది.

నిష్పన్న విశేషణాలు: ఇవి నామ, క్రియాధాతువుల నుంచి నిష్పన్నమైన విశేషణాలు. నామ క్రియాధాతువులకి కొన్ని విశేషణార్థక ప్రత్యయాలు చేరడంవల్ల ఈ విశేషణాలు ఏర్పడుతున్నాయి.

నామధాతు నిష్పన్నాలు: ద్రావిడ భాషల్లో నామవాచకాలు ఏ ప్రత్యయం చేరకపోయినప్పటికి ఇంకో నామవాచకానికి ముందు చేరి విశేషణాలు అవుతున్నాయి. అంటే దీనినిబట్టి వాక్యంలోని పదాలను స్థానాన్నిబట్టి విశేషణాలుగాను విశేష్యాలుగాను గుర్తించవచ్చునని తెలుస్తుంది.

నామవాచకాలు విశేషణాలుగా వాడబడ్డ రూపాలు:

1. తమ్మి - కొలను - 6:31
2. తులువ - మాటలు - 9:30
3. వెండి - కొండ - 6:32
4. ఉల్లంబు - కలఁక - 9:79
5. ఉవిద - పిండు - 5:112
6. ఎండ - చాయ - 6:92
7. కను - దోయి - 8:74
8. కన్ను - నీరు - 5:120
9. నెత్తమ్మి - కొలను - 6:76
10. కలువ - కొలను - 6:113
11. కీడు - మాట - 8:99
12. కూర్మి - తమ్ముఁడు - 3:102
13. కొడుకు - పెండ్లము - 6:64
14. కొమ్మ - గుత్తి - 8:36
15. కోరిక - నెపంబు - 8:124
16. చను - మొనలు - 8:86
17. చిగురా - కు - 8:38
18. చెక్కు - చెమటు - 8:89
19. చెలువ - పిండు - 8:53
20. జవ్వనంబు - చెన్ను - 5:9
21. తలిరా - కు - 8:66
22. తూర్పు - దెస - 7:39
23. తొడ - దోయి - 10:143
24. నిట్టూర్పు - గాడ్పు - 5:112
25. పడఁతి - పిండు - 7:34
26. పులి - తోలు - 6:56

27. పులి - ఐరసలు - 6:11
28. మది - వాక్య - 9:85
29. మోము - చెన్ను - 4:92
30. మోవి - కెంపు - 8:61
31. రేక - బొమలు - 9:8
32. వెలది - పిండు - 8:64
33. విల్లువ - పెల్లు - 6:48
34. వేడి - మెరుంగు - 5:46

నామధాతువులకి కొన్ని ప్రత్యయాలు చేరడంవల్ల విశేషణాలు ఏర్పడుతున్నాయి.

ల: ఊర్పుల - తావి - 8:53
చెక్కుల - చెమట - 8:89
చెవ్వుల - కొలంకులు - 9:9
పలుకుల - పొందు - 1:6
వెన్నెల - నీరు - 6:53
కవల - వారు - 10:134
చెలుల - చతురోక్తి - 8:43
చేతుల - తీరు - 6:114
పిడుగుల - పిండు - 3:21

ఇ: క్రిమని - మోసలు - 6:4
ఎక్కడి - చూలు - 2:24
కెంగేవి - చేవి - 8:38
చివరి - చనునా - 5:14
పిన్నటి - సత్త్రయములు - 10:54
బయటి - మెరసిల - 4:78
నడిమి - బన్నములు - 6:12
ఎవరి - వారలరు - 10:123
కాలని - నీరు - 8:48
తరువాతి - కథలు - 4:18
పిదేంది - దెస - 6:147
ముని - ప్రజలు - 7:82

టు: వాకిటు - వాడు - 2:5

టి: అచటి - వింతలు - 5:130
తక్కటి - రెండు - 10:61
ముందటి - పేని - 4:28
అప్పటి - యుని - 10:23
నాటి - వారు - 3:38

ంటి: అన్నింటి - పనులు - 1:63
కంటి - చూడ్కి - 7:80

తి: చేతి - బొబ్బు - 7:29
నేతి - కుండ - 6:20.

ని: అల్లని - గాడ్పులు - 6:30.　　అల్లని - తమగాలి - 4:78

చక్కని - బంటువు - 10:21　　చక్కని - మాటలు - 3:105

తిన్నని - నవ్వు - 7:95　　తిన్నని - నడ - 7:82

కమ్మని - తావి - 8:51

కొన్ని విశేషణ సమాసాల్లోని పూర్వపదం 'ఉ' వర్ణాంతమైతే దానికి కచటతపలు పరంగా ఉన్నప్పుడు నకారం ఆగమంగా రాగా పరుషాలు సరళాలవుతాయి.

1. అలుద్రుం - దెబ్బలు - 4:65　　చిగురుఁ - బోవి - 8:28

చివురుం - రంగేలు - 8:59　　నిడువాలుఁ - గనుదోయి - 1:55

నిమ్నుం - దనపున్ - 8:47　　పువ్వుఁ - బోనియలు - 8:35

ఘంఁ - బొంఁడి - 6:64　　మువ్వంపుఁ - దీఁగె - 6:76

తనుఁగుఁ - దమ్ముఁడు - 3:100.

ఉవర్ణాంత పదాలకి అచ్చు పరంగా ఉన్నప్పుడు విశేషణవిశేష్యాలకు మధ్య ఉన్న సంబంధాన్ని తెల్పుతూ 'ట్' అనే ప్రత్యయం ఆగమంగా వస్తుంది.

కఱకు - ట్ - అసుర > కఱకుటసుర - 5:102

ఇరుపు - ట్ - ఎలుగు > ఇరుపుటెలుగు - 6:112

బలితపు - ట్ - అడలు > బలితపుటడలు - 9:32

అనుఁగు - ట్ - అంపపొది > అనుఁగుటంపపొది - 8:46.

ము వర్ణాంతాలైన అమహద్వాచకాలకి - పు/ంపు లు ఆదేశంగా వస్తాయి.

పు: బెట్టిద - పు - గాలి - 6:75　　కొంచె - పు - నగవులు - 2:4

మవ్వఁ(పు) - దీఁగె - 8:34　　వాలాయ - పు - దిగులు - 9:14

ంపు: గరువ - ంపు - ఁబన్నిదంబు - 8:21

గారవ - ంపు - ఁబలుకులు 3:45

బెడిద - ంపు - ఁదనము - 4:22

మవ్వంపు దీగె - 6:76

మవ్వ-ంపు - మేనులు - 1:55

మవ్వ-ంపు - తీగబోడులు - 8:38

సింగ-ంపు - గొదమ - 10:29

'అమ్ము' అనే శబ్దం సమాస పూర్వ అవయవంగా ఉన్నప్పుడు 'మ్ము'కి 'ంప' ఆదేశం వస్తుంది.

అ-ంప-పెల్లు - 5:13

'చిఱు' అనే విశేషణానికి 'త' అనేది చేరి విశేషణంగా వాడబడుతుంది.

చిఱు-త-నగవు - 4:92

నామవాచకాలకు 'అగు' ధాతువు యొక్క తద్ధర్మార్థక, భూతకాలిక ధాతుజ విశేషణాలు చేరి విశేషణాలు ఏర్పడుతున్నాయి.

1. చెలువగు - కిలప్పై - 6:29
ఘోరంబగు - తపము - 2:39
ఉగ్రమగు - రక్తవృష్టి - 3:56
మనఃప్రియమగు - భంగి - 5:96
చేదయిన-మందు - 4:65
బయలైన-యని - 1:44
చిరుద్దైన - మగలు - 7:75
మొగ్గలమైన - కోర్కె - 8:87

కొన్ని అవ్యయాలు విశేషణాలుగా వాడబడ్డాయి.

ఇంచుక - యవసరంబు - 4:27

కడు - వేడుక - 2:50

ఎల్ల - లోకములు - 2:67

ఎల్ల - పనులు - 9:62

క్రియారూప విజ్ఞానం (Verb Morphology) అనే అధ్యాయంలో ధాతుజ విశేషణాలు అనే శీర్షిక క్రింద (పుట. 259-262) క్రియాధాతువుల నుంచి నిష్పన్నాలైన విశేషణాలను గురించి వివరించడం జరిగింది.

దఘ్నార్థంలో చేరిన 'బంటి' ప్రత్యయంగా గలపదాలు విశేషణా లుగా వాడబడ్డాయి.

కుత్తుకబంటి నీరు - 3:63.

## లింగము (Gender)

ద్రావిడభాషల్లోని లింగవిధానానికి సంస్కృతభాషలోని లింగ విధానికి కొంచెం భేదం ఉంది. ద్రావిడభాషల్లోని లింగవిధానం అర్థాన్ని ఆశ్రయించి ఉంటుంది. అందుకే దీనిని లౌకిక లింగ విధానమం టారు. సంస్కృతభాషలో శబ్దాన్ని ఆశ్రయించి లింగవిధానం ఉంటుంది. కాబట్టి దీన్ని వ్యాకరణలింగ విధానమంటారు.

వైయాకరణులు తెలుగుభాషలో లింగాన్ని 'మహత్తు, అమహత్తు' అనేవిధంగా విభజించారు. స్త్రీలను, తిర్యక్కులను జడవాచకాలను బోధించే శబ్దాలను అమహత్తులని, వాటికంటె భిన్నమైన వాటిని మహత్తులని విభాగం చేశారు. అమహత్తుల్లోని స్త్రీలను బోధించే పదాలను మహతీవాచకాలంటారు. ఈ మహతీ వాచకాలు ఏకవచ నంలో అమహత్తులను, బహువచనంలో మహత్తులను పోలిఉంటాయి.

నామధాతువులకు 'ండు, 'డు' అనే లింగవచన బోధకప్రత్య యాలు చేరడంవల్ల మహద్వాచకాలు, అలు, అము, ఇలు, ఉక, తు, తె' అనే లింగవచనబోధకప్రత్యయాలు చేరడంవల్ల మహతీ వాచకాలు, 'ంబు, ము, న్లు' అనే లింగ వచన బోధకప్రత్యయాలు చేరడంవల్ల అమహద్వాచకాలు ఏర్పడతాయి. ఈలింగబోధకప్రత్య యాలు చేరకుండా సహజంగానే మహద్వాచకాలు, మహతీవాచ కాలు, అమహద్వాచకాలు ద్రావిడ భాషల్లో ఉంటాయి.

## లింగబోధక ప్రత్యయాలు చేరని రూపాలు:

**మహద్వాచకం:** అన్న - 5:114 ; కొడుకు - 9:60
తండ్రి - 2:48 ; తాత - 10:33
మామ - 9:42 ; అయ్య - 5:7

**మహతీవాచకం:** అతివ - 6:60 ; ఉగ్మలి - 8:75
తల్లి - 5:7 ; అత్త - 8:82

**మహతీతర అమహద్వాచకం:** అడవి - 9:51 ; ఆకు - 8:38
ఇస - 4:42 ; ఎద - 7:20
కన్ను - 7:79 ; కేలు - 8:80
కొమ్ము - 6:51 ; గుత్తి - 4:61
గద్ద - 6:116 ; చిచ్చు - 1:42
పల్లె - 9:107 ; ప్రొద్దు - 10:83

## లింగబోధక ప్రత్యయాలు చేరిన రూపాలు:

**మహద్వాచకం:** ఆత-ండు - 8:5 ; ఆతఁడు - 2:88
చందురు-ండు - 5:117 ; రక్కసు-ఁడు - 7:2
తమ్ము - ండు - 3:32 ; తమ్ముఁడు - 4:39
మనుమ-ండు - 7:68 ; మనుమ-ఁడు - 5:15

కాఁడు: రిత్త గాఁడు - 3:92
పరి కాఁడు - 7:55

**మహతీవాచకాలు:**

అము: పెండ్లము - 6:64
అలు: కోడలు - 6:63
ఆలు: ప్రల్లదురాలు - 5:121
ఉక: పడఁతుక - 6:62 ; పాలఁతుక - 8:55; మెల్తుక - 10:131

తు: ఒక్కర్తు - 8:36

ఒర్తు - 8:49

తె: ఒక్కతె - 8:36.

<u>ప్రమాణార్థకం</u>:

| | |
|---|---|
| అంద-ంబు - 6:37 | అంద-ము - 6:128 |
| అరద-ంబు - 6:102 | అరద-ము - 7:134 |
| ఆకస-ంబు - 10:81 | ఆకసము - 2:98 |
| చుట్ట-ంబు - 9:29 | చుట్ట-ము - 4:36 |
| డెంద-ంబు - 5:129 | డెంద-ము - 7:146 |
| మొగ-ంబు - 7:69 | మొగ-ము - 4:85 |
| పొలమ్ము - 1:25 | పొల-ము - 1:6. |

<u>వచనం</u>: సంస్కృతంలో ఏక, ద్వి, బహు అనే మూడు రకాలైన వచనాలుండగా తెలుగులో రెండే రకాలైన వచనాలున్నాయి. ఒక వ్యక్తినిగాని లేదా వస్తువునుగాని బోధించే వచనాన్ని ఏకవచనమని, ఒకటి కంటే ఎక్కువ వ్యక్తులనుగాని, వస్తువులనిగాని బోధించే వాటిని బహువచనమని అంటారు. నామరూపాలకి లింగ వచన ప్రత్యయాలు చేరి, చేరకుండా కూడ ఏకవచనాలేర్పడతాయి. కాగా బహువచన ప్రత్యయం చేరే బహువచన రూపమేర్పడుతుంది. నామధాతువులకి ఏకవచన ప్రత్యయాలు చేర్చే విధానం గురించి ముందు చర్చించబడుతుంది.

నిర్వచనోత్తర రామాయణంలో '-ము, -ఱు, -రు/ండ్రు, లు' అనేవి బహువచనంలో వచ్చే ప్రత్యయాలు.

1. -ము; ఈ ప్రత్యయం సార్వనామిక రూపాల్లోనే వస్తుంది.
2. -ఱు, -రు / -ండ్రు: ఈ ప్రత్యయాలు మహన్మహతీ వాచకాలకు చేరతాయి
3. -లు: లింగంతో నిమిత్తం లేకుండా నామధాతువులకన్నింటికి ఈ ప్రత్యయం చేరుతుంది.

బహువచనం ఏర్పడే విధానం దేశ్యశబ్దాలకు లాగానే దేశ్యేతరాలకు కూడ వర్తిస్తుంది.

ఉదా:

ఉత్తమపురుష బహువచనం: ఏము - 5:27 మేము - 10:124

ఉభయార్థకం: మన-ము - 5:126

ఆత్మార్థక బహువచనం: తాము - 5:126

లు: నిర్దేశక విశేషణాలనుండి నిష్పన్నాలయిన సాముదాయిక విశేష్యాలకి ఈ ప్రత్యయం వస్తుంది.

అందఱు - 7:119 ఇందఱు - 2:5

కొందఱు - 6:92

-రు- ప్రత్యయం:

పగతాదుల బహువచన లకారానికి రేఫం వస్తుంది.[15]

| | |
|---|---|
| పగతుఁడు - | పగతురు - 3:85 |
| నెయ్యుఁడు | నెయ్యురు - 3:11 |

మహద్వాచక సర్వనామాల్లో బహువచనానికి 'రు' ప్రత్యయం వస్తుంది.

| | |
|---|---|
| నీవు | మీరు - 5:26 |
| వాఁడు | వారు - 3:11 |
| వీఁడు | వీరు - 9:100 |
| ఎవ్వఁడు | ఎవరు - 10:82 |

'అందఱు' అనే అర్థంలో 'ఎల్ల' శబ్దానికి 'రు' చేరుతుంది.

ఎల్లరు - 4:96.

కూఁతు శబ్దానికి ప్రథమైకవచనంలో 'రు' వస్తుంది.

కూఁతు-రు - 9:48

బహువచనంలో 'లు' వస్తుంది. కూఁతులు - 2:82

ప్రాథమిక సంఖ్యావాచకాలకి 'వురు' అనేది చేరి సంఖ్యావాచక విశేష్య రూపాలు ఏర్పడతాయి. అప్పుడు వకారానికి కొన్ని చోట్ల గకారం వస్తుంది.

ఇర్గురు - 9:64 ; మువ్వురు - 2:66

ఇరువురు - 9:64    పల్వురు - 3:41

బాలవ్యాకర్త 'ఉపదార్ధ్యంబుల యసంయుక్తంబగు గకారంబునకు వకారంబు విభాషనగు' (బాల. ఆచ్ఛిక. సూత్రం. 27). అనే సూత్రంతో గకారానికి వకారం విధించారు. కాని చారిత్రకంగా చూచినట్లయితే వకారానికే గకారం వచ్చిందని తెలుస్తుంది.[17]

<u>మహతీవాచకాలు</u>: ఆలు మొదలైన స్త్రీవాచక శబ్దాలకి 'రు' అనే బహువచనం వస్తుంది. అప్పుడు పూర్వపదాంత్య 'లు' వర్ణానికి బిందుపూర్వక డకారం ఆదేశమౌతుంది.

ఆలు - ఆండ్రు(రు) - 5:98

చెల్లెలు - చెల్లెండ్రు - 3:96

రు, ర వర్ణకంబులు పరంబులగునపుడు బిందుపూర్వకడకారం అంతాగమంగా వస్తుంది.

పెక్కురు - పెక్కండ్రు - 3:78

<u>లు-ప్రత్యయం</u>: లుప్రత్యయం మహత్, అమహత్, మహతీ అనే వివక్ష లేకుండా అన్ని నామవాచకాలకి చేరుతుంది. ఈ 'లు' ఉన్నప్పుడు ప్రాతిపదికలోని వర్ణసంయోజనంలో కొన్ని మార్పులు జరుగుతాయి. బహువచనప్రత్యయమైన 'లు' కి 'ళు' 'లు' అనే రెండు సపదాంశాలు ఉన్నాయి. 'లు'ని మూలరూపంగా గ్రహించి 'ళు'ని మారిన రూపంగా గ్రహించడం వ్యాకరణంలో సులభపద్ధతి.

అ, ఉ, ఎ వర్ణాంత నామధాతువులకి బహువచనప్రత్యయమైన 'లు' పరంగా ఉన్నప్పుడు ఏ మార్పూ కలుగదు.

అ: అంత+లు > అంతలు - 7:65

అన్న+లు > అన్నలు - 1:58

ఆస+లు > ఆసలు - 1:37

ఇక్క+లు > ఇక్కలు - 1:61

ఉయ్యాల+లు > ఉయ్యాలలు - 6:11

ఎద+లు > ఎదలు - 2:3

కాన+లు > కానలు - 6:50

కొమ్మ+లు > కొమ్మలు - 6:51

గ్రద్ద+లు > గ్రద్దలు - 6:116

చిట్ట+లు > చిట్టలు - 4:99

లజ్జ+లు > లజ్జలు - 8:32

వింత+లు > వింతలు - 5:130

ఉ: అలవు+లు > అలవులు - 1:55

ఎమ్ము+లు > ఎమ్ములు - 2:98

ఒరు+లు > ఒరులు - 8:34

కన్ను+లు > కన్నులు - 4:79

కసరు+లు > కసరులు - 10:122

కొడుకు+లు > కొడుకులు - 9:60

గాడ్పు+లు > గాడ్పులు - 5:112

చన్ను+లు > చన్నులు - 8:47

జూదు+లు > జూదులు - 3:19

పిడుగు+లు > పిడుగులు - 3:56

పీనుఁగు+లు > పీనుఁగులు - 5:40

మెచ్చు+లు > మెచ్చులు - 8:76

మేను+లు > మేనులు - 8:49

ఉ: పూరి+లు > పూరెలు - 6:3

మహతీతర అమహద్వాచక ప్రాతిపదికల మీద ఏకవచనంలో చేరిన 'ంబు, ము' ల మీద బహువచన ప్రత్యయమైన లు చేరుతుంది.

అరదములు - 3:19
ఉల్లములు - 8:73
కప్పములు - 1:44
చుట్టంబులు - 8:113
జన్నములు - 5:128
బన్నములు - 5:19
మొగంబు-లు - 6:31
మొగములు - 7:29
మోము-లు - 3:107
మోహరము-లు - 5:82
వియ్యములు - 1:58

ఏకవచనంలో -డు ప్రత్యయం చేరే శబ్దాలకు బహువచనంలో 'లు' ప్రత్యయం చేరుతుంది.

| | |
|---|---|
| తమ్ముఁడు | తమ్ములు - 7:145 |
| మగఁడు | మగలు - 5:96 |
| వీరుఁడు | వీరులు - 5:85 |

ఈక్రింది ఏకవచన రూపాలకి బహువచన ప్రత్యయం చేరినప్పుడు ప్రాతిపదికాంత్యమైన 'ఇ' వర్ణం 'ఉ' వర్ణంగా స్వర సామరస్యం వల్ల మారుతుంది.

మహద్వాచకం: తండ్రి+లు > తండ్రులు - 4:9
వెరవరి+లు > వెరవరులు - 8:28

మహతీవాచకం: తల్లి+లు > తల్లులు - 6:46
పడఁతి+లు > పడఁతులు - 5:129
పొలఁతి+లు > పొలఁతులు - 5:100
బోటి+లు > బోటులు - 8:47.

మహతీతర అమహద్వాచకాలు: కత్తి+లు > కత్తులు - 5:106
గుత్తి+లు > గుత్తులు - 4:61

కోర్కి + లు > కోర్కులు - 8:73

క్రొమ్మడి + లు > క్రొమ్మడులు - 8:52

చఱి + లు > చఱులు - 4:76

చూండ్రి + లు > చూండ్రులు - 8:57

పోర్కి + లు > పోర్కులు - 8:80

'మాను' శబ్దానికి బహువచన ప్రత్యయమైన 'లు' పరంగా ఉన్నప్పుడు 'ను' లోపిస్తుంది.

మాను + లు > మాలు - 5:100

బహువచనం పరంగా ఉన్నప్పుడు రేయి ప్రభృతుల తుది యక్షరం లోపిస్తుంది.[18]

వేయి + లు > వేలు - 3:64

వ్రాయి + లు > వ్రాలు - 9:69

బహువచనం పరంగా ఉన్నప్పుడు 'మాసము' లోని 'ము' లోపిస్తుంది.[19]

మాసము + లు > మాసలు - 4:39.

కొలను శబ్దానికి బహువచన ప్రత్యయమైన 'లు' వర్ణం పరంగా ఉన్నప్పుడు ంకు, ఁకు అనేవి ఆదేశంగా వస్తాయి.[20]

కొలను + లు > కొలంకులు - 9:89

కొలఁకులు - 8:57

బహువచన ప్రత్యయమైన లు పరంగా ఉన్నప్పుడు చేయి శబ్దానికి 'తి' అంతాదేశంగా వస్తుంది.[21]

చేయి + లు > చేతులు - 5:104

ద్విత్వ 'ల' అంతమందు గల శబ్దాలకి బహువచన ప్రత్యయమైన 'లు' పరంగా ఉన్నప్పుడు 'ండు' ఆదేశంగా వస్తుంది.

ఇల్లు + లు > ఇండు + లు > ఇండ్లు - 6:39

పాతిల్లు + లు > పాతిండు + లు > పాతిండ్లు - 1:59

పొదరిల్లు + లు > పొదరిండు + లు > పొదరిండ్లు - 8:35

బహువచన శ్లిష్టమైన 'ఇండ్లు' అనే రూపంపై మరల బహువచన ప్రత్యయమైన 'లు' చేరి 'ఇండ్లులు' - 6:39 అనే బహువచనరూపమేర్పడుతుంది.

'పెండ్లి' శబ్దానికి బహువచన ప్రత్యయమైన 'లు' పరంగా ఉన్నప్పుడు 'ండు' ఆగమంగా వస్తుంది.

పెండ్లి+లు > పెండ్లి+ండు+లు > పెండ్లిండ్లు - 8:35

సమాన పదంలో సంయోగం పరంగా ఉన్నప్పుడు సర్వత్ర ఖండబిందువుకి పూర్ణబిందువు వికల్పంగా వస్తుంది.[23]

ఏఁడు+లు > ఏండ్లు - 3:63

ఏఁడులు - 3:64.

బహువచన ప్రత్యయమైన 'లు' పరంగా ఉన్నప్పుడు అసంయుక్త డు, లు, రు లకు అలఘు లకారం వైకల్పికంగా వస్తుంది.

వటుడు+లు > వటుళులు - 3:56

కాలు+లు > కాళులు - 10:71

మొగిలు+లు > మొగిళులు - 1:42

నీరు+లు > నీళులు - 8:61

వెఱిలి+లు > వెఱిళులు - 5:100

బయలు+లు > బయళులు - 3:63

వేరు+లు > వేళులు - 3:63

అలఘులకారం రాని రూపాలు:

కసరు+లు > కసరులు - 10:122

విరి+లు > విరులు - 8:35

ఈ అలఘు లకారంలోని అచ్చు బహువచన ప్రత్యయమైన 'లు' చేరినప్పుడు లోపించగా ఈ అలఘులకారంతో 'లు' వర్ణ సమీకరణాన్ని పొందుతుంది.

కాలు + లు > కాళ్ళు - 6:14

నీరు + లు > నీళ్ళు - 6:72

వేరు + లు > వేళ్ళు - 10:122

పుప్పొడి + లు > పుప్పొళ్ళు - 10:122

వేడి + లు > వేళ్ళు - 5:100.

సర్వనామాల్లో బహువచనంమీద మరొక బహువచన ప్రత్యయం చేరిన రూపాలున్నాయి.

మీరలు - 4:32

వారలు - 4:49

వీరలు - 10:124

సర్వనామ బహువచనాలే కాకుండా ఈ క్రింది రూపాలు కూడ బహువచనంమీద బహువచనాన్ని పొందాయి.

ఇండ్లులు - 6:39

ఎండ్లులు - 3:63

కాళ్ళులు - 9:39

నీళ్ళులు - 6:72

కొంద్రురు - 5:98

భావార్థకంలో 'ట' కారం చేరిన ధాతువులకు 'లు' బహువచనం చేరి వాడబడ్డాయి.

అడుగుటలు - 8:111

కల్పించుటలు - 10:87

కోయుటలు - 8:89

నిత్యైకవచనాంతాలు:

వస్తుపదాల్లో 'ఒక్కటే' మనసునవి నిత్యైకవచనాంతాలు.

అక్కడ - 3:111　　ఇక్కడ - 4:22

అచ్చట - 5:34　　ఇచ్చట - 7:30

ఎక్కడ - 5:100　　ఎచ్చట - 6:130.

లోహవాచక శబ్దాలు నిత్యైకవచనాంతాలు.

వెండి - 6:32　　పసిండి - 6:128

పాలు నిత్యబహువచనాంతం.

పాలు - 9:22

అందరు మొదలైనవి నిత్యబహువచనాలు.

అందరు - 7:119　　ఇందరు - 2:5

కొందరు - 6:92　　పెక్కండ్రు - 3:78

కురులు - 8:38 - నిత్యబహువచనం

ఓదరులు - 8:76 - "

శరీరార్థకమైన 'ఒడలు' - 9:23 నిత్యైకవచనం.

స్థానార్థకమైన 'పాలిండ్లు - 1:59' నిత్యబహువచనం.

కొన్నిచోట్ల ద్విగు సమాసాల్లో బహువచనానికి బదులు - ఏకవచనం వాడబడింది.[24]

ఇరు-దెఱఁగు - 3:96　　నలు-గడ - 6:89

నలు-దెస - 10:58　　ఇరువాఁగు - 5:73

సంయుక్త క్రియల్లోని పూర్వాంగం అయిన నామం కొన్నిచోట్ల బహువచనాంతమై ఉంటుంది.

ఓలలాడు - 8:49　　కలదులాడు - 8:49

'రేయి' శబ్దం ఒక్కోసారి 'రే' అని అవుతుంది.

రేయి > రే - 9:102

'ఏవరివారు' అనేది బహువచనం. దానిమీద మరల 'లు' అనే బహు

వచనం చేరింది. తరువాత మళ్ల మధ్యమపురుష బహువచనప్రత్యయమైన 'రు' చేరింది. ఈ రెంటికి మధ్యనున్న సంబంధాన్ని తెల్పుతూ 'అ' అనే ఔపవిభక్తిక ప్రత్యయం చేరి। ఎవ్వరి వారలరు - 10:123 అనే రూపం ఏర్పడింది.

## నామవిభక్తులు - రూపనిష్పత్తి

నామప్రకృతులపై చేరే ప్రత్యయాలను నామవిభక్తి ప్రత్యయాలు అంటారు. అవి చేరగా ఏర్పడ్డ ప్రథమా విభక్త్యంతరూపాలు లింగం, వచనం అనే ప్రకరణాంలో వివరించబడ్డాయి.

ద్వితీయా విభక్త్యంగ నిర్మాణం (Formation of the oblique stems): దేశ్య శబ్దాలు ఔపవిభక్తికాలు, అనౌపవిభక్తికాలు అని రెండు రకాలు. ఈ భేదం ద్వితీయాది విభక్త్యంగ స్వరూపాన్ని బట్టి ఏర్పడింది. ప్రథమా విభక్తిలో ఎలాంటి విలక్షణమైన సంకేతమూ చేరదు అనే విషయం ముందు నిరూపించబడింది. ప్రత్యక్షంగా ప్రాతిపదికలకు విభక్తి ప్రత్యయాలు అదనంగా చేరడం వల్లగాని ప్రత్యయాత్మక ఔపవిభక్తికాల చేరిక వల్లగాని ద్వితీయాది విభక్తులు ఏర్పడుతున్నాయి. అవి ప్రాతిపదికతో తాదాత్మ్యాన్ని పొందుతాయి. ప్రథమా విభక్తి రూపమే ఇంకో నామానికి పూర్వం ఎలాంటి వికారాన్ని పొందకుండా దాని స్థానాన్ని అనుసరించి ద్వితీయాది విభక్తిగా రూపొందుతుంది.

మన వ్యాకర్తలు 'ఇ, తి, టి, ంటి' అనే వర్ణాలను మాత్రమే ఔపవిభక్తిక ప్రత్యయాలుగా గుర్తించారు. కాని వీటికి తోడు 'అ' అనే వర్ణం కూడ చేరుతుంది. ఈ వర్ణం సాధారణంగా ఏకవచనాల మీద 'అ' ఎక్కువగా బహువచన రూపాల్లోనూ ఔపవిభక్తికంగా వాడబడుతుంది. ఇవి చేరడం వల్ల ద్వితీయా విభక్త్యంగం ఏర్పడుతుంది. సమాసాలు ఏర్పడేటప్పుడు కూడ ప్రత్యయాలు నడిమిలో చేరతాయి.

'-ఇ, -అ' అనేవి అంత్యాచ్చుకి ఆదేశంగాను, తి, టి, ంటి

అనేవి కొన్నిచోట్ల అంత్యవర్ణానికి ఆగమంగాను, కొన్నిచోట్ల ఆదేశంగాను వస్తాయి.

ఔపవిభక్తికాలు (Inflexional increments):

ఏకవచనం:

-అ: తనపజ్జ - 5:140 (< ప్రథమ. తాను)
తన ఉంటెడిన్ - 5:128 ( " " )
వారి-న్ - 1:40 (< ప్రథమ. వారు)

-ఇ: అచటి.కి - 10:142 (< ప్రథమ. అచట)
ఇక్కడి-కి - 7:89 (ప్రథమ. ఇక్కడ)
కేలి-తోన - 7:5 (< ప్రథమ. కేలు)
పోరి-లో - 5:27 (< ప్రథమ. పోరు)

-ఇ: ఆదేశం:
చేఇ-బలుపు - 7:29 (< ప్రథమ. చేయి)
నేఇ-కుండపై - 6:20 (< ప్రథమ. నేయి)
రాఇ-పైన్ - 3:63 (< ప్రథమ. రాయి)
తాఇ-కరణిన్ - 6:134 (< ప్రథమ. తాయి)

-టి:

ఆగమం: అంత-టి-కిన్ - 2:99 (< ప్రథమ. అంత)
ఆదేశం: నెలఁత పొక్కి-టి-తోన్ - 2:11 (< ప్రథమ. పొక్కిలి)
అప్ప-టి-కిన్ - 5:124 (< ప్రథమ. అప్పుడు)
ఏ-టి-కిన్ - 3:98 (< ప్రథమ. ఏది)
నా(-టి-వారు - 3:38 (< ప్రథమ. నాఁడు)
నా నుదుటి - 10:5 (< ప్రథమ. నా నుదురు)
నుదు-టి-పై - 3:78 (< ప్రథమ. నుదురు)

మూ-ంటి-వాడు- 8:84 (< ప్రథమ. మూడు)

మంద-టి- 4:28 (< ప్రథమ. మందర)

వీ-టి- దెసన్ -10:18 (< ప్రథమ. వీడు)

-ంటి:

ఏకవచం:

చెలుయి-ంటి-కని - 7:63 (< ప్రథమ. చెలియల్లు)

ఒండొం-ంటికి - 6:49 (< ప్రథమ. ఒండొండు)

క-ంటి-కి - 6:80 (< ప్రథమ. కన్ను)

మి-ంటి-పయిన్- 5:57. (< ప్రథమ. మిన్ను)

బహువచనం:

-ఇ: ఎవ్వరి-న్ - 10:3 (< ప్రథమ. ఎవ్వరు)

పెద్దవారి- తలఁపులు - 9:76 (< ప్రథమ. పెద్దవారు)

పెఱవారి-న్ - 9:98 (< పెఱవారు)

వారి-న్ - 3:11 (< వారు)

వారి-తోన్ - 10:70 (< ప్రథమ. వారు)

వారి- దెసన్ - 8:61 ( " " )

వారి- పైన్ - 5:55 ( " " )

-ల: అందఱన్ - 3:108 (< ప్రథమా. అందఱు)

అడుగుల-కడన్ - 5:120 (< ప్రథమ. అడుగులు)

ఎఱుకల- గాలిచే - 3:32 (< ప్రథమ. ఎఱుకలు)

పలుకుల-తోడన - 8:30 (< ప్రథమ. పలుకులు)

మేనుల - తో - 5:100 (< ప్రథమ. మేనులు)

అమ్మాటల-కున్ - 8:90 (< ప్రథమ. మాటలు)

అమ్మల- వారికిన్ - 1:38 (< ప్రథమ. అమ్మలు)

అతివల- లో - 5:16 (< ప్రథమ. అతివలు)

టి-

<u>ఆగమం:</u> అన్ని-టి-కిన్ - 3:7 (ప్రథమ. అన్ని)

పెక్కి-టి-కిన్ - 10:16 (ప్రథమ. పెక్కు)

<u>-ంటి:</u>

<u>ఆగమం:</u> అన్ని-ంటి-పనులు - 1:63. (ప్రథమ. అన్ని)

లొక్కిన నిర్వచనోత్తర రామాయణంలో 'నీరు' శబ్దానికి 'ఇ, టి' అనే రెండు ఔపవిభక్తికాలు వస్తాయి.

నీరి-పొంద - 8:53. (ప్రథమ. నీరు)

నీటి - పైన్ - 8:51 (ప్రథమ. నీరు)

నీటి - పొంది - 8:37 (ప్రథమ. నీరు)

డుమంతానికి ద్వితీయాది ఏకవచనం పరంగా ఉన్నప్పుడు నిగాగమం అనిబాట్లు వైకల్పికంగా వస్తుంది.[25]

<u>నిగాగం వచ్చిన రూపాలు:</u>

శివుని-చేతను - 5:131

<u>నిగాగమం రాని రూపాలు:</u>

విభు చేత - 1:70

అచ్యుతు చేత - 2:13

దానవు చేత - 5:30.

ఉదంతాలైన తెలుగు శబ్దాలకి నిగాగమం పాక్షికంగా వస్తుంది.

<u>నిగాగమం రాని రూపాలు:</u>

1. తమ్ము- మాటలు - 1:78

<u>నిగాగమం వచ్చిన రూపాలు:</u>

తమ్మునిన్ - 9:98

తమ్మునికిన్ - 6:28

జమునిన్ - 5:44

అల్లునిన్ - 3:43

ఉదంతమగు అచ్చ తెనుగు పుంలింగానికి ద్వితీయైకవచనం పరంగా ఉన్నప్పుడు నిగాగమం నిత్యంగా వస్తుంది.

ఖండియరాయనిచే - 4:106

మనుమనితోన్ - 3:89

చారిత్రకంగా -'ఇ' వర్ణాన్ని ద్వితీయావిభక్త్యంగంగాను, -'న్'ని ప్రాచీన మహద్వాచక రూపంగాను చెప్పవచ్చు.

'కూఁతురు' అనే మహతీవాచకానికి ద్వితీయావిభక్త్యేకవచనం కూఁతు.

కూఁతున్ - 2:82

## ద్వితీయాది విభక్తుల నిర్మాణం

ప్రథమేతర విభక్తులు చేరేటప్పుడు ఔపవిభక్తిక నామాలకి ఔపవిభక్తిక ప్రత్యయాలు చేరతాయి. అదే ద్వితీయావిభక్త్యంగమవుతుంది.

నామం+ ఔపవిభక్తికం [+ప్రత్యయం].

ద్వితీయావిభక్తి: ఈ విభక్తియందు నిర్వచనోత్తర రామాయణంలో కనిపించే ప్రత్యయాలు.

-ను, -ని, -నిన్, -న్, -గురించి, గురిచి, కూర్చి.

-ను: సుధాబహుల ప్రయోగమును గలిగి - 1:52

-ని: గుంటూరి విభుని - 1:12

తనయుని - 2:14

తనూభవుని - 6:146

ఇంతిని - 9:8

అమోఘప్రకాశితయుతశక్తిని - 4:13

-నిన్: పితామహునిన్ - 1:12

చక్రాంకునిఁజూపి - 2:93

గాధినృప సత్తమునిం గని - 5:26

మహీమహేంద్రునిన్ - 7:52

పావనిన్ - 1:83

దేవవర్ణినిన్ - 2:34

-న్: శ్రీరమ్యతా నిరూఢ మహోరస్కున్ - 3:1

ఈశ్వరున్ - 6:2

అంగనఁ బాదివి - 6:74

వారిజ సంభవుఁ జూచి - 7:5

నిర్వ్యాపార సుందరీక్త కర గర్భస్రావణున్ రావణున్ - 7:87

దేవిన్ - 1:83

జనకాత్మజన్ - 2:9

సముజ్జ్వలాంగిన్, చెలియలిన్, శూర్పణఖన్ - 3:116

ఏవె రామనృపుఁ డీ భూచక్రమున్ - 1:24

పురవరముఁ జుట్టియున్న శరధివారి - 1:50

బహువచనం:

-ను: వారివారపద్మగర్భులను - 1:2

మహిత చతుర్వేద మహాశాస్త్ర మంత్ర విధులను - 5:133

-న్: వామలోచనలఁ గనివె - 2:84

దాయాదనృపతులన్ - 1:33

తనయులఁ బడయు - 1:67

అసురులన్ - 7:14

రాజులన్ - 7:26

తమ్ములన్ - 10:95

అక్షరంబులన్ శ్రుత్యనురూపమందు నిడ - 1:14

-గురించి/-గురిచి: చినన్నయసూరి-కూర్చి, గురించి అనే వాటిని

విభక్తి ప్రత్యయాలుగా పేర్కొనలేదు. నన్నయ భాషలో 'గురించి' లాంటి ప్రయోగాలు మరికొన్ని గ్రంథాల్లో కనబడుతున్నాయి. కాని ప్రాతప్రతుల్లో 'గురిచి' అనే ప్రయోగం[27] మాత్రమే ఉన్నట్లు డా॥ చిలుకూరి నారాయణ రావుగారు సూచించారు. నన్నెచోడుని భాషలో గురించి/గురిచి అనే ప్రత్యయాలతో ప్రయోగాలు లేవు[28]. తరువాత కావ్యాల్లో ఈ ప్రయోగాలు కనబడుతున్నాయి.

- గురించి: శ్రీ మువ్వురు నుత్సహించి తపము బరమేష్ఠి గురించి
  చేయగా - 2:65
- గురిచి: అభవు గురిచి మాహేశ్వరమను యాగముదోహాలమునఁ
  జేయన్ - 5:136
- కూర్చి: నన్నయ[29], నన్నెచోడు[30] లందీ ప్రత్యయం కన్పించదు. నిర్వచనోత్తర రామాయణంలో ఈ ప్రత్యయంతో ఒక ప్రయోగముంది.
  వాలిని గూర్చి వచ్చితే - 7:75

పైన పేర్కొన్న 'గురించి/గురిచి', కూర్చి, అనే ప్రత్యయాలు ఉద్దేశార్థంలో వస్తున్నాయి.

<u>తృతీయా విభక్తి</u>: ఈ విభక్తిలో వచ్చే ప్రత్యయాలు.

- న, -నన్, -న్, -అను, -అన్
- చే/ -చేత/ - చేతన్/ - చేన్/ - చేతనున్/ - చేతను [చేయి యొక్క సప్తమి]
- చేసి - [చేయు ధాతువు యొక్క క్త్వార్థక రూపం]
- తో/ - తోన్/ - తోన/ - తోడన్/ - తోడ/ - తోడనె/ - తోడన.
  తోడు యొక్క సప్తమి.
- మెయి/ - పై/ - మెయిన్/ - పైన్ - [మెయి యొక్క సప్తమి].

<u>పై</u>: అంగుటంబున హరించెన్ బల్లవోష్ఠిమ - 1:26
అయోధ్య యను నామమ్మున - 1:45

కడువేగంబున - 3:34

సమ్మదమున - 4:16

మహోగ్రకోపమున - 5:76

-నన్: తలంపునన్ - 1:50

బరవసమునన్ - 3:14

సమ్మదమునన్ సుతవీక్షోల్లసిపెన్ - 3:47

జయమునఁ బొంగి - 5:58

సమ్మోదమునన్ - 10:91

-న్: భక్తిఁ గొల్చి - 1:2

స్థిరయుబుద్ధిన్ - 3:93

లీలన్ - 8:85

సరసధ్వనిన్ - 10:116

-లన్: అనియె గారవంపుఁ బలుకులన్ - 3:45

మాదు మధుర వాక్యముల నెల్లనియెన్ - 3:51

ఎత్తిన వేడ్కలన్ - 6:57

అమంద హుంకారములన్ - 7:125

విత్తములన్ - 8:82

ఇమ్మలన్ - 8:125

-చే: సంహారణంబు చే - 1:62

-చేత: మనుజులెల్లను జనార్దను చేత మర్దితులయి పోకఁ ద్రోసి పొందమ్యై - 2:48

ఒక మోహార మచ్యుతు చేత మ్రగ్గుటన్ - 3:13

స్వతంత్రప్రయోగం: వెంద్రుకలు చేత వచ్చుడు - 5:18

-చేతన్: రెండు వెలుఁగుల చేతన్ - 8:79.

స్వతంత్ర ప్రయోగం: అది చేతని తిన వుల్లు - 2:51

వెంట్రుకలు చేతఁ దెమల్చినయంత - 5:17

నిమ్నగాకర్తృ చేతఁ గమనీయలతాంతములున్నన్ - 8:36.

-చేన్: అతిప్రియభాషలచేన్ - 7:92

ఒద్దుల నాచేఁ బడిరి - 9:23

-చేసి:[31]

దివిష్టులు నిగుడునంత తక్కిలా నగ్రభాగంబు వేయఁజేసి - 1:48

దనుజు తెల్లను జనార్దను చేత మర్దితులయి పోకఁజేసి

పొడమ్మె - 2:48

-తో: ప్రమోదములతో - 2:83

అనంత వైభవముతో ధనదుఁడేఁగుదెంచె - 3:59

ఉత్సవముతో వివాహమయ్యె - 4:11

కలిమితో సబ్బంబైన తైలంబు - 4:41.

-తోన్:

అమరశ్రేష్ఠ నివహమ్ములతోఁ బరమేష్ఠి - 2:40.

దూతలుండు నంతతోన్ - 4:29

కౌశిక సుతుతోన్ - 7:130

తీరలతలతోఁ దడఁ బడుచున్ - 8:66

-తోన: [తోన్ + అ]

బాంధవంబుతోన మగుడ - 3:105

పెడ కేలితోన - 7:57

తనూ వల్లికతోన - 8:31

ఆనార్వుతోన వెసన్ - 3:82

స్వతంత్ర ప్రయోగం:- కుంభకర్ణ విభీషణులు దోన చన - 3:88

తోన వచ్చియున్న - 7:93.

- తోడన్: విజయ సముల్లాసము తోడన్ - 4:75
దేవాంతక వీరులాక్కె వెలిగి నారదాది సంఘములతోడఁ దాఁజ - 5:85
అంఘ్రిరుహముల తోడన్ - 8:53
అళుల తోడన్ - 8:53

- తోడ: వేడుక తోడ వివాహమై - 2:55
సంగర కాంక్షల తోడ - 7:21
గండుమీల తోడ - 8:53
తత్తరంతరంగ వృత్తి తోడ - 8:70

- తోడనె: (తోడన్ + ఎ):
కోలతోడనె వాలిఁ గూల నేసి - 1:79

- తోడన: (తోడన్ + అ):
పలుకుల తోడన యలవడఁ దొడఁగియు - 8:30

- మెయి: మన్ననమెయి - 1:12
భక్తి మెయి - 5:114
పాపిపోవని యుగ్గలిక మెయి - 6:117

స్వతంత్ర ప్రయోగం: ఎమ్మెయి - 10:142

- మై:
నిజ భుజాగర్వంబు మై - 3:28
దేవీ ధ్యానము లీలమై - 4:21
సంభ్రమంబు మై - 6:147
శమంబు మై - 7:86

స్వతంత్ర ప్రయోగం: మై గలయఁ గన్గొని - 2:22
మై గిలుపగ నవ్వి - 7:84

-మియున్: మనీష మియున్ - 1:16

అగ్ని మియున్ జనుదెంచి - 2:5

దాడి మియుంబోయున - 3:112

రావణుఁడు తిలమియున్ జని - 5:94

స్వతంత్ర ప్రయోగం:

ఇది యెప్పుడనెప్పుడుఁబుట్టె - 2:24

ఇమ్మియున్ - 5:110

-మైన్: నెమ్మిమైన్ - 4:5

ఉరవడి మైఁ దోతెంచిరి - 5:82

ధర్మస్త్రీతమైఁ జూచుచున్ - 8:89

స్వతంత్ర ప్రయోగం:

మైఁబులకవర్గము కాముడు నారుపోయఁగన్ - 8:31

మైఁ దడుచుగాఁగ భూతి యలఁదిన - 6:56

నిర్వచనోత్తర రామాయణంలోని తృతీయా విభక్తి ప్రత్యయాలు ఈక్రింది అర్థాల్లో వాడబడుతున్నాయి.

కరణార్థం:

చక్రంబున హరి పెడమఱి వైచెను - 3:27

ఒక్కొక్క యమ్మునఁ బడనేయుచు వచ్చె వీరభటులన్ - 3:9

నందకమునను వివిధగతిఁ దునియల్ సేయుచు - 3:20

అవ్విహగపుంగవు కేతనము నేసె నెంతయుఁ గ్రూరములైన యమ్ములను - 3:25

దివ్యాస్త్రంబులఁ బోరి - 4:71

అమ్ములనోడు సేసి - 7:59

కోలలతోడనె వాలిఁగూలనేసి - 1:79

కర్త్రర్థం: శంభుని చే నిర్విఘ్నమున
సంభావితుఁడై ........ ... 5:2
నిశాత కనదుల చేఁ దోఁచుచుఁడుగుచు - 5:74
పడుచుల చేతను నేత్రయుఁ బొడిపించిన - 5:90.
శివుని చేతను సంభావితుఁడై - 5:131

గ్రహణం. బ్రహ్మచే వరములు గన్న - 6:83
అంబుజాసను చేత వరములు గనిన - 5:73
అతని చేన నటి వింతలెల్ల నెడనెడ నెఱుఁగుచు - 5:130

సహార్థం:

కుంభకర్ణునిఁ గుంభనికుంభ నామములైన తనయుల తోనంత
కాలయమున కనిచె - 1:77

ఇంద్రాది సురలతోన బుఁడు పోవుటయు - 2:45
దేవబృందముల తోఁ బ్రహ్మ సముపేక్ష నాదిత్య ప్రస్థలి నిచ్చె - 2:68
పంక్తిముఖుఁ డగ్రజుఁడై యనుజులతో శ్లేష్మాతక వనమున
సుఖముండె - 3:86

అరుణాక్షమస్త్రమయ ధారలతోఁ డివిఁ దోఁచె - 7:45
మునితో శివంబునకు జగత్త్రశస్త్రము గఁ బోవుట - 10:74
వారలు వారి భూరి పరివారముతోన విమానమెక్కి - 1:84
రిరితోన మెత్తి - 7:91
సేనలతోడ నర్ధను బసింహుఁడు సంగర కాంక్ష వచ్చినన్ - 5:52
తోతెంచిరి వరుణాతనూభవులు రథికవర్గము తోడన్ - 5:82
ప్రోద్యత్కృత్వ పస్సము చెలత చతురాల్పపరిజనంబులతోడన్ - 10:96
అనేక సైన్యముల తోడ వెడలిన - 5:73
మై తోడన పోదుగాక - 10:17

తుల్యార్థం:

ధరణీ విభుఁ బోలి రాజులకెరదికాదె - 1:33

కమలనితో సాటి యనంగ - 3:61.

సహార్థముఖ్యకర్త:

పలుమఱుఁ గని మొకమెత్తి మెలఁతలతో నిట్లనియె - 2:19

తన తోఁ జెప్పిన యర్థను జపతి - 2:77

మనుమనితో నిట్లను సమతి - 3:89

కుంభసంభవ మహామునితో రఘువంశ నాథుఁ డిట్లనియె - 2:50

ముని జనవల్లభుతో రామనరపతి కౌతుక విస్ఫురణా నిట్లనియెన్ - 7:96.

ఇట్లనియె సుమిత్రా తనయునితో - 9:5

అతనితో సంభాషించుచున్ - 9:67

మరుతోడఁ జెప్పినన్ - 1:75

శ్రీ తని తోడ నిట్లనున్ - 5:30

బలరిపుతోడ నిట్లు హరి పల్కిన - 6:85

వారలు రాము తోడ .... అనినన్ - 10:82

భర్తుఁడనియెడు వానితోడ .... చెప్పె - 8:94

రీత్యర్థం:- సముచితమగ తెలుఁగున్ - 5:121

పురశ్రీ విధమున్ - 6:75

ఇవ్విధమున - 7:149

రయమునన్ - 5:58

ఇత్తెఱంగునన్ - 8:18

క్రమంబుతో - 7:86

క్రమంబుతోడన్ - 5:44

వింటమైనే తెంచి - 9:35

**పారస్పర్యార్థం:**

సేనలు సేనలుఁదలపడ – 5:83

లాఁకెన్ ఘనఘోషణ భీషణములగు వననిధులొండొంటి తోడ – 4:45

**హేత్వర్థం:** ఆసుకరాంతంబు మహానుభావంబునన్ ... గాంచితి - 1:68

తపోవిభవంబునఁగాదె యింత పెంపు గనుట – 4:28

శుక్రశాపమునన చ్చోటు దైత్యవాసమయ్యెడున్ – 5:126

దంష్ట్రలు నిగుడునంత తెక్కలో నగ్రభాగంబు వేయఁజేసి – 1:48.

**చతుర్థీ విభక్తి:** ఈ విభక్తిలో వచ్చే ప్రత్యయాలు. కి, కిన్, కు, కున్, కై, కయి.

'కై/కయి' అనేది 'కు+ఐ / కు+అయి (అగుధాతువు యొక్క క్త్వార్థక రూపం). అనే వాటి చేరికవల్ల ఏర్పడ్డాయి. ఈ విభక్తి ప్రత్యయాలు 'సంప్రదానం, ఉద్దేశ్యం' అనే అర్థాల్లో వస్తాయి.

**సంప్రదానం:**

- కిన్: దీనికిఁ దగనిమ్ము భారతీకన్యక – 1:3

నాకిన్ నష్టుఁడ వగుదు – 1:3

ఇచ్చెను వికసిల్లుచు మయుఁడు దనుజ వీరాగ్రణికిన్ – 4:13

- కి: నానార్థములర్థికిచ్చియు – 1:37

సుతం బూజాపూర్వముగ భరద్వాజుండాతనికి దేవవర్ణిని
నిచ్చెన్ – 2:34

పురమాతనికిమ్మని యాడె – 3:105

మునిచ్చె జయార్థమై యుభవుఁ డీతనికి – 6:109

- కు: వరమిచ్చెద నీకు – 2:30

దనుజాన్వయమునకంబికయిచ్చెను – 2:61

ఇక్కన్య విష్ణునకిచ్చెద - 5:7

తనకు నీకున్నన్ - 5:7

పావకుఁ డిచ్చె నాఁకు - 8:116

- కున్:

విమానము గౌరవమున నాకుఁ గమలగర్భుఁ డొసంగెన్ - 2:46

కూఁతుఁ దనకు నిచ్చిన - 2:65

ముని చంద్రునకు నిత్తుఁ గనియెన్ - 3:45

ముని బాలకులకు నొసఁగెను - 10:121

ఉద్దేశ్యార్థ:

- కిన్: దివిజావళికిన్ మనచేయువానికై - 2:59

బ్రహ్మత్వము దాల్చి లోకములకన్నిటికిన్ జనకుండవయ్యు - 3:36

విష్ణుత్వము దాల్చి వానికిన్ మనోజ్ఞతమ స్థితి నవర్తఁజేతు - 3:36

- కై: రుద్రత్వము దాల్చి వానికిఁ జివరంబుగ సంహృతిఁ గూర్తు రాఘవా - 3:36.

'కొఱకు' అనే ప్రత్యయం నిర్వచనోత్తర రామాయణంలో లేదు.[32] నన్నయ, నన్నెచోడుల[33] భాషయందు కూడ ఈ ప్రత్యయం కన్పించదు.

పంచమీ విభక్తి: ఈ విభక్తిలో వచ్చే ప్రత్యయాలు.

- ఉండి [ ఉండు ధాతువు యొక్క క్త్వార్థక రూపం]

- కొలెను [ కొలు - చు = సేవించు, తూకము చేయు]

- కలతంబునన్, - కలతన, - కలతమునన్, - కలతమున ( కవితం యొక్క తద్భవ రూపం).

- కంటె, - కంటెన్ ( షష్ఠీ - కు + అంటెన్ : అంటివేని. 'అను' ధాతువు యొక్క చేదర్థక పరిణత రూపం)

- వలన ( దిగర్థమైన 'వలను' శబ్దం సప్తమ్యేకవచనం.

ఈ విభక్తి ప్రత్యయాలు ఏ ఏ అర్థాల్లో ప్రయోగింపబడ్డాయో ఇప్పుడు చూద్దాం.

అపాయం:

-ఉండి: ఎచటనుండి రాక - 3:49

పాతాళలోకంబుననుండి మారీచమహోదరులును వ్విరూపాక్ష ప్రహస్తులునాదిగా సచివులు దక్కటి సైన్యపతులు గొలిచిరా - 3:88

నిశాటబలముగ్రిక్కిరియుంబలుదెసలనుండి మేతెంచెన్ - 6:38

ఎందుండి రాక యిక్కడికి - 7:89

ఏవలననుండి మైనను

నావలసిన యప్పుడెల్లక్కునం జనుదేరంగావలయు - 8:10

'మొదలు కాని' అనే అర్థంలో

-ఉండియు: ఇంతనుండియు నీతోడ నరిగియున్న వారము - 10:130

-కొలెను: పతిజనించిన కొలెను బరహితైక లోకమతి - 9:22

హేతువు:

మనరెండు వంశములు బేర్కొనఁగను నీకొడుకు వలనఁ గోమలి - 2:32

శ్రీనుడుమ శాఖ్య కలరంబునఁ బాసిపోయి - 3:100

ఇతడు తన లావెఱుంగని కతన - 7:127

తన లావెఱుంగని కతమునన్ - 7:131

నా కతమునన్ శ్రీదురితము వాసిన - 10:90+91

గ్రహణం: ఎడసొచ్చి దైత్యు చేఁ బడిన జటాయువు వలన నంగన
చన్న వలనెఱింగి - 1:79

భవనం: దాని వలన మాల్యవంతుఁ డనంగ సుమాలియనఁగ
మాలియనఁ గాంచె గొడుకుల - 2:65

నిర్ధారణ:

కంటె: నా కంటె మిగుల విటులు - 6:71
నీవనవత విక్రమమున్ బ్రకటించు కంటె - 7:21
రవి యుదయంబు కంటె మును రాజశిఖామణి మేలుకాంచె - 7:139
మందహాసికల సందడి మంజులవాంఛు కంటె - 8:50
సడి కంటెఁ జాగ్రమేలు - 8:119
భూజనవాదంబు మహాత్ముల యనఘు చరిత్రమున
కంటె నధికంబుగుటన్ - 9:52

సప్తమీవిభక్తి: సప్తమీ విభక్తి ప్రత్యయాలు సాధారణంగా అధికరణార్థంలో వస్తాయి. ఈ విభక్తి యందు వచ్చే ప్రత్యయాలు - న, నన్, న్, నన, అన్, ని, ను, అందు, అందున్, అందును, లోన్, లో, లోనన్, లోన, లోపల, లోపలన్, దెసన్, వెంట, వలన, ఎడన్ అనేవి.

ఈ క్రింది ప్రత్యయాలను కూడ సప్తమీ విభక్తి ప్రత్యయాలుగా పేర్కొనవచ్చు. మీఁద, మీఁదన్, మీఁదికిన్, పై, పయిన్, పయి, పైన్.

'లోన్, లో, లోనన్, లోన, లోపల, లోపలన్' అనే ప్రత్యయాలు వ్యాకర్తల చేత నిర్ధారణార్థంలో ఎక్కువగా వస్తాయి అని చెప్పబడినప్పటికీ నిర్వచనోత్తర రామాయణంలో మాత్రం అవి సప్తమ్యర్థంలోనే ఎక్కువగా వాడబడ్డాయి. నిర్ధారణార్థంలో ఒకటి, రెండు స్థలాల్లో మాత్రం వాడబడ్డాయి.

-న: తద్వన వప్రభాగంబున నుచితమువైన - 1:47
అప్పురంబున రమణించె వార్ధ్యచయము - 1:52
ఉల్లంబున నిశ్చయించి - 3:43
వారిహరాది దిక్పతులంత రిక్షంబున నిలిచె - 10:81

ఈ 'న' అనే ప్రత్యయానికి గుండా, ద్వారా, మీద అనే అర్థాలు కూడ

ఉన్నాయి.



<u>గుండా</u>, <u>ద్వారా</u>:

ఒక మార్గంబున రా - 4:3

'<u>మీఁద</u>' అనే అర్థంలో

హర్మ్యవిశాలమైన పులిన తలమున శివలింగపూజ సేయన్ - 7:34.

-<u>నన్</u>:

తద్వంశంబునఁ . . . . . . మన్నసిద్ధి జనించెన్ - 1:29

నెమ్మొగమునఁ బొడిచెన్ - 3:30.

రతపు మాణిక్య దర్పణమున నూనిన - 6:42

వాసవుండు తనదు వక్షస్థలంబునన్ - 7:120

'<u>మీఁద</u>' అనే అర్థంలో

ఏకపదమున నైదువేవేఁడులుండి - 3:64

మాకందము కొమ్మనన్ - 10:71

-<u>న్</u>:

చతురతకల్గిన్, అప్రతిముఁడు - 1:4

తేరఁ బూనుదు - 7:26

ఎదఁ దలంచి - 8:101

దివిఁ దోఁచె - 7:45

'మీఁద' అనే అర్థంలో.

ధరఁ జాఁగి మ్రొక్కి - 2:41

అన్నికాళ్ళంబడిమెన్ - 6:14

-<u>నన</u>: (నన్ + 'అ' నిర్ధారణార్థకం).

~~ఈ~~లోకములనన కాదు - 6:71.

నలుదిక్కులం బులవం జేసి — 3:21
ఉపవనములఁ గెంపడరు - 6:10
చివురుఁ గెంగేలన్ — 8:59
'వెంబడి, గుండా' అనే అర్థంలో.
వీధులఁ బాటు సమీరణంబు - 1:62

-అందు:

అతనికులంబునందు ..... సంశ్రితనిధివృష్టి - 1:27
చిత్తములనందాక కొంకు వేక — 3:66
సంగరరంగము నందు — 5:29
భవాత్ములందు — 9:6

స్వతంత్రప్రయోగం:

అందు దివ్య సుఖములనుభవించె - 2:48
అందదఁగి - 3:91
-అందు నివాస స్థానము - 4:20.

అందున్:

వైరిధాత్రీశులందున్ — 1:38
నందనములనందున్ — 3:78
గిరితటరమణీయతలమునందున్ - 6:34
ఉరమునందున్ — 10:69

-అందును:

అనర్ఘ్యతగను నాయుగద్వయము నందును —10:61

-లోన్:

ఇంద్రజి ననిలోఁ జంపి - 1:81
ఉరులలోఁ బడి - 5:100

చంద్రాతపంబు కాలువలలోన్ - 6:48

కానలోన్ - 10:10

స్వతంత్ర ప్రయోగం:-

కొప్పిడి త్రిప్పిలోఁ జెరివి కొనెదన్ - 6:58.

- లో:

మందర కుధరంబులో - 3:78

నిందిత దురితాబ్ధిలో మునిఁగి యుండంగన్ - 4:20

నీ కెదురెవ్వరిందులో - 5:92

రణములో - 10:18

నిర్ధారణ:

అలావలలో నన్నుఁ దలఁపనగునే దురాత్మా - 5:16.

- లోనన్:

దాయాదనాపతులనీలోనఁబు అపుఁడే - 1:33

మనంబులోన నావంతయుఁ గొంకువేక - 2:99

చెంగలువలలోనన్ - 6:54

వెగటు మాటలు గుత్తుకలోనన్ - 8:112

స్వతంత్ర ప్రయోగం:

మార్గత భేదము లోననపుఁడి - 10:105

- లోన:

అనిలోన జయము నేకానెదు చూడు - 1:44

వనములోన విచ్చల విడిన్ మదవతుల వహించు నెప్పుడున్ - 1:62

కలములోన - 5:41

వారధి జలంబులలోన మునింగి - 6:9

మనములోన మెచ్చియును - 7:107.

**-లోపల:**

పుష్పిత నవలతాపుంజంబులోపల విహరించు మత్తాళి
నికురునిభంగి - 1:63

**స్వతంత్ర ప్రయోగం:-**

లోపలి కొలువున - 6:35

**-లోపలన్:**

నెచ్చెలులమొత్తము లోపలఁ గూడియాడు వేడ్కన్ - 2:21
ఇంటిలోపలఁ జూచె - 4:61
క్రమ్మపొదిలోపల నాక్రొక్కచోటు - 8:52.

**నిర్ధారణ:**

బలములోపలఁ జేయుఁగలవారి - 3:32.

'-దెసన్, -వెంట, వలన' అనేవి అధికరణార్థంలో వస్తాయి.

**-దెసన్:**

1. నీ దెస మిగులంగ నెమ్మి పాటించు - 5:126
వర్తింగలసిన వారివారి దెసఁగల్గు - 8:61
ఈతులువ మాటల నా దెస నాడు దుష్టవాంఛైనది - 9:30
అంగన దెస - 9:92
భరత వాత్స్యాయన ప్రభృతి నాగరిక శాస్త్రంబుల దెస నైపుణ్యంబు
వడయు - 10:156

**-వెంట:**

బంధుల వెంట భృత్యులందొప్పమి మేము పాటిలుటకో - 9:6

**-వలన:**

వాయుగజస్యందనోద్వ్యారోహణక్రియా దక్షతవలన వైదగ్ధ్యమెలందన్
-10:156

-ఎడన్:

వేణువీణాప్రౌఢ వివిధ కళాభ్యాసముల మెడన్ - 10:156

మీఁద, మీఁదన్, మీఁదికిన్, పై, పయిన్, పయి, పైన్, అనేవాటిని కూడ సప్తమీవిభక్తిప్రత్యయాలుగా పేర్కొనవచ్చునని చెప్పడం జరిగింది. వాటికి ఉదాహరణాలు:

-మీఁద:

ఉదయశైలము మీఁద సహస్రదీధితి - 6:90

కి రక్కసుఁడమరేంద్రు మీఁద రాకయున్ - 7:2

కురులు గడ్డము మీఁద - 8:38

నీరి మీఁద దాఁటెడు - 8:53

అధికరణార్థం:

కేలి మీఁద వేదాదరము - 8:41

-మీఁదన్:

రావణుఁడమరుల మీఁదం బోవుట - 6:41

వనిమిడి దిక్కుల మీఁదన్ - 6:55

అరదము మీఁదఁ బెట్టుకొని - 6:145

అనిమిష రిపు మీఁదన్ - 7:60

విభు మీఁదన్ - 8:57

స్వతంత్రప్రయోగం:

మీఁదన్ వెన్నెల నీరు వఱపి - 6:53

-మీఁదికిన్:

ప్రాణవల్లభు మీఁదికిన్ - 8:57

-పై:

జలదంబుపై మెఱుఁగు మాడ్కి - 3:28

గరుడునిపై శార్ఙ్గ ధనుర్ధరుఁడు - 3:5.

పాంథావళిపై వెసవచ్చెన్ - 6:41

శూద్రమునిపై - 10:75

-పయిన్:

దేవనగంబుపయిన్ - 6:26

భూంధరము పయిన్ - 6:31

ధవళాయతాక్షి వేనలిపయిన్ - 8:58

నేలపయిం బడిమె - 9:17

స్వతంత్రప్రయోగం:

పయినెత్తివచ్చెనాన్ - 1:60

పయిం గప్పిన చేలకొంగు - 6:58

-పయి:

దశకంఠుఁడు మాపయివచ్చె - 6:82

-పైన్:

అసురేంద్రుసేన నిర్జరనగరంబుపైన్ - 3:2

జమపైఁ జనియెడు - 5:45

అరుణాకరబింబమస్తశిఖరిపైన్ - 6:37

పృష్ఠకంబుపై ననుగమనంబు సేసె - 10:85

శిలపైఁ (దజ్జులమడిగుచు - 6:29 (ఉండిలోపం).

-క్రిందన్:

పాతాళంబు క్రిందం జొరంబడి. 3:34.

సంబోధనప్రథమావిభక్తి: సంబోధనార్థాన్ని తెలియజేసే విభక్తిని సంబోధన ప్రథమావిభక్తి అంటారు.

1. సంస్కృత అకారాంత మహద్వాచక శబ్దాల్లోని చివరి అకారానికి

దీర్ఘం వైకల్పికంగా వస్తుంది.

దీర్ఘం వచ్చినవి:

రాఘవేశ్వరా! - 2:9
రఘుకుల తిలకా - 3:62
మహాపురుషా - 4:5
అవర్ణ్య విహీనా - 6:17
దేవా! - 7:42
మహాత్మా! - 9:66.

దీర్ఘం రానివి:

దేవ - 2:6
నృపవరేణ్య - 2:10
వత్స - 3:74
అతులిత ధైర్య సార కరుణాలయ మానస - 6:60
నృపతి ధర్మ విచక్షణ - 7:68
నిర్మల గుణశీల - 7:68.

ఆకారాంత మహతీవాచకాల్లోని తుది అకారం వైకల్పికంగా దీర్ఘాన్ని పొందుతుంది.

దీర్ఘం వచ్చినవి:

తగినవరుండు నీకు వనితా - 3:46
సరోజలోచనా - 3:53
లలనా - 5:10
అబలా - 9:43.

దీర్ఘం రానివి:

కాంత! - 8:86
లలన! - 8:86.

దేశ్య అకారాంత మహతీవాచకాలు దీర్ఘాన్ని పొందినరూపాలు కానరావు.

నెల(తుక) - 6:61

పొల(తుక) - 8:132

సంస్కృత ఈకారాంత మహతీ వాచకాలు దేశ్య ఇకారాంత మహతీ వాచకాలు దీర్ఘాన్ని వైకల్పికంగా పొందుతున్నాయి.

<u>సంస్కృత ప్రాతిపదికలు:</u>

<u>దీర్ఘం వచ్చినవి:</u>

తరుణీ - 2:30

కామినీ - 3:52

రమణీ - 6:22

హరిణాక్షీ - 6:71

సాధ్వీ - 9:42

మైథిలీ - 9:88

<u>దీర్ఘం రానివి:</u>

సుదతి - 8:86

లతాంగి - 8:86

అంబుజాక్షి - 9:87

<u>దేశ్య ప్రాతిపదికలు:</u>

<u>దీర్ఘం వచ్చినవి:</u> తల్లీ - 5:103

<u>దీర్ఘం రానివి:</u>

వెలది - 8:86

సంస్కృత ఇకారాంత మహద్వాచకాలకు దీర్ఘం వస్తుంది.

పరమేష్ఠీ - 3:70

వాసవీ — 7:91

చరాచర వేదీ - 7:97

రఘువంశ నిధీ - 7:131

అప్రతర్క్య విభవైక నిధీ - 10:138.

సంబోధనంలో ప్రాతిపదికమీద లింగవచన ప్రత్యయానికి లోపం కలుగుతుంది. దీనికి దీర్ఘం వైకల్పికంగా వస్తుంది.

మగఁడా! - 5:103

తమ్ముఁడా! - 9:21

బహువచన నామాలకి సంబోధనలో — 'ఆర' ప్రత్యయం వస్తుంది.

దైత్యోత్తములార! - 2:70

నీచపురుష సంబోధనలో 'ఓరి' శబ్దం వ్యస్తంగా ప్రయోగించబడింది.

ఓరి! వీనిఁ బెడకేలితోన తెమ్ము — 7:57.

షష్ఠీ విభక్తి: షష్ఠీ విభక్తి సామాన్యంగా సంబంధార్థంలో వస్తుంది. దీనినే శేష షష్ఠి అంటారు. ఈ శేష షష్ఠిలో 'యొక్క' అనేది వస్తుంది అని వ్యాకర్తలు[32]. కాని అది నిర్వచనోత్తర రామాయణంలో కనబడదు. ఈ విభక్తిలో వచ్చే ప్రత్యయాలు: కున్, కిన్.

జన్యజనకభావసంబంధం:

అన్నమయుం గామ్మనమంత్రికిన్ సుతుఁడు - 1:13

ఇంద్రునికప్పుడు ...... తనయుఁడవై తపుడు నీవు

దశరథపతికిన్ - 3:35

నాకుం బ్రపితామహుఁడా లోకపితామహుఁడు తండ్రియుం జా

లస్యుక్ - 4:9

ఆధారాధేయసంబంధం:

అఖిలభోగములకు నాస్పదంబగుట - 1:46
ధనసమృద్ధులకెల్లఁ దల్లియల్లగుట - 1:46
వైభవంబులకు నావాసమగుట - 1:46
నిర్మలవార్తకి నెలవగుట - 1:46
అనవద్యవేదవిద్యాలతావితతికాలవాలములు
జిహ్వాంచలములు - 1:57.
రాజితబహుకళారాజహంసికలకు మానసపరములు
మానసములు - 1:57
భోగములకెల్లను నెచ్చెలి జవ్వనంబు - 5:14
తనదుమై దీవకుఁ దావలంబుగఁ జేసి - 8:72

రక్ష్యరక్షకసంబంధం:

ఆపురికధిపతి - 1:64
మాకునెల్లఁ బ్రభువవీవు - 3:98
జగములకెల్లఁ బ్రభువవు నలినాసన నీవు - 5:67
భువనములకునెల్లఁ బ్రోదిగ శతముఖుఁ డాను నిలుపు
టయు - 7:4

అగ్రజానుజసంబంధం:

ఇంద్రునికప్పుడు తమ్ముఁడవై - 3:35
దశవదనుండనుజుండను యశమల్పమె
నీకుఁ గిన్నరాధిప - 3:101
సముల్లసత్కీర్తి యా రామచంద్రునకేఁ దమ్ముఁడ
- 10:16.

**కార్యకారణ సంబంధం:**

దీనికిఁ గారణము - 3:83.

**స్వస్వామిభావ సంబంధం:**

పురమునకు కాదు నాదగు సిరికిఁ బరిజనమునకు కాదు చెప్పరాజ
యులు - 3:102

ఈ 'కున్, కిన్' అనే షష్ఠీ విభక్తి ప్రత్యయాలకు సంబంధార్థమే కాకుండా రకరకాలైన అర్థాలు ఉన్నాయి.

**తుల్యార్థం:**

భూరి వివేక చిత్తులకుఁ బోలున్ - 1:5

అన్యరాజులతోడి యరిరాయవేశ్యా భుజంగుఁడైన
మనుమ జనవిభునకు - 1:44

అఖిల భోగములకు నాస్పదంబగుట భోగీంద్రు పట్టణము
నకీడయనియు - 1:46.

ఈడుతేదరయ నీదోర్విక్రమక్రీడకున్ - 2:12

మాకెననఁ బూనవేర - 4:9

వినాయకునకుఁ జాలన - 6:22

లక్ష్మియుఁ బ్రాణముల్ సరిమెలజ్జుకు - 8:124

వీరల కెదురుఁ గఁ జాలెడి వారబ్బో నెవ్వరు - 9:97

ఖమలఁ గొలుచు సుఖమునకు రాజ్యము సౌఖ్యంబీడు
గాదిన్ - 10:49

అర్హమైన, 'తగియుండు' అనే అర్థంలో

అర్థమునకుఁ దగియుండెడు - 1:7

తగినవరుండు నీకు - 3:46

ఇమ్మహిగాయు లక్ష్మికిఁ దగిన వరునరయుఁ దలఁచి - 4:6.

అతఁడు నీకుం దగు; నీవాతనికిం దగుదు – 4:32

మన్ననకుఁ దగు దివ్యవిమానము – 8:12

**భావార్థం:**

దివాకరుఁడు వల్లని కుద్భవించె – 1:18

ఆతనికి సకలలోకఖ్యాతుఁడు మనువుద్భవించె – 1:19

అతనికి నుదయించెను – 1:36.

కల్పతరువునకుఁ బుట్టు రుచిరఫలము – 1:36

దనుజాధీశ్వరునకు మనుమలును పుట్టినవాడుకు – 6:2

మారలోకక్రి విశ్రవసునకున్ జనియించుట – 6:65

'ఉద్దేశించి, గురించి' అనే అర్థాల్లో

మను ప్రతిజ్ఞ నేసిలి సముద్ధతవృత్తి దిగీశకోటికిన్ – 5:44

ఆ నిశాచరపతి పోరికిఁ జెలిచిన – 5:73

**అధికరణం:**

ఎక్కుడు డిగ్గను గానరాదు మఖవితానమునకు – 1:44.

జగములకుం బ్రతాపము ప్రశస్తముగాఁ బ్రకటించు మాత్ర
కున్ – 4:28

**నిర్ధారణ:**

ధనసమృద్ధులకెల్లఁ దల్లి యిల్లగుటఁ గుబేరుని వీటికిఁ బెద్దయునియు –1:46.

వైభవంబులకు నావాసమగుట నమరాధీశుపురమున కధికమునియు –1:4

నిర్మలవృత్తికి నెలవగుటను భారతీశ్వరుప్రోలికి నెక్కుడునియు –1:46.

నీదు సంతతికి నంతకుఁ గొండొకవాఁడు – 3:53

**ప్రయోజనం, నిమిత్తం అనే అర్థంలో:**

పడఁతులనేటి వీఁగఁ బాలిండ్లు వెడదోఁపతీలఁ బయ్యెదలు దూలించుట
కును –1:59

ధనాధిపుం దపస్సిద్ధిఁ జేఁబోలు వచ్చినని చెప్పెదవి - 4:33
గిరితటి భూమికిన్ సగము రేయికి వచ్చిన మాడ్కి నప్పుడున్ - 6:30
దేవకార్యము నకుఁ గా జనియించెన్ - 7:118.

గమ్యార్థం:

జనస్థానము నకు నేఁగి - 1:75
నిజావాసము నకుఁ జనియె - 2:72
అమరావతి కేఁగి - 6:87
అర్జునుఁ గాని ప్రాంతికి నంపి - 9:95

తారతమ్యార్థం:

ఇతనికి మనమెఱింగిన యాతనికిఁ దారతమ్యము - 2:51
హనుమంతు నకు వాలికింగల యంతరము - 7:97.

ప్రసన్న సమయార్థం:

ప్రసూతిక్రియకుం గాలంబగుట - 2:56

కాలావధి:

కొంతవడికి భూతేశుఁడు కాంతా సహితంబు - 2:58
మీమతంబెఱుఁగు నంతకు నేమియుఁ జేయనైతి - 2:90
కొంతకాలంబునకున్ - 3:54
ఆఱవనెలకును నొకదినమందు వేకున్ - 3:85
పెద్దయుఁ గాలంబునకుఁ గంటిమి - 5:73.

భయార్థం:

తక్కటి హీనపు జాతులకు వెఱతునే - 3:70.

అంతర్థి:

అప్పటికి దాఁగినను బోవవచ్చునె - 7:74

ప్రతిగా, బదులుగా అనే అర్థంలో:

తా నుపల్కిన క్రమమును దానికి తగ(దున్న చందంబు - 3:111

అదరు వెగయువచ్చు నాగేంద్రు బాణంబు రాక్షకంబు పతి శరంబు(

దొడిగి - 4:70

పనిగానము నన్ను(గైకొని
యును నప్పలు కులక్కు మానవాధీశు(డు సం
జనిత బహుమాను(డై ఒ
ట్లనియెన్ . . . . . . . . . 8:9

ఆడు పెన్నాటులక్కైల ఒంటారుక్షి మానముక్కు నిల - 9:90.

దిశావధి:

నాలుకదుదక్కి వీనుల - 4:38

సందర్భార్థం:

యాగోత్సవము నక్కిదియ కానుకగా వీరనిల్లు తెచ్చె - 10:139

జుగుప్స:

దానిక్కి రోసి - 9:94.

వద్యర్థములో కర్తకు 'కి, కున్' అనే ప్రత్యయాలు వస్తాయి.

ఉదా: దనుజపతికి . . . . . ఎరిగించి - 2:77

శౌరికంతయును జెప్పిరరాయల జన్నమాడిగాన్ - 2:88

సంజనితకుతూహలు(డై యువ్యనితకు ఇట్లనియె -3:45

అవ్వనితకు మనుజాసను(డిట్లులనియె మఱియుం బ్రీతిన్ -5:125

విభక్తి విపర్యయం (Functional Syncretism) వ్యాకర్తలు పేర్కొన్న విభక్తిప్రత్యయాలు వారు సూచించిన విభక్తుల్లోనే కాక ఇతర విభక్తుల అర్థాల్లో కూడ వస్తున్నాయి. అందుచేతనే చిన్నయసూరి 'ఒకానొకచో నొకవిభక్తికి మఱియొక విభక్తియగు' అని సూత్రించెను.[33]

ఆధునిక నిర్వచనోత్తర రామాయణాలలోని విభక్తి విపర్యయాన్ని గురించి క్రింద ప్రదర్శించబడుతున్నది.

ద్వితీయకు ప్రథమ:

తెలుగు కవిత్వము చెప్పుఁడల (చినకవి - 1:7 (తెలుగు కవిత్వమును)

అట్లు పుత్ర పౌత్రోత్సవము చరించెన్ - 2:37 (పుత్ర పౌత్రోత్సవమును)

అలకాపురమేర్చి - 4:43 (అలకాపురమును)

పంచమికి ప్రథమ:

శైలతటంబు డిగ్గ మాగనాథు క్రియన్ - 3:26 (శైలతటంబునుండి)

రథంబు డిగి - 3:26 (రథంబు నుండి)

తదీయశైలము డిగి - 5:2 (శైలము నుండి)

అచ్చటు వాసి - 5:17 (అచ్చటు నుండి)

కన్నుల నిప్పులు రాలంగ - 10:23 (కన్నుల నుండి)

సప్తమికి ప్రథమ:

ధరా తలంబు రమల పోఁకఁగ - 4:25 (ధరాతలంబుపై)

కోట సోరంబాటె - 4:48 (కోటయందు)

రక్షోవంశ ప్రభువు నగరంబు సొచ్చెను - 5:116 (నగరంబులోకి)

రాముల సెవి సోఁకునట్లు గాన్ - 10:112 (చెవియందు)

తృతీయకు ద్వితీయ:

రాము నెదిరి - 1:46 (రామునితో)

పంచమికి ద్వితీయ:

నిజావాసము బాసి విత్తపతి పోయెన్ - 3:113 (నిజావాసమునుండి)

శ్రీ చతురాస్యుఁడు నాభిఁ బుట్టె - 5:12 (నాభినుండి)

సప్తమికి ద్వితీయ:

విమానము నెక్కి - 4:98 (విమానమునందు)

పురంబుఁ జొచ్చెన్ - 5:141. (పురంబునందు)

ధరణీపాలుండు సాకూత భాషణముల్ వీనుల నించు - 8:23
(వీనులయందు)

పిడుగు ఉర్విని బడి మ్రోసె - 3:56 (ఉర్వియందు)

ఎడఁదను భావించి - 9:43 (ఎడఁదయందు)

పంచమికి ద్వితీయ:

విభుచేత వరములు గన్నకైక - 1:70 (విభునివలన)

మాచేత నెఱుంగవలయు - 2:51 (మావలన)

నేము మాచే విను రావణాదుల కథల్ ముట్టం బ్రశంసింపుఁడు - 3:39 (మావలన)

వనజభవు చేత నివ్విధమున వరములు వడసి - 3:86
(వనజభవు వలన)

ప్రథమకు షష్ఠి:

మన చేయు వానికై - 2:99 (మనము)

నీకనిన పుత్త్రులు - 3:46 (నీవు)

నాయున్న యాకైలసాచలము - 4:96 (నేను)

నీ చెప్పిన యట్ల - 6:23 (నీవు)

మా తెచ్చిన వస్తుతతి - 7:146 (మేము)

నా వచ్చు టెఱిఁగి - 10:15

ద్వితీయకు షష్ఠి:

దురంతదుఃఖముల కోర్చుట - 9:24 (దురంతదుఃఖములను)

పంచమికి సప్తమి:

అంబుజనాభు నాభి నుదయుంబయి - 1:18

పైన పేర్కొనని ప్రత్యయాలే కాకుండా ఈ క్రింది ప్రత్యయాలు కూడ

నిర్వచనోత్తర రామాయణంలో కన్పిస్తున్నాయి.

- కడకున్:

అనుజు కడకు నరిగి - 1:73

రాము కడ కయ్యంగన చనుదెంచి - 1:74

కనియెను గౌరవమునఁ గాని పులస్త్యు కడకుంజనియెన్ - 2:27

ధనాధిపతియుఁ దండ్రి కడకు వచ్చి - 2:45

అనిమిష వల్లభుని కడకునరుగుచు - 2:49

- పొంతకున్:

పులస్త్య ముని యాశ్రమంబు పొంతకుఁ జని - 2:25

- పాలికి:

పనుపు మెలకదూత వాతని పాలికి - 3:98

అతని పాలికిఁ బోయెద - 6:60.

అగ్రజన్ముల పాలికేతెంచి - 8:111

అధ్వరాగ మునీంద్ర నరేంద్రుల పాలికేఁగి - 10:111

- ఒద్దకు:

ధనదుని యొద్దకేఁగి - 3:99

నీ యొద్దకున్ ననుఁ బుత్తెంచెన్ - 4:27

పురమునొద్దకేఁగి - 5:80.

- ఒద్దన్:

అమ్మహాశూల మిప్పుడే యసుర యొద్ద మునికి - 10:9

## సమాసాలు (Compounds)

సమర్థాలైన భిన్న పదాలు ఏకపదమవ్వటాన్ని సమాసమంటారు. తెలుగు సమాసాలను ముఖ్యంగా రెండు రకాలుగా విభజించవచ్చు

I సాంస్కృతిక సమాసాలు. II సాధ్య సమాసాలు

సంస్కృతంలోని సమాసాలు చివర చిన్న మార్పులను పొంది తెలుగులోకి ప్రవేశించినప్పుడు వాటిని సాంస్కృతిక సమాసాలు అంటారు. తెలుగు పదాలతో కలిసి ఏర్పడిన సమాసాలను సాధ్య సమాసాలు అంటారు.

I సాంస్కృతిక సమాసాలు:

అనవద్య వేద విద్యాలతా వితతి - 1:57

రాజిత సౌధపంక్తి రుచిరధ్వజ జాలము - 5:94

శతమఖ గురులక్ష్మీ సంపదాపాదనోద్యన్నతి - 5:144.

నిరుపమ జయలక్ష్మీ నిత్యవిస్తార వక్షుండు - 6:151

II సాధ్య సమాసాలు: ఈ సాధ్య సమాసాలను పదాల వింగడింపును అనుసరించి మూడు రకాలుగా విభజించవచ్చు.

1. అచ్ఛిక సమాసాలు. 2. తత్సమ సమాసాలు.
3. మిశ్ర సమాసాలు.

1. అచ్ఛిక సమాసాలు: ఇవి కేవలం తెలుగు పదాలతో అనగా తద్భవ దేశ్య పదాలతో ఏర్పడ్డ సమాసాలు.

దేశ్యం + దేశ్యం:

ఉల్లంబు కలఁక - 9:79
ఎల-నాఁగ - 8:33
చిగురాకు - 8:38
తేఁటి పాడి - 8:58
నేఁతికుండ - 6:20
వెండికొండ - 6:32
ఎఱకలగాలి - 3:32
కాటుక కొండ - 7:52
తేరిరాక - 7:130
మునుఁజెమట - 1:59
పులితోలు - 6:56

దేశ్యం + తద్భవం

కనుదోయి - 10:140
తూర్పు దెస - 7:39

నెమ్మొగంబు - 8:88

పేఁ-రడవులు - 1:40.

వెలఁతవేసవి - 8:59

వెలఁబిపిండు - 8:64

తద్భవం + దేశ్యం:

జవ్వనంబు చెన్ను - 5:9

మోము చెన్ను - 4:92

లేమ చందము - 8:78

తద్భవం + తద్భవం:

ఉవిద పిండు - 5:112

రా-లచ్చి - 8:18

రా-సొబగు - 6:11

తత్సమ సమాసాలు: సంస్కృత పదాలు తత్సమాలై సమసించినట్లయితే వాటిని సాధ్యసాంస్కృతిక సమాసాలు అంటారు.

రాము సంతతి - 9:25

నృపాలకు నాజ్ఞ - 9:15

పతిభక్తి - 9:6

సీతాబ్జవనముల తీరభూమి - 10:71

వాల్మీకుల మాత్రమంబు - 9:15

మిశ్రసమాసాలు: సంస్కృత సమపదాలతో ఆచ్ఛికపదాలు చేరగా ఏర్పడే సమాసాలను మిశ్రసమాసాలు అంటారు.

తత్సమం + దేశ్యం:

భూనాయకుపల్కు - 1:3

గర్వపుఁబలుకులు - 10:26

చకోరంపుఁబిల్లలు - 6:46

బాంధవపుమాటలు - 6:21

చిత్తము పెంపు - 8:114

చంద్రాతపంబు కాలువ - 6:48

గరుడుని మొఱకలు - 3:32

తత్సమం + తద్భవం:

కవీంద్రుని మోము - 7:90

తరణి యరదము - 7:134.

నంది వెలగము - 4:85

దేశ్యం + తత్సమం:

కొండ శిఖరము - 6:32

తేఁటి తండములు - 8:32

వీటి ప్రజ - 4:76

సాని భార్య - 7:100

నీ గవాంబు - 9:45

తద్భవం + తత్సమం:

జమిలి బలంబు - 5:53

మరు. సాయకముల్ - 6:43

మరు. ఖడ్గలతిక - 8:60.

ఇంతవరకు వివరించిన సమాసాలు శబ్దభేదాన్ని అనుసరించి విభజింపబడ్డాయి. అర్థాన్ని అనుసరించి కూడ సమాసాలను మూడు రకాలుగా విభజించవచ్చు.

1. తత్పురుష, కర్మధారయం, ద్విగువు = నిర్ధారకసమాసాలు (Determinative)
2. బహువ్రీహి - సంబంధ తత్పురుషసమాసం (Possessive)
3. ద్వంద్వం - సంయోజకసమాసం (Copulative)

తత్పురుష సమాసం: ఈ సమాసాల్లో ఉత్తరపదం యొక్క అర్థమే ప్రాధాన్యాన్ని వహిస్తుంది.

సంతసమందెడు వారితోడి మచ్చరము - 6:90.

అన్న యడుగులు - 5:120

అన్నవలని తలంపు - 10:38

అయ్యకోరిక - 5:7

ప్రతిమాసలు - 6:11

ఎండ బాయు - 6:92

చెంగలువ కొలను - 6:113

చెలి చెక్కు చెమట - 8:39

పయ్యెద కొంగు - 5:118

మేని గాలి - 7:85

వెండికొండ - 6:32

మూడు పురుషల్లోను ఆయా పురుషల తోటి యాది విభక్త్యంగరూపాలతో తత్పురుష సమాసాలు ఏర్పడతాయి.

| | |
|---|---|
| నాపగ - 10:20 | నామనువు - 9:37 |
| నాదు కూర్మి - 2:28 | నాదు వేడ్క - 8:133 |
| మా యయ్యకోరిక - 5:7 | మాయుండరాక - 2:5 |
| మన యింటి చేటు - 9:52 | మనరాక - 6:31 |
| నీ పలుకులు - 8:96 | నీ మది - 3:74 |
| నీదు నెమ్మనము - 5:124 | నీదు చెయ్వులు - 8:86 |
| మీ యన్న - 3:107 | మీ తాత - 10:33 |
| వాని తమ్ముఁడు - 7:129 | వాని మేను - 10:87 |
| వారి - తలఁపులు - 9:76 | వారి తెలుఁగు - 5:62 |
| వారల - నోములు - 8:103 | తన - తమ్ములు - 7:114 |
| తనదు - కూఁతులు - 2:82 | తమ నెమ్మనములు - 7:23 |
| అతని కొడుకు - 6:66 | అతని పంపు - 8:3 |
| ఆతని నెమ్మనమ్ము - 7:153 | దాని సొంపు - 6:28 |
| ఇతని మహాసంపద - 3:60. | వీని యంగములు - 7:122 |

వీని మందులు - 7:68　　వీరి శిష్యులు - 10:124

వీరల మునివేషంబులు - 10:120　　దీని పేరు - 4:6

ఎవ్వని సుత - 3:49　　ఎవ్వరివారలరు - 10:123

**కర్మధారయ సమాసం:** విశేషణ విశేష్యాలకు సంబంధించిన సమాసాలను కర్మధారయ సమాసం అంటారు.

అడి-యాస - 4:42　　అల్లని నగవు - 3:51

తేఁజప్పుడు - 6:58　　తేఁమాపులు - 8:30.

వేఁడి మొగంబులు - 5:46.　　తేమొకలు - 8:35

బలుగాలి - 1:42　　పెబ్బులి - 1:42

ఈ అధ్యాయంలో విశేషణాలు అనే శీర్షిక క్రింద పేర్కొనబడినవన్నీ ఈ కర్మధారయ సమాసం క్రిందకే వస్తాయి. (చూడు పుటలు. 136-145) క్రియా పరిచ్ఛేదంలో ధాతుజ విశేషణాలు అనే శీర్షిక క్రింద ఉదాహరించబడ్డ ఉదాహరణలు ఈ కర్మధారయ సమాసం క్రిందకే వస్తాయి. (చూడు పుటలు. 259-262).

**ద్విగు సమాసం:** ఈ సమాసంలో సంఖ్యా విశేషణం పూర్వపదంగా ఉంటుంది.

రెండు-జాతులు - 10:61　　మూఁడు లోకములు - 1:80

ఎనిమిది-దిక్కులు - 6:55　　ఇరువది కన్నెలు - 8:62

నలు-దిక్కులు - 3:21　　పది-తలలు - 3:55

బహువచనంలో 'లు' రాని రూపాలు.

ఇరు-దెఱగు - 3:96.　　ఇరువాఁగు - 5:73

ముయ్యాందంబు - 8:62　　నల్గడ - 3:63

**బహువ్రీహి సమాసం:** ఈ సమాసంలో అన్యపదం యొక్క అర్థమే ప్రాధాన్యతను వహిస్తుంది.

పువ్వు-బోఁడులు - 8:37　　పూఁబోఁడి - 6:64

ఇంచు - విల్తుఁడు - 1:38

పచ్చ విల్తుఁడు - 8:46

వెడ - విల్తుఁడు - 6:42

ద్వంద్వ సమాసాలు: ఈ సమాసాల్లో ఉభయపదాల యొక్క అర్థం ప్రధానమై ఉంటుంది.

అన్న-దమ్ములు - 6:65

ముక్కు - సెవులు - 1:73

అప్ప చెల్లెండ్రు - 3:96

తలబిడ్డ - 1:38

సమాసాల్లో రెండుపదాలతో ఏర్పడిన సమాసాలేకాకుండా అంతకన్నా ఎక్కువ పదాలు సమసించడం వల్ల ఏర్పడ్డ సమాసాలు కూడ ఉన్నాయి. వాటిని త్రిపదికసమాసాలు, మిశ్రసమాసాలు అని విభజించి సమాసాల్లో సమసించే పదాల సంఖ్యను బట్టి వివరించడం జరిగింది.

త్రిపదికసమాసాలు

మూడంశాల సమాసాలు:

1. అంటఁదాకు బతిఁదప్పుటడలున - 9:32
ఇంతలింతలు పనులు - 7:65
అడరిన నునుఁజెమట - 1:59
అతని పెంపుఁగలిమి - 7:23
అతివ నగుమోము - 8:59
అనుంగుఁగొండవియ్యములు - 1:58
నీయనుఁగుఁదమ్ముఁడు - 4:6
అనుఁగుఁదమ్ము మాటలు - 1:78
అనువాని చెలియలు - 2:54
అరవిరి గుత్తి - 6:30
చెలి చెక్కు చెమట - 8:39

వెన్నెల కగదూలు - 6:48

మాయయ్య కోరిక - 5:7

## నాలుగంశాల సమాసాలు:

అనుఁగుఁగూఁతు ననుఁగుఁగూఁతుగ - 6:8

ఒఱిగిన సింగంపుఁగొదమ మొప్పె - 10:29

కలఁగిన నెత్తమ్ముల కొలను - 6:76

తూగెడు తమ్మి పుప్పొడుల్ - 8:52

పలు దెఱంగుల క్రొవ్విరులు - 8:35

క్రొక్కిన ఆకుల సందు సందుల - 8:52

పడఁతుల నెఱి నీఁగుఁ బాలిండ్లు - 1:59

వ్రాలినాని వేడుకల మొద్దెఱనాంపు - 8:73

## ఐదంశాల సమాసాలు:

ఇంచు విల్తుని యులరమ్ముల బారి - 1:38

క్రిక్కిఱిసిన చిన్ని చనుఁగవ - 5:11

కప్పిన చేలకొంగు నునుఁగప్పె - 6:58

## ఆరంశాల సమాసాలు:

క్రొత్తావిఁ గ్రమ్ము నరవిరి గుత్తి - 8:25

## ఏడంశాల సమాసాలు:

నవకెంపుఁ జిగిఁ బూసిన మొలగొమ్మ గుత్తి సరి - 8:36

## తొమ్మిదంశాల సమాసాలు:

పచ్చవిలుతు ననుఁగుటుంపపాదిలోని బఱిగోలయట్టులు - 8:46

## మిశ్రసమాసాలు

## మూడంశాల సమాసాలు:

అందనిగుత్తులదిక్కు - 8:31

శ్రీ యిక్ష్వాక కులము - 1:21
ఏడెనిమిది దివసములు - 10:51
సుందరి కూరిమిపుత్త్రి - 2:55

నాలుగంశాల సమాసాలు:

కోరిన యట్టుల పుచ్ఛురాజులు - 8:135
తారఁగెడు కౌముది తీయంబు సొంపు - 6:48
వెడవిల్తు లీలారవిందంబు - 6:42
హైమవతీశు నసుంగుఁగొండ - 1:58.

ఐదంశాల సమాసాలు:

అమ్మ వీరమణి భార్యాత్రయము - 1:68
శ్రీ కపీంద్రు వరు చెల్లి - 7:92
ఎసఁగెడు చంచత్ఫుల్లారవిందము శ్రియు - 3:72
ప్రచరించు చంద్రాతపంబు కాలువలోన - 6:48
వెన్నెల గండరున్న పసుల విధము - 6:53

ఆరంశాల సమాసాలు:

అప్పటి దుర్దీప్తుల క్రందు చెందు సందడి - 8:55
నునుఁగాంతి దొలఁకెడు ఘనకుచయుగళంబు - 8:49
కోపించిన నానుదుటి యనలశిఖగతి - 10:5

ఏడంశాల సమాసాలు:

మణినాళి లతాళివాని యువ్వనితలపిండు - 6:3

# తర - తమ భావ నిరూపణం

సంస్కృతంలో ఒకదానికంటె మరొకటి ఎక్కువ, అన్నిటికంటె ఒకటి ఎక్కువ అనే భావాలు విశేషణ పదాల మీద 1. తర (ఈయసున్)[34] 2. తమ (ఇష్ఠన్)[35] అనే ప్రత్యయాలు చేరడం వల్ల కలుగుతాయి. ఇంగ్లీషులో కూడ విశేషణాలకి చివర ప్రత్యయాలు చేరడంవల్లే ఈ అభిప్రాయాలు వ్యక్తమవుతాయి. కాని తెలుగు భాషలో ఈ రకంగా ప్రత్యయాలు విశేషణాల మీద చేరి తర తమ భావాలను వ్యక్తీకరించడం కన్పించదు. అయితే ఈ 'తరప్' ప్రత్యయార్థంలో న్యూనగుణవాచి అయిన శబ్దానికి 'కు, కంటె' వర్ణకాలు 'తమప్' ప్రత్యయార్థంలో సముదాయవాచి శబ్దానికి 'అందు' అనే వర్ణకం చేరి ఈ తర-తమ భావాలను వ్యక్తీకరిస్తున్నాయి.

తరభావం:

కు: 1. ధన సమృద్ధులకెల్లఁ దల్లి యిల్లగుటఁగు
బేరుని వీటికిఁ బెద్ద యనియు
వైభవంబులకు నావాసమగుట నమ
రాధీశు పురమున కధికమనియు
నిర్మలవృత్తికి నెలవగుటను భార
తీశ్వరు ప్రోలికి నెక్కుడనియు - 1:46.

కంటె: 1. నా కంటె మిగులు విటులు - 6:71
2. భూజన వాదంబు మహాత్ముల యనఘు
చరిత్రమున కంటె నధికంబగుటన్ - 9:52

తమభావం:

1. క్రతువులయందు మేటి యనఁగా నుతికెక్కిన
రాజసూయము - 10:99

## నామరూపవిజ్ఞానం (NOUN MORPHOLOGY)


1. శబ్దరత్నాకరం. పుట. 992
2. K. Nagabhushana Rao. A. Descriptive Analysis of Nannaya's usage. page. 137
3. L. B. Sankara Rao. A Study of the language of Nannechodadeva's Kumarasambhavamu. page. 129
4. పి. శశికళ. నాచన సోమని ఉత్తర హరివంశము - భాషానుశీలనము. పుట. 61.
5. Bh. Krishna Murty. Telugu verbal Bases. page. 28.
6. Ibid " " 27.
7. . A Descriptive Analysis of the language of Tikkana - Noun morphology. page. 187
8. పి. శశికళ. నాచన సోమని ఉత్తర హరివంశము - భాషానుశీలనము. పుట. 116.
9. K. Nagabhushana Rao. A Descriptive Analysis of Nannaya's usage. page. 71
10. L. B. Sankara Rao. A Study of the language of Nannechoda deva's Kumarasambhavamu - page. 84.
11. పి. శశికళ. నాచన సోమని ఉత్తర హరివంశము - భాషానుశీలనము. పుట. 117.
12. Ibid " పుట. 125
13. K. Nagabhushana Rao. A Descriptive Analysis of Nannaya's usage. page 79
14. L. B. Sankara Rao. A Study of the language of Nannechodadeva's Kumarasambhavamu. page. 92

15. బాలవ్యాకరణం. ఆచ్ఛికపరిచ్ఛేదం. సూత్రం. 5.
16. Ibid " " 9.
17. ఎస్. వెంకటేశ్వరరావు. బాలవ్యాకరణంలో సంధి-భాషాశాస్త్ర పరిశీలన.
    (అముద్రిత ఎం. ఫిల్. సిద్ధాంతవ్యాసం) పుటలు 134-135
18. బాలవ్యాకరణం. ఆచ్ఛికపరిచ్ఛేదం. సూత్రం. 21
19. Ibid " " 22
20. Ibid " " 18
21 " " " 35
22. " " " 16
23. " " " 15
24. " సమాసపరిచ్ఛేదం. , 18
25. " తత్సమపరిచ్ఛేదం. , 23
26. , " " 24
27. చిలుకూరి నారాయణరావు. ఆంధ్రభాషా చరిత్ర. పుట. 1385.
28. L. B. Sankara Rao. A Study of the language of Nannechodadeva's
    Kumara Sambhavamu. page. 71.
29. K. Nagabhushana Rao. A Descriptive Analysis of Nannaya's Usage.
    page. 53.
30. L. B. Sankara Rao. A Study of the language of Nannechodadeva's
    Kumara Sambhavamu. page. 71.
31. ప్రౌఢవ్యాకరణం. కారకపరిచ్ఛేదం. సూత్రం. 4.
32. బాలవ్యాకరణం. కారకపరిచ్ఛేదం. సూత్రం. 15.
33. Ibid " " 21.
34. ద్వివచన విభజ్యోప పదే తరబీయసునౌ - 5-3-57
35. అతిశాయనే తమబిష్ఠనౌ - 5-3-55.

# క్రియారూపవిజ్ఞానం

## క్రియారూప విజ్ఞానం (Verb Morphology)

వ్యాపారాన్ని బోధించేవాటిని క్రియలు అంటారు. క్రియలోని అర్థవంతమైన అత్యల్పమైన మూలరూపానికే క్రియాధాతువు (verb stem) అని పేరు. ఈ క్రియారూపాలను సామాన్యము (simple), సంశ్లిష్టము (complex) సంయుక్తము (Compound) అని మూడు రకాలుగా విభజించవచ్చు.

సామాన్య క్రియాప్రాతిపదికలు: అత్యధిక సంఖ్యగల క్రియాప్రాతిపదికలు ఈ విభాగానికి చెందినవై ఉంటాయి. సామాన్య క్రియా ప్రాతిపదికా విభాగాలైన 2,3,4,వ తరగతులకు చెందని క్రియాధాతువులు ఈ విభాగానికి చెందుతాయి.

అందు - 3:54
అరుగు - 4:90
అలఁదురు - 5:101
ఇడు - 5:20
కప్పు - 3:14
ఊఁగు - 5:109
ఈఁదు - 6:48
తివ్రు - 6:78
తొడంగు - 9:6
మునుంగు - 3:51

రెండో తరగతి (Class-II): '-చు, -చ్చు' అనే వర్ణాలతో అంతమయ్యే ధాతువులు ఈ తరగతి క్రిందకు వస్తాయి.

-చు:

అఱచు - 9:32
ఊర్చు - 4:52
ఈడ్చు - 3:25
కొల్చు - 10:49
తోఁచు - 1:14
పఱచు - 5:87
ప్రాఁచు - 10:2
మెఱగుచ్చు - 10:48
వాంచు - 7:90
సైఁచు - 3:95

-చ్చు:

క్రొచ్చు - 5:25
గ్రుచ్చు - 4:90

నచ్చు - 7:65
మెచ్చు - 8:58
హెచ్చు - 6:126.
ఫ్రచ్చు - 3:118
విచ్చు - 6:89

మూడో తరగతి (class - III): యు, య్యు వర్ణాలతో అంతమయ్యే ధాతువులు ఈ తరగతి కిందకు వస్తాయి.

యు:

అరయు - 9:33
ఉలియు - 3:21
ఒలయు - 6:49
కాయు - 4:76
కోయు - 8:38
చేయు - 3:53
డాయు - 9:32
తడియు - 8:60
పడయు - 9:87
ఫ్రాయు - 1:38
మాయు - 3:56
మ్రోయు - 3:56.

-య్యు:

డయ్యు - 4:62

నాల్గో తరగతి: 'ను' వర్ణంతో అంతమయ్యే 'అను' మొదలైన '8' ధాతువులు ఈ తరగతికి చెందుతాయి.

అను - 2:87
కను¹ - 10:27
కను² - 4:5
కాను - 4:77
చను - 7:18
తిను - 10:10
మను - 7:152
విను - 10:68

ఐదో తరగతి: కాలభావబోధక ప్రత్యయాలు (Tense mood suffixes) చేరినప్పుడు అనియతమైన మార్పులు పొందే ధాతువులు ఈ తరగతి కిందకు వస్తాయి.

అగు - 7:67.
తెచ్చు - 6:15

ఇచ్చు - 8:18

ఉండు - 3:88

కలుగు - 5:32

కను - 10:23

చచ్చు - 4:88

నాచ్చు - 5:30

పోవు - 7:130

వచ్చు - 5:62

చూచు - 8:135

వలచు - 4:77

సామాన్య క్రియాధాతువుల సహజ స్వరూప నిర్మాణక్రమం: (Canonial forms of verbal Roots:) స్వరూపాన్ని బట్టి సామాన్య క్రియా ధాతువుల్ని మూడు రకాలుగా విభజించవచ్చు. 1. ద్విస్వర క్రియాప్రాతిపదికలు (Di Syllabic Roots) 2. త్రిస్వర క్రియాప్రాతిపదికలు (Tri-Syllabic Roots) 3. చతుస్స్వర క్రియాప్రాతిపదికలు (QuadriSyllabic Roots.)

ద్విస్వరక్రియాప్రాతిపదికలు: రెండచ్చులు ప్రధానంగా ఉన్న ధాతువుల్ని ద్విస్వర క్రియాప్రాతిపదికలు అంటారు. వాట్లల విషయంలో నియమం లేదు.

1. VCV [అహాఅ].

ఇడు - 1:14 అను - 2:6

2. VCCV [అహాహాఅ].

అమ్ము - 1:56 ఉట్టు - 8:75 ఎత్తు - 1:73

3. V̄CV (ఆహాఅ)

ఆగు - 5:109 ఈదు - 6:48 ఊను - 6:42

4. V̄CCV [ఆహాహాఅ].

ఆర్చు - 4:52 ఈడ్చు - 3:25 ఊడ్చు - 8:46

ఏడ్చు - 10:53 ఏర్చు - 5:57 ఓర్చు - 4:43

5. CVCV [హ అ హ అ]

తగు - 9:27 దిగు - 6:29 నగు - 5:90

పడు - 3:25

మను - 7:152 కను - 4:5 కొను - 4:77

విను - 9:84

6. CV̄CV [హ ఆ హ అ]

కూడు - 1:50 కూలు - 3:22 దాఁగు - 2:41

దాటు - 7:31 డాఁగు - 6:109 వీచు - 4:22

కూయు - 4:93 చేయు - 3:53 మేయు - 6:56.

7. CVCCV [హ అ హహ అ]

కప్పు - 3:14 చల్లు - 8:35 తిట్టు - 10:58

గిల్లు - 8:62 డిగ్గు - 6:143 మొత్తు - 1:42

కొట్టు - 10:49 నొక్కు - 7:84

8. CV̄CCV [హ ఆ హహ అ].

కూర్చు - 5:33 పేల్చు - 3:66. తోల్చు - 8:67

9. CCVCCV [హహ అ హహ అ]

క్రక్కు - 3:22 క్రొవ్వు - 10:17 త్రొక్కు - 8:52

త్రెళ్ళు - 8:117 స్రుక్కు - 6:57 ప్రగ్గు - 9:75

10. CCV̄CV [హహ ఆ హ అ]

క్రాలు - 3:91 ప్రాఁకు - 6:43 వ్రాలు - 9:69

త్రోచు - 4:66 వ్రేయు - 10:29

త్రిస్వరక్రియాప్రాతిపదికలు (Trisyllabic Roots): మూడచ్చులున్న ధాతుప్రాతిపదికలకు త్రిస్వరక్రియాప్రాతిపదికలని పేరు. హల్లులు ఎన్నైనా ఉండొచ్చు.

1. VCVCV [అహ్ అహ్ అ]

అడరు - 5:50　ఉడుగు - 4:84　అనుచు - 7:70

అలయు - 9:4　అవియు - 3:22　ఉలియు - 3:21

2. VCVCCV [అహ్ అహ్హ్ అ]

అడంగు - 3:40　ఒదుంగు - 7:21　ఎడుంగు - 1:79

ఒసంగు - 9:87　ఎలర్చు - 6:2

3. V̄CVCV [ఆహ్ అహ్ అ]

ఏమఱు - 7:78　ఆరయు - 7:81

4. CVCVCV [హ్ అహ్ అహ్ అ]

కదలు - 2:97　చిదుము - 9:22　చెదురు - 4:75

తఱుము - 5:54　తునుము - 10:80

5. CV̄CVCV [హ్ ఆహ్ అహ్ అ]

వేసరు - 7:25

6. CVCVCCV [హ్ అహ్ అహ్హ్ అ]

కడంగు - 2:14　కలంగు - 6:103　చెలంగు - 6:93

తలర్చు - 3:50　మొగుడ్చు - 10:48.

7. CVCCVCV [హ్ అహ్హ్ అహ్ అ]

డగ్గఱు - 5:64　తెప్పిఱు - 3:32　ముచ్చిరు - 4:29

8. CCVCVCV [హ్హ్ అహ్ అహ్ అ]

బ్రదుకు - 5:66

9. CCVCCVCV [హ్హ్ అ హ్హ్ అహ్ అ].

క్రమ్మఱు - 3:33　క్రుమ్మఱు - 5:34　త్రిమ్మరు - 4:42

చతుస్స్వరక్రియాప్రాతిపదికలు: ఇందు నాలుగు స్వరాలుంటాయి. వాట్లల విషయంలో నియమంలేదు. అలాంటిది ఒకే ఒక్క ధాతువు

నిర్వచనోత్తర రామాయణంలో ఉంది.

1. VCVCVCV [అవా అవా అవా అ]

అలఁదురు – 5:101

సామాన్య ధాతువుల్లోని కొన్ని ప్రత్యేకతలు: ఈ క్రింది సామాన్య ధాతువులు నిర్వచనోత్తర రామాయణంలో ఒకే ఒక్కసారి ప్రయోగించబడ్డాయి.

1. అలఁదురు – [అలఁదురి – 5:101]
2. ఉప్పొంగు – [ఉప్పొంగి – 6:89]
3. ఉబ్బు – [ఉబ్బుకునెఁ – 5:117]
4. ఎవ్వుచు – [ఎవిచెం – 1:39]
5. ఎసరు – [ఎసరి – 6:137]
6. "లాగు – [లాగి – 8:34]

ఈ ధాతువు ఆధునిక తెలుగు భాషలో ఎక్కువగా వాడబడుతుంది."

7. త్రొక్కు – 4:42
8. నొల్లు – 1:40.
9. పంబు – 6:43 (పంబిన)

ఈ క్రింది ధాతువులు వ్యతిరేకార్థమునందు మాత్రమే ప్రయోగించబడ్డాయి.

1. వారక – 6:114 2. వారని – 10:26. 3. మిన్నక – 7:30.
4. ఊరక – 3:95

ఆధునిక తెలుగు భాషలో 'వంచు' అని ప్రయోగించబడుతున్న ధాతువు నిర్వచనోత్తర రామాయణంలో 'వాంచు' అని ప్రయోగించబడింది.

వాంచి – 7:90 వాంచిన – 4:79

వాంచుచున్ – 3:50 వాంచుట – 8:127.

## సంశ్లిష్ట ధాతువులు (Complex verbal Roots)

నామ క్రియా ప్రాతిపదికలకి 'ఇంచు, ఇల్లు/ఇలు' అనే ధాతు కరణ ప్రత్యయాలు (verbalizing suffixes) చేరడం వల్ల ఈ సంశ్లిష్ట క్రియా ధాతువులు ఏర్పడుతున్నాయి. ఈ సంశ్లిష్ట క్రియా ధాతువులని రెండు రకాలుగా విభజించవచ్చు.

1. ఇచ్ఛిక సంశ్లిష్ట ధాతువులు
2. తత్సమ సంశ్లిష్ట ధాతువులు

నామ క్రియా ప్రాతిపదికలకు అంతంలో చేరే ధాతు కరణ ప్రత్యయాలను అనుసరించి వీటిని రెండు రకాలుగా వింగడించవచ్చు.

1. ఇంచు ప్రత్యయాంతాలు
2. ఇల్లు / ఇలు ప్రత్యయాంతాలు

ఇచ్ఛిక సంశ్లిష్ట క్రియాధాతువులు: అమూర్త బోధక నామాలకి (Abstract Nouns) ఇంచు ప్రత్యయం చేరడం వల్ల ఇచ్ఛిక సంశ్లిష్ట క్రియారూపాలు ఏర్పడుతున్నాయి. అప్పుడు లోపాదేశాలు కలుగుతున్నాయి.

లోపం:

అగ్గలము + ఇంచు = అగ్గలించు - 6:39
ఉమ్మలము + ఇంచు = ఉమ్మలించు - 8:134
గారవము + ఇంచు = గారవించు - 7:42
ఇనుమడి + ఇంచు = ఇనుమడించు - 8:38
సైరణ + ఇంచు = సైరించు - 3:78

ఆదేశం:

అప్పనము + ఇంచు = అప్పగించు - 7:57
ఉజ్జనము + ఇంచు = ఉజ్జగించు - 5:27

విసర్జనము + ఇంచు = విసర్జించు - 2:6

మూర్తబోధకనామాలకి ఇంచు పరంగా ఉన్నప్పుడు కూడ ఐచ్ఛిక సంశ్లిష్ట ధాతువులు ఏర్పడుతున్నాయి. అప్పుడు కూడ లోపాదేశాలు కలుగుతున్నాయి.

లోపం:

కత్తెర + ఇంచు = కత్తెరించు - 5:17
కౌగిలి + ఇంచు = కౌగిలించు - 8:80
మోహరము + ఇంచు = మోహరించు - 6:82

ఆదేశం:

కంటకము + ఇంచు = కంటగించు - 10:79

కొన్ని క్రియాధాతువులకి ఇంచు ప్రత్యయం చేరడంవల్ల ఐచ్ఛిక సంశ్లిష్ట ధాతువులు ఏర్పడుతున్నాయి. అప్పుడు ఆగమాదేశలోపాలు కలుగుతున్నాయి.

ఆదేశం:

అలవడు + ఇంచు = అలవరించు - 1:6
ఊంకు + ఇంచు = ఉంకించు - 7:72 ఇక్కడ 'ఊంకు' ధాతువు కి ఇంచు పరంగా ఉండగా 'ఉంకు' ఆదేశమయ్యింది.
సొగసు + ఇంచు = సొగయించు - 6:62

లోపం:

ఇంకు + ఇంచు = ఇంకించు - 9:70
ఊటాడు + ఇంచు = ఊటాడించు - 3:54
ఎలయు + ఇంచు = ఎలయించు - 6:33
చాలు + ఇంచు = చాలించు - 5:88
డీలు + ఇంచు = డీలించు - 4:95

నిగుడు + ఇంచు = నిగిడించు - 9:37

4. కొన్ని సంస్కృతరూపాలు కాలక్రమంగా పరిణతి చెంది దేశీక ధాతువులవుతున్నాయి.

అప్పళించు (సం. ఆస్ఫాలః) 4:90
అగ్గించు (సం. అర్ఘః) 9:53
ఉగ్గడించు (సం. ఉద్ఘాట్) 7:60
పచరించు (సం. ప్రసరః) 8:37

5. నిర్వచనోత్తర రామాయణంలోని కొన్ని క్రియలు కన్నడ భాషలోని క్రియారూపాల్ని పోలి ఉన్నాయి.

తేలించు (కన్నడం. తేలయిసు, తేలిసు) 10:116
తెకలించు - 8:58 ( " " )
తెవ్వలించు (కన్నడం. తెకళిసు, తెకుళిసు, తెగుళిసు) 4:40

ఇల్లు / ఇలు అనే ధాతుకరణప్రత్యయాలు ప్రాచీనకాలంలో ఉండి తరువాత కాలంలో తొలగిపోయి ఉంటాయి. అందువల్లే 'ఇల్లు' చేరిన రూపాలు 'ఇంచు' చేరిన రూపాలతో పోల్చి చూస్తే చాల తక్కువగా ఉంటాయి. 'ఇల్లు / ఇలు' అనే ప్రత్యయం అమూర్తబోధక నామాల (Abstract Nouns) మీద ధాతువులమీద చేరుతుంది. అప్పుడు అగమాదేశరూపాలు కలుగుతాయి.

అమూర్త బోధకనామాలు + ఇల్లు :

తల్లడము + ఇల్లు = తల్లడిల్లు - 4:29
పల్లటు + ఇల్లు = పల్లటిల్లు - 9:86
పాలత + ఇలు = పాలతగిలు - 8:117
పిక్కటము + ఇల్లు = పిక్కటిల్లు - 10:10
పెల్ల + ఇల్లు / ఇలు = పెల్లగిల్లు / పెల్లగిలు - 4:53 - 5:61, 4:75

బెగ్గలము + ఇలు = బెగ్గిలు - 6:106

మ్రొగ్గ + ఇలు = మ్రొగ్గతిలు - 5:123

సంతసము + ఇల్లు = సంతసిల్లు - 6:103

సూరె + ఇల్లు = సూరెగిల్లు - 6:103

ధాతువు + ఇలు:

తెప్పి లు + ఇలు = తెప్పిలిలు - 7:115

నామం + ఇలు:

తొట్రు + ఇలు = తొట్రిలు - 8:80

దురపిల్లు - 5:107 అనే క్రియలోని మూలధాతురూపాన్ని విడదీయడం సాధ్యం కాదు. ఈ మూలధాతువు కాలక్రమంలో పరిణతి చెంది తరువాత ప్రత్యయంతో కలిసిపోయి ఉంటుంది. ఈ కింది క్రియ తత్సమక్రియగా కన్పిస్తుంది.

ఉప్పతిల్లు - 3:18 < ఉత్పద్

## తత్సమ సంశ్లిష్ట ధాతువులు

ఈ తత్సమ సంశ్లిష్ట ధాతువులు రెండు రకాలుగా ఉంటాయి.

1. తత్సమ క్రియాధాతువులు
2. తత్సమ నామ ధాతువులు

తత్సమక్రియాధాతువులు: సంస్కృత క్రియలకి 'ఇంచు, ఇల్లు, చేర్చడం వల్ల తత్సమక్రియాధాతువులు ఏర్పడుతున్నాయి.

అర్చించు (అర్చ్ + ఇంచు) - 7:113

అర్థించు (అర్థ్ + ఇంచు) - 5:7

ఆర్జించు (ఆర్జ్ + ఇంచు < అర్జ్ + ఇంచు) 9:61

ఈక్షించు (ఈక్ష్ + ఇంచు) - 9:31

కీర్తించు (కీర్త్ + ఇంచు) - 8:95

చలించు (చల్ + ఇంచు) - 9:9
దహించు (దహ్ + ఇంచు) - 5:72
దీపించు (దీప్ + ఇంచు) - 10:54
నిందించు (నింద్ + ఇంచు) - 8:94
స్ఫురించు (స్ఫుర్ + ఇంచు) - 3:8
ప్రచురించు (ప్రచుర్ + ఇంచు) - 5:114
బంధించు (బంధ్ + ఇంచు) - 7:91
బాధించు (బాధ్ + ఇంచు) - 4:21
మదించు (మద్ + ఇంచు) - 6:3
వర్ణించు (వర్ణ్ + ఇంచు) - 1:46
వహించు (వహ్ + ఇంచు) - 2:29
శాసించు (శాస్ + ఇంచు) - 10:142
శిక్షించు (శిక్ష్ + ఇంచు) - 10:55
సాధించు (సాధ్ + ఇంచు) - 1:40

<u>సంస్కృతక్రియ + ఇల్లు:</u>

గర్జ్ + ఇల్లు = గర్జిల్లు - 10:146
ఘూర్ణ్ + ఇల్లు = ఘూర్ణిల్లు - 5:56
మూర్ఛ్ + ఇల్లు = మూర్ఛిల్లు - 9:18
రంజ్ + ఇల్లు = రంజిల్లు - 8:37

ఇల్లు అనే ధాతుకరణప్రత్యయం ప్రజ్వల్ ధాతువుకి పరంగా ఉన్నప్పుడు 'ల' కారం రకారంగా మారుతుంది.

ప్రజ్వల్ + ఇల్లు = ప్రజ్వరిల్లు - 5:105

ధాతువుల చివర ఉన్న 'ఇ, ఉ, ఋ' అనే వర్ణాలకి ఇంచు, ఇల్లు అనే ధాతుకరణప్రత్యయాలు పరంగా ఉన్నప్పుడు 'అయ్, అవ్, అర్'

అనేవి వరుసగా ప్రవేశమవుతాయి.

జి + ఇంచు > జయ్ + ఇంచు = జయించు - 2:94
నిర్ + చి + ఇంచు > నిర్ + చయ్ + ఇంచు > నిశ్చయించు - 3:43
అను + నీ + ఇంచు > అను + నయ్ + ఇంచు > అనునయించు - 10:132
అను + భూ + ఇంచు > అను + భవ్ + ఇంచు > అనుభవించు - 9:53
పరి + భూ + ఇంచు > పరి + భవ్ + ఇంచు > పరిభవించు - 6:75
ఉత్ + భూ + ఇంచు > ఉత్ + భవ్ + ఇంచు > ఉద్భవించు - 5:117
ప్ర + భూ + ఇంచు > ప్ర + భవ్ + ఇంచు > ప్రభవించు - 6:94
అను + సృ + ఇంచు > అనుసర్ + ఇంచు > అనుసరించు - 5:126
ఆ + దృ + ఇంచు > ఆదర్ + ఇంచు > ఆదరించు - 7:146
తిరస్ + కృ + ఇంచు > తిరస్ + కర్ + ఇంచు > తిరస్కరించు - 6:26
అతి + శీ + ఇల్లు > అతిశయ్ + ఇల్లు > అతిశయిల్లు - 1:46
నమస్ + కృ + ఇంచు > నమస్ + కర్ + ఇంచు > నమస్కరించు - 3:104
వి + స్తృ + ఇంచు > విస్తర్ + ఇంచు > విస్తరించు - 7:98
అవ + ధృ + ఇంచు > అవధర్ + ఇంచు > అవధరించు - 3:77
హృ + ఇంచు > హర్ + ఇంచు > హరించు - 1:26
తౄ + ఇంచు > తర్ + ఇంచు > తరించు - 1:54

'నిర్' అనే ఉపసర్గతో కూడిన 'జి' ధాతువుకి అయుగాగమం రాదు.

నిర్ + జి + ఇంచు > నిర్జించు - 7:81, 6:16

సంస్కృత ధాతువు 'ఇంచు' తో కలిసిన పిమ్మట జగణమైతే అలాంటి ధాతువుకి 'ఇంచు'కి పూర్వం 'ఇయ్' ఆగమం వికల్పంగా వస్తుంది.

ఘట్ + ఇంచు > ఘట్ + ఇయ్ + ఇంచు > ఘటియించు - 6:69
ఘటించు - 6:52

చర్ + ఇంచు > చర్ + ఇయ్ + ఇంచు > చరియించు – 4:80
చరించు – 10:158

జన్ + ఇంచు > జన్ + ఇయ్ + ఇంచు > జనియించు – 1:69
జనించు – 10:74

ఖర + ఇంచు > ఖర్ + ఇయ్ + ఇంచు > ఖరియించు – 9:25
రచ్ + ఇంచు > రచ్ + ఇయ్ + ఇంచు > రచియించు – 2:76
రమ్ + ఇంచు > రమ్ + ఇయ్ + ఇంచు > రమియించు – 1:61
రమించు – 8:29
వధ్ + ఇంచు > వధ్ + ఇయ్ + ఇంచు > వధియించు – 10:48
వధించు – 8:95
వస్ + ఇంచు > వస్ + ఇయ్ + ఇంచు > వసియించు – 10:50
వసించు – 3:109
సృజ్ + ఇంచు > సృజ్ + ఇయ్ + ఇంచు > సృజియించు – 2:43

ఉపసర్గలు ముందుండిన ధాతువులకి 'ఇంచు, ఇల్లు' చేరగా ఏర్పడిన రూపాలు.

అధి + గమ్ + ఇంచు = అధిగమించు – 1:68
అను + గ్రహ + ఇంచు = అనుగ్రహించు – 3:70
అను + భూ + ఇంచు = అనుభవించు – 9:53
అను + మాన్ + ఇంచు = అనుమానించు – 6:68
అను + స్థా + ఇంచు = అనుష్ఠించు – 2:40
అప + హాస్ + ఇంచు = అపహాసించు – 5:111
అభి + నంద్ + ఇంచు = అభినందించు – 10:116
అభి + లష్ + ఇంచు = అభిలషించు – 2:70
అభి + అస్ + ఇంచు = అభ్యసించు – 10:136

అలం + కృ + ఇంచు > అలంకర్ + ఇంచు > అలంకరించు - 8:67

ఆ + చర్ + ఇంచు > ఆచరించు - 7:140

ఆ + దృ + ఇంచు > ఆదర్ + ఇంచు > ఆదరించు - 7:146

ఆ + నంద్ + ఇంచు > ఆనందించు - 8:76

ఉత్ + సహ్ + ఇంచు > ఉత్సహించు - 2:66

ఉత్ + ఇ + ఇంచు > ఉదయించు - 6:41

ఉత్ + భూ + ఇంచు > ఉత్+భవ్ + ఇంచు > ఉద్భవించు - 1:66

ఉప + ఆస్ + ఇంచు > ఉపాసించు - 10:159

ని + యమ్ + ఇంచు > నియమించు - 8:132

నిర్ + ఈక్ష్ + ఇంచు > నిరీక్షించు - 2:59

ని + రూప్ + ఇంచు > నిరూపించు - 10:72

నిర్ + మా + ఇంచు > నిర్మించు - 2:48

నిర్ + వహ్ + ఇంచు > నిర్వహించు - 9:74

పరి + గ్రహ్ + ఇంచు > పరిగ్రహించు - 2:28

పరి + త్యజ్ + ఇంచు > పరిత్యజించు - 8:118

ప్ర + శాస్ + ఇంచు > ప్రశాసించు - 1:20

ప్ర + భూ + ఇంచు > ప్రభవ్ + ఇంచు > ప్రభవించు - 7:9

ప్రతి + స్థా + ఇంచు > ప్రతి+ష్ఠా + ఇంచు > ప్రతిష్ఠించు - 1:34

ప్ర + శంస్ + ఇంచు > ప్రశంసించు - 3:99

ప్ర + వాస్ + ఇంచు > ప్రవాసించు - 2:33

ప్ర + అర్థ్ + ఇంచు > ప్రార్థించు - 10:145

వి + హృ + ఇంచు > వి + హార్ + ఇంచు > విహారించు - 8:19

వి + ఈక్ష్ + ఇంచు > వీక్షించు - 3:7

సమ్ + గ్రహ్ + ఇంచు > సంగ్రహించు - 10:64

సమ్ + చర్ + ఇంచు = సంచరించు - 8:11
సమ్ + చల్ + ఇంచు = సంచలించు - 6:80
సమ్ + భాష్ + ఇంచు = సంభాషించు - 9:67
సమ్ + భ్రమ్ + ఇంచు = సంభ్రమించు - 7:88
సమ్ + మాన్ + ఇంచు = సమ్మానించు - 10:106

-ఇల్లు :

ఉత్ + లస్ + ఇల్లు > ఉల్లసిల్లు - 7:143
ప్ర + ణామ్ + ఇల్లు > ప్రణమిల్లు - 8:112
వి + కాస్ + ఇల్లు > వికస్ + ఇల్లు > వికసిల్లు - 8:16 ఇందు 'కాస్' ధాతువులోని దీర్ఘం హ్రస్వమయ్యింది.
వి + లస్ + ఇల్లు > విలసిల్లు - 8:71

<u>నామధాతువులు:</u> సంస్కృత నామాలకి 'ఇంచు' చేరడంవల్ల తత్సమ సంశ్లిష్ట ధాతువులు ఏర్పడుతున్నాయి.

అంకుర + ఇంచు = అంకురించు - 9:83
కబళ + ఇంచు = కబళించు - 10:71
కరుణా + ఇంచు = కరుణించు - 4:95
కలుష + ఇంచు = కలుషించు - 5:17
జన్మ + ఇంచు = జన్మించు - 2:61
నుతి + ఇంచు = నుతించు - 7:94
పల్లవ + ఇంచు = పల్లవించు - 9:107
పులక + ఇంచు = పులకించు - 8:54

'శుభ్, బుధ్' మొదలైన ధాతువులనుంచి 'శోభ, బోధ' మొదలైన కృదంతరూపాలు ఏర్పడతాయి. వాటికి 'ఇంచు, ఇల్లు' అనే ధాతుకరణప్రత్యయాలు చేరడం వల్ల 'శోభిల్లు, బోధించు' మొదలైన విధంగా రూపాలు ఏర్పడతాయి.

- ఇంచు: ఆ + కంప + ఇంచు > ఆకంపించు - 6:128

ఆ + పాద + ఇంచు > ఆపాదించు - 5:20

ఉత్ + దేశ + ఇంచు > ఉద్దేశించు - 4:26

ఉత్ + వాస + ఇంచు > ఉద్వాసించు - 9:78

ని + క్షేప + ఇంచు > నిక్షేపించు - 10:66

ప్ర + ఆ + రంభ + ఇంచు > ప్రారంభించు - 5:131

వి + జృంభ + ఇంచు > విజృంభించు - 7:91

సమ్ + క్షోభ + ఇంచు > సంక్షోభించు - 5:56

సమ్ + పాద + ఇంచు > సంపాదించు - 8:23

సమ్ + భావ + ఇంచు > సంభావించు - 5:41

సమ్ + స్తుతి + ఇంచు > సంస్తుతించు - 7:156

సమ్ + మతి + ఇంచు > సమ్మతించు - 8:8

కోప + ఇంచు > కోపించు - 4:85

బోధ + ఇంచు > బోధించు - 10:51

భావ + ఇంచు > భావించు - 6:5

రాగ + ఇంచు > రాగించు - 6:47

శోధ + ఇంచు > శోధించు - 10:68

- ఇల్లు:

రాగ + ఇల్లు > రాగిల్లు - 10:37

శోభ + ఇల్లు > శోభిల్లు - 5:24

వర్త + ఇల్లు = వర్తిల్లు - 8:76

సంధి + ఇల్లు = సంధిల్లు - 4:7

ప్రవర్త + ఇల్లు = ప్రవర్తిల్లు - 10:150

ఇంతవరకు ఉదాహరించిన రూపాల్లో కొన్ని తత్సమ సంశ్లిష్ట క్రియలు. ధాతువులకు ఉపసర్గలు చేర్చడంవల్ల ఏర్పడ్డాయి. ఉపసర్గలు చేర్చడంవల్ల ధాతువుల అర్థాలు మారతాయి.

" ఉపసర్గేణ ధాత్వర్థో బలాదన్యత్ర నీయతే
ప్రహారాహార సంహార విహార పరిహారవత్ "

I

అను + గ్రహించు > అనుగ్రహించు - 3:71 = వరమిచ్చు

పరి + గ్రహించు > పరిగ్రహించు - 2:9 ప్రియముతో పుచ్చుకొను

II

ఉత్ + భవించు > ఉద్భవించు - 1:19 పుట్టు

అను + భవించు > అనుభవించు - 9:53 - అనుభవము చేయు

పరి + భవించు > పరిభవించు - 6:75 అవమానించు

ప్ర + భవించు > ప్రభవించు - 6:94 పుట్టు, జనించు

III

అప + హసించు > అపహసించు - 5:111 గేలిసేయు

ప్ర + హసించు > ప్రహసించు - 2:33 ధిక్కరించు

IV

అను + మానించు > అనుమానించు - 6:68 సందేహించు

సమ్ + మానించు > సమ్మానించు - 7:152 గౌరవించు.

V

అభి + నందించు > అభినందించు - 10:116 పొగడు

ఆ + నందించు > ఆనందించు - 8:76 సంతోషించు

VI

అను + ష్ఠా + ఇంచు > అనుష్ఠించు - 2:40 ఆచరించు

ప్రతి + ష్ఠా + ఇంచు > ప్రతిష్ఠించు - 1:34 శాశ్వతంగా నిలుపు)

VII

అలం + కృ + ఇంచు > అలంకరించు - 8:67 సింగారించు

తిరస్ + కృ + ఇంచు > తిరస్కరించు - 6:26 ధిక్కరించు

నమస్ + కృ + ఇంచు > నమస్కరించు - 3:104. ప్రణామము చేయు

'అలం, తిరస్, నమస్' అనేవి గతిసంజ్ఞకాలు. ఈ గతిసంజ్ఞకాలు ధాతువులకు చేరినప్పుడు కూడ అర్థభేదం కలుగుతుందని పై ఉదాహరణాలను బట్టి తెలుస్తుంది.

ఆ + పాదించు > ఆపాదించు - 5:20 కలుగునట్లు చేయు

సమ్ + పాదించు > సంపాదించు - 8:23 గడించు

సంశ్లిష్ట ధాతువులకు సంబంధించి కొన్ని ప్రత్యేకతలు:

ఈ క్రింది ధాతువులు నిర్వచనోత్తర రామాయణంలో ఒకే ఒక్కసారి ప్రయోగించబడ్డాయి: తత్సమ ధాతువులు:

అంకురించు - (అంకురింపగన్ - 9:83)

అనుగ్రహించు - (అనుగ్రహించి - 3:71)

అనుసరించు - (అనుసరించి - 5:126)

కత్తిరించు - (కత్తిరించిన - 5:17) ఈ ధాతువు ఆధునిక తెలుగు భాషలో ఎక్కువగా వాడబడుతుంది.

కీలించు (కీలించెన్ - 3:28)

ప్రజ్వరిల్లు (ప్రజ్వరిల్లన్ - 5:105)

**ఆచ్ఛికధాతువులు:**

ఉంకించు (ఉంకించియున్ - 7:72)

దీలించు (దీలించి - 4:95)

పల్లటిల్లు (పల్లటిల్లి - 9:86)

సూరెగిల్లు (సూరెగిల్లిన - 6:103)

## సంయుక్తధాతువులు (compound verbs)

నామరూపానికిగాని క్రియాప్రాతిపదికకుగాని అనంతరరూపానికిగాని, విశేషణరూపానికిగాని, క్త్వార్థకరూపానికిగాని, ధ్వన్యనుకరణ శబ్దానికిగాని, ఆశ్చర్యార్థకానికిగాని అదనంగా ఒకటిగాని రెండుగాని అనుబంధక్రియలు చేరడంవల్ల నిర్వచనోత్తర రామాయణంలో సంయుక్తధాతువులు ఏర్పడుతున్నాయి.

**నామరూపం+క్రియ:**

దయసేయు (దయ+చేయు) - 9:25 కరుణించు

విన్నపముసేయు (విన్నపము+చేయు) 4:31 మనవిసేయు

అచ్చొత్తు (అచ్చు+ఒత్తు) 10:118 అచ్చువేయు, ముద్రించు

వెలవెట్టు (వెల+పెట్టు) 7:6 విలువకట్టు

మూర్ఛవోవు (మూర్ఛ+పోవు) 3:30. సొమ్మసిల్లు

ఎంగిలిగావించు (ఎంగిలి+కావించు) 6:74 - బలాత్కరించు

**క్రియాప్రాతిపదిక+క్రియ:**

విడిపించు.కొను (7:70) విమోచనము చేయించుకొను

అరుగుదెంచు (3:111) వచ్చు

ఏగుదెంచు (6:54) వచ్చు

**అన్నంతక్రియ + క్రియ:**

చొరంగఁ బోవు - 9:89 ప్రవేశించు
ఎఱుంగఁ జెప్పు - 2:87 తెలియఁజెప్పు
చేడ్పడఁ జేయు - 4:87 బాధపడునట్లు చేయు
నివ్వటిలఁ జేయు - 9:85 అతిశయింపఁజేయు, వ్యాపింపఁజేయు

**విశేషణము + క్రియ:**

చిన్నవోవు - 5:115 దైన్యమునొందు
ఎదురేగు - 2:8 ఎదురుగాపోవు

**క్త్వార్థం + క్రియ:**

తెచ్చియిచ్చు - 7:101 (తెచ్చి + ఇచ్చు) తీసుకొనివచ్చియిచ్చు
అందియిచ్చు - 6:46 (అంది + ఇచ్చు) అందునట్లుగాయిచ్చు
త్రోచిపుచ్చు - 5:7 (త్రోచి + పుచ్చు) తిరస్కరించు
తాల్చియుండు - 7:129 (తాల్చి + ఉండు) వహించియుండు
తూఁగియాడు - 8:50 (తూఁగి + ఆడు) ఊగు
మునిఁగిపోవు - 8:49 (మునిఁగి + పోవు) మునిగిపోవు

**వ్యతిరేకక్త్వార్థం + క్రియ:**

ఊరకుండు (ఊరక + ఉండు) 3:95 ఏమీపనిలేకుండా ఉండు
ఎఱుఁగకయుండు (ఎఱుఁగక + ఉండు) 7:45 తెలియకుండు

**ధ్వన్యనుకరణ శబ్దం + క్రియ:**

పికపికలు + అగు = పికపికలగు - 6:148
తలతల + అను = తలతలమను - 8:68

**ఆశ్చర్యార్థకం + క్రియ:**

ఓహో + అను = ఓహోయను - 6:4, 9:91

భాషలో ఒకటికంటే ఎక్కువ క్రియలు చేరి సంయుక్త ధాతువులు ఏర్పడతాయి. ఇది భాషలో క్రొత్త పదజాలం నిర్మించుకొనే పద్ధతి. ఇవి ఎక్కువగా విలక్షణార్థబోధకాలై ఉంటాయి. వీటిని జాతీయాలుగాను, సంయుక్త క్రియాధాతువులుగాను (Idiomatically used Compound verbal Roots) కూడ పేర్కొనవచ్చు. ఈ సంయుక్తధాతువులు దేశ్యిక తత్సమాలేవైనా కావచ్చు.

సంయుక్త క్రియాధాతువుల్ని మరల రెండు రకాలుగా విభజించవచ్చు.

1. ధాతుపల్లవాలు 2. శబ్దపల్లవాలు.

ధాతుపల్లవాలు: పూర్వపరపదాలు రెండూ క్రియాధాతువులై యుండి విలక్షణార్థబోధకాలయితే వాటిని ధాతుపల్లవాలంటారు.

అరుగుదెంచు (3: 111) = వచ్చు.
అరుగు = వెళ్లు, తెంచు = తెగఁజేయు
ఏఁగుదెంచు (6:54) = వచ్చు
ఏఁగు = వెళ్ళు, తెంచు = తెగఁజేయు
తూలిపోవు (3:32) అలసట చెందు
తూలు = చలించు, పోవు = వెళ్ళు
కొనియాడు (10:48) స్తుతించు
కొను = గ్రహించు ఆడు = పలుకు

శబ్దపల్లవాలు: పూర్వపదం క్రియాప్రాతిపదిక కావాలనే నియమం లేదు. కాని పరపదం మాత్రం నిశ్చితంగా క్రియాపదమై ఉండాలి. అవి రెండూ కలిసి విలక్షణమైన అర్థాన్ని ఇవ్వాలి. అటువంటప్పుడు వాటిని "శబ్దపల్లవాలు" అంటారు.

విజయంచేయు (7:135) సద్భావనతో వీడ్కోలు
విజయము = జయము, గెలుపు ; చేయు = కావించు
వాపుచ్చు (10:53) నోరుతెరచి చెప్పు
వాయి = నోరు ; పుచ్చు = పంపు
కన్నులారు (6:90) తనివితీరు
కన్నులు = నేత్రాలు, ఆరు = నిండు
కాళ్ళులాడు — 9:39. 'కాళ్ళులాడక' అని ప్రయోగం. ఏమి చేయుటకు తోచకుండుట అని అర్థం.
కాళ్ళు = పాదాలు ; ఆడు = చలించు, క్రీడించు, పలుకు
ముద్దాడు (6:5) = ఆదరించు, చుంబనాదిపూర్వకముగా లాలన చేయు
కేలుమొగుడ్చు (10:48) = నమస్కరించు
కేలు = చెయ్యి ; మొగుడ్చు = మొగుడఁజేయు
వావిడుచు (9:32) విషయమును గట్టిగా చెప్పు
వాయి = నోరు ; విడుచు = వదలిపెట్టు
తలపోయు (2:26) = ఆలోచించు, విచారించు
తల = శిరము ; పోయు = పోయుట
తలసూపు (7:30) = కనఁబడు
తల = శిరస్సు ; చూపు = చూపించు
మోఁకాలుసూపు (6:70) = అడ్డగించు, నిరోధించు
మోఁకాలు = జానువు ; చూపు = చూపించు
మొగమోడు (6:73) = సంకోచించు
మొగము = ముఖము ; ఓడు = ఓడిపోవు
వెన్నుదన్ను (4:60) = వెంబడించు
వెన్ను = వెనుక భాగము, వీపు ; తన్ను = తాడనము చేయు.

బొబ్బిడు (5:93) = బొబ్బరించు

బొబ్బ = పెద్ద అరుపు ; ఇడు = ఒసఁగు

ఈ క్రింది సంయుక్త క్రియలలోని మొదటి పదాలకు ప్రత్యేకంగా ప్రయోగం లేదు. అవి సంయుక్త సమాపక క్రియలలో మాత్రమే ప్రయోగించబడుతున్నాయి.

ఆలి-గొను - 5:134 - అపహాసించు, తక్కువ పరుచు

ఇయ్య-కొను - 9:14 - అంగీకరించు

ఒడఁ-గూర్చుకొను - 10:105

అగ-పడు - 7:45 = కనబడు

ఒడం-బడు - 9:53 = సమ్మతించు

కోలు-పుచ్చు - 5:106 = పోగొట్టు

వా-పుచ్చు - 10:53 = వ్యక్తీకరించు

ఏ-తెంచు - 10:6 = వచ్చు

ఈడఁ-బోవు - 5:84 = వెనుదీయు

ఉడి-పోవు - 6:110 = తొలగిపోవు

కోలు-పోవు - 9:53 = పోగొట్టుకొను

క్రక్కు-దలు - 6:116 = ఇక్కిలి కదలు

క్రిక్కి-రియు - 6:38 = ఎడము లేక వ్యాపించు

వా-విడుచు - 9:32 = నోరు విడుచు

తడఁ-బడు - 8:66 = తొట్రు పడు

తొప్పెటఁ-బెట్టు - 5:88 = ఓడగునట్లు చేయు

పఱ-తెంచు - 3:27 = పారివచ్చు

తిక్కన నిర్వచనోత్తర రామాయణ భాషలో ఈ క్రింది అనుబంధ ధాతువులు చేరి రెండంశాల ద్విపదిక సంయుక్త ధాతువులు ఏర్పడుతున్నాయి.

వీటిలోని ప్రథమాంశాలు క్రియలు కాని నామాలు కాని కావచ్చు

1.- అగిలు
2.- అగు
3. - అడంగు/ అడఁగు
4. - అదలు
5.- ఆడు
6. - ఆరు
7. - ఇచ్చు
8. - ఇడు
9. - ఉండు
10. - ఉడుగు
11. - ఎక్కు
12. - ఎడలు
13. - ఎత్తు
14. - ఏఁగు
15. - ఏయు
16. - ఒత్తు
17. - ఒదవు
18. - ఒనరు
19. - ఓడు
20. - కట్టు
21. - కవియు
22. - కూడు
23. - కూరు
24. - కాను
25. - కొలువు
26. - గ్రుచ్చు
27. - చను
28. - చఱచు
29. - చాలు
30 - చూచు
31. - చూపు
32. - చెందు
33. - చెప్పు
34. - చేయు
35. - చేరు
36 - చొచ్చు.
37. - తగు
38. - తన్పు
39. - తప్పు
40. - తఱుము
41. - తాఁకు
42. - త్రావు
43. - తోలు
44. - తెంచు
45. - తేరు
46. - తేలు

47- తొడంగు -
48. - తొట్టు
49- త్రోయు
50.- నిగుడు
51. - పంచు
52.- పనుచు
53. - పట్టు
54. - పడు
55.- పఱచు
56. - పలుకు
57. - పొంపు
58. - పొంయు
59. - పొంఱు
60. - పుచ్చు
61. - పుట్టు
62. - పెట్టు
63. - పొడుచు
64. - పోయు
65. - పోవు
66. - ప్రాఁకు
67. - మలయు
68. - మసఁగు
69.- మాంపు
70- మాంలు
71. - మిసులు
72. - మీంఱు
73. - ముట్టు
74. - మూంయు
75. - మెచ్చు
76. - మొగుచ్చు / - మొగుచు
77. - రేఁగు
78 - లేచు
79. - వచ్చు
80. - వలయు
81. - వాంచు
82. - వ్రాలు
83. - విచ్చు
84. - విడుచు
85. - విఱియు
86. - వీఁగు
87. - వీచు
88. - వైచు

సంయుక్తధాతువులు సాధారణంగా రెండంశాలతోనే ఉంటాయి.
నిర్వచనోత్తరరామాయణంలో మూడంశాల సంయుక్తధాతువులు

నాల్గంశాల సంయుక్త ధాతువులు కూడ ఉన్నాయి

<u>మూడంశాల సంయుక్త ధాతువులు.</u>

ఉరికట్టుకొను - 10:10
ఒరసికొనిపోవు - 6:140
గంటువెట్టికొను - 3:107
చెవులు మూసుకొను - 5:11
ఒడఁగూర్చుకొను - 10:105
పట్టు కాల్పుకొను - 10:80
పురికొల్పుకొను - 3:12
కాలువ గైకొను - 8:24
ఉరవాయిగొను - 3:15
ఓలమాసగొను - 4:60
కూడఁదెచ్చుకొను - 9:12
తొలంగిపోవనిచ్చు - 6:139
పట్టువడిపోవు - 7:72
ఎత్తుకొనిపోవు - 1:73
తోలుకొనిపోవు - 4:49
పెంపెసలారు - 10:117
గుబురులుకొనియుండు - 5:141
చెల్లవిడిచియుండు - 7:104
మడిముట్టియుండు - 7:67
పొంగారుచుండు - 1:80
తలపోయుచుండు - 10:121

నాల్గంశాల ధాతువులు:

ఆవలిమోము సేసికొను - 6:4

తత్సమ శబ్దాలపై అనుబంధ ధాతువులు చేరికూడ తత్సమ సంయుక్త ధాతువులు ఏర్పడుతున్నాయి. -ఒందు, -ఔందు, -చేయు -పడు, -వచ్చు' అనేవాటితో తత్సమ క్రియారూపాలు నిర్వచనో త్తరరామాయణంలో ఏర్పడుతున్నాయి.

ఉదా:

| | |
|---|---|
| భయమందు - 7:75 | ముదమందు - 8:16 |
| సమ్మదమొందు - 10:147 | అనురాగమొందు - 8:62 |
| దయసేయు - 9:25 | విజయంచేయు - 7:135 |
| భంగపడు - 1:74 | మూర్ఛవచ్చు - 8:109. |

తత్సమ ఆచ్ఛిక సంయుక్త క్రియారూపాలను పరిశీలించగా తత్సమ సంయుక్త ధాతువులకన్నా ఆచ్ఛిక సంయుక్త ధాతువులే ఎక్కువగా ప్రయోగించబడినట్లు తెలుస్తుంది.

ఈక్రింది సంయుక్త ధాతువులు వ్యతిరేకార్థమునందు మాత్రమే ప్రయోగించబడ్డాయి.

వ్యతిరేక క్త్వార్థంలో:

| | |
|---|---|
| అరవాయిగొనక - 3:15 | మోమీక - 3:107 |
| ఓలమాసగొనక - 4:60 | సరకుగొనక - 6:92 |
| చిడిముడిపడక - 8:131 | కాళ్ళులాడక - 9:39 |
| తనివోక - 8:63 | ఊసువోక - 9:26 |
| మొగమోడక - 6:73 | |

వ్యతిరేక విధ్యర్థంలో: తడవు సేయుకు - 3:97

ఈ క్రింది క్రియలు నిర్వచనోత్తర రామాయణంలో ఒక్కసారి మాత్రమే ప్రయోగించబడ్డాయి.

1. ఉబ్బొత్తు (ఉబ్బొత్తన - 10:118)
2. ఉమ్మసేయు (ఉమ్మసేయన్ - 9:84)
3. ఈడిగిలంబడు (ఈడిగిలంబడునట్లుగా) 6:55
4. కయ్యమిచ్చు (కయ్యమిందు - 5:26)
5. కీలెడపు (కీలెడపిన యంత్రము - 9:17)
6. గంటువెట్టుకొను (గంటువెట్టికొని - 3:107)
7. గుబురులుగొనియుండు (గుబురులుగొనియున్న 5:141)
8. గోసడచు (గోసడచి - 2:93)
9. చాంపకట్టువడు (చాంపకట్టువడంగా - 4:93)
10. చూలుగొను (చూలుగొనియె - 5:79)
11. చెరివికొను (చెరివికొన్నన్ - 6:58)
12. చెలసేయు (చెలసేయుటకంటె - 5:106)
13. తొప్పఱంబెట్టు (తొప్పఱంబెట్టెన్ - 5:88)
14. దోసగుమాలు (దోసగుమాలంగ - 10:12)
15. నారువోయు (నారువోయగన్ - 8:31)
16. పిండుగట్టు (పిండుగట్టి - 2:4)
17. పిరిగొను (పిరిగొనంగాం - 10:140)
18. ప్రాలువడు (ప్రాలువడ్డ - 1:6)
19. బొమలుముడివడు (బొమలుముడివడున్ - 6:10)
20. బొరగిలంబడు (బొరగిలంబడనేర్చునాడు - 1:40)
21. మసరుకవియు (మసరుకవిసె - 5:80)
22. మిన్నందు (మిన్నంది - 6:55)

23. ముచ్చిరియుండు ( ముచ్చిరియుండుట - 4:29)
24. ముద్దాడు ( ముద్దాడి - 6:5)
25. ముప్పిరిగొను ( ముప్పిరిగొన(గొన్ - 10:140)
26. మొందుకొను ( మొందుకొని - 8:52)
27. మొరవెట్టు ( మొరవెట్టి - 7:10)
28. మొత్తముగట్టు ( మొత్తముగట్టి - 2:98)
29. లగ్గసేయు ( లగ్గసేసినన్ - 4:54)
30. లాఁవ్రుమూలు ( లాఁవ్రుమూలి - 6:106)
31. ముద్దుపుట్టు ( ముద్దుపుట్టన్ - 10:145)
32. ఎదురుదొట్టు ( ఎదురుదొట్టి - 7:38)
33. పాఁతగిలు ( పాఁతగిలు - 8:117)
34. పాఁతెరచు ( పాఁతెరలి - 9:32)

ఈ కింది క్రియలు చాల తక్కువగా ప్రయోగించబడ్డాయి.

అగపడు - 7:45

అలుగులపడుచున్ - 9:86

మవ్వమెక్కి - 6:50

సంయుక్త క్రియల్లో జరిగే సంధులు:

1. సంయుక్తక్రియాధాతువుల్లోని ద్రుతప్రకృతికాలమీది పరుషాలకి సరళాదేశం వస్తుంది.

ఒడన్ + కూర్చు = ఒడఁగూర్చు - 10:149

కలుషింపన్ + చేయు = కలుషింపఁజేయు - 5:110

అంటన్ + తడుము = అంటఁదడుము - 7:107

2. ఈ కింది ధాతువుల్లో గసడదవాదేశం వైకల్పికంగా వస్తుంది.

గసడదవాదేశం వచ్చిన రూపాలు:

ఆలి + కొను = ఆలిగొను - 5:134

ఆస + కొను = ఆసగొను – 4:60

ఎదురు + చూచు = ఎదురుసూచు – 10:88

అనువు + చేయు = అనువుసేయు – 9:84

ఏగు + తెంచు = ఏగుదెంచు – 3:88

సేద + తేఱు = సేదదేఱు – 7:117

ఓటు + పడు = ఓటువడు – 2:64

నారు + పోయు = నారువోయు – 8:31

గసడదవాదేశం రాని రూపాలు:

నెల+కొను = నెలకొను – 7:59

వీడు + కొను = వీడుకొను – 10:2

పఱ + తెంచు = పఱతెంచు – 3:27

పులిమి + పుచ్చు = పులిమిపుచ్చు – 1:7

నిద్ర + పుచ్చు = నిద్రపుచ్చు – 6:43

సంయుక్తధాతువుల్లో అచ్చులకి అచ్చు పరంగా ఉండగా స్వర సంధి జరుగుతుంది.

అకారసంధి: అల్ల + ఆడు = అల్లాడు – 8:49

ఉకారసంధి: అదరు + అంటు = అదరంటు – 10:28

అచ్చు + ఒత్తు = అచ్చొత్తు – 10:118

సంయుక్తధాతువుల్లోని పూర్వపదం క్త్వార్థమైతే క్త్వార్థక ఇకారం స్వరం పరంగా ఉన్నా లోపించదు.

అంది + ఇచ్చు = అందియిచ్చు – 6:46

తెచ్చి + ఇచ్చు = తెచ్చియిచ్చు – 7:101

కొన్ని సంయుక్తధాతువుల్లో పూర్వశబ్దంలోని చివరి అక్షరం హల్లు పరంగా ఉన్నప్పుడు లోపిస్తుంది.

అచ్చెరువు + పడు = అచ్చెరువడు - 3:76

వాయి + ప్రచ్చు = వాప్రచ్చు - 10:53

ఏఁగు + తెంచు = ఏతెంచు - 6:108

ఈ కింది ధాతువుల్లో వర్ణసమీకరణం జరుగుతుంది.

చొచ్చు + తెంచు = చొత్తెంచు - 10:118

ప్రచ్చు + తెంచు = ప్రత్తెంచు - 4:23

సంధిలో వర్ణవికారం కలుగుతుంది.

వాక్రుచ్చు - 1:48 (వా + కూర్చు) - వచించు ఇందు 'కూర్చు' అనేది 'క్రుచ్చు'గా పరిణతి చెందింది.[3]

క్త్వార్థక, వ్యతిరేకక్త్వార్థక శత్రర్థక అసమాపక క్రియాప్రాతిపదిక కలిగి ఉండు ధాతువు యొక్క సమాపకక్రియారూపాలు అనుబంధంగా చేరి సంయుక్తధాతువులు ఏర్పడుతున్నాయి.

I.

గుబురులుకొని + ఉండు > గుబురులుకొనియుండు - 5:14

చుట్టి + ఉండు > చుట్టియుండు - 1:50

చెల్లవిడిచి + ఉండు > చెల్లవిడిచియుండు - 7:104

తగి + ఉండు > తగియుండు - 1:7

తాల్చి + ఉండు > తాల్చియుండు - 7:129

తుదిముట్టి + ఉండు > తుదిముట్టియుండు - 7:67

త్రెళ్ళి + ఉండు > త్రెళ్ళియుండు - 10:22

పడి + ఉండు > పడియుండు - 4:62

మునిఁగి + ఉండు > మునిఁగియుండు - 4:20

మాటి + ఉండు > మాటియుండు - 6:54

వ్యతిరేకక్త్వార్థకం + ఉండు:

ఊరక + ఉండు = ఊరకుండు - 3:95

ఎఱుఁగక + ఉండు = ఎఱుఁగకయుండు - 7:45

ఏఁపక + ఉండు = ఏఁపకుండు - 9:95

ఒనరింపక + ఉండు = ఒనరింపకుండు - 3:108

చాలక + ఉండు = చాలకయుండు - 3:42

చుట్టక + ఉండు = చుట్టకయుండు - 8:99

చెప్పక + ఉండు = చెప్పకుండు - 8:100

చేరక + ఉండు = చేరకుండు - 3:6

పేర్పడక + ఉండు = పేర్పడకుండు - 8:131

ఊర్పక + ఉండు = ఊర్పకుండు - 3:17

శత్రర్థకం + ఉండు:

నడచుచున్ + ఉండు = నడచుచునుండు - 6:62

పొంగారుచున్ + ఉండు = పొంగారుచుండు - 1:80

తలపోయుచున్ + ఉండు = తలపోయుచుండు - 10:121

'కొను' అనే ధాతువు అనుబంధక్రియగా చేరి ప్రత్యేకపదార్థక సంయుక్త క్రియాధాతువులు ఏర్పడుతున్నాయి.

అందుకొను - 9:46

అదల్చికొను - 6:135

తెమల్చికొను - 6:51

అనన్తరక్రియల మీద అనుబంధక్రియలు చేరి భిన్నార్థాల్లో సంయుక్త ధాతువులు ఏర్పడుతున్నాయి.

I అనన్తరక్రియ ప్రధానక్రియగా కలిగిన సంయుక్తధాతువులు.

కూలఁద్రోయు - 4:90

అంటనార్చు - 3:26

సమయింపఁగఁజూచు - 6:125

II అనుబంధ క్రియ ప్రధానక్రియగా కలిగిన సంయుక్త ధాతువులు

అరుగంగఁజాలు - 5:100

చంపంజాలు - 7:62

పాఱఁజాలు - 4:76

ఎన్నఁదగు - 2:17

III పూర్వాంగం అస్వతంత్రరూపంగా ఉండి అనుబంధం చేరి సంయుక్త ధాతువులు ఏర్పడుతున్నాయి.

ఒడఁగూర్చు - 8:131

ఒనఁగూడు - 10:151

వలయు ధాతువు సాధారణంగా అన్నంతక్రియలకి అనుప్రయుక్తమై ఉండే న్యూనక్రియ. ఇది వాక్యాలలోని కర్తతో కాక అన్నంత క్రియతోనే అన్వయం కలిగి ఉంటుంది.

1. నిన్నిప్డు నిర్జింపఁగావలయున్ - 10:18
2. ఏవలన నుండియైనను నావలసినయపుడు గ్రక్కునం
   జనుదేరంగావలయున్ - 8:10

'ఇచ్చు' అనే అనుబంధ క్రియ అన్నంతధాతువులకి చేరడంవల్ల అనుమత్యర్థకసంయుక్తధాతువులు (permissive compound verbs) ఏర్పడుతున్నాయి.

చననిచ్చు (10:49) - చెల్లనిచ్చు

పోనిచ్చు (5:90) - వెళ్ళనిచ్చు

చెల్లనిచ్చు (6:23) - సాగనిచ్చు

చొరనిచ్చు (8:72) - ప్రవేశింపనిచ్చు

అన్నంతరూపాలకి కొన్నిచోట్ల 'పడు' అనే అనుబంధం చేరడం వల్ల కర్మణ్యర్థక సంయుక్తధాతువులు ఏర్పడుతున్నాయి

వీరులనకొంచలేమ్మహో వినగఁబడెడి - 7:127

కొన్ని అకర్మక ధాతువుల అనంతరరూపాలపై 'చేయు' అనే సకర్మకానుబంధక్రియ చేరి సకర్మక సంయుక్తక్రియాధాతువులు ఏర్పడుతున్నాయి.

నివ్వటిలఁ జేయు - 9:85
మ్రొగ్గతిలఁజేయు - 5:123
హావంజేయు - 5:63

'పెండ్లి చేసుకొను, వివాహం చేసుకొను' అనే అర్థాల్లో 'పెండ్లియగు, వివాహమగు' అనే రూపాలు వాడబడ్డాయి.

వివాహమయ్యెన్ - 4:11
పెండ్లియయ్యెన్ - 4:15

'పెట్టు' అనే ధాతువు అకర్మక అనంతధాతువులపై చేరి సకర్మక సంయుక్తధాతువులు ఏర్పడుతున్నాయి.

కూర్చుండఁగాఁబెట్టు - 7:87
తొప్పఱఁబెట్టు - 5:88

అనంతక్రియారూపాలకి 'చాలు' అనే అనుబంధక్రియ చేరడంవల్ల సామర్థ్యార్థక సంయుక్తధాతువులు ఏర్పడుతున్నాయి.

అరుగంగఁజాలు - 5:100
చూపం జాలు - 7:62
చేయఁజాలు - 1:46.

'చేయు, చంపు' ధాతువులకు 'అన్' అనే ప్రత్యయం చేరగా 'చేయన్, చంపన్' అనే రూపాలు ఏర్పడతాయి. వాటికి 'చాలు' అనే అనుబంధం చేరి సామర్థ్యార్థకాలు ఏర్పడతాయి. 'అరుగు' అనే ధాతువుకి 'అన్' అనే ప్రత్యయం చేరగా 'అరుగన్' అనే అనంత

రూపమేర్పడుతుంది. దీనికి మరల 'అగు' ధాతువుయొక్క అనంతరరూపమైన 'కన్' అనేది చేరగా 'అరుగంగన్' అనే అనంతర రూపమేర్పడుతుంది. ఇప్పుడు దీనికి సామర్థ్యార్థంలో 'చాలు' చేరి 'అరుగంగ(జాలు' అనే రూపమేర్పడుతుంది.

## సమాపక క్రియా నిర్మాణం

క్రియలను సమాపకక్రియలు, అసమాపకక్రియలు అని రెండు రకాలుగా విభజించవచ్చు. సమాపకక్రియలో క్రియాప్రాతిపదికకు కాలభావబోధకప్రత్యయం (Tense-mood-suffix), పురుష ప్రత్యయం (personal suffix) చేరతాయి. అసమాపకక్రియలో క్రియాప్రాతిపదికకు కాల-భావబోధకప్రత్యయం మాత్రమే చేరుతుంది. కాని పురుషప్రత్యయం చేరదు. సమాపకక్రియతో వాక్యం పూర్తి అవుతుంది. అసమాపకక్రియతో వాక్యార్థం పూర్తికాదు. ఇది సమాపకక్రియకు అనుషంగంగా ఉంటుంది. ఈ సమాపక క్రియలు మరల రెండురకాలు.

1. సామాన్య సమాపకక్రియలు (simple finite verbs)
2. సంయుక్తసమాపకక్రియలు (compound finite verbs)

సామాన్యసమాపకక్రియానిర్మాణం: క్రియాప్రాతిపదికకు ప్రత్యక్షంగా కాలభావబోధకప్రత్యయాలు, పురుషప్రత్యయాలు చేరడంవల్ల సామాన్య సమాపకక్రియలు ఏర్పడతాయి. ఈ సామాన్య సమాపకక్రియలు భూతకాలం, తద్ధర్మం, వ్యతిరేకార్థకం, విధ్యాశీరర్థకాలు, నిషేధార్థకము లేదా వ్యతిరేకప్రార్థనము అని ఐదురకాలుగా ఉంటాయి.

భూతకాలం: తునుము - ఎ - ను > తునిమెను - 3:24
తద్ధర్మం: ఏలు - దు - ను > ఏలుదును - 3:61
వ్యతిరేకార్థకం: ఎఱుంగు - అ - వు > ఎఱుంగవు - 6:72

<u>విధ్యాశీరర్థకము</u>: ఏఁగు - φ - ఁడు > ఏఁగుఁడు - 2:88

<u>నిషేధార్థకం</u>: చూడు - అక్ - ఉ - ఁడు > చూడకుఁడు - 8:121

పైన పేర్కొన్న 'తునుము, ఏలు, ఎఱుంగు, ఏఁగు, చూడు' అనే క్రియా ప్రాతిపదికలను అంతకన్న తక్కువ పదాంశాలుగా (morphemes) విడదీయటానికి వీలుపడదు. దీన్నిబట్టి ఇవి ఒకే ధాతువు కలిగిన సామాన్య క్రియా రూపాలని తెలుస్తుంది.

ప్రాచీన తెలుగుభాషను ఆధారంగా తీసుకొని ఆచార్య భద్రిరాజు కృష్ణమూర్తి గారు వివిధ కాల భావాల్లో సామాన్య సమాపక క్రియా నిర్మాణాన్ని వివరించారు[4]. వారు 'వండు' ధాతువుతో ఇచ్చిన సామాన్య సమాపక క్రియా నిర్మాణమే నిర్వచనోత్తర రామాయణంలోని సామాన్య సమాపక క్రియా నిర్మాణానికి కూడ వర్తిస్తుంది. కాబట్టి దాన్నే ఇక్కడ ఇవ్వడం జరుగుతుంది.

## సామాన్య సమాపక క్రియా నిర్మాణం

| కాలాలు అర్థాలు (Tenses - moodes) | ధాతు ప్రాతిపదిక (Verb Stem) | కాలభావ బోధక ప్రత్యయాలు (Tense - mood - suffixes) | పురుష ప్రత్యయాలు person suffixes) | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | | ఉత్తమ పురుష | | మధ్యమ పురుష | | ప్రథమ పురుష (Third person) | | | |
| | | | ఏక వచనము | బహు వచనము | ఏక వచనము | బహు వచనము | ఏకవచనము | | బహువచనం | |
| | | | | | | | మహద్వాచకం | అమహద్వాచకం | అమహద్వాచకం | మహన్మహతీవాచకం |
| భూతకాలం | వండ్ | ఎ<br>ఇ<br>ఇతి | ని | మి | వి | రి | ను | ను | ను | రి |
| తద్ధర్మం | వండు<br>వండ్<br>వండ్<br>వండ్<br>వండు | ∅<br>ఎడు<br>ఎడి<br>ఎద<br>దు | ను | ము | వు | రు | ను<br>ని | ను<br>ని | ను<br>ని | రు |
| ఉభయప్రార్థనం | వండు | ద్ | | ఆము | | | | | | |
| వ్యతిరేకార్థకం | వండ్ | అ | ను | ము | వు | రు | డు/ండు | దు | వు | రు |
| విధ్యర్థకం (Imperative) | వండ్ | ఉ | | | ∅, ము | డు/ండు | | | | |
| ఆశీరర్థకం Benadictive | వండ్/వండు | ఎడు/త | | | | | ను | ను | ను | ను |
| నిషేధార్థకము లేదా వ్యతిరేకప్రార్థనం | వండ్ | అక్-ఉ | | | ము | డు/ండు | | | | |

వెనకపేజీలోని పట్టికను ఆధారంగా తీసుకొని పరిశీలిస్తే మనం ముందు పేర్కొన్న విధంగానే 8 రకాలైన సమాపకక్రియారూపాలున్నట్లు తెలుస్తుంది.

వీటిలో భూతకాలిక, తద్ధర్మార్థక, వ్యతిరేకార్థక క్రియలకు 8 రకాలైన క్రియారూపజాతులు (paradigms) ఉన్నట్లు తెలుస్తుంది.

1. ఉత్తమపురుష ఏకవచనం
2. ఉత్తమ పురుష బహువచనం
3. మధ్యమ పురుష ఏకవచనం
4. మధ్యమ పురుష బహువచనం
5. ప్రథమ పురుష మహద్వాచక ఏకవచనం
6. ప్రథమ పురుష అమహద్వాచక ఏకవచనం
7. ప్రథమపురుష అమహద్వాచక బహువచనం
8. ప్రథమ పురుష మహాన్మహతీ వాచక బహువచనం.

విధ్యాశీరర్థక క్రియల్లో ఉత్తమపురుష రూపాలుండవు. కాబట్టి ఆరు క్రియారూపజాతులు (paradigms) ఉంటాయి. వ్యతిరేక విధ్యర్థక క్రియల్లో ఉత్తమ, ప్రథమ పురుష రూపాలుండవు. కాబట్టి రెండు క్రియారూపజాతులే ఉంటాయి. ఇదే విధమైన కాల భావబోధక పురుష ప్రత్యయాల వ్యాప్తి నిర్వచనోత్తర రామాయణంలోని భాషకు వర్తిస్తుంది.

సమాపకక్రియలకు చేరే కాలభావబోధకప్రత్యయాలు వాటికిగల రూపాంతరాలు ఈ కింద చూపబడ్డాయి.

<u>భూతకాలికప్రత్యయాలు</u>: - ఇతి/- టి, -ఎ-, -ఇ-
ఉత్తమ మధ్యమ పురుషైక బహువచన ప్రత్యయాలైన -ని, -మి, -వి, -రి లకు పూర్వం భూతకాలికప్రత్యయం -'ఇతి' వస్తుంది.

1. కోరు + ఇతి + ని > కోరితిని - 8:83 ఉత్తమపురుష ఏకవచనం
2. ఓడు + ఇతి + మి > ఓడితిమి - 5:27 ఉత్తమపురుష బహువచనం
3. చెప్పు + ఇతి + వి > చెప్పితివి - 4:33 మధ్యమ పురుష ఏకవచనం
4. మసలు + ఇతి + రి > మసలితిరి - 7:134. మధ్యమపురుషబహువచనం

కను, కొను, విను మొదలైన నాల్గో తరగతి ధాతువులకి భూత కాలిక 'ఇతి' అనే ప్రత్యయానికి పర్యాయరూప ప్రత్యయమైన 'టి' చేరినప్పుడు ధాతువులు 'కణ్, కొణ్, విణ్' మొదలైన విధంగా మారతాయి.

ఉత్తమపురుషఏకవచనం:

ఇయ్యకొంటి φ - 3:52    ఇయ్యకొంటిని - 9:12
వింటి φ - 9:55    వింటిని - 9:54
కంటి φ - 5:42

ఉత్తమపురుషబహువచనం:

కైకొంటిమి - 7:151
కంటిమి - 5:73.

'విను' అనే నకారాంత ధాతువుకి 'టి' అనే 'ఇతి' పర్యాయ రూప ప్రత్యయం రావలసి ఉండగా 'ఇతి' అనే ప్రత్యయమే వచ్చి భూతకాలిక సమాపక క్రియారూపం ఉత్తమపురుష బహువచనంలో ఏర్పడింది.

వినితిమి - 7:95

మధ్యమపురుషఏకవచనం:

కైకొంటి φ - 5:39
వింటి φ - 6:60.

ప్రథమ పురుష మహద్వాచక ఏకవచనానికి, అమహద్వాచక ఏక

వచన బహువచనాలకి ముందు భూతకాలికప్రత్యయమైన 'ఎ' వస్తుంది.

ప్రథమపురుష:

మహద్వాచక ఏకవచనం: ఉరుగు-ఎ-ను > ఉరిగెను - 3:95

మహతీ వాచక ఏకవచనం: ఒనరించు-ఎ-ను > ఒనరించెను - 9:41

ఒప్పు-ఎ-ను > ఒప్పెను - 8:82

కాంచు-ఎ-ను > కాంచెను - 2:84

అమహద్వాచక ఏకవచనం: అల్లాడు-ఎ-ను > అల్లాడెను - 4:90

కురియు-ఎ-ను > కురిసెను - 3:56

అమహద్వాచక బహువచనం: ఎక్కు-ఎ-ను > ఎక్కెను - 8:96

ఎసఁగు-ఎ-ను > ఎసఁగెను - 6:45

ప్రథమ పురుష మహన్మహతీ వాచక బహువచనానికి ముందు భూత కాలికప్రత్యయం -ఇ- వస్తుంది.

మహత్: ఇచ్చు-ఇ-రి > ఇచ్చిరి - 7:123

మహతీ: కాంచు-ఇ-రి > కాంచిరి - 1:68.

తద్ధర్మార్థకప్రత్యయాలు: -φ-, -ఎడు-, -ఎడి-, -ఎద-/-దు~ఉదు, -ద్-/-త్-

ప్రథమపురుష మహద్వాచక ఏకవచనానికి, అమహద్వాచక ఏకబహు వచనాలకు ముందు -φ- అనే తద్ధర్మార్థకప్రత్యయం వస్తుంది.

మహద్వాచక ఏకవచనం:

ఆడు-φ-ను > ఆడును - 4:22

చేయు-φ-ను > చేయును - 8:8

అమహద్వాచక ఏకవచనం:

కూడు-φ-ను > కూడును - 5:26

చూచు-φ-ను > చూచును - 9:19

కాంచు-φ-ను > కాంచును - 3:41

అమహద్వాచక బహువచనం:

అడంగు - $\phi$ - ను > అడంగును - 4:29

పుట్టు - $\phi$ - ను > పుట్టును - 9:80

ప్రథమపురుషైక ప్రత్యయాలకు ముందు 'ఎదు, ఎడి' అనే తద్ధర్మార్థక ప్రత్యయాలు చేరతాయి.

మహద్వాచకం: అడుగు - ఎదు - ను > అడిగెదును - 7:96

అమహద్వాచకం: ఏఁగు - ఎదు - ను > ఏఁగెదును - 8:129

కలఁగు - ఎదు - ను > కలఁగెదును - 8:104

అగు - ఎడి - ని > అయ్యెడిని - 3:39

నన్నయలో - ఎదు, - ఎడి అను ప్రత్యయాలతో కూడిన తద్ధర్మ ధాతునిర్మాణం కనిపించదు[5]. నన్నెచోడునియందు - ఎదు, - ఎడి అనే ప్రత్యయాలు 27:1 నిష్పత్తిలో కన్పిస్తున్నాయి[6]. అక్కనలో 'ఎడి' తో వచ్చిన రూపం ఒక్కటే కన్పిస్తుంది.

ఉత్తమపురుష ఏకబహువచనాలకి, మధ్యమపురుష ఏకవచనానికి, ప్రథమపురుష మహన్మహతీ వాచక బహువచనాలకు ముందు -'ఎద-' అనే తద్ధర్మ ప్రత్యయం వస్తుంది.

ఉత్తమపురుష ఏకవచనం:

చెప్పు - ఎద - ను > చెప్పెదను - 7:99

చేయు - ఎద - ను > చేసెదను - 5:91

ఉత్తమపురుషబహువచనం: ఏఁగు - ఎద - ము > ఏఁగెదము - 10:84

మధ్యమపురుష ఏకవచనం: చూచు - ఎదు - $\phi$ > చూచెదు - 10:15

ప్రథమపురుష మహద్వాచక బహువచనం:

వచ్చు - ఎద - రు > వచ్చెదరు - 1:75

ప్రథమపురుష మహతీవాచక బహువచనం:

ఆచరించు - ఎద - రు > ఆచరించెదరు - 9:45

ఉత్తమ, మధ్యమ పురుష ఏకవచన బహువచనాలకు ప్రథమ పురుష మహన్మహతీవాచక బహువచనాలకు ముందు -దు-, -తు- అనే ప్రత్యయాలు చేరతాయి. చువర్ణాంత ధాతువులపై -తు- ప్రత్యయం చేరినప్పుడు ధాతువు యొక్క అంత్యవర్ణం లోపిస్తుంది.

ఉత్తమపురుష ఏకవచనం:

-దు-: చెప్పు -దు- ను > చెప్పుదును - 6:9

మిగులు -దు- ను > మిగులుదును - 5:67

-తు-: చూచు -తు- ø > చూతుø - 5:37

వెఱచు -తు- ను > వెఱతును - 3:70

ఉత్తమపురుష బహువచనం:

-దు-: ఉండు -దు- ము > ఉండుదుము - 8:108

-తు-: కాంచు -తు- ము > కాంతుము - 7:132

ఉపాసించు -తు- ము > ఉపాసింతుము - 10:124

మధ్యమపురుష ఏకవచనం:

-దు-: ఎక్కు -దు- ø > ఎక్కుదుø - 8:132

అగు -దు- ø > అగుదుø - 1:3

-తు-: ఒసర్చు -తు- ø > ఒసర్తు - 3:36

పాటించు -తు- వు > పాటింతువు - 5:103

మధ్యమపురుష బహువచనం:

-దు-: తిను -దు- రు > తిన్దురు > తింద్రు - 5:106.

ప్రథమపురుష మహద్బహువచనం:

-దు-: ఓపు -దు- రు > ఓపుదురు - 4:66.

చేయు -దు- రు > చేయుదురు - 10:61

-తు-: వధించు -తు- రు > వధింతురు - 3:58

తలంచు -తు- రు > తలంతురు - 4:36

ప్రథమపురుష మహతీవాచకం:

ఒప్పె - దు - రు > ఒప్పుదురు - 1:56.

సాధారణంగా 'చు'వర్ణాంత ధాతువులకి పరంగా వచ్చు తద్ధర్మార్థక ప్రత్యయమైన 'తు' చేయుధాతువుకి పరంగా కూడవస్తుంది. అలా వచ్చినప్పుడు యకారం లోపిస్తుంది.

చేయు - తు - ను > చేతును - 1:16 ఉత్తమపురుషమహదేకవచనం.

'చ్చు' అంతమందుగల ధాతువులకి తద్ధర్మార్థకప్రత్యయమైన 'తు' పరంగా ఉన్నప్పుడు ధాతువు చివరి 'చ్చు' కి 'త్' ఆదేశంగా వస్తుంది.

ఇచ్చు - తు - ను > ఇత్ - తు - ను > ఇత్తును - 2:70 } ఉ.పు.ఏ.
వచ్చు - తు - ను > వత్ - తు - ను > వత్తును - 7:105 } ,,
వచ్చు - తు - రు > వత్ - తు - రు > వత్తురు - 6:5. ప్రథమపురుష బహువచనం.

'తిను' మొదలైన నాల్గో తరగతి ధాతువులకి తద్ధర్మార్థకప్రత్యయమైన 'దు' పరంగా ఉన్నప్పుడు ప్రథమ, మధ్యమపురుష బహువచనప్రత్యయాలకి ముందు ధాతువు తిన్ > తిణ్ మొదలైన విధంగా మారుతుంది.

మ.పు.బ.వ: తిను - దు - రు > తిన్ - దు - రు > తిణ్ - డు - రు > తిండ్రు - 5:106

ప్ర.పు.బ.వ: అను - దు - రు > అన్ - దు - రు > అణ్ - డు - రు > అండ్రు - 3:37

కైకొను - దు - రు > కైకొన్ - దు - రు > కైకొణ్ డురు > కైకొండ్రు - 8:77

నన్నయ, నన్నెచోడ, నాచనసోమనలకూడ ఇలాంటి రూపాలు

ప్రయోగించారు.

నన్నయ: అంత్రు [భార. ఆది. 3-159) కొంద్రు [భార. ఆది. 8-38]
నన్నెచోడుడు: అందురు [కు.సం. 7-123] కొందురె [కు.సం. 2-34]
నాచనసోమన: అంద్రు - 2:100 ఉ.హరి.; కంద్రు - 2:167. ఉ.హరి.

ఉభయప్రార్థనం (Hortative): ఉభయప్రార్థనంలో 'చు'వర్ణాంత ధాతువుకి '-త్' అనే ప్రత్యయం చేరుతుంది. అప్పుడు చువర్ణం లోపిస్తుంది. చువర్ణాంత రహితధాతువులకి 'ద్' అనే ప్రత్యయం చేరుతుంది.

-త్: చూచు - త్ - అము > చూతము - 8:28
ఉనుచు - త్ - అము > ఉనుతము - 7:23

-ద్: ఎఱుఁగు - ద్ - అము > ఎఱుఁగుదము - 2:96
విను - ద్ - అము > విందము - 7:132

వ్యతిరేకార్థబోధకప్రత్యయాలు: -ø-, -అ-
దీర్ఘాచ్చు అంతమందుగల ఏకాచ్క ధాతువులకి -ø- అనే ప్రత్యయం, తక్కిన ధాతువులకి -అ- అనే ప్రత్యయం వ్యతిరేకార్థంలో వస్తాయి.

-ø-: ప్రథమపురుషఏకవచనం:

కాø(డు > కాఁడు - 9:22
కాø డు > కాడు - 3:53
రాø డు > రాఁడు - 7:74
పోø(డు > పోఁడు - 6:84

ప్రథమపురుషబహువచనం:

కాøరు > కారు - 2:89
రాøరు > రారు - 4:82

ఉత్తమపురుషఏకవచనం: లోనుగాøను > లోనుగాను - 9:27

-అ-: ప్రథమపురుష ఏకవచనం:

ఎఱుంగు - అ - ఁడు > ఎఱుంగఁడు - 4:65
నమ్ము - అ - ఁడు > నమ్మఁడు - 1:9
నేరు - అ - ండు > నేరండు - 8:94
ఒప్పు - అ - డు > ఒప్పడు - 9:91
ఏర్పడు - అ - డు > ఏర్పడడు - 4:46.

ప్రథమపురుషబహువచనం:

ఎఱుంగు - అ - రు > ఎఱుంగరు - 10:12
విను - అ - రు > వినరు - 9:58.

మధ్యమపురుష ఏకవచనం:

ఎఱుంగు - అ - వు > ఎఱుంగవు - 6:72
చెప్పు - అ - వు > చెప్పవు - 8:87

మధ్యమపురుష బహువచనం:

ఎఱుఁగు - అ - రు > ఎఱుఁగరు - 5:26
చూపు - అ - రు > చూపరు - 7:30.

ఉత్తమపురుషఏకవచనం:

కొలించు - అ - ను > కొలింపను - 2:89

ఉత్తమపురుష బహువచనం:

ఎఱుఁగు - అము > ఎఱుఁగము - 6:39
పడయు - అ - ము > పడయము - 7:42

వ్యతిరేకప్రార్థనార్థకప్రత్యయం: - అక్-

వ్యతిరేకప్రార్థనంలో 'అక్' అనే కాలభావబోధకప్రత్యయం విధిలో నే వస్తుంది.

మధ్యమపురుషఏకవచనం: అన్ - అక్ - ఉ - ము > అనకుము - 5:135
వైచు - అక్ - ఉ - ము > వైవకుము - 10:6.

మధ్యమపురుషబహువచనం:

చూడ్ - అక్ - ఉ - (డు > చూడకు(డు - 8:121
అనుమానించు - అక్ - ఉ - (గు > అనుమానింప
కు(డు - 8:126

విధ్యాశీరర్థకబోధకప్రత్యయాలు: -ఉ-, -φ-, -త-

మధ్యమపురుషఏకవచనం:

ఎక్క్ - ఉ- ము > ఎక్కుము - 4:98
ఏ(గ్ - ఉ- ము > ఏ(గుము - 7:150
కోయ్ - ఉ- ము > కోయుము - 8:31
కోర్ - ఉ- ము > కోరుము - 3:74

మధ్యమపురుషబహువచనం:

చన్ - ఉ - (డు > చను(డు - 2:99
చూడ్ - ఉ - (డు > చూడు(డు - 2:99
చేయ్ - ఉ - (డు > చేయు(డు - 7:5

ఆశీరర్థంలో క్రియాప్రాతిపదికకు 'త' అనే ప్రత్యయం వస్తుంది.

కాచు: కావు - త - ము > కావుతము - 7:126

హ్రస్వాచ్చుగల ఏకాచ్క ధాతువులకి -φ- అనే ప్రత్యయం చేరుతుంది

మధ్యమపురుషఏకవచనం:

ఇచ్చు: చెల్లని-φ-మ్ము > చెల్లనిమ్ము - 10:7
తెచ్చు: తె-φ-మ్ము > తెమ్ము - 6:20
పోవు: పొφ మ్ము > పొమ్ము - 3:43
వచ్చు: రφ మ్ము > రమ్ము - 6:145
కొను: కొφ మ్ము > కొమ్ము - 10:82

మధ్యమ పురుష బహువచనం:

ఇచ్చు: చనని-ф-ండు > చననిండు - 10:49

వేచు: వె-ф-ండు > వెండు - 8:44.

## సంయుక్త సమాపక క్రియలు

సంయుక్త సమాపక క్రియల్లో ప్రత్యక్షంగా క్రియా ప్రాతిపదికకు కాలభావ బోధక ప్రత్యయాలు చేరవు. అసమాపక క్రియ, సహాయ సమాపక క్రియ కలసి సంయుక్త సమాపక క్రియలు ఏర్పడుతున్నాయి.

వర్తమాన కాల క్రియలు: శత్రర్థానికి 'ఉండు' ధాతువు యొక్క భూతార్థక ధాతుజ విశేషణమైన 'ఉన్న'కు పరంగా 'వాఁడు' చేరడంవల్ల వర్తమాన కాలమేర్పడుతుంది.

అనుభవించుచున్నవాఁడు - 9:53

చేయుచున్నవాఁడు - 10:62

భవిష్యత్కాల క్రియలు: అనంత అసమాపక క్రియలకు 'కలుగు' ధాతువు యొక్క భూతార్థక ధాతుజ విశేషణ రూపమైన 'కల' చేరి భవిష్యత్కాల క్రియలు ఏర్పడుతున్నాయి.

చేయఁగలవాఁడవు - 6:67

చేయఁగలవారు - 10:16

భూతకాలిక క్రియలు: భూతకాలిక ధాతుజ విశేషణాల నుండి భూతకాలిక క్రియలు ఏర్పడుతున్నాయి.

## ప్రథమపురుష

| ఏకవచనం: | బహువచనం. |
|---|---|
| ఐనది - 9:30 | ఐనవి - 9:56 |
| కోరినయది - 8:125 | ఐరి - 5:40 |

అలికియున్నవాఁడు - 8:101 కూలినవారు - 3:11

అల్లినవాఁడు - 8:135 చనుదెంచినవారు - 2:6

మధ్యమపురుష ఏకవచనం: చచ్చినవాఁడవు - 4:88

ఉత్తమపురుష బహువచనం: ఆరిగియున్నవారము - 10:130

'ఉండు' ధాతువు యొక్క భూతకాలిక ధాతుజ విశేషణ రూపమైన 'ఉన్న'కు వాఁడు పరంగా ఉన్నప్పుడు వాఁడు లోని వకారం వైకల్పికంగా లోపిస్తుంది.

ఉన్నాఁడు - 5:128, 6:19 - ఉన్నవాఁడు - 5:81, 6:130

తద్ధర్మార్థక ధాతుజ విశేషణాల నుండి తద్ధర్మార్థకాలు ఏర్పడుతున్నాయి.

ఉ.పు. ఏ.వ: చేయుదానన్ - 3:80 వనరుదానన్ - 9:35

ప్ర.పు. బ.వ: వచ్చువారు - 6:124 పడయువారలు - 8:91

వ్యతిరేక ధాతుజ విశేషణాల నుండి వ్యతిరేకార్థకాలు ఏర్పడుతున్నాయి.

ఎఱుగనియది - 7:57 ఎఱుఁగనియట్టివాఁడు - 5:126

భూతార్థకవర్తమానక్రియలు: క్రియయొక్క వ్యాపారం భూతకాలం నుండి వర్తమానకాలం వరకు జరగటాన్ని సూచించే క్రియలని భూతార్థక వర్తమానక్రియలు అంటారు. శత్రర్థకానికి 'ఉండు' అనే అనుబంధ సమాపక భూతకాలిక క్రియారూపాలు చేరడంవల్ల భూతార్థక వర్తమానక్రియలు ఏర్పడుతున్నాయి.

ప్రథమపురుష ఏకవచనం: అడుచుచుండె - 4:94
క్రమ్మరుచుండెన్ - 5:2
చేయుచుండె - 10:58

ఉత్తమపురుషైకవచనం: ఎదురుసూచుచుండితిని - 10:88

చేయుచుండితిని - 10:48

శత్రర్థకానికి 'వచ్చు' ధాతువు యొక్క సమాపకక్రియారూపం చేరడంవల్ల కూడ భూతార్థక వర్తమానక్రియలు ఏర్పడుతున్నాయి.

ప్రథమపురుషైకవచనం: ఏయుచువచ్చె - 3:9

ఆత్మార్థకక్రియలు: ఒక కార్యం ఆత్మనేపదార్థంలో కలుగుతుంది అని చెప్పటానికి సాధారణంగా క్రియాధాతువులకు 'కొను' చేరుతుంది.

ఉత్తమపురుషైకవచనం: ఇయ్యు-కొంటి - 3:52

ప్రథమపురుషైకవచనం: అందుకొనిమె - 9:46

ఇయ్యకొనిమె - 9:14

కైకొనిమెన్ - 3:54

ముంచుకొనిమెన్ - 7:38.

కొన్ని ధాతువులు 'కొను' అనుబంధం లేకుండానే ఆత్మనే పదార్థంలో ప్రయోగించబడుతున్నాయి.

1. ఇటికి - 7:83
2. తలంచి - 4:8

చంకిటు నిటికి యింద్రపుత్రుఁడు - 7:83

అని తలంచి మహావినయపరుండువోలెన్ - 4:8

కర్మణ్యర్థకాలు: అనంతర రూపానికి పడు ధాతువు యొక్క అనుబంధక్రియ చేరడం వల్ల కర్మణ్యర్థకాలు ఏర్పడుతున్నాయి.

వినఁగఁబడితి - 7:127

వీరులనఁ గొందఱిమ్మహి వినఁగఁబడితి - 7:127

వ్యతిరేక భూతార్థకక్రియలు: వ్యతిరేక తద్ధర్మ సమాపక క్రియలపై 'అగు' ధాతువు యొక్క సమాపక క్రియారూపాలు చేరడం వల్ల వ్యతిరేకక్రియలు ఏర్పడుతున్నాయి.

ఉత్తమపురుష ఏకవచనం: ఎఱుఁగనైతి - 4:30

పుట్టనైతిని - 9:90

ప్రథమపురుష ఏకవచనం: చేయఁడయ్యెన్ - 4:34

తోఁపదయ్యెడున్ - 10:56

ప్రథమపురుష బహువచనం: తలంపరైరి - 10:33

లేవయ్యెన్ - 6:123

అనన్వంతరూపాలకు వ్యతిరేక సమాపకక్రియారూపాలు చేరడంవల్ల వ్యతిరేక విధ్యర్థకాలు, వ్యతిరేకార్థకాలు ఏర్పడుతున్నాయి.

వ్యతిరేకవిధి: అనరాదు - 6:130.

కడవంగరాదు - 9:74

చెడనాడఁగూడదు - 5:11

తేవలదు - 6:147

తలంపవలదు - 8:119

వ్యతిరేకార్థం: అలవరింపనేరరు - 8:79

విధి:- అనన్వంతక్రియలపై 'వలయు' ధాతువు యొక్క సమాపకక్రియాను బంధం చేరి 'విధి' అనే అర్థాన్ని సూచిస్తుంది.

ఎఱిఁగింపంగావలయు - 8:114

ఓనర్పఁగావలయు - 2:94

కొనిపోవలయును - 3:42

వినఁగావలయును - 10:126

రచింపవలయు - 2:76

కొనఁగావలయు - 3:92

అన్నంతాలకు 'ఇచ్చు' క్రియ యొక్క సమాపకక్రియారూపం చేరి అనుమత్యర్థక సంయుక్త సమాపక క్రియ ఏర్పడుతుంది.

చెల్లనిచ్చితి - 6:23
చెల్లనిమ్ము - 10:7
తొలంగిపోవనిమ్ము - 6:139
పోనిమ్ము - 5:139
పోవఁగనిమ్ము - 4:33
పోవనిమ్ము - 6:131
చెల్లనిచ్చు - 8:23

అన్నంతాలపై 'చాలు' ధాతువు యొక్క వ్యతిరేక సమాపకక్రియారూపం చేరి శక్త్యర్థకాలు ఏర్పడుతున్నాయి.

మేకొనఁ జాలదు - 1:103
అరుగంగఁ జాలక - 3:42

## అసమాపక క్రియలు (Non-Finite verbs)

క్రియాప్రాతిపదికలకు కాల-భావబోధక ప్రత్యయం చేరడంవల్ల అసమాపకక్రియలు ఏర్పడతాయి. వీటికి పురుషప్రత్యయం (personal suffix) చేరదు. నిర్వచనోత్తర రామాయణంలోని అసమాపకక్రియానిర్మాణం ఈ క్రింది విధంగా ఉంటుంది.

I క్త్వార్థం (past participle): భూతకాలిక అసమాపకక్రియలకు క్త్వార్థకాలని పేరు. క్త్వార్థంలో ధాతువుకి 'ఇ' అనే ప్రత్యయం చేరుతుంది.

అడరు + ఇ = అడరి - 1:80, 4:35
అడుగు + ఇ = అడిగి - 5:126
ఏడ్చు + ఇ = ఏడ్చి - 10:53
ఏలు + ఇ = ఏలి - 3:91, 8:83

యు, య్యు లతో అంతమయ్యే ధాతువులకు క్త్వార్థకప్రత్యయమైన 'ఇ' పరంగా ఉన్నప్పుడు యు, య్యు, లస్థానంలో స్, స్స వరుసగా ఆదేశమౌతాయి.

స్: అరయు + ఇ > అరసి - 3:51, 3:106

అలయు + ఇ > అలసి - 8:49

కవియు + ఇ > కవిసి - 5:80

కోయు + ఇ > కోసి - 5:106

రోయు + ఇ > రోసి - 9:94, 10:11

స్స: ఉయ్యు + ఇ > ఉస్సి - 5:30

పోవు ధాతువుకి కాని, పోవు అనుబంధంగా ఉన్న ధాతువుకి కాని క్త్వార్థకప్రత్యయమైన 'ఇ' చేరగా పోవు ధాతువు 'పోయ్'గా మారుతుంది.

పోవు + ఇ > పోయి - 9:59

చిన్నపోవు + ఇ > చిన్నపోయి - 4:79

ఎదురుపోవు + ఇ > ఎదురుపోయి - 3:88

కోలుపోవు + ఇ > కోలుపోయి - 6:15

II వ్యతిరేక క్త్వార్థకం: ధాతువుకి '-అక' అనే ప్రత్యయం చేరడం వల్ల వ్యతిరేక క్త్వార్థకాలు ఏర్పడతాయి.

అమరు + అక > అమరక - 4:61

అలయు + అక > అలయక - 9:4

కూడు + అక > కూడక - 8:80

మసలు + అక > మసలక - 10:65

బిందుపూర్వక 'చు' వర్ణాంత ధాతువులకి వ్యతిరేక క్త్వార్థక ప్రత్యయమైన 'అక' పరంగా ఉన్నప్పుడు చకారానికి పకారమాదేశమవుతుంది.

చలించు + అక > చలింపక - 5:54

కావించు + అక > కావింపక - 4:89

అనుమానించు + అక > అనుమానింపక - 6:68

శంకించు + అక > శంకింపక - 7:55

సైఁచు + అక > సైఁపక - 1:60

3. చు వర్ణాంత ధాతువులకు వ్యతిరేక క్త్వార్థక 'అక' ప్రత్యయం చేరినప్పుడు 'చ' కారానికి వకారమాదేశమవుతుంది.

ఓర్చు + అక > ఓర్వక - 9:30

కొలుచు + అక > కొలవక - 10:49

గెల్చు + అక > గెల్వక - 9:74

త్రోచు + అక > త్రోవక - 2:28

నిలుచు + అక > నిలవక - 1:7

మరుచు + అక > మరవక - 8:104

4. ఒకానొక్కచో 'చు' వర్ణాంత ధాతువుకి వ్యతిరేక క్త్వార్థక ప్రత్యయమైన 'అక' పరంగా ఉన్నప్పుడు చకారానికి పకారం వస్తుంది.

తెమల్చు + అక > తెమల్పక - 8:57

5. వ్యతిరేకక్త్వార్థక ప్రత్యయమైన 'అక' పరంగా ఉన్నప్పుడు ఈ క్రింది ధాతువులు రూపపరిణతిని పొందుతున్నాయి.

కను + అక > కానక - 7:32

అగు + అక > కాక - 2:11

నేర్చు + అక > నేరక - 8:100

ఈడంబోవు + అక > ఈడంబోక - 5:84

ఉడివోవు + అక > ఉడివోవక - 5:14

'మిన్నక - 7:30, వారక - 7:85' అనే రూపాలు * మిన్న, * వారు అనే నష్ట ధాతువులనుంచి ఏర్పడినవని చెప్పవచ్చు.

6. 'చ్చు' వర్ణాంత ధాతువులకు 'అక' ప్రత్యయం పరంగా ఉన్నప్పుడు వ్యతిరేక క్త్వార్థక రూపాలు ఈ కింది విధంగా ఉంటాయి.

ఇచ్చు + అక > ఈక - 9:78

ఎఱుంగవచ్చు + అక > ఎఱుంగరాక - 7:134

మొలతెచ్చు + అక > మొలతేరక - 8:123

7. దీర్ఘాచ్చు గల ఏకాచ్క ధాతువులకి -'క' ప్రత్యయం చేరడం వల్ల వ్యతిరేక క్త్వార్థక రూపాలు ఏర్పడతాయి.

ఈ + క > ఈక - 7:104

రా + క > రాక - 7:134

III <u>శత్రర్థకాలు</u>: ధాతువుకి 'చున్' అనే ప్రత్యయం చేరడం వల్ల శత్రర్థకాలు ఏర్పడుతున్నాయి.

అరుగు + చున్ > అరుగుచున్ - 5:111

అఱచు + చున్ > అఱచుచున్ - 9:32

అలుగులపడు + చున్ > అలుగులపడుచున్ - 10:79

ఓర్చు + చున్ > ఓర్చుచున్ - 6:93

అన్వాదులపై శత్రర్థక చువర్ణకం చేరినప్పుడు ధాతువులోని చివరి ఉకారం వైకల్పికంగా లోపిస్తుంది.

అనుచున్ 6:36 అంచున్ - 5:27

త్రిప్పకానుచున్ - 3:32 లోకొంచు - 4:7

'చను' ధాతువుకి పరిణామం కలుగదు.

చనుచు - 7:128

<u>అన్నంతాలు</u>: 'అన్' ప్రత్యయం ధాతువుకి చేరడంవల్ల అన్నంతాలు ఏర్పడతాయి.

అడుగు + అన్ > అడుగన్ - 3:102
చూడు + అన్ > చూడన్ - 4:61
పఱ్చు + అన్ > పఱ్చన్ - 6:56.
మెఱయున్ + అన్ > మెఱయన్ - 7:95
వెలయు + అన్ > వెలయన్ - 8:22
ఇడు + అన్ > ఇడన్ - 8:55

'అనన్ - 6:128' అనే రూపం వర్ణవ్యత్యయాన్ని పొంది 'నాన్' అని అవుతుంది.

2. 'అగు' ధాతువుకి 'అన్' అనేది చేరగా 'కాన్' అని అవుతుంది. 'కాన్', కన్ అని అవుతుంది. ఇది 'కాన్' వలెనే ఉపయోగింపబడుతుంది. ఈ 'కన్, కాన్'లు ధాతువులపై చేరి అన్నంతరూపాలు ఏర్పడుతున్నాయి.

అందఁగాన్ - 6:87
చెప్పఁగాన్ - 2:89
పడంగాన్ - 1:8
చేయంగన్ - 9:87
చేరఁగన్ - 4:4
పడంగన్ - 10:140

3. ప్రేరణార్థకాల మీద చువర్ణానికి, బిందువు మీది చువర్ణానికి 'అన్' పరంగా ఉన్నప్పుడు పకారం ఆదేశంగా వస్తుంది.

అడఁచు + అన్ > అడఁపన్ - 1:75
కూల్చు + అన్ > కూల్పన్ - 7:72
నడచు + అన్ > నడపన్ - 10:85
తలంచు + అన్ > తలంప - 2:13
త్రుంచు + అన్ > త్రుంపన్ - 5:54

'చ్చు' తో అంతమయ్యే ధాతువులకు 'అన్' ప్రత్యయం చేరగా రూపాలు రకరకాలుగా ఉంటాయి.

అందియిచ్చు + అన్ > అందియీన్ - 6:46
ఇచ్చు + అన్ > ఈన్ - 4:8
కొనివచ్చు + అన్ > కొనిరాన్ - 6:16
చచ్చు + అన్ > చావన్ - 9:75
తెచ్చు + అన్ > తేన్ - 9:53, తేరన్ - 2:12

చు వర్ణాంత ధాతువులకి కొన్ని 'చ్చు' వర్ణాంత ధాతువులకి 'అన్' ప్రత్యయం పరంగా ఉన్నప్పుడు చు, చ్చుల స్థానంలో 'వ, వ్వ'లు క్రమంగా ఆదేశంగా వస్తాయి.

-చు: ఆర్చు + అన్ > ఆర్వన్ - 4:56.
ఓర్చు + అన్ > ఓర్వన్ - 7:106
కొలుచు + అన్ > కొలువన్ - 3:86
నడచు + అన్ > నడవన్ - 7:58
వెలుచు + అన్ > వెలువన్ - 8:102

-చ్చు: వాక్రుచ్చు + అన్ > వాక్రువ్వన్ - 1:48

5. తెంచు ధాతువుకి 'తేరన్, తేన్' అనేవి అన్వంతరూపాలు.

చనుదెంచు + అన్ > చనుదేరన్ - 2:12
\> చనుదేన్ - 4:3

పుచ్చు + తెంచు + అన్ > పుత్తేన్ - 8:6.

6. ఈ క్రింది ధాతువులు 'అన్' పరంగా ఉండగా రకరకాలుగా మారతాయి.

ఆడిపోవు + అన్ > ఆడిపోవన్ - 2:24
వచ్చు + అన్ > రాన్ - 3:88.
పోవు + అన్ > పోన్ - 6:135

1. కొన్ని 'గు' వర్ణాంత ధాతువుల తుదిహల్లునకు -'అన్' పరంగా ఉన్న ప్పుడు వకార ద్విత్వం వస్తుంది.

నగు+ అన్ > నవ్వన్ - 8:36.

చేదర్థకాలు: ధాతువుకి 'ఇనన్' అనే ప్రత్యయం చేరడంవల్ల చేదర్థకాలు ఏర్పడతాయి.

అడుగు + ఇనన్ > అడిగినన్ - 5:36

ఇచ్చు + ఇనన్ > ఇచ్చినన్ - 10:117

చెప్పు + ఇనన్ > చెప్పినన్ - 9:28

తిరుగు + ఇనన్ > తిరిగినన్ - 6:148

2. నకారడకారాంత ధాతువులకు 'ఇనన్' ప్రత్యయం పరమైనప్పుడు చేదర్థకరూపాలు ఏర్పడతాయి. వీటిలో 'ఇ' కారం పాక్షికంగా లోపిస్తుంది. అలా లోపించినప్పుడు డకారంతో తరువాతి నకారం వర్ణసమీకరణాన్ని పొందుతుంది.

అనినన్ - 2:32 — అన్నన్ - 2:24

ముట్టుకొనినన్ - 8:109 — కదలుకొన్నన్ - 8:112

కనినన్ - 7:64. — కన్నన్ - 4:22

పడినన్ - 8:100. — పన్నన్ - 5:31

3. 'చూన్' అనే అవ్యయం క్రియాజన్య విశేషణాలమీద చేరి చేదర్థకాలు ఏర్పడుతున్నాయి.

అందినచో - 9:74 — అగపడ్డచో - 7:45

ఉన్నచో - 2:43. — అమ్మచూన్ - 1:56

అలవరించుచూన్ - 8:97 — క్రమ్ముచూన్ - 8:80

ఏగుచూన్ - 10:10 — ఒరయుచూన్ - 8:80

కొసరుచూన్ - 8:80 — క్రొంగలించుచూన్ - 8:80

చనుబోని - 3:4          చేయుబోని - 1:14

భూతకాలిక సమాపక క్రియారూపాలకు 'ఏని' ప్రత్యయం చేరడం వల్ల చేదర్థకాలు ఏర్పడుతున్నాయి.

క్రైకొనిరి + ఏని > క్రైకొనిరేని - 9:9

చెల్లెను + ఏని > చెల్లెనేని - 5:108

పిల్పించెను + ఏని > పిల్పించెనేని - 10:113

వచ్చెను + ఏని > వచ్చెనేని - 5:47

5. యు వర్ణాంత ధాతువులకు 'ఇనన్' అనే చేదర్థక ప్రత్యయం పరంగా ఉన్నప్పుడు 'యు' స్థానంలో 'స్' వస్తుంది.

ఎడచేయు + ఇనన్ > ఎడచేసినన్ - 6:12

ఏయు + ఇనన్ > ఏసినన్ - 5:85

చేయు + ఇనన్ > చేసినన్ - 6:62

ప్రేయు + ఇనన్ > ప్రేసినన్ - 10:27

6. ఈ క్రింది ధాతువులు 'ఇనన్' పరంగా ఉన్నప్పుడు పర్యాయ రూపతను పొందుతున్నాయి.

అగు + ఇనన్ > అయినన్ - 4:57

పోవు + ఇనన్ > పోయినన్ - 4:43

ఆనంతర్యార్థకాలు: ధాతువులపై 'డున్' అనే ప్రత్యయం చేరడం వల్ల ఆనంతర్యార్థకాలు ఏర్పడుతున్నాయి.

అగు-డున్ > అగుడున్ - 7:69

అనవు-డున్ > అనవుడున్ - 7:69

కను-డున్ > కనుడున్ - 10:134

కప్పు-డున్ > కప్పుడున్ - 3:26

పోవు-డున్ > పోవుడున్ - 7:71

భావార్థకాల మీద 'డను' అనే సముచ్చయార్థకం చేరడంవల్ల ఈ సంతర్భ్యార్థకాలు ఏర్పడుతున్నాయి.

పోవు టు-యున్ > పోవుటయున్ - 7:113

<u>భూతకాలిక ధాతుజ విశేషణాలు</u>: ధాతువుపై -'ఇన' అనే ప్రత్యయం చేరడంవల్ల భూతార్థక ధాతుజ విశేషణాలు ఏర్పడుతున్నాయి. ఇది ప్రాథమికంగా భూతకాలిక చిహ్నమైన 'ఇన్' విశేషణ ప్రత్యయమైన 'అ' అనే రెంటి సంయోగం వల్ల ఏర్పడినాయి.

అగ్గలించు + ఇన > అగ్గలించిన - 9:53

చెప్పు + ఇన > చెప్పిన - 3:93

నెగడు + ఇన > నెగడిన - 1:45

త్రొక్కు + ఇన > త్రొక్కిన - 8:52

తెచ్చు + ఇన > తెచ్చిన - 7:146

2. 'అగు, పోవు' ధాతువులపై 'ఇన' ప్రత్యయం చేరినప్పుడు అవి పర్యాయరూపాలను పొందుతాయి.

అగు + ఇన > అయిన - 1:44

పోవు + ఇన > పోయిన - 6:71

3. యువర్ణాంతధాతువులకు భూతకాలికధాతుజవిశేషణప్రత్యయమైన 'ఇన' చేరినప్పుడు యువర్ణానికి సకారమాదేశమవుతుంది.

కదియు + ఇన > కదిసిన — 8:74

క్రిక్కిఱియు + ఇన > క్రిక్కిఱిసిన - 5:14

చేయు + ఇన > చేసిన - 10:132

వ్రాయు + ఇన > వ్రాసిన - 8:36

బెరయు + ఇన > బెరసిన - 8:72

ప్రేయు + ఇన > ప్రేసిన - 4:56

'ను, డు' అనే వర్ణాలతో అంతమయ్యే ధాతువులకి భూతకాలిక ధాతుజ విశేషణ ప్రత్యయమైన 'ఇన' చేరినప్పుడు భూతకాలిక ధాతుజ విశేషణాలు ఏర్పడుతున్నాయి. వీటిలో భూతకాలిక విశేషణ ప్రత్యయంలోని 'ఇ' కారం వైకల్పికంగా లోపిస్తుంది. అట్లు లోపించినప్పుడు డకారం తో నకారం వర్ణ సమీకరణాన్ని పొందుతుంది.

అనిన - 10:101     అన్న - 1:5
కనిన - 5:73     కన్న - 3:58
చనిన - 8:13     చన్న - 5:21
వినిన - 6:78     విన్న - 8:74

అడ్డపడు + ఇన > అడ్డపడిన > అడ్డపడ్న > అడ్డపడ్డ - 3:7
ఇడ్డ - 6:42 < ఇడిన
ఉన్న - 6:15 < ఉండిన

వర్తమానార్థక ధాతుజ విశేషణాలు: ధాతువుకి 'చున్న' అనే ప్రత్యయం చేరడం వల్ల వర్తమానార్థక ధాతుజ విశేషణాలు ఏర్పడుతున్నాయి.

ఏడ్చు - చున్న > ఏడ్చుచున్న - 9:35
రమించు - చున్న > రమించుచున్న - 6:57
పాఱు - చున్న > పాఱుచున్న - 7:38

తద్ధర్మార్థక ధాతుజ విశేషణాలు: -ఎడు, -ఎడి, φ అనే ప్రత్యయాలు ధాతువుకి చేరడం వల్ల తద్ధర్మార్థక ధాతుజ విశేషణాలు ఏర్పడుతున్నాయి.

-ఎడు: ఆడు + ఎడు > ఆడెడు [నెలవులు] - 1:65
కోరు + ఎడు > కోరెడు [సరసీరుహంబులు] - 2:36
చెల్లు + ఎడు > చెల్లెడు [మనులు] - 8:49

-ఎడి: అను + ఎడి > అనియెడి (పలుకు) - 8:119

ఒప్పు + ఎడి > ఒప్పెడి (జవ్వనము) - 2:61

తెలిర్చు + ఎడి > తెలిర్చెడి (మోము) - 3:50.

-φ: నలంగు + φ > నలంగు (నిర్జరుల) - 1:66.

పడయు + φ > పడయు (వారలు) - 8:91

వర్తిల్లు + φ > వర్తిల్లు (చెయువుల క్రిందున) 8:76

2. ధాతువుకి తద్ధర్మార్థక ప్రత్యయాలైన -φ, -ఎడు' చేరినప్పుడు పరపదాదియందు అచ్చు ఉన్న మొదల 'న'కారం ఆగమంగావస్తుంది.

అడరు + ఎడు + అట్టియు > అడరెడునట్టియలు - 4:40

అల్లాడు + ఎడు + అంభోరుహాముల తోడన్ > అల్లాడెడు నంభోరుహాములతోడన్ - 8:53

పర్వు + ఎడు + ఈతమంబు > పర్వెడునీతమంబు - 6:109

అరుగు + φ + అతండు > అరుగునతండు - 10:91

పొంపిరివోవు + φ + అమ్మహాశైలము > పొంపిరివోవునమ్మహాశైలము - 6:27

పొలయు + φ + అల్లనితనుగాలి > పొలయునల్లని తనుగాలి - 4:78

కదలు + φ + అప్పుడు > కదలునప్పుడు - 1:42

3. అగు ధాతువు తద్ధర్మార్థక ధాతుజ విశేషణ ప్రత్యయమైన ఎడు, φ పరంగా ఉన్నప్పుడు పర్యాయరూపతను పొందుతుంది.

అగు + ఎడు > అయ్యెడు - 6:25

అగు + φ > అవు - 5:104

4. 'అను' అనే ధాతువుకి తద్ధర్మార్థక ధాతుజ విశేషణప్రత్యయమైన 'ఎడు, ఎడి' పరంగా ఉన్నప్పుడు 'ఇయ్' ఆగమంగా వస్తుంది.

అన్ + ఇమ్ + ఎడి > అనిమెడి (పలుకు) - 8:119

అన్ + ఇమ్ + ఎడు > అనిమెడు (దీనికిన్) - 1:3

<u>వ్యతిరేకార్థక ధాతుజ విశేషణాలు</u>: ధాతువుకి 'అని' అనే ప్రత్యయం చేరడం వల్ల వ్యతిరేకార్థక ధాతుజ విశేషణాలు ఏర్పడుతున్నాయి.

అందు + అని > అందని - 5:97
ఎఱుంగు + అని > ఎఱుంగని - 8:91
ఒప్పు + అని > ఒప్పని - 6:61
ఓపు + అని > ఓపని - 9:70
మెచ్చు + అని > మెచ్చని - 7:75
విను + అని > వినని - 6:73
వారు + అని > వారని - 10:48 * 'వారు' అనే నష్టధాతువు నుంచి ఈ రూపం ఏర్పడింది.

కొన్ని 'చ్చు' తో అంతమయ్యే ధాతువుల వ్యతిరేక ధాతుజ విశేషణాలు ఈ కింది విధంగా ఉంటాయి.

చేరనిచ్చు + అని > చేరనీని - 9:70
వచ్చు + అని > రాని - 10:82

దీర్ఘాచ్చుగల ఏకాచ్క ధాతువులకి -ని ప్రత్యయం చేరి వ్యతిరేక ధాతుజ విశేషణాలు ఏర్పడుతున్నాయి.

[పోవు] పోలివో + ని > పోలివోని - 8:73
[వచ్చు] రా + ని > రాని - 2:55
లే + ని > లేని - 8:49

క్రియాప్రాతిపదికల వర్గీకరణలో సంధిగతమైన లక్షణాలు (Morphophonemic criterea for the classification of verbal stems):

ఆచార్య బి. హెచ్. కృష్ణమూర్తిగారు కాల భావ బోధకప్రత్యయాలు చేరేటప్పుడు క్రియాధాతువులు పొందే పర్యాయరూపాలను అనుసరించి క్రియాధాతువులను 7 రకాలుగా విభజించారు. ఈ విభజనకు అనుగుణంగా కాలభావబోధకప్రత్యయాలను 'ఎ, బి, సి' అనే మూడు విభాగాలుగా విభజించవచ్చు.

'ఎ' విభాగం: హలాది ప్రత్యయాలు

1. -చున్ : శత్రర్థకం.
2. -చున్న : వర్తమానకాలధాతుజ విశేషణం
3. -డున్ : ఆనంతర్యార్థకం.
4. -త : విధ్యాశీరర్థకం.
5. -దు -[~/ద్~డ్]: తద్ధర్మార్థకం.
   -తు -[-ట్]
6. -ø : తద్ధర్మార్థక ధాతుజ విశేషణం.
7. -తి : భూతకాలం.

'బి' విభాగం: తాలవ్యాచ్చులు ఆదిగాగల ప్రత్యయాలు.

1. -ఇ : క్త్వార్థం
2. -ఇతి, -ఇ-, -ఎ- భూతకాలం
3. -ఇన : భూతకాలం.
4. -ఇనన్: చేదర్థకం.
5. -ఎడు, -ఎడి, -ఎద : తద్ధర్మం.
6. -ఎడు, -ఎడి : తద్ధర్మార్థక ధాతుజ విశేషణం.

'సి' విభాగం: కంఠ్యాచ్చు లాదిగాగల ప్రత్యయాలు.

1. -అక్: వ్యతిరేకక్త్వార్థకం.
2. -అన్: అనంతరం
3. -అని: వ్యతిరేకధాతుజవిశేషణం.
4. -అ: వ్యతిరేకార్థకం.
5. -అక్-ఉ: వ్యతిరేకప్రార్థనార్థకం.
6. -ఉ: విధ్యాశీరర్థకం.

కాలభావబోధకప్రత్యయాలు చేరేటప్పుడు కొన్ని ఐదో తరగతికి చెందిన క్రియాధాతువులు తప్ప మిగిలిన క్రియాధాతువులు పొందే పర్యాయ రూపాలను ఈ కింద ఇవ్వబడ్డ సంధిగతమైన సూత్రాలద్వారా వివరించవచ్చు.

1. అజంతక్రియాధాతువులకి హల్లు పరంగా ఉన్నప్పుడు ధాతువుల్లో ఎలాంటి మార్పు జరగదు. అచ్చు పరంగా ఉన్నప్పుడు ధాతువులోని చివరి అచ్చు లోపిస్తుంది.

ఉదా: పొడు-డున్ - 5:58
కను-డున్ - 10:134
అరుగు-చున్ - 5:111
అడుల్-ఇ - 9:35
ఎత్త్-ఇ - 5:89
గిట్ట్-అక్ - 9:74

2. త్రిస్వర ధాతువుల్లో ఉన్న రెండో అచ్చైన ఉకారం తాలవ్యాచ్చులైన ఇ ఏ లు పరంగా ఉన్నప్పుడు అది ఇకారంగా స్వరసామరస్యం (vowel Harmony) వల్ల మారుతుంది.

తునుము + ఇ = తునిమి - 5:78.

నిలుపు + ఇ > నిలిపి - 3:62

తిరుగు + ఇ > తిరిగి - 1:73

తిరుగు + ఎను > తిరిగెను - 3:85

ఎఱుంగు + ఇన > ఎఱింగిన - 2:51

ఎదురు + ఇన > ఎదిరిన - 10:5

అడుగు - ఎడు - ను > అడిగెడును - 7:96

తఱుము - ఎడు - ను > తఱిమెడును - 5:13

3. -యు / -య్యు వర్ణాంత ధాతుప్రాతిపదికలకు తాలవ్యాచ్చులైన ఇ/ఏ లు పరంగా ఉన్నప్పుడు యు, య్యు ల స్థానంలో స్, స్సు లు క్రమంగా ఆదేశంగా వస్తాయి.

అరయు + ఇ > అరసి - 3:51

కదియు + ఇ > కదిసి - 3:15

తెలియు + ఇతి > తెలిసితి - 9:66

కవియు + ఇరి > కవిసిరి - 3:15

వ్రేయు + ఇన > వ్రేసిన - 4:56

చేయు + ఇనన్ > చేసినన్ - 6:62

ఏయు + ఎ + ను > ఏసెను - 6:142

కురియు + ఎ + ను > కురిసెను - 10:26

చేయు + ఎద + ను > చేసెదను - 5:91

ఉయ్యు + ఇ > ఉస్సి - 5:30

4. చువర్ణాంత క్రియాప్రాతిపదికలకి తద్ధర్మార్థకప్రత్యయమైన -తు, -త్ పరంగా ఉన్నప్పుడు అందులోని 'చు' లోపిస్తుంది. మిగిలినవాట్లు పరంగా ఉన్నప్పుడు లోపించదు.

చూచు - తు > చూతు - 5:37

విడుచు - తును > విడుతును - 10:20

ఉపాసించు - తు - ము > ఉపాసింతుము - 10:124

కాంచు - తు - ము > కాంతుము - 7:132

పొటించు - తు - వు > పొటింతువు - 5:103

అడఁచు - తు - రు > అడఁతురు - 4:84

ఒనర్చు - తు - రు > ఒనర్తురు - 10:61

చూచు - త్ - అము > చూతము - 8:28

ఉనుచు - త్ - అము > ఉనుతము - 7:23

5. 'చ్చు' వర్ణాంతధాతువులకి తద్ధర్మార్థక ప్రత్యయమైన 'తు' పరంగా ఉన్నప్పుడు 'చ్చు' కి 'త్' ఆదేశంగా వస్తుంది.

ఇచ్చు - తు - ను > ఇత్తును - 3:45

వచ్చు - తు - ను > వత్తును - 7:105

వచ్చు - తు - రు > వత్తురు - 6:5

6. ప్రాస్వచ్చు ఆదిగాగల 'ను' వర్ణాంత క్రియాధాతువులకి భూతకాలిక సపదాంశమైన 'టి', తద్ధర్మార్థక సపదాంశమైన -'డ్' పరంగా ఉన్నప్పుడు ధాతువులోని చివరి వర్ణం 'ణ్' గా మారుతుంది.

విను - టి - ని > విణ్టిని > వింటిని - 9:54

కను - టి - మి > కణ్టిమి > కంటిమి - 5:73.

కైకొను - టి - $\phi$ > కైకొణ్టి > కైకొంటి - 5:39

ఆను - డ్ - రు > ఆణ్డ్రు > ఆండ్రు - 5:106

అను - డ్ - రు > అణ్డ్రు > అండ్రు - 3:60

'విను' ధాతువు 'ను' వర్ణాంతమైనప్పటికీ దానికి 'టి' అనే భూతకాలిక సపదాంశం రావలసి యుండగా 'ఇతి' అనే భూతకాలికప్రత్యయం వస్తుంది.

విను - ఇతి - మి > వినితిమి - 7:95

7. హ్రస్వ దీర్ఘాచ్చులతో కూడిన ఏకాచ్క ధాతు ప్రాతిపదికలకి కంఠ్యాచ్చులు ఆదిగాగల ప్రత్యయాలు పరంగా ఉన్నప్పుడు ప్రత్యయంలోని అచ్చు లోపిస్తుంది.

ఈ + ఇక > ఈక - 9:78

రా + ఉ + ఁడు > రాఁడు - 6:130

ర + ఉ + మ్ము > రమ్ము - 6:145

రా + అని > రాని - 10:82

కా + అని > కాని - 1:6

ఇ + ఉ + ండు > ఇండు - 10:49

8. యువర్ణాంత రహితమై దీర్ఘాచ్చులేని ఏకస్వర ద్విస్వర క్రియా ప్రాతిపదికలకి 'ఏ' తో ప్రారంభమయ్యే భూత తద్ధర్మకాల భావ బోధక ప్రత్యయాలు పరంగా ఉన్నప్పుడు వైకల్పికంగా 'ఇమ్' ఆగమంగా వస్తుంది.

'ఇమ్' ఆగమం వచ్చిన రూపాలు:

అను - ఇమ్ - ఎద - ను > అనిమెదను - 9:26

కను - ఇమ్ - ఎద - ను > కనిమెదను - 6:23

అను - ఇమ్ - ఎ - ను > అనిమెను - 2:47

ఇయ్యకొను - ఇమ్ - ఎ - ø > ఇయ్యకొనిమె - 9:14

కను - ఇమ్ - ఎ - ను > కనిమెను - 3:58

చను - ఇమ్ - ఎ - ను > చనిమెను - 6:148

విను - ఇమ్ - ఎ - ను > వినిమెను - 2:91

అడ్డపడు - ఇమ్ - ఎ - ø > అడ్డపడిమె - 6:119

తలపడు - ఇమ్ - ఎ - ను > తలపడిమెను - 7:50

## ఇయ్ ఆగమం రాని రూపాలు:

అను - ఎ - ను > అనెను - 8:2

చను - ఎ - ను > చనెను - 9:26.

(డిల్ల) పడు - ఎ - ను > (డిల్ల) పడెను - 6:116

క్రియాధాతువుకి కాలభావబోధకప్రత్యయాలు చేరేటప్పుడు ధాతువుపొందే సంధిగతమైన మార్పుల నాధారంగా తెలుగుభాషలోని క్రియాధాతువుల్ని 5 తరగతులుగా విభజించవచ్చు.

మొదటి తరగతి (Class - I) అధిక సంఖ్యగల క్రియాధాతువులు ఈ విభాగానికి చెందినవై ఉంటాయి. ఆడు మొదలైన ద్విస్వర క్రియా ప్రాతిపదికలు, 'అడరు' మొదలైన అంటే, ధాతువుల్లో మధ్య ఉకారం లేని, త్రిస్వరధాతువులకి మొదటి సూత్రం వర్తిస్తుంది.

ఆడు - 3:99 అడరు - 3:21

| ఏ విభాగం: | 'బి' విభాగం | సి విభాగం. |
|---|---|---|
| ఆడు - | ఆడ్ - | ఆడ్ - |
| అడరు - | అడర్ - | అడర్ - |

2. పడు మొదలైన ధాతువులకి 'బి' విభాగానికి చెందిన భూతకాలిక ప్రత్యయమైన 'ఎ' పరంగా ఉన్నప్పుడు '8'వ సూత్రం వర్తిస్తుంది.

అడ్డ పడు - ఎ -(ను) > అడ్డ పడియె(ను) — 6:119

3. పడు మొదలైన 'డు'తో అంతమయ్యే ధాతువులకి చేదర్థక భూతకాలిక ధాతుజ విశేషణప్రత్యయాలైన 'ఇనన్, ఇన' పరంగా ఉన్నప్పుడు ప్రత్యయాది 'ఇ'కారం వైకల్పికంగా లోపిస్తుంది. తరువాత డకారంతో నకారం సమీకరణాన్ని పొందుతుంది.

పడు + ఇనన్ > పడినన్ > పడ్నన్ > పడ్డన్ - 5:31

ఇడు + ఇన > ఇడిన > ఇడ్న > ఇడ్డ - 6:42

ప్రత్యుదాహరణ: పడినస్ - -8:100.

4. హ్రస్వరత్రియాధాతువుల్లో రెండో వర్ణం ఉకారమయితే ఆధాతువులకి రెండో సూత్రం వర్తిస్తుంది.

ఉదా: అరుగు - 3:85      ఎలుంగు - 2:51

| ఏ విభాగం. | బి విభాగం | సి విభాగం. |
|---|---|---|
| అరుగు - | అరిగ్ - | అరుగ్ - |
| ఎలుంగు - | ఎలింగ్ - | ఎలుంగ్ - |

II రెండో తరగతి (class - II) చు, చ్చు వర్ణాంత ప్రాతిపదికలు ఈ విభాగానికి చెందినవై ఉంటాయి. ఈ ధాతువులకి 1, 2, 4 సూత్రాలు వర్తిస్తాయి. ఈ తరగతికి చెందిన క్రియాప్రాతిపదికలను మరల నాలుగు అంతర్విభాగాలుగా వింగడింపవచ్చును.

1. 'సి' భాగంలోని ప్రత్యయాలు పరంగా ఉన్నప్పుడు ధాతువుల్లో ఎట్టి మార్పు కలగదు.

ఉదా: మెచ్చు - 3:65

| మెచ్చు: | 'ఎ' విభాగం. | 'బి' విభాగం. | 'సి' విభాగం. |
|---|---|---|---|
| | మెచ్చు | మెచ్చ్ | మెచ్చ్. |

2. '-చు / -చ్చు' వర్ణాంత ధాతువులు -వు, వ్వ గ పర్యాయరూపతను పొందుతాయి.

| 'A' విభాగం. | బి విభాగం. | సి విభాగం. |
|---|---|---|
| ఆర్చు - | ఆర్చ్ - | ఆర్వ్ - |
| గెలుచు - | గెలిచ్ - | గెలువ్ - |
| విడుచు - | విడిచ్ - | విడువ్ - |
| వైచు - | వైచ్ - | వైవ - |
| వాక్రుచ్చు - | వాక్రుచ్చ్- | వాక్రువ్వ్ - |

చచ్చు - చచ్చ్- చావ్ -

3. నిలుచు, విడుచు అనే క్రియాధాతువులకి 'సి' విభాగానికి చెందిన విధ్యాశీరర్థక ప్రత్యయమైన 'ఉ' పరంగా ఉన్నప్పుడు ధాతువుకి చివర ఆదేశంగా వచ్చిన 'వ్' లోపిస్తుంది.

నిలువ్ > నిల్- ఉ- ము > నిలుము - 10:21

విడువ్ > విడ్- ఉ- ము > విడుము - 7:59

4. నేర్చు ధాతువుకి సి విభాగానికి చెందిన 1, 2, 3, 4 ప్రత్యయాలు పరంగా ఉన్నప్పుడు ప్రాతిపదిక భిన్నంగా ఉంటుంది.

నేర్ - అక > నేరక - 8:100

నేర్- అన్ > నేరన్ - 2:88

నేర్ - అని > నేరని - 8:30

నేర్ - అమి > నేరమి - 9:11

నేర్ - అ-ండు > నేరండు - 8:94.

5. చు, ంచు వర్ణాంత ధాతువులు 'పు, ంపు' లుగా పర్యాయరూపతను పొందుతాయి.

| | ఎ విభాగం | బి విభాగం | సి విభాగం. |
|---|---|---|---|
| తలంచు: | తలంచు - | తలంచ్ - | తలంప్ - |
| తూంచు: | తూంచు - | తూంచ్ - | తూంప్ - |
| నడచు: | నడచు - | నడచ్ - | నడవ్ - |
| కూర్చు: | కూర్చు - | కూర్చ్ - | కూర్ప్ - |
| తీర్చు: | తీర్చు - | తీర్చ్ - | తీర్ప్ - |

6. 'ఁచు' వర్ణాంత ధాతువులు ఁపుగా పర్యాయరూపత పొందుతాయి.

| | 'ఎ' విభాగం | 'బి' విభాగం. | సి విభాగం. |
|---|---|---|---|
| అడఁచు: | అడఁచు - | అడఁచ్ - | అడఁప్ - |

| | | | |
|---|---|---|---|
| తలఁచు: | తలఁచు- | తలఁచ్ | తలఁప్- |
| సైఁచు: | సైఁచు- | సైఁచ్ | సైఁప్- |
| తాఁచు: | తాఁచు- | తాఁచ్ | తాఁప్- |

III మూడో తరగతి (class-III): యు, య్యు వర్ణాంత క్రియా ప్రాతిపదికలకి సంధిగతమైన మార్పుల్లో 1, 2, సూత్రాలు వర్తిసాయి. (త్రిస్వర క్రియాప్రాతిపదికల్లో రెండో వర్ణం 'ఉ' గాగల ధాతువులు ఇందులో లేవు. కాబట్టి రెండో సూత్రం వర్తించదు.

| | 'ఎ' విభాగం | బి విభాగం | సి విభాగం |
|---|---|---|---|
| అరయు: | అరయు- | అరస్- | అరమ్- |
| ప్రేయు: | ప్రేయు- | ప్రేస్- | ప్రేమ్- |
| కురియు: | కురియు- | కురిస్- | కురిమ్- |

IV నాల్గో తరగతి (class-IV): నువర్ణాంతాలైన హ్రస్వద్విస్వర క్రియా ధాతువు లీ తరగతికి చెందుతాయి. వీటికి అన్నింటికీ 8వ సూత్రం వర్తిస్తుంది.

-చున్ ~ -చు, -దు ~ -ద్ - ప్రత్యయాలు పరంగా ఉన్నప్పుడు 'అను' మొదలైన ధాతువుల్లోని అంత్య ఉకారం లోపిస్తుంది.

అను-చున్ > అన్-చున్ > అంచున్ - 3:43

విను-దు-న్ > విన్-దున్ > విందున్ - 8:96

విను-ద-అము > విన్దము > విందము - 7:89

క్రియాప్రాతిపదిక ప్రత్యయాల ముందు పర్యాయరూపత నొందిన ప్రాతిపదిక.

| | ఎ విభాగం | బి విభాగం | సి విభాగం |
|---|---|---|---|
| అను. | అన్ (1, 2, 5) | అన్ (1, 3, 4) | |
| | అణ్ (5, 7) | అన్/అనియ్ (2-ఎ, 5, 6) | అన్ |
| | అను (3, 6). | | |

'అను' ధాతువుకి 'సి' విభాగానికి చెందిన 'అన్' ప్రత్యయం పరంగా ఉండగా వర్ణవ్యత్యయం (Metathesis) జరిగి 'నాన్' అని అవుతుంది. 'కొను' ధాతువు 'సి' విభాగానికి చెందిన విధ్యాశీరర్థకప్రత్యయమైన 'ఉ' పరంగా ఉన్నప్పుడు 'కొ' గా మారుతుంది.

(పరికించు) కొ-ø-మ్ము > (పరికించు) కొమ్ము - 7:135

V ఐదో తరగతి (Class-V): కాలభావ బోధకప్రత్యయాలు చేరేటప్పుడు అనియతమైన మార్పులు పొందే క్రియాధాతువులు ఈతరగతికి చెందుతాయి. ఈ తరగతిలో క్రియాప్రాతిపదికలు రూపసాదృశ్యంలేని పదాంశాలను (Suppletive Morphs) నిగ్రహిస్తాయి. ఏ, బి, సి, అనే విభాగాల్లోని ప్రత్యయాలు చేరేటప్పుడు క్రియాప్రాతిపదికలు పొందే పర్యాయరూపాలు ఈక్రింద ఇవ్వబడ్డాయి.

| ఎ | బి | సి |
|---|---|---|
| అగు/అవు/ఔ | అయ్ (1-4)<br>అయ్యి (5,6) | కా (1-5) |
| ఇచ్చు (1,2,5,6) | ఇచ్చ్ (1-6) | ఈ (1-5) |
| ఇత్ (5-తు) | | ఇ (-6) |
| ఉండు (2,4) | ఉండ్ (1-6) | |
| ఉండు (5దు,ద్) | ఉన్ (3,4) | ఉండ్ (1-6) |
| చచ్చు (6) | చచ్చ్ (1-6) | చావ్ |
| చూచు (1-3, 5-6) | చూచ్ (1-6) | చూడ్ (1-2, 4-6) |
| చొచ్చు - | చొచ్చ్ (1-6) | చొర్ (2) |

| | | |
|---|---|---|
| తెచ్చు - (6) | తెచ్చ్ (1-4) | తేర (1,2)<br>తే/(2)/తె (6) |
| నాచ్చు (6) | నాచ్చ్ (1) | |
| పోవు (1-4, 6)<br>పో (5) | పోయ్ (1-6) | పోవ్/పో (1-5)<br>పొ (6) |
| లేచు - (1) | లేచ్ (1) | లే (1-5)<br>లె (6) |
| వచ్చు (1-4)<br>వత్ (5-తు, త్) | వచ్చ్ - (1-6) | రా (1-5)<br>ర (6) |
| వలచు | — | — ఒల్ల్ (1) |

ఈ క్రింది ధాతువు సర్వాదేశాన్ని పొందుతుంది.

పొదపొదఁడు → పదపదఁడు — 6:92

## అభిధాన క్రియలు (APPELATIVE VERBS)

విశేష్యాలకి ఉత్తమ మధ్యమ పురుష ప్రత్యయాలు చేరడంవల్ల ఈ అభిధానక్రియలు ఏర్పడుతున్నాయి. వీటినే వైయాకరణులు విధేయ విశేషణాలని పేర్కొన్నారు. ప్రథమపురుషలో ఈ అభిధాన క్రియలు ఏవిధమైన ప్రత్యయాలనుగాని, పరిణామాలనుగాని పొందవు.

ఉదా:

1. ప్రణతుఁడు — 10:46
2. అప్రతిముఁడు — 1:4
3. మత్స్యాతీశ్వరుఁడు — 1:4
4. పూజ్యుఁడు — 1:18

ప్రథమ పురుష బహువచనం.

సీ॥ కౌశిక బకదాల్భ్య కణ్వ ప్రభృతులైన
దురిత విదూరులౌ తూర్పువారు
నాత్రేయ కుత్స దవధాయు రగస్త్యులా
దిగఁగల దక్షిణ దిక్కువారు
ఋష భరైభ్య కయక్ష వాషముఖ్యులౌ తపో
మహనీయులగు పశ్చిమంబువారు
కశ్యప జమదగ్ని గౌతమాత్రులు లోను
గానుత్తరమ్మునఁ గల్గువారు
తే॥ శిష్య సంఘంబుతో రామపోష్య వర్గ
మగుట మునికుల మెల్లను నరుసదెంచె
నతని విజయోత్సవముఁ గొనియాడువేడ్కఁ.
బ్రీతి మొగముల నెలకొనఁ బిండుగట్టి - 2:4

నామధాతువులకి పురుషప్రత్యయాలు చేరేటప్పుడు ఈ కింది విధంగా రూపాంతరత ఉంటుంది.

| | ఉత్తమపురుష | | మధ్యమపురుష | |
|---|---|---|---|---|
| | ఏకవచనం | బహువచనం | ఏకవచనం | బహువచనం |
| అకారాంతాలపై | ను | — | వు | — |
| ఇకారాంతాలపై | ని | — | వి | — |
| ఉకారాంతాలపై | ను | ము | వు | రు |
| ఎకారాంతాలపై | — | — | వు | — |

వైనుకపేజీలోని పట్టికననుసరించి పురుష ప్రత్యయాలను ఉకారాంతాలు, ఇకారాంతాలు అని విభజించవచ్చు. అకారాంతరూపాలకు ఉకారాంతరూపాలకు ఎకారాంతరూపాలకు ఉదంతప్రత్యయాలు ఇకారాంతరూపాలకు ఇదంతప్రత్యయాలు చేరతాయి. ఉకారాంత రూపాలకు ఉత్తమ మధ్యమ పురుష ఏకవచన బహువచన పురుష ప్రత్యయాలైన 'ను, ము, వు, రు,' పరంగా ఉన్నప్పుడు ఉకారాంతాలకు అత్వం ఆదేశంగావస్తుంది.

### ఉత్తమపురుష

| | ఏకవచనం. | బహువచనం. |
|---|---|---|
| అకారాంతాలు: | చేయుదానను - 3:80 | |
| | వనరుదానను - 9:35 | |
| ఇకారాంతాలు: | నేర్పరిని - 5:81 | |
| | క్రియుధపాణిని - 10:18 | |
| ఉకారాంతాలు: | ప్రేమఁడను - 3:75 | కృతార్థులము - 2:9 |
| | సముత్సుకుఁడను - 1:4 | శిష్యులము - 10:124 |
| | మయనామధేయుఁడను - 4:5 | |
| | శక్తుఁడను - 5:68 | |
| | మైత్రీవాత్సల్యసమగ్రుఁడను - 6:23 | |
| | తమ్ముఁడను - 6:69 | |
| | ధన్యుఁడను - 7:69 | |
| | కృతార్థుఁడను - 10:7 | |
| | దీర్ఘవాఁడను - 10:76 | |
| | కృతార్థభూతచిత్తుండను - 10:87 | |
| | పుణ్యుఁడను - 10:125 | |

ఉకారాంతాలపై పురుషప్రత్యయాలు చేరి అభిధానక్రియలు ఏర్ప
డడానికి ఈ కింది పద్యం చక్కని ఉదాహరణ.

మ: అమలోదాత్త మనీష నేనుభయ కావ్యప్రౌఢిఁ బాటించు శి
ల్పమునం బారగుఁడం గళావిదుఁడ నాపస్తంబ సూత్రుండ గౌ
తమ గోత్రుండ మహేశ్వరాంఘ్రి కమలధ్యానైకశీలుండ న
న్నమకుం గొమ్మన మంత్రికిన్ సుతుఁడఁ దిక్కాంకుండ
సన్మాన్యుఁడన్ - 1:13.

కొన్ని చోట్ల ఈ పురుషప్రత్యయాలు లోపించడం కూడ జరుగుతుంది.

శూర్పణఖ యను దానవφ - 1:75
సుమాలి కూతురφ — 3:50
దనుజుండφ — 4:5

మధ్యమ పురుష
ఏకవచనం - బహువచనం.

అకారాంతాలు

విశ్వని సుతవు - 3:49
విశ్వాని తనయవు - 5:5
మునిచరణాశ్రయువు }
నిరస్త శోకవు } - 9:16

ఇకారాంతాలు:

అతిస్థిరమతివి - 2:75
ప్రశ్రయవతివి - 2:31
లంకాపురపతివి - 3:98
గుణభాగివి - 6:72

ఏకవచనం      బహువచనం.

ఉకారాంతాలు:

నిర్భరత్వ పదగౌరవనిత్యు(డవు - 2:44
తమ్ము(డవు - 3:35
వికపిగళుండవు - 4:35      పురస్సరులరు - 2:99
జగముచేత నింద(జెచ్చిన
వా(డవు - 6:67

ఇకారాంతాలు: ఎవ్వతెవు - 6:59

ఇకారాంతాలపై చేరే ఇదంతపురుషప్రత్యయాలు అసలు ఉకారాంతాలే అయి ఉండి స్వరాకర్షణ (Vowel Harmony) వల్ల ఇకారాంతాలుగా మారాయి.

సార్వనామికానుబంధాలు (Pronominal Terminations):

క్రియాప్రాతిపదికలకి కాల-భావబోధకప్రత్యయం, పురుషప్రత్యయం చేరడంవల్ల సమాపకక్రియలు ఏర్పడుతున్నాయి. నేను-మేము; నీవు-మీరు; వాడు-వారు; అది-అవి (అమహత్తు) అనే సర్వనామాల అంత్యవర్ణాలు క్రియాప్రత్యయాలుగా వాడబడుతున్నాయి. ఈప్రత్యయాలు ఇకారంపై వచ్చినప్పుడు స్వరాకర్షణ (vowel Harmony) వల్ల ఇత్వాన్ని పొందుతాయి. ఈక్రియాప్రత్యయాలనే పురుష ప్రత్యయాలు (Personal Suffixes) లేదా సార్వనామికానుబంధాలు (Pronominal Terminations) అంటారు. ఈపురుషప్రత్యయాల వ్యాప్తి ఈప్రక్క పేజీలో వివరించిన విధంగా ఉంటాయి.

| | | ఉత్తమ పురుష | మధ్యమ పురుష | ప్రథమ పురుష |
|---|---|---|---|---|
| 1. | ఏకవచనం | ను, ని | వు, వి, ము/మ్ము | |
| 2. | బహువచనం. | ము, మి, అము | రు, రి, ఁడు/ండు | |
| 3. | మహద్వాచక ఏకవచనం. | | | ఁడు/ండు, ను |
| 4. | అమహద్వాచక ఏకవచనం | | | ను, దు, ది. |
| 5. | మహతీతరామహద్వాచక బహువచనం. | | | ను, వు |
| 6. | మహన్మహతీవాచక బహువచనం | | | రు, రి. |

క్రియాప్రాతిపదికలకి కాలభావబోధకప్రత్యయాలు చేరిన తరువాత పురుషప్రత్యయాలు చేరతాయి.

ఉత్తమపురుష ఏకవచనం: -ను, -ని.

-ను: తద్ధర్మం. ఏలు-దు-ను > ఏలుదును - 3:61

" " చెప్పు-ఎద-ను > చెప్పెదను - 7:99

" వ్యతిరేకం. తలంచు-అ-ను > తలంపను - 2:89

ని: భూతకాలం. చేయు-ఇతి-ని > చేసితిని - 3:107

ఉత్తమపురుష బహువచనం: ము, మి, అము

-ము: తద్ధర్మం: ఏఁగు-ఎద-ము > ఏఁగెదము - 10:84

" " ఉండు-దు-ము > ఉండుదుము - 8:108

" వ్యతిరేకం: ఎఱుఁగు-అ-ము > ఎఱుఁగము - 6:39

-మి: భూతకాలం: ఓడు-ఇతి-మి > ఓడితిమి - 5:27

మెచ్చు-ఇతి-మి > మెచ్చితిమి - 10:34

-అము: ఉభయప్రార్థన: ఎఱుఁగు-ద్-అము > ఎఱుఁగుదము - 2:96

మధ్యమపురుషఏకవచనం: వు, వి, ము/మ్ము

-వు: తద్ధర్మం: పాటించు - తు - వు > పాటింతువు - 5:103

వ్యతిరేకం: ఎఱుంగు - అ - వు > ఎఱుంగవు - 6:72

చెప్పు - అ - వు > చెప్పవు - 8:87

-వి: భూతకాలం. కోరు - ఇతి - వి > కోరితివి - 3:52

చెప్పు - ఇతి - వి > చెప్పితివి - 10:128

-ము: విధ్యర్థకం: ఉండు - ఉ - ము > ఉండుము - 2:48

ఉడుగు - ఉ - ము > ఉడుగుము - 4:86

వ్యతిరేకవిధ్యర్థకం: అను - అక్ - ఉ - ము > అనకుము - 5:135

వైచు - అక్ - ఉ - ము > వైచకుము - 10:6

హ్రస్వాచ్చు అంతమందుగల ఏకాచ్చ ధాతువులకి విధ్యర్థంలో 'మ్ము' చేరుతుంది.

-మ్ము: తె - ∅ - మ్ము > తెమ్ము - 7:57

ఇ - ∅ - మ్ము > ఇమ్ము - 10:7

ర - ∅ - మ్ము > రమ్ము - 6:145

కొ - ∅ - మ్ము > కొమ్ము - 10:82

మధ్యమపురుషబహువచనం: రు, రి, ఁడు/ండు.

-రు: తద్ధర్మం: తిన్ - ద్ - రు > తింద్రు - 5:106

వ్యతిరేకం: చూపు - అ - రు > చూపరు - 7:30

ఎఱుఁగు - అ - రు > ఎఱుఁగరు - 5:26

-రి: భూతకాలం: చెడు - ఇతి - రి > చెడితిరి - 6:11

మసలు - ఇతి - రి > మసలితిరి - 7:134

-ఁడు/ండు: విధ్యర్థం: ఏఁగు - ఉ - ఁడు > ఏఁగుఁడు - 2:88

చేయు - ఉ - ఁడు > చేయుఁడు - 8:118

మరలు - ఉ - ండు > మరలుండు - 5:93
తె - ϕ - ండు > తెండు - 8:44
ఇ - ϕ - ండు > ఇండు - 10:49

ప్రథమపురుష అమహద్వాచక ఏకవచనం: ను, ఁడు/ండు.

-ను: తద్ధర్మం. ఓప్పు - ϕ - ను > ఓప్పును - 9:77
-ని: " అగు - ఎడి - ని > అయ్యెడిని - 8:89
-దు: వ్యతిరేకం. రా ϕ దు > రాదు - 1:48
ఒప్పు - అ - దు > ఒప్పదు - 9:91
-డి: భూతకాలం. ఐనది - 9:30.
-ను: " చెలఁగు - ఎ - ను > చెలఁగెను - 4:97
అల్లాడు - ఎ - ను > అల్లాడెను - 4:90.
కాంచు - ఎ - ను > కాంచెను - 2:84
చొచ్చు - ఎ - ను > చొచ్చెను - 5:20

ప్రథమపురుష మహద్వాచక ఏకవచనం:

-ను: తద్ధర్మం. అడుగు - ఎడు - ను > అడిగెడును - 7:96
భూతకాలం. పోవు - ఎ - ను > పోవెను - 7:32
-ఁడు/ండు: వ్యతిరేకం: చాలు - అ - ఁడు > చాలఁడు - 10:55
ఎఱుంగు - అ - ఁడు > ఎఱుంగఁడు - 4:65
చేకొను - అ - ండు > చేకొనండు - 3:108
నేరు - అ - ండు > నేరండు - 8:94

ప్రథమపురుష మహన్మహతీవాచక బహువచనం:

మహత్:

-రు: తద్ధర్మం. చేయు - దు - రు > చేయుదురు - 10:61
వచ్చు - ఎదు - రు > వచ్చెదరు - 1:75

వ్యతిరేకం: విను - అ - రు > వినరు - 9:58

ఎఱుంగు - అ - రు > ఎఱుంగరు - 10:12

రా∅రు > రారు - 4:82

లే∅రు > లేరు - 8:14.

మహతీ: తద్ధర్మం: ఆచరించు - ఎద - రు > ఆచరించెదరు - 9:45

ఒప్పె - దు - రు > ఒప్పెదురు - 1:57

-రి: మహతీ: భూతకాలం: ఏగు - ఇ - రి > ఏగిరి - 10:85

ఓడు - ఇ - రి > ఓడిరి - 5:92

మహతీ: భూతకాలం: ఆడు - ఇ - రి > ఆడిరి - 8:49

కను - ఇ - రి > కనిరి - 3:96

ప్రథమపురుష మహతీతర అమహద్వాచక బహువచనం:

-వు: వ్యతిరేకం: మాను - అ - వు > మానవు - 4:65

-ను: భూతకాలం: తొలగు - ఎ - ను > తొలగెను - 10:146

పుట్టు - ఎ - ను > పుట్టెను - 8:116

తద్ధర్మం: తాకు - ∅ - ను > తాకును - 4:68

అడంగు - ∅ - ను > అడంగును - 4:29

1. భూతకాలంలో ఉత్తమ మధ్యమ పురుషైకక్రియా ప్రత్యయాలు ప్రథమ పురుష ఏకవచన, అమహద్వాచక బహువచనప్రత్యయాలు వైకల్పికంగా లోపిస్తాయి.

ఉత్తమ పురుష ఏకవచనం:

అరసితి∅ - 3:42 ఒనర్చితిని - 5:65

ఇచ్చితి∅ - 6:23 పాసితిని - 9:90.

మధ్యమపురుష ఏకవచనం:

అందితి∅ - 7:75 కోరితివి - 3:52.

చేరితి ø - 9:45 — చూచితివి - 10:128

చేసితి ø - 10:83 — చెప్పితివి - 4:33.

ప్రథమపురుషైకవచనం:

మహతీ: అందుకొనియె ø - 9:46. — ఒందెను - 8:60.

అయ్యె - 5:21 — కాంచెను - 2:84

మహత్: ఏగె ø - 5:69 — ఏగెను - 3:85

వచ్చె ø - 4:55 — వచ్చెను - 7:56

అమహత్: డొల్లె - ø - 3:22 — అయ్యెను - 4:93

నిట్టవాడిచె ø - 6:55 — అల్లాడెను - 4:90.

ప్రథమపురుష అమహద్బహువచనం:

అయ్యె ø - 2:13 — ఎసఁగెను - 6:45

చెలఁగె ø - 4:16 — ఒసఁగెను - 8:55

2. తద్ధర్మార్థకంలో ఉత్తమ, మధ్యమ, ప్రథమ పురుషైకవచనంలోని పురుషప్రత్యయం వైకల్పికంగా లోపిస్తుంది.

ఉత్తమపురుషైకవచనం:

ఏఁగెద ø - 5:42 — అనియెదను - 9:26

ఇచ్చెద ø - 3:67 — ఇచ్చెదను - 4:96

కడపుదు-ø - 9:35 — ఏలుదును - 3:61

చేయుదు-ø - 7:69 — చేయుదును - 9:30.

మధ్యమపురుషైకవచనం:

ఒనర్తు ø - 3:36 — పాటింతువు - 5:103

చూచెదు ø - 10:15

ప్రథమపురుషైకవచనం:

కలుగు ø - 1:42 — అగును - 4:87

చూచుφ - 6:57

చరించుము - 5:3

తలయూచుφ - 9:19

కాంచుము - 3:41.

ఉల్లసిల్లెదు - φ - 2:48

చొప్పడుము - 10:63

ఆజ్ఞార్థకంలోని మధ్యమపురుష ఏకవచనప్రత్యయం వైకల్పికంగా లోపిస్తుంది.

ఈ(ఉడింపు) - φ - 10:64

ఉడుగుము - 5:67

ఎటి(గింపు) - φ - 9:25

ఎటి(గింపుము - 9:11

నిలునిలు - φ - 4:59

నిలు నిలుము - 6:115.

## అకర్మక - సకర్మక - ప్రేరణార్థకాలు

క్రియలు అకర్మకాలు, సకర్మకాలు అని రెండు రకాలు. కర్మ యొక్క ఆకాంక్ష లేనివి అకర్మకక్రియలు. కర్మ యొక్క ఆకాంక్ష గలవి సకర్మకాలు. అకర్మకక్రియాప్రాతిపదికల (Intransitive verbal Roots) కి, -చు, -పు (వీని పర్యాయరూపాలైన -ంచు, -చ్చు, -ప్పు), ఇంచు అనే సకర్మకప్రత్యయాలు చేరడంవల్ల సకర్మకక్రియలు ఏర్పడుతున్నాయి. కాని అన్ని అకర్మకక్రియలకి సకర్మకక్రియారూపాలు ఉండాల్సిన అవసరం లేదు.

మన వ్యాకర్తలు సకర్మకక్రియలని, ప్రేరణార్థకక్రియలని ప్రత్యేకంగా విభజించి చూపలేదు. ఈ రెంటిని ప్రేరణార్థకక్రియలుగానే పరిగణించారు. సకర్మకక్రియాధాతువులకి 'ఇంచు' అనే ప్రత్యయం చేరడంవల్ల ప్రేరణార్థకక్రియలు ఏర్పడుతున్నాయి. అన్ని సకర్మకక్రియలకి ప్రేరణార్థకాలుండాలనే నియమం లేదు.

సహజంగానే కొన్ని ధాతువులు అకర్మకాలు. ఉదా: అరుగు - 1:78. ~~ఈ~~దు - 5:124. సహజంగానే కొన్ని ధాతువులు

సకర్మకాలు. ఉదా. అడుసు - 2:52, ఏలు - 1:33 అకర్మక ధాతువుల నుంచి సకర్మక ధాతువులు, సకర్మక ధాతువుల నుండి ప్రేరణార్థకాలు ఏర్పడే విధానం గురించి క్రింద చర్చించ బడుతుంది.

సకర్మకప్రత్యయాలు:

1. డు, ను, రు, లు ' అంతంలో ఉన్న అకర్మక క్రియాధాతువులకి సకర్మకప్రత్యయమైన -చు' చేరినప్పుడు ధాతువులోని అంత్యాచ్చు లోపిస్తుంది.

| అకర్మకధాతువులు: | సకర్మకధాతువులు: |
|---|---|
| -డు: | |
| ఓడు | ఓర్చు - 5:71 |
| కూడు | కూర్చు - 5:33 |
| మొగుడు | మొగుర్చు - 10:48 |

1, 2 అకర్మక ధాతువుల్లోని 'డ' కారం సకర్మక ధాతుప్రత్యయమైన 'చు' పరంగా ఉన్నప్పుడు 'ర' కారంగా మారుతుంది.

| | |
|---|---|
| -ను: | |
| ఝాను | ఝాన్చు - 8:124 |
| మాను | మాన్చు - 6:52 |
| -రు: | |
| అమరు | అమర్చు - 8:47 |
| ఒనరు | ఒనర్చు - 5:65 |
| ఎదురు | ఎదుర్చు - 6:114 |
| చేరు | చేర్చు - 6:145 |
| తీరు | తీర్చు - 5:33 |

-లు:

అదలు - అదల్చు - 3:13
కదలు - కదల్చు - 6:51
తగులు - తగుల్చు - 10:41
తెమలు - తెమల్చు - 5:17

ద్విరుక్త లు వర్ణానికి సకర్మకప్రత్యయమైన 'చు' పరంగా ఉన్నప్పుడు ఒక 'లు' లోపిస్తుంది.

దుల్లు - దుల్చు - 8:62

అనుస్వారపూర్వకమైన 'గు,డు'లు అంతంలో గల అకర్మక ధాతుప్రాతిపదికలకి సకర్మకప్రత్యయమైన '(చు'/ంచు' ఆదేశంగా వస్తుంది.

-గు:

అడఁగు - అడఁచు - 5:25
ఊఁగు - ఊఁచు - 9:19
కలంగు - కలంచు - 4:23
కాఁగు - కాఁచు - 5:81
చాఁగు - చాఁచు - 7:38
తూఁగు - తూఁచు - 7:22
త్రుంగు - త్రుంచు - 6:46
మలఁగు - మలఁచు - 8:38

-డు:

ఉండు - ఉంచు - 2:8
నిండు - నించు - 8:23

కాని యువర్ణాంత ధాతువులకుకూడ పైనియమం వర్తిస్తుంది. అప్పుడు ధాతువులోని మధ్య ఇకారం స్వరసామరస్యం (Vowel Harmony)

వల్ల ఉకారంగా మారుతుంది.

కమియు — కముచు - 6:46

తావియు — తావుచు - 6:46

'ంచు' అనే సకర్మక ప్రత్యయం పరంగా ఉన్నప్పుడు కొన్ని అకర్మక ధాతువుల్లోని తొలిస్వరం మీది వర్ణాలన్నీ లోపిస్తాయి.

చిరుగు — చించు - 6:47

డిగ్గ — డించు - 6:3

తెగు — త్రెంచు - 5:17

నొచ్చు — నొంచు - 2:86

పెరు(గు — పెంచు - 6:45

ముసు(గు — ముంచు - 3:72

ఈ కింది అకర్మకక్రియాధాతువు సకర్మకక్రియగా మారినప్పుడు పర్యాయరూపాన్ని పొందుతుంది.

పోవు — పుచ్చు - 2:100

అకర్మకక్రియాధాతువుల అంతంలో ఉన్న గు, చు, యులకు సకర్మకప్రత్యయమైన 'పు' పరంగా ఉన్నప్పుడు అవి లోపిస్తాయి.

-గు: ఉడుగు — ఉడుపు - 9:98

మలుగు — మలుపు - 2:86

-చు:

కడచు — కడపు - 9:68

నడచు — నడపు - 7:92

నిలుచు — నిలుపు - 6:115

కలచు — కలుపు - 4:32

**-యు:**

ఎడయు — ఎడపు - 9:17
తడియు — తడుపు - 9:18
పాయు — పాపు - 5:121
తెలియు — తెలుపు - 5:73.

ఈ క్రింది అకర్మక క్రియాధాతువులు సకర్మకంగా మారినప్పుడు పర్యాయరూపాలను పొందుతాయి.

చచ్చు — చంపు - 5:54
బొచ్చు — బొనుపు - 5:20

అకర్మక క్రియాధాతువులకి సకర్మక ప్రత్యయమైన 'ఇంచు' చేరి సకర్మక క్రియారూపాలు ఏర్పడుతున్నాయి.

అడఁగు — అడఁగించు - 6:128
ఆడు — ఆడించు - 4:22
ఉడుగు — ఉడిగించు - 5:91
ఒనరు — ఒనరించు - 3:62
ఒప్పు — ఒప్పించు - 7:63
కదియు — కదియించు - 4:91
కరఁగు — కరఁగించు - 10:44
కవియు — కవియించు - 6:106
కురియు — కురియించు - 10:36
క్రమ్ము — క్రమ్మించు - 5:112
నెగయు — నెగయించు - 8:48
బిగియు — బిగియించు - 8:80
పగులు — పగిలించు - 3:18

మగుడు — మగిడించు - 5:124

విడియు — విడియించు - 6:62

వెలుగు — వెలిగించు - 6:43

సడలు — సడలించు - 6:48.

ఈ కింది అకర్మక క్రియాధాతువుకి సకర్మక పర్యాయప్రత్యయమైన 'పు' చేరినప్పుడు వర్ణవ్యత్యయం (Metathesis) జరుగుతుంది.

అరుగు — అర్పు - 10:27

ఈ కింది అకర్మక ధాతువులు సకర్మకాలగునప్పుడు పర్యాయరూపాన్ని పొందుతాయి.

అగు — కావించు - 2:62

వచ్చు — రావించు - 10:98

కొన్ని అకర్మక క్రియాధాతువులకి రెండు సకర్మక క్రియారూపాలు ఉంటాయి.

అడగు - అడచు - 5:25 — అడంగించు 6:128

ఒసరు — ఒసర్చు - 5:65 — ఒసరించు - 3:62

ప్రేరణార్థకాలు: సకర్మక ధాతువులకి 'ఇంచు' చేరడం వల్ల ప్రేరణార్థకాలు ఏర్పడుతున్నాయి.

కోయు — కోయించు - 7:34

ఒప్పు — ఒప్పించు - 10:108

'చ్చు' వర్ణాంత సకర్మక క్రియాధాతువులకి 'ఇంచు' అనే ప్రేరణార్థకప్రత్యయం పరంగా ఉన్నప్పుడు ధాతువు చివర 'చ'కారం పకారంగా మారుతుంది. ఈ మార్పు వర్ణవిభేదం (Dissimilation) వల్ల జరిగింది.

తెచ్చు — తెప్పించు - 10:108

నాల్గో తరగతి ధాతువులైన అన్యాదులకు 'ఇంచు' చేరి ప్రేరణార్థకాలు ఏర్పడేటప్పుడు 'పు' వర్ణం ఆగమంగా వస్తుంది.

విను - వినిపించు - 1:77

## క్రియావిశేషణాలు

నామవాచకంలోని విశేషాన్ని తెలియజేసేవి నామవిశేషణాలు. వీటినే విశేషణాలని సాధారణంగా వ్యవహరిస్తాం. క్రియల్లోని విశేషాన్ని తెలియజేసే విశేషణాలను క్రియావిశేషణాలని అంటారు. ఇవి ఒక్కొసారి విశేషణ పదయుక్తంగా కూడ ప్రయోగించబడతాయి.

1. కట్టెదురన్: నిర్జరవరదానౌత్సుక్య స్ఫురితాధరు(డైన పద్మజుని కట్టెదురన్ - 2:69
2. ఒకయించుక: ఒకయించుక చినవివోవుచున్ - 5:115

ఈ క్రియావిశేషణాలను మన ప్రాచీనవ్యాకర్తలు క్రియావిశేషణాలనే పేరుతో పరిగణించడం కన్పించదు. నామవిశేషణాలకి క్రియావిశేషణాలకి రూపంలోను, స్వభావంలోను భేదమేర్పడి వాటిరూపనిష్పాదనప్రక్రియలో కొంతవైలక్షణ్యముండటం వల్ల ఆరెంటిని వేరువేరుగా పరిగణించవలసి వస్తుంది.

కాల్డ్వెల్ క్రియావిశేషణాలను గూర్చి చెప్తూ ద్రావిడభాషల్లో క్రియావిశేషణాలనబడే ఒకజాతి పదాలు లేవు. అలాక్రియావిశేషణాలుగా వాడబడుతున్న పదాలన్నీ సవిభక్తికాలో లేక అవిభక్తికాలో అయిన నామాలుకాని ధాతురూపాలుకాని తుమున్నంతరూపాలుకాని, భావార్థకక్రియారూపాలుకాని అయి ఉంటాయని పేర్కొన్నాడు.[8] కాబట్టి ప్రత్యేకంగా క్రియావిశేషణాలుగా వ్యవహరించదగ్గ పదాలు లేవనేది స్పష్టం

ఆయా భాషలో క్రియావిశేషణాల అర్థంలో ఉపయోగించబడే పదాలనుగూర్చి చర్చించడం ఆవశ్యకం.

ఈ క్రియా విశేషణాలు పదనిర్మాణానుసారంగా (Morpho-logically) నామ లక్షణాలని, కారక సంబంధానుసారంగా (Syntactically) క్రియాలక్షణాలని కలిగి ఉంటాయి.

అర్థాన్ని అనుసరించి క్రియావిశేషణాలని ఈ క్రింది విధంగా విభజించవచ్చు.

1. స్థలవాచకక్రియావిశేషణాలు (Adverbs of place)
2. కాలవాచక క్రియావిశేషణాలు (Adverbs of Time)
3. పౌనఃపున్యవాచక క్రియావిశేషణాలు (Adverbs of Frequency)
4. ప్రకారార్థక క్రియావిశేషణాలు (Adverbs of manner)
5. పరిమాణ వాచక క్రియావిశేషణాలు (Adverbs of Degree or Quantity)
6. కారణ వాచక క్రియావిశేషణాలు (Adverbs of Reason)
7. ప్రశ్నార్థక క్రియా విశేషణాలు (Interrogative Adverbs)
8. సంబంధ బోధక క్రియావిశేషణాలు (Relative Adverbs)

<u>స్థలవాచకక్రియావిశేషణాలు:</u>

1. అచ్చటు - 9:83
2. అచట - 2:48
3. అచ్చోటున్ - 2:56
4. అటున్ - 2:58
5. అందు - 2:48
6. అక్కడన్ - 3:80
7. అమ్మెడన్ - 2:25
8. ఆచక్కటిన్ - 2:59
9. అందులకున్ - 8:132

ఇచటన్ - 4:81
ఇచ్చోటు - 4:85
ఇటు - 2:26
ఇటున్ - 1:67
ఇందు - 5:92
ఇక్కడన్ - 3:80
ఇమ్మెడ - 7:28

ఎచ్చో - 7:42
ఎందున్ - 1:25
ఎల్లెడన్ - 3:43.

ముందట - 2:41
ఎదుర - 2:45
డాపలన్ - 5:97
వలపలన్ - 5:97
మీఁదన్ - 6:53
ముంగల - 8:68
వెనుకన్ - 10:103
లోనన - 10:105
ముందఱ - 6:147
పిఱుఁదికిన్ - 5:18
పయిన్ - 4:91
ఒక్కెడన్ - 4:80

కాలవాచక క్రియావిశేషణాలు:

అప్పుడు - 2:61
అప్డు - 1:42
అప్డ - 2:98
అత్తఱిన్ - 3:27
ఇప్పుడు - 2:70
ఇఁటమీఁద - 4:28
ఎప్పుడున్ - 1:62
ఎప్డున్ - 1:56
ఎన్నఁడు - 3:70
నాఁడు - 1:40.

నేఁడు - 7:28
రాత్రి - 8:128
రేపు - 10:2
మునిమాపు - 9:83
మాపటికిన్ - 7:26
పిదపన్ - 1:25
పిమ్మటన్ - 4:65
తొల్లి - 3:100
మున్ను - 2:48
ముందఱ - 4:24

## ప్రాసం: ప్రశ్నవాచక క్రియావిశేషణాలు:

1. ఒక్కొక్కమఱి - 10:112
2. ఒక్కొకమఱి సేనలతో
   నొక్కొకమఱి వీరపరిజనోపేతుండై
   యొక్కొకమఱి దనయంతన
   యెక్కడనేనిని జరించు నిచ్ఛాగతులన్ - 5:3
3. పలుమఱున్ - 2:19
4. పలుమాఱును - 8:96
5. పెదమఱి - 3:27
6. క్రమ్మఱన్ - 3:23
7. వేమఱున్ - 8:82
8. మాటికిన్ - 9:35

## ప్రకారార్థక క్రియావిశేషణాలు:

1. అట్లు - 2:37
2. అట్టుల - 2:32
3. ఇట్లు - 2:2
4. ఇట్టులు - 2:19
5. ఇటులు - 2:9
6. ఇటు - 3:93
7. ఇమ్మెయిన్ - 5:34
8. ఎట్లున్ - 2:94 (మఱ ఘుస్మరు (డెట్లు (గడంగున్)
9. ఎమ్మెయిన్ - 5:37
10. ఒంటి - 2:56 (మందరశైలతటంబునకు నొంటి సని)

## పరిమాణవాచక క్రియావిశేషణాలు:

అంతయున్ - 2:52

ఒక్కించుక - 5:47

ఇంత - 1:40

ఇంతయున్ - 3:87

ఇంతల్ - 6:11

ఇంచుక - 6:92

ఒకయించుక - 5:115

ఒక్కింత - 2:92

ఎంతయున్ - 2:9

ఎంతలు - 2:99

కొంత - 1:15.

కారణవాచక క్రియావిశేషణాలు:

కావునన్ - 1:9

కాన - 2:44

ప్రశ్నార్థక క్రియావిశేషణాలు: ఈ క్రియావిశేషణాలు మూడు రకాలు.

1. ప్రశ్నార్థక స్థలవాచక క్రియావిశేషణాలు.
2. ప్రశ్నార్థక ప్రకారార్థక క్రియావిశేషణాలు.
3. ప్రశ్నార్థక కారణసూచక క్రియావిశేషణాలు.

ప్రశ్నార్థక స్థలవాచక క్రియావిశేషణాలు:

1. ఎక్కడ - 5:81
2. ఎయ్యెడన్ - 2:24
3. ఏవలనుండి - 8:10
4. ఎచటనుండి - 3:49
5. ఎచ్చోటికిన్ - 6:59
6. ఎందున్ - 6:60.
7. ఎందుండి - 7:89
8. ఎందులకున్ - 7:89

ప్రశ్నార్థక ప్రకారార్థక క్రియావిశేషణాలు:

1. ఎవ్వెగ్గయున్ - 2:24
2. ఏఋగన్ - 4:38
3. ఎవ్విధిన్ - 5:5

ప్రశ్నార్థక కారణవాచక క్రియావిశేషణాలు:

1. ఏటికి - 3:98.

సంబంధ బోధక క్రియావిశేషణాలు:

సంబంధ బోధక కాలవాచక క్రియావిశేషణాలు:

ఎంత - అంత.

"హనుమంతుఁ జూచి" మత్కీ
ర్తనములు భువనముల నెంతదాఁక నడచున
వు నంత కాలమును ని
త్యుడవు విడువకుండు" మనుచు దయ చిగురొత్తన్ - 7:154

ఏ - ఆ:

ఏప్రొద్దు శూద్రముని విగ
త ప్రాణునిఁ జేసితీవు ధర్మనిరతి, నా
విప్రశిశువు చైతన్యము
నాప్రొద్ద యనూనముగ సమాహితమయ్యెన్ - 10:83

సంబంధ బోధక ప్రకారార్థక క్రియావిశేషణాలు:

ఎట్లు - అట్లు

1. మీ రెట్లు చెప్పిరట్లుమెల్ల పనులుఁ జేసి విజయలక్ష్మిఁ జేకొనిరండు - 9:100
2. నీవలనెట్లట్లు తిరుగు నిఖిల జగములన్ - 8:10

ఎట్టులు - అట్టులు:

1. నీదు నెమ్మనమున కెట్టులట్టుల సమస్త ధనంబులు వేడ్క నిచ్చెదన్ - 5:124

ధాతువుల యొక్క అనంతరూపాలు కొన్ని క్రియావిశేషణాలుగా వాడబడుతున్నాయి.

1. ముద్దవుట్టన్ - 10:145. ముద్దుపుట్టఁ బ్రార్థించు నట్లు గాఁగన్
2. బిగియన్ - 10:71. మాకందము కొమ్మనన్ బిగియఁ గాళులు రెండుఁ
దగిల్చి

ధాతువులయొక్క అన్నంతరూపాల మీద మరల అగుధాతువు యొక్క అన్నంతరూపమైన 'కన్' లేదా 'కాన్' చేరి క్రియావిశేషణాలు ఏర్పడుతున్నాయి.

1. తేటపడంగాన్ - 1:8. అలవడ సంస్కృతశబ్దము తెలుఁగుబడి
   విశేషణంబు తేటపడంగాఁ బలుకునెడ
2. అమరఁగన్ - 1:17. కావ్యాల సంధించిన విధంబు నమరఁగఁ
   జేతున్.
3. నెఱయఁగన్ - 1:52 నెఱయఁగ నప్పారంబున రమణించెవార్ధ్యచ
   యము.

ప్రకారార్థక క్రియావిశేషణమైన 'అట్లు' మీద మరల అగుధాతువుయొక్క అన్నంతరూపమైన 'కన్' లేదా 'కాన్' చేరి క్రియావిశేషణాలు ఏర్పడుతున్నాయి.

1. సరిస్రుచ్చునట్లుగాన్ - 1:5. అప్పులకుల్సరిస్రుచ్చునట్లుగాఁ జే
   రుప నేరఁగావలయున్
2. అట్లుగన్ - 1:53. గర్జితస్ఫారరవంబులట్లుగ నభంగురతన్.
3. ప్రార్థించునట్లుగాఁగన్ - 10:145. ముద్దుపుట్టఁ బ్రార్థించునట్లు
   గాఁగన్.

నామాలకు 'అగు' ధాతువు యొక్క అన్నంతరూపమైన 'కన్' లేదా 'కాన్' చేర్చడంవల్ల క్రియావిశేషణాలు ఏర్పడుతున్నాయి.

1. వింతఁగ - 1:59
2. దవ్వుఁగన్ - 3:32
3. ఒయ్యారంబు - గా - 8:22
4. కానుకగా - 10:139
5. రెట్టిగన్ - 9:99

ధ్వన్యనుకరణ రూపాలు క్రియావిశేషణాలుగా వాడబడుతున్నాయి

1. దిగ్గనంగ – 3:30
2. గనగన – 3:63
3. జొరనన్ – 5:112
4. తెలతెల – 6:85
5. సుఱసుఱ – 7:84
6. కలకల – 8:34
7. వెలవెల్ల – 8:100

కొన్ని ద్విరుక్త రూపాలు క్రియావిశేషణాలుగా వాడబడుతున్నాయి.

1. చెచ్చెరన్ – 2:88.
2. వేర్వెఱ – 4:24
3. మెఱుమెఱున్ – 6:11
4. తల్లల్లన – 6:48
5. వెలవెలన్ – 6:76
6. ఎడనెడ – 6:76
7. అంతంత – 9:70.
8. వేవే – 2:26.

కొన్ని నామరూపాలు క్రియావిశేషణాలుగా వాడబడుతున్నాయి.

1. వేగము – 2:22 ప్రవిర్భవదార్తియై చనియె వేగము యాత్రానివాస భూమికిన్.
2. అడ్డము – 3:11. తమ నెయ్యురకడ్డము వచ్చువారు
3. బిట్టు – 3:21. పిడుగుల పిండు బిట్టులియ
4. నిక్కము – 10:73. నీమది నున్నట్లు నాకు నిక్కము సెప్పుమా.

కొన్ని నామాలకి 'ని, న్, న, నన్' అదనంగా చేరి క్రియావిశేషణాలు ఏర్పడుతున్నాయి.

-ని:

ఒకి-ని – 1:7

-న్:

బల్విడి-న్ – 1:41

విచ్చలవిడి-న్ - 1:62
వెస-న్ - 1:71
ఒకి-న్ - 2:59
ఓలి-న్ - 2:84
ఉద్దవిడి-న్ - 4:43

ఒక్కుమ్మడిన్ - 5:105
కడు-న్ - 6:103
ఒయ్య-న్ - 8:49
అలిమలి-న్ - 8:105

-న:

ఓలి-న - 5:27.
పెల్లు-న - 3:21

-నన్:

చయ్యనన్ - 1:83
గక్కునన్ - 2:43

అల్లనన్ - 3:43
ఒయ్యనన్ - 4:3

కొన్ని అవ్యయాలు క్రియా విశేషణాలుగా వాడబడుతున్నాయి.

1. ఇంకన్ - 3:92. ఇంకఁ బగలు నాడుదు
2. ఇంచుక - 6:92. మది నించుక సరకుగానక
3. బిట్టు - 3:21. పిడుగుల పిండు బిట్టురియు పెల్లున

సంతాపార్థకం: అకటకట - 2:59. దయార్ద్రత బాలుం జూచి 'యకట కట' యని

ఓహో - 6:4. ఏవంబిచ్చ రిత్రంబు నిష్ఠురమోహో యని.
కటా - 10:54. ఏను, భూమి నియుం బిమ్మటి సత్క్రియల్ పడయ నేమిం జూడఁ డయ్యెం గటా.

తూష్ణీమర్థకం: మిన్నక - ఎక్కడ నేనిఁ జన మిన్నక మాటలు పేర్చినన్ - 7:30
ఊఁత వేని యుచటు మిన్నక యూఁదుచు నాడిరక్క - 8:49.

ఔపమ్యాన్ని బోధించే భంగిన్, పోల్కి, బాడ్పున, మాడ్కిన్, పగిది, కరణి, క్రియన్, పోలెన్, చందంబున ~ చందాన, అట్లు, మొదలైనవి కూడ క్రియావిశేషణాలుగా వాడబడ్డాయి.

అగు ధాతువు యొక్క క్త్వార్థక రూపమైన 'అయి/ఐ' నామవాచకాలకు చేరి క్రియావిశేషణాలవుతున్నాయి.

1. బలంబంతటికిం బురస్సరులరై చనుఁడు - 2:99.
2. భూషిత ద్విపతురంగములై మెరసెఁగి - 5:114.

కొన్ని క్త్వార్థక క్రియలు క్రియావిశేషణాలుగా వాడబడుతున్నాయి.

1. అతఁడు నగి అప్పి పుచ్చిన - 1:73
2. తపంబానరించుచుండి కాంచె మనుజదేవకింపురుష .....
   నికాయమున్ - 2:18
3. తెగిచి కౌఁగిలించి - 7:156.

కొన్ని శత్రర్థక క్రియలు కూడ క్రియావిశేషణాలుగా వాడబడుతున్నాయి.

1. తడఁబడ నొండొంటికి వల
   వెఱఁగముచుచు, నాడిసి కానుచు, నేపునఁ బైపైఁ
   బడుచు, నవ్వులవ్వుల నీసునఁ
   గడచుచు, వెన్నెలఁ జకోరగణ మాను నెడన్ - 6:49.
2. వెలవెలఁ బాఱుచుఁ గొంకుచుఁ
   దలరుచు నడఁదొట్రు పడుచుఁ దలఁకుచుఁ దనలోఁ
   బలుకుచు, నెడనెడ నిలుచుచు
   నలకూబరు కడకు నింతి నలఁగుచుఁ జనియెన్ - 6:76

## పదకల్పాలు (clitics)

పదాలకుగాని, పద బంధాలకుగాని అంతంలో చేర్చబడే నామ క్రియాది ప్రత్యయాలను గ్రహించని శబ్దాలనే పదకల్పాలు అంటారు. ఇవి పదాలకు అంతంలో చేర్చబడే ప్రయోగించబడతాయి. వీటికి స్వతంత్ర ప్రయోగార్హత లేదు. ఇవి పదాలకు అంతంలో చేర్చబడే ప్రయోగించబడతాయి. విభిన్న పదాలకు పదకల్పాలు చేరడం వల్ల ఏర్పడే వివిధ రకాలైన అర్థాలను ఆధారంగా చేసుకొని వీటిని ఈ క్రింది విధంగా విభజించవచ్చు.

1. ఏవార్థకం ( Emphatic particle)
2. ప్రశ్నార్థకం ( Interrogative particle)
3. సందేహార్థకం ( Expressive of doubt or Surprise)
4. సముచ్ఛయార్థకం ( conjuctive particle)
5. కిలార్థకం ( Assertive particle)
6. సంబోధనార్థకం ( ocative particle)
7. కొన్ని అవ్యయాలు ( Indeclinables)

ఏవార్థకం ( Emphatic particle): నన్నయ[9] భాషలో -ఎ మాత్రమే ఏవార్థక పదకల్పంగా వాడబడింది. నన్నెచోడ[10], నాచనసోమన[11] ల కావ్యాల్లో 'ఎ' తోపాటు 'ఏ, ఏ' లు కూడా ఏవార్థక పదకల్పాలుగా వాడబడ్డాయి. నన్నెచోడ నాచనసోమనల కావ్యాలలో వలనే నిర్వచనోత్తర రామాయణంలో కూడ 'ఎ, ఏ, ఏ' లు పదకల్పాలుగా ప్రయోగించబడ్డాయి.

-ఎ: ఇది నామవాచకాలకి, సర్వనామాలకి, క్రియలకి, విశేషణాలకి అంతంలో చేరుతుంది.

నామవాచకాలు:

1. కోటవర్ణ్ణనగాదు నిజము - 1:48
2. భువనంబులన్నిటికి నేనును - 2:8
3. చనిమె వేగము యాత్మ నివాస భూమికిన్ - 2:22
4. మనము నందలపోయు విధంబు - 3:47
5. మీ యనుజ్ఞయు - 3:106
6. ఎఱుఁగవు గాక భోగముల కెల్లను నెచ్చెలి జవ్వనంబు - 5:14
7. ఉడుగక కాల్చుచునుండెడు శోకంబు - 5:112

సర్వనామాలు:

1. నామొఱ నేన - 2:26
2. మీకెల్లను ప్రభువ వీవ, లంకాపురపతివి నీవ - 3:98
3. చుట్టంబులు మీర, చెలులు మీర, ధనము మీర - 8:113

క్రియలు:

1. ఎచ్చో వినఁగఁ జూడఁ బడయుము - 7:42

అవ్యయాలు:

1. దుర్జటులట్లు - 1:6
2. అతని నప్పుడ్డు దివ్యయాన రత్నంబుగు - 1:83

-ఎ: ఇది నామవాచకాలకి సర్వనామాలకి అంతంలో వస్తుంది.

నామవాచకాలు:

1. నీయానమ్మె - 3:70
2. ఆ శక్తిమ్మె - 3:29

సర్వనామాలు:

1. మున్ను నసురాధిపు లేలెడి వీడెలంక - 2:50
2. వరంబు వేఁడు మిద్దె యిచ్చెద - 3:67

3. భద్రము మాకదిమ్మె - 3:81
4. ఉల్లమె వెస్సుపవ్వ్యలు - 8:31

ఏ:- ఇది నామవాచకాలకి, క్రియలకి, విశేషణాలకి చివర చేరుతుంది.

నామవాచకం: 1. ఇంకిట మాకు సేమమ్మె - 2:8
క్రియ: నాదు వేడ్కకు చిత్తాను చిత్తంబులు సూడక్రే - 8:133
విశేషణం: మునిజనపత్నులు శీఘ్రమ్మునవపుడే యరిగి - 9:104.
ప్రశ్నార్థకం: నన్నయ[12], నన్నెచోడుల[13] భాషల్లో '-ఏ/-ఏ' అనే పదకల్పాలు ప్రశ్నార్థకాలుగా ప్రయోగించబడ్డాయి. ఆతర్వాత నిర్వచనోత్తర రామాయణంలో కూడ -ఏ, ఏ లు ప్రశ్నార్థకపదకల్పాలుగా వాడబడ్డాయి.

ఏ: ఎట్టులేని నాడు టెదిక్రమంబె? - 6:64
ఉత్తమె? తపస్విజనంబులకుం బరిగ్రహంబు - 10:122
దీనికగ్గలంబై తగు కోర్కియుం గలదె? - 3:75
లంకయూసపడుట యుచితమగునె? - 3:94
ఇంక నూరకుండనగునె? 3:95

ఏ: వానిం బొగడం జతుర్ముఖులు నేరకయున్నవి నాకు శక్యమ్మె? - 1:18
వారలతోడి వైరమౌ చిత్య విహీనమ్మె? - 3:97
ఈ పరిభవంబు పడియుం దీప్తేప్రాణంబు? - 5:20
సూరుల కివ్విధమింపుఁ బెంపద్దే? - 1:14
ఉచితంబుగఁ జెప్పటార్హ్యలొప్పెదమనర్రే? 1:15
ఆక్క భూమిఁడు సామర్థ్యంబు చెల్లింపఁడే? - 1:34.

'అయ్యె, అమ్మె' అనేవి క్రియలకు చేరడంవల్ల కూడ ఈ ప్రశ్నార్థకాలు

ఏర్పడుతున్నాయి.

1. తనయుఁడు, తండ్రి, యగ్రజుఁడు, తమ్ముఁడనం జనునయ్యా?
రాజ్యముల్ గానువేడ – 3:95

2. పగవారిఁ జెలఁగఁ బట్టక మద్దాడి పుత్తురయ్య? శౌర్య
వంతులనిన – 6:5

3. మనవారలౌఁ దవారని మది నేర్పరింప వసమమ్మ? 5:124

ఒకరకంగా పైన పేర్కొన్న 'ఎ, ఏ, అయ్య, అమ్మ' లనేవి వ్యతిరేకార్థ ద్యోతకప్రశ్నార్థకాలు[4]. ఈ ప్రశ్నార్థక పద కల్పాలకు ఈ క్రింది పద్యాలు చక్కని ఉదాహరణలు.

1. లకుమయ సురుము లారికి నెత్తివచ్చినఁ
గానఁడే యాహవమున ఘోటకముల?
దర్పదుర్జయులగు దాయాదనృపతుల
నణిలోనఁ బడపఁడే యాగ్రహమున?
శంఖురాజాది ప్రశస్తారి మండలి
కముఁ జెర్చి మేలఁడే కంచిపురముఁ?
చేదిమండలము గానిఁగఁ జేసి కాకవ
పతి నియ్యకొలుపఁడే పలచమునకు?

తే. రాయగండగోపాలు, నరాతిభయద
రాయ పెండారబిరుదాంకి రాము నుభయ
రాయ గండాంకు, ఖండియరాయుఁ దిక్క
ధరణి విభుఁ బోల రాజుల కరిది కాదె? – 1:33

2. కేశవసన్నిభుండు, పరిగీతయశోనిధి బోళ తిక్క ధా
త్రీశుఁడు కేవలుండె? నుపుతెవ్వరి కా చరితంబు గల్గునే?
శైశవలీలనాఁడు పటుశౌర్య ధురంధర బాహుఁడైన పొ
ధ్రీశ నరేంద్రు, మస్తకము నెత్తెఱఁ గందుక కేళి సల్పఁడే? – 1:32

3. అఖిల ధర్మస్థితి నపహరి యుందునే?
మౌనసంబునఁ దపమాచరించెఁ
కరుణా సముద్రుఁడుఁ గాఁడుందునే? యట్టి
యపరాధిఁ గృతకవాయసముఁ గాచె
నాశ్రితరక్షమై నర్థి వేఁడుందునే?
పగతుతమ్ముని రాజ్యపదవి నిల్పెఁ
బాటించి నన్న సంభావింపఁడుందునే?
నాకుఁ గానెన్ని యత్నము లాచేసెఁ - 9:22

'ఆ' అనే పదకల్పం సంప్రార్థనంలో వస్తుంది.

1. తెగువ రఘుపతికి నీకుం, దగ వంటు మననెడిదేమి తమ్ముఁడ
చెప్పుమా? - 9:21
2. నే బూనిన పని యిది నీవును, బూని మొనర్చుట మెల్లం బాడ్యమె
చెప్పుమా? - 9:29

సందేహార్థకాలు (Expressive of doubt or surprise): 'ఒ/ఓ' అనే పదకల్పాలు చేరడంవల్ల సందేహార్థకాలు ఏర్పడుతున్నాయి.

ఓ: 1. ఇతనికి మనమెఱింగిన
యాతనికిఁ దారతమ్య మెట్టిదియో - 2:51
2. భృత్యులం/ దొప్పయి మేము వాటిలుటకో వెఱపయ్యెడు నాకు
లక్ష్మణా - 9:6

ఈకింది పద్యాల్లో 'ఒ, ఓ'లు ఆశ్చర్యార్థకంలో వాడబడ్డాయి.

" కలయఁగ నూను నట్లుగ జగంబు సమస్తము బాలఁ డోఁగెనో
జలజభవుండు గోరి పెలబాయల నెల్లను మార్చి యెందుఁ
దెలుపు ఘటించెనో! యమాతదీధితి వేదుక విశ్వరూపుఁడై
నిలిచెనో! నాఁగ నెల్లెడల నిండఁగ వెన్నెల పర్వె సాంద్రమై" - 6:52

సీ॥ దండప్రణామంబు దగనభ్యసించిరో
నెఱిబోరగిలఁబడ నేర్చునాఁడు!
ప్రేళ్ళు గఱవంగ వెరవభ్యసించిరో
నోరఁ జేతులు స్రుక్కి నొల్లునాఁడు।
కడు సంకటంపుఁ బేరడవులు దూఱంగఁ
దరము సేసిరో యిలఁ దడవునాఁడు!
పలు దెస విఱిగి పోఁ బరువు సాధించిరో
క్రీడలుగాఁ బోటి యాడునాఁడు!

తే॥ బాలశిక్షలు గాకుండు భంగి నింత
యచ్చుపడి యుండునే వీరికనఁగ, సిసిన
తెలుఁగులకు నేర్పు గలిగి వర్తింతురాజి
మనుమ నొప్పుఁ దాఁకి పోయిన మనుజపతులు - 1:40.

'ఓ' అనే పద కల్పం ప్రశ్నార్థకంగా కూడ వాడబడుతుంది.

"బారశ్రేణియు భూజనంబునను సంభావించి కీర్తించునో?
నేరం దుస్సరుఁ డంచు లాఘవముగా నిందించునో? దీనినే
వేరూపంబున నింటిఁ? నన్ను తెలుఁగొక్కింతేని బోనీక వి
స్తారంబొప్పఁగ జెప్పుమన్న నతఁడు క్షత్రీ తామై నిల్లునన్-8:94

"కారణమేమి? నన్ను దశకంఠ కులాంతకుఁ డెగ్గవెట్టెనో
నేరముగల్గెనో? యకట! నిక్కము నాకెఱిఁగింపు మిట్టిదు
ర్వార మనోవ్యథం బారయు వాఁడవు గావు వివేక విశ్రుతా
చారుఁడవైన నీవని విశాల విలోచన గారవించినన్" - 9:11

'ఓ' అనేది సంభావన అనే అర్థంలో వాడబడింది.

"పాయుతెంచితి మే మహాభాగ సలిపెము
నిరుపమోదాత్త మూర్తి యనీశరజ్ఞి - 9:39.

'ఓ' అనేది 'ఎన్ని' అనే పదానికి గాని 'ఎన్ని' అనే పదం తరువాత పదానికి గాని చేరి 'చాలా' అనే అర్థాన్నిస్తుంది.

1. తప్పక మున్ను గన్గొను విధంబు యమంగళ సూచకంబువే/
 నిప్పడు నా శరీరము ననెన్నియొ కాంచితి నంతరంగముం - 9:6
2. పాటించి నన్ను సంభావింపఁదందునే?
 నాకుఁగా నెన్ని యత్నములొ చేసెన్ - 9:22

'ఒకా, ఒక్కో, ఒకో' అనేవి కొన్ని పదాలకు చివర చేరి సందేహార్థక, ప్రశ్నార్థక, ఆశ్చర్యార్థక సంభావనార్థకాలు ఏర్పడుతునాయి.

ఒకా: ప్రశ్నార్థకం:

" అజువరమేమి గఁదలఁచితొక్కొ? - 4:38

ఒక్కో: ప్రశ్నార్థకం:

1. రూప గుణంబులందు ననురూపత గల్గు వరుండు దీనికిం
 జేపడునొక్కొ? పుత్త్రులం బ్రసిద్ధులఁ బల్వురఁ గాంచునొక్కొ? ల
 క్ష్మీ పరిణామ మాన్యమగు జీవనమొక్కటి గల్గునొక్కొ? యి
 ప్పాప మదన్వయ క్రమముఁ బాత్రముఁ జేయునొకో పొగడ్తకున్ - 3:41

2. ఇవ్విధి కోపమునకు/ నుపశమం బెట్లు సేయుదునొక్కొ యనుచున్ - 7:61

3. వెరవరు వెవ్వరొక్కొ - 8:28

సందేహం:

మాత్సర్య ప్రాణంబు చి
కిత్సితమగు నొక్కొ వీనికిన్ - 7:111

ఒకో:-

సంభావన: చని చని యచ్చోటను జి
క్కెనొక్కో తారకములనన్ - 1:47.

పరోక్ష ప్రశ్నార్థకం: వక్త తనకు తాను సమాధానాపేక్ష లేకుండా వేసుకొన్న ప్రశ్నల అర్థంలో ఈ 'ఒకో' అనే పదకల్పం వాడబడింది.

1. దశాననునోర్వక మెట్లొకో! మరచెను - 6:83
2. తారలు లేని సుధారోచి యును బోలె
నొంటి మేలొకో నవ్వుఁడున్నవాఁడు?
చిత్ర రూపంబున చెలువున నేలొకో
పతిమూర్తి నివ్వెఱ పాటునొందె?
సాపరాధులఁ జూచు సట్లేలకో రాజు
మనమీద చూడ్కులు మగుడఁ బెట్టెఁ?
కౌముదిపైఁ బర్వు కమలంబు వాడ్పున
విభు ముఖం బేలొకో విన్ననయ్యె?
3. నింద మేము మాడ్కి నాకో - 8:115

సంలాపం:

చంపు నాకో యక్కటా! కా
రింపఁ దలంచు నాకొ / లఘు చరిత్రంబులకుం
బంపఁ గడంగు నాకో! శం
కింపండే కటకుటసుర కీడొనరింపన్ - 5:102

సముచ్చయార్థకాలు: 'ఉన్, ఉను, ఉనున్, న్' అనేవి సముచ్చయార్థకాలు.

ఉన్: కనక ప్రాకార సప్తకము కల్గుటయున్ - 2:78

ఉను: సంప్రీతి నాతండు జానకియునుదాను నెక్కె - 1:82

ఉనున్: మోఁపు గాను చు ఖిమ్ము నాతిగా నిపోయిరి వేయును నేల? 5:134.

న్: సంప్రీతి నాతండు జానకియును దానున్నెక్కె - 1:82

'ఉన్' అనే సముచ్చయం ఈ ప్రక్కపేజీలోని రూపాల్లో బలార్థం (emphasis) లో ప్రయోగించబడింది.

1. శృంగారంబు వలంగదేమియును – 1:43 (ఏ మాత్రం)
2. ఏమియును పల్కరాక – 8:123 (ఏ మాత్రం)
3. విని మెంతయు సన్నుతమున – 2:7 (మిక్కిలి)
4. ఋషులును దేవతాగణముతెంతయు బెగ్గలమంది – 2:87 (మిక్కిలి
5. కడువేగంబా కటినాకటిం గదిసి దివినిసం
దడిగానెంతయు గుంపుగన్ – 6:44 (మిక్కిలి)
6. ఉనఎంతనంతయును విని – 10:59

'ఉన్' అనేది 'ఏని' అనే పదకల్పంతో చేరి 'నిర్ధారణ లేమిని' తెల్పుతుంది.

1. ఎద్ది మేనియు నాక్కె కెలన శాత్రవదూరత పలుకుచూలు – 1:44
2. కవుల చెవులకు నెక్కెనగాని నమ్మం
డెందుం బరికాలతి గలుగు కవీశ్వరుండు – 1:9
3. జాత్యము గాయి నొప్పయిన సంస్కృత మెచ్చెడం జొప్ప – 1:14

'ఉన్' అనేది 'ఏని' అనే పదకల్పంతో చేరి చేదర్థంలో ప్రయోగించబడుతుంది.

1. నీవేనియు నీకపోక తగవేనియు (బాహ్మ్య) – 7:10

'అగు' ధాతువు యొక్క క్త్వార్థకరూపమైన 'అయి' కి 'ఉన్' అనే సము చ్ఛయం చేరి 'అయ్యున్' అని ఏర్పడి 'అయినప్పటికి' అనే అర్థాన్ని స్తుంది.

1. సముజ్జ్వల తాపవక మూర్తులయ్యును గవాక్షరహిత శీతలాంశువితుల్ – 2:6
2. దనుజులెల్లను జనార్దను చేత మర్దితులయి పోకంజేసి
పొందయ్యినయ్యు రమ్య నికేతనా రామాభిరామమై యుల్లసిల్లెడు – 2:48
3. మాతామహుం డిటు దనకుం
జేతో ముదమంద నీతి సెప్పిన మదిలోం
బ్రీతుండయ్యును దశముఖు
డాతని చిత్తంబు చందమారయుబుద్ధిన్ – 3:93

4. ఉజ్జినపతి జక్కంగఁ దాఁ జూడనోపనివాఁడయ్యెను - 9:70

'ఉన్' అనేది భావార్థకధాతువులకు చేరి ఆనంతర్యార్థాన్నిస్తుంది

1. అని నియతి సేయుటయును
మునిపలుకులు కన్యకాసమూహంబెల్లన్/విని - 2:20

2. అరుగుటయుఁ జూచి మదిన/చ్చెరువడి - 2:23

కిలార్థకాలు (Assertive particles): నిర్వచనోత్తర రామాయణంలో 'కదా, కదె/కదే, కాదె/కాదే, కదయ్య'[15] అనే పదకల్పాలు సందర్భానుసారంగా నిశ్చయం, సంతాపం, ప్రశ్న మొదలైన అర్థాల్లో వాడబడుతున్నాయి.

కదా: నిశ్చయం: లోకము లోఁడి వానిగాఁ
దలఁచి జితాఖిలాఢ్యుఁ డగదా యని/నచ్చి - 7:6

2. మాటలాడ నేర్తుగదా యని - 6:64

3. నిగవమోత చిత్తుఁడగదా - 2:28

సంతాపం: కన్యాత్వమే నాకు వేరు గదా - 6:16.

కదె: నిశ్చయం: రాసా బగున నున్న త్తుం
డై సెంకింపక కడంగియాతండింతల్
సేసెఁగదె! . . . . 6:11

కదే: సంతాపం: నేఁడుఁ డవిఁద్రో చితేదఁ గదు
వాఁడిగదే నీకు రాఘవకులప్రవరా - 10:129

కాదె: ప్రశ్నార్థకం: 1. రాయగండాంకు ఖండియరాయుఁ డిట్టు
ధరణి విభుఁ బోల రాజులకరిది కాదె? - 1:33

2. వీరంగ్ర కొంటిమి గాదె? - 7:151

ప్రసిద్ధి: నీదు చరితంబు తెల్లంబు గాదె - 9:44

నిశ్చయం: 1. తపోవిభవంబునఁ గాదె యింత పెంపు గనుటు - 4:28

2. నిర్మల నిత్య మహోతపః ప్రభావోన్నతి చేటు గాదె - 5:19

కాదే: ప్రశ్నార్థకం: 1. అతఁడు నతఁడు నీకు మాన్యులగుదురు కాదే - 6:60
2. నిన్నుఁ జూపు పరమస్థానంబు గాదే - 7:135

కదయ్య: నిశ్చయం: నేనక్కట నీకుఁ గోడలఁ గదయ్య - 6:63

సంబోధనార్థకపదకల్పాలు:- చివరి స్వరాన్ని దీర్ఘం చెయ్యడంవల్ల ఏకవచనంలోను, 'ఆర' అనేదాన్ని చేర్చడంవల్ల బహువచనంలోను సంబోధనార్థకాలు ఏర్పడుతున్నాయి. ఒక్కోచోట చివరి స్వరానికి 'ø' అనే పదకల్పం చేర్చడంవల్లకూడ సంబోధనార్థక పదకల్పాలు ఏకవచనంలో ఏర్పడుతున్నాయి.

ø 1. మాధవ! మర్త్యుడంద్రు నిను మందమతిన్ భవభావరూఢుడై - 3:37
2. అధిప! పాలకటంకటు లనఁగఁ జనిన - 3:38
3. ఏను! సుమాలి కూఁతుర మునీశ్వర! - 3:50

ఆ: 1. ఎంతయుఁ గపటార్థుల మైతిమి రాఘవేశ్వరా - 2:9
2. రుద్రత్వము దాల్చి వానికుచితంబుగ సంహారతఁ గూర్తు రాఘవా - 3:36.

ఈ: వేళ క్రూరము, తనూజులఁ గ్రూరులఁ గాంతు కామినీ — 3:52

ఆర: 1. ద్విజోత్తములార! మాతపము నుగ్రతకచ్చెరువంది వచ్చితిన్ - 2:70.
'హా' అనే విధ్యర్థక క్రియ నిశ్చయాన్ని తెల్పడానికి పదకల్పంగా వాడబడింది

1. లోకమువారి మెచ్చునకు లోలవిలోచనఁ బాటుపైచితం
బోకొడుకా యింతటునె పోమెనె? — 9:91

'అను' ధాతువుకి భావార్థంలో 'టు' చేరగా 'అనుటు' అని ఏర్పడి తరువాత స్వరం లోపించగా 'అంటు' అని అయ్యింది. తరువాత తరువాత అనునాసికం యొక్క ఉచ్చారణ పూర్వమున్న స్వరంతో కలిసిపోగా అనునాసికస్థానంలో అర్ధానుస్వారం రాగా 'అఁటు' అని ఏర్పడింది ఇది ఆశ్చర్యం, ఆక్షేపం, ఉత్కర్ష అనే అర్థాల్లో నిర్వచనోత్తర రామా

యణాంటూ పదకల్పంగా ప్రయోగించబడింది.

ఆశ్చర్యం: ఐనను రావణుఁడుఁట రిపుఁ
డానెలకువ బాచ్చి పొదివితఁట, పోరను నీ
చే నెత్తురు గాకుండఁగ
వానిం జంపితఁట; తగదె వర్ణన సేయన్ - 2:11

ఆక్షేపం: ఆతఁడు నీకుం దగు; నీ
వాతనికిం దగుదు; మారలక్కట! దొరయుం
దూతయు నఁట; వచ్చుటయు ఖ
యాతురతం గదిపి ప్రోవనఁట! యిది పోలున్ - 4:32

ఉత్కర్ష: జనకుఁడు తండ్రియు
దశరథ జననాథుఁడు మామయుఁట; విశాల యశశ్శ్రీ
ధనుఁడగు రాముఁడు పతియుఁట
వనితల లోనిన్ను నెన్న వచ్చునె సాధ్వీ - 9:42

'అని': వచ్యర్థ ధాతువైన 'అను' ధాతువు యొక్క క్త్వార్థకరూపమే 'అని'. ఇది పదకల్పంగా ఈ కింద పేర్కొను అర్థాల్లో వాడబడింది.

1. 'పలికి, చెప్పి' అనే అర్థాల్లో.
   1. శరణాని వచ్చి బాచ్చి - 1:84
2. అవయవసూచకం (construction marker) గా ఈ 'అని' వ్యవహరించ బడుతుంది.
   1. ఇంతపాడవని వాక్రువ్వ నేరకైన రాదు - 1:48
   2. దేవేంద్రాదుల చంద మెప్పుదని యుద్దేశించి నీ మెందకున్/ నన్నుఁ బుత్తెంచెన్ - 4:26 and 4:27
   3. వీతభయుఁడు కార్తవీర్య విభుఁడని మెటఁగెన్ - 7:44.

ధ్వన్యనుకరణ శబ్దాలకు అనుబంధ ధాతువుగా ఉపయోగింపబడుతుంది.

1. తలతల మను రెండు చదనుల వారు - 1:44
2. తలతల మనుఁ బతియుఁ జతురముగ నడచెన్ - 8:68.

హేత్వర్థంలో:

సీ. సకల లోకప్రదీపకుఁడగు పద్మినీ మిత్రవంశమున జన్మించెననియుఁ
జూచిన మగవైనఁ జొక్కెడునట్టి సౌందర్య సంపద సొంపు దాల్చెననియు
జన హృదయానంద జనకమై నెగడిన చతురత కల్మి నప్రతిముఁడనియు
మెఱసి యొండొంటికి మిగులు శౌర్యత్యాగ విఖ్యాత కీర్తుల వెలసెననియు

తే. వివిధ విద్యా పరిశ్రమ వేదియనియు
సరస బహుమాన విరచనా శాలియనియు
మత్స్యతీశ్వరుఁడగు చున్నమనుమనుపతి
సుభగుఁ గావించుటకు సముత్సుకుఁడనైతి - 1:4

లక్ష్యార్థంలో:

~~ఈ~~ లోకంబున నరసితి
మే వెల్లెడ వరునిఁ గాన మేదిని కరుగం
జాలకయున్నను బోవదు
బాలకిఁ గొనిపోవలయుఁ బరిణయమునకున్ - 3:42

'ఏని' అనే పరకల్పం భిన్నార్థాల్లో ప్రయోగించబడింది.

చేదర్థంలో:

1. అతఁడిట వచ్చెనేనిన్ - 2:95
2. నక్తంచరు సమయించుట
యుక్తముగాదేని చట నునికి దగదు - 5:68.

3. కమలాసన విను; నావి

క్రమమున వెలపెట్టెదేని ఁగారుణ్యము సే/యుము - 7:6

4. నాకర్థము/గా నాక పలుకైనఁ జెప్పఁ గడఁగితిరేనిన్ - 8:122

5. దుర్వినీతిగాఁ/ గైకొనిరేని వారి మది కందునకెయ్యది గందు

దైవమా! - 9:91

6. పతిపిల్వం బెనేని ముదమునఁ జనుఁడీ - 10:113.

ప్రశ్నార్థక సర్వనామాలకు 'ఏని' అనే పదకల్పం చేరి అనిర్దిష్టార్థాన్నిస్తుంది.

1. ఎద్దిమేనియు నాక్క/ కెలన శాత్రవదూత పలుకు చాటున్ - 1:44.

2. ఎం/ దేనిం జని విహరించుచున్ - 2:74

3. ఎక్కడ నేనిని జరించు - 5:3

4. ఎక్కడ నేనిఁ బొమ్ము నీవు - 10:128

5. ఎచ్చట నేని వచ్చున్ - 5:97

6. ఎవ్వరి నేనిఁ జూచుచున్ - 5:119

7. జనులెవ్వరేని యిమ్ము - 10:113

8. మాటలాడ నేర్తుగదా యని

మెట్టునేని నాడుటది క్రమంబె - 6:64

'ఏని' అనే పదకల్పం కొన్ని పదాలకు చేరి వాటి అర్థానికి ఆధిక్యతను కల్గిస్తుంది.

1. పెద్దకాలంబేనిఁ గోలివనంబులోనన్ - 8:105

2. ఇదిమొకపాటుననని నే

కెదిరిన వీరునిఁ గవలాంతునేనియు నాఁడా - 10:5

'చుమ్మీ, చుఁడీ' అనేవి పదకల్పాలుగా భిన్నార్థాల్లో వాడబడుతున్నాయి

1. జాగ్రత్త అనే అర్థంలో హెచ్చరికను సూచించడానికి

a. భంగపడి రాము కడక
య్యంగన చనుదెంచి యిట్టులని మొఱ్ఱిలోకో
త్తుంగ చరిత్రుఁడు శశ్వద
భంగుండగు పంక్తివదను భగినిం జుమ్మీ - 1:74

b. ఏ వెలఁదియయిన నెఱుఁగక
మైనను నిత్తెఱఁగ నిశ్చయము సేసితి నా
మానసుఁడీ! నా కడమ
గానాకపలుకైనఁ జెప్పఁ గడఁగితివే నిన్ - 8:122

c. పలుమఱుఁగని యొకమఱి
మెలఁతలతో నిట్టులనియెఁ జూరిచటికి రా
వలదింకిటు; ననుఁ జూచినఁ
గలుగుం జుఁడీ, లక్ష్మణాంబ గర్భము మాకున్ - 2:19

నిశ్చయాన్ని సూచించడానికి:

కావున నీతని మోహాతుఁ
గావించుట జగము లెల్లఁ గాచుట సుమ్మీ - 3:79

విధిని సూచించడానికి:

నీపురికేఁగుము వారిసే
నాపరిపాలన సేయు నయదక్షుఁడవై
నాపిలిచిన యప్పుడ సే
వా పరతంత్రత వహింపవలయుం జుమ్మీ - 7:150.

ఇతర అవ్యయాలు (Indeclinables): అగు ధాతువు యొక్క వ్యతిరేక క్త్వార్థక రూపమైన 'కాక' వ్యతిరేక ధాతుజ విశేషణమైన 'కాని' అనేవి పరకల్పాలుగా విభిన్నార్థాల్లో వాడబడుతున్నాయి.

కాక:- ఇది అదనంగా అనే అర్థంలో

1. నీరాహార సమీరా
హారంబులఁ జేసి చేసి యదిగాక కడున్
ఘోరంబగు తపము నిరా
హారుండై చేసె బహు సహస్రాబ్దంబుల్ - 2:39

2. క్షుత్పిపాసలు, జరయును, ఘోరరుజలు
నడర నార్తులై యుండుదురదియుఁ గాక
మర్త్యులిటు మున్న వీరలమర్త్యులైరి
పీనుఁగుల ముట్టి ముడిచిన బిరుదు గలదె - 5:40.

లక్ష్య పెట్టక అనే అర్థంలో:

విని యయ్యవిచారంబులు
దనకేటికి? వెడలఁ గాక దాడి మెయింబో
యిన గాసిఁ గాదె? యింతక
చనుఁ జూపెదునఁట నిలువ సందియమేలా - 3:112

'శాపం' అనే అర్థాన్ని తెలియఁ జేయటానికి:

a. ఏను హితంబు సెప్ప నిటు వేచి దురాచరణంబు లిమ్మెయిన్
మానవు రోగి చేఁదయిన మందు యుపం దెప్పలంటుఁ దాఁకినం
గాని మెయుంగఁ దప్ప ప్రతికారము గల్గునె? యిట్లపోవె నీ
కైన నకష్టవార్తి ఫలమంది తలంచెదు గాక పిమ్మటన్ - 4:65

b. ఏమేమీ! రఘురాము తమ్ముఁడవె? మారీచారి పైనెత్తి మా
మామం బంక్తిముఖున్ వధించి నను మా మౌర్ఖ్యంబు సైరించి మే
నేమిం జేయక యున్నఁ గ్రొవ్వియిటు నీవే తెంచితే? మెలమే
లీమై లోఁడన పోదుగాక! యని దైత్యుండు దర్పంబునన్ - 10:17.

ఆశీర్వాదాన్ని తెల్పటానికి

అనవుడు నటువెలగు? నీ
మనోరథంబు గ్గలంబు మానుము దానిం
దనయుఁడు గల్గిన వానికిఁ
బనిసేయుఁగాక' యనియె భవుఁ డాతనితోన్ - 10:8.

'కాని' ఇది తక్క అనే అర్థంలో వాడబడింది.

" ఏను హితంబు సెప్పనిటు వేచి దురాదరణంబు నిమ్మెయిన్
మానవు రోగి చేఁదయిన మందు యువ్వుం దెవులంటఁ దాఁకినం
గాని మెఱుంగఁడప్ప ప్రతికారము గల్గునె? యట్లుపోలె నీ
దైన నికృష్ట వర్తి ఫలమంది తలంచెదుగాక పిమ్మటన్" - 4:65

"ఎట్టి కవికైనఁ దన కవితయింపుఁ బెంపఁ
జాలఁ గావునఁ గావ్యంబు సరసమైన
కవుల చెవులకు నెక్కినఁ గాని నమ్మఁ
డెందుఁ బరిణతి గలుగు కవీశ్వరుండు" - 1:9

2. పూర్వోత్తరాలైన వాక్యార్థాలకు గలభేదాన్ని స్ఫురింప జేస్తుంది.

1." ఇట్టులలో తనికేన్ బీరము సెల్లెఁ గాని మెచటుం దద్విక్రమక్రీడమా
న్పనాకండైనను జాలఁడే - 7:17

2. ప్రాణిజీవితములైన మిమ్మెనను
వలయుచోటు విడువ వచ్చుఁ గాని
వర్తనంబు గౌరవంబాక యుంచుక
మైన విడువ దుష్షహంబు నాకు - 8:120.

1. మధ్య సిద్ధాంత కౌముది · పుట · 154

2. బాలవ్యాకరణం · క్రియాపరిచ్ఛేదం · సూత్రం · 118

3. పి · శశికళ · నాచన సోముని ఉత్తరహరివంశము - భాషానుశీలనము · పుట · 161.

4. prof · Bh · Krishna Murty · Telugu verbal Bases · page · 189.

5. వి · చిన సీతారామశాస్త్రి · వ్యాకరణ సంహితా సర్వస్వము · పుట · 1373.

6. L · B · Sankara Rao · A Study of Language of Nannechoda-devas Kumara Sambhavamu · Page · 104.

7. prof · Bh · Krishna Murty · Telugu verbal Bases · Pages: 203-205.

8. The dravidian Languages have no adverbs at all · Every-word that is used as an adverb in the dravidian Languages is either a noun, declinable or indeclinable or a verbal theme or the infinitive or gerund of a verb · C · G · D · 1961 · pages · 553-554.

9. K · Nagabhushana Rao · A Descriptive Analysis of Nannaya's Usage page · 128

10. L · B · Sankara Rao · A Study of the Language of Nannechodadeva's Kumara Sambhavamu · page · 137.

11. పి · శశికళ · నాచనసోముని ఉత్తరహరివంశము - భాషానుశీలనము · పుట · 205.

12. K · Nagabhushana Rao · A Descriptive Analysis of Nannaya's Usage · page · 130-131

13. L. B. Sankara Rao. A Study of the language of Nannechodadeva's Kumara Sambhavamu. pages. 137 – 138.

14. ప్రౌఢ వ్యాకరణం. వాక్య పరిచ్ఛేదం. సూత్రం. 4.

15. Ibid . క్రియా పరిచ్ఛేదం. సూత్రాలు. 28, 31.

# వాక్యవిజ్ఞానం

## వాక్య విజ్ఞానం (SYNTAX)

సంపూర్ణ భావాన్ని తెలియజేసే పద సముదాయాన్ని వాక్యం అంటారు. వాక్యాలను ఏ భాషలోనైనా సాధారణంగా సామాన్య, సంశ్లిష్ట, సంయుక్త వాక్యాలుగా విభజించవచ్చు. ఒకే సమాపక క్రియ కలిగి ఇంకొక సమాపక క్రియకు గాని, అసమాపక క్రియకు గాని అవకాశం లేని వాక్యాలను సామాన్య వాక్యాలంటారు. అయితే ఈ నిర్వచనం క్రియా సహిత సామాన్య వాక్యాలకు సరిపోతుంది. ద్రావిడ భాషల్లో క్రియారహిత వాక్యాలు కూడ ఉండటం విశేషం. అందుచేత స్థూలంగా సామాన్య వాక్యాన్ని క్రియా సహిత వాక్యాలు, క్రియా రహిత వాక్యాలు అని రెండు రకాలుగా విభజించవచ్చు. వీటిని గూర్చి ముందు చర్చించడం జరుగుతుంది. ఒక వాక్యం యొక్క నిర్దిష్ట స్థానంలో ఇంకొక వాక్యాన్ని చేర్చినట్లయితే సంశ్లిష్ట వాక్యం ఏర్పడుతుంది. ఒక వాక్యంలో ఇంకొక వాక్యాన్ని చేర్చినట్లయితే సంయుక్త వాక్యం ఏర్పడుతుంది. ఒక వాక్యంలో ఇంకొక వాక్యాన్ని చేర్చినప్పుడు కొన్ని మార్పులు జరుగుతాయి. ఈ మార్పుల అనంతరమే సంశ్లిష్ట వాక్యాలు ప్రయోగార్హాలు అవుతాయి. ఈ దృష్టితో చూస్తే, సంశ్లిష్ట సంయుక్త వాక్యాల్లో సామాన్య వాక్య లక్షణాలుండటం ఆశ్చర్యం కాదు. కాబట్టి ముందుగా సామాన్య వాక్యాలను గూర్చి ప్రస్తావిద్దాం.

<u>సామాన్య వాక్యాలు</u>: ఈ సామాన్య వాక్యాలు ముఖ్యంగా రెండు రకాలు.

1. క్రియా సహిత వాక్యాలు
2. క్రియా రహిత వాక్యాలు

<u>క్రియాసహిత వాక్యాలు</u>: ఈ వాక్యాన్ని నామబంధం (Noun phrase), ఆఖ్యాత బంధం (predicate phrase) అని రెండు రకాలుగా విభజించవచ్చు. ఆఖ్యాత బంధం కూడ నామ బంధమే అయితే క్రియారహిత వాక్యాలు ఏర్పడతాయి. ఈ క్రియా సహిత వాక్యాలను మళ్లీ బాల ఉప

విభాగాలు చేయవచ్చు.

<u>నిశ్చయార్థక వాక్యాలు</u>: సామాన్య వాక్యాల్లో అతి సామాన్యమైన వాటిని నిశ్చయార్థక వాక్యాలు అంటారు.

ప్రత్యర్థి బాహుబలఘనాటోపము మాన్చు - 1:22
వరమిచ్చెద నీకు - 2:30
వారవనితలొప్పు దురప్సరవరములందు · 1:55

<u>ఆజ్ఞార్థక వాక్యాలు</u>: ఈ వాక్యాల్లో కర్త ఎప్పుడూ మధ్యమ పురుష సర్వనామమే. ఈ కర్త ఏకవచనమైనప్పుడు క్రియ ధాతురూపంలో కాని లేదా 'ము' వర్ణకంతో కాని ప్రయోగించబడుతుంది. కర్త బహువచనమైతే ధాతువుకి 'ఁడు/ండు' అనే ప్రత్యయం చేరుతుంది. వీటికి వ్యతిరేకరూపాలు కూడ ఉంటాయి.

ఇచట నీవు వసింపు - 9:45
ననుఁగావు - 2:26
వరంబు వేఁడుము - 3:67
నీవురికేఁగుము - 7:150
తక్కుంగల యీ సుభటకోటిఁ గానియాడుము - 7:151
తోడ్తెమ్ము వారిఁ జయ్యనన్ - 2:7
ఇది నీవు గొమ్ము - 5:32
మీరలు నివాసదేశముఁ గారుణ్యము సేయుఁడు - 1:46
మదమున నింద్రు బంధనవిమోక్షము సేయుఁడు - 7:5
వేగపడకు - 7:29
అల్పశత్రునిపైఁ గోపమ్మున వైవకుము - 10:6

<u>సంవిధి వాక్యాలు</u>: ఈ వాక్యాలు ధాతువుల అనంతరూపాలకు 'వలయున్' అనే అనుబంధ క్రియారూపాన్ని చేర్చడం వల్ల ఏర్పడతాయి

అవరావళిపైఁ బోవలయున్ - 2:96

బాలకిఁ గొనిపోవలయుఁ బరిణయమునకున్ - 3:42

భూదేవి తప్పు సహింపవలయుదేవ! - 10:145

<u>అనుమతివాక్యాలు:</u> అన్నంత క్రియారూపాలకు ఇచ్చుధాతువుయొక్క క్రియారూపాలను అనుసంధించడం వల్ల అనుమతివాక్యాలు ఏర్పడతాయి. ఈ అనుమత్యర్థంలో 'ఇచ్చు' ప్రయోగించినప్పుడు ప్రధాన క్రియకు కర్త అయినటువంటి నామవాచకం ద్వితీయావిభక్తిలోను ఇచ్చు క్రియకు కర్త అయినటువంటిది ప్రథమావిభక్తిలోనూ ఉంటాయి. భిన్న క్రియలకు భిన్న కర్తలున్న ఈ వాక్యాలను సంశ్లిష్టవాక్యాలుగా భావించవచ్చు. ఈ వాక్యంలోని 'ఇచ్చు' క్రియను దానార్థంలో ఉన్న 'ఇచ్చు' క్రియకన్నా భిన్నంగా గ్రహించాలి.

బుద్ధులు సెప్పటెల్ల నటువోవఁ గనిమ్ము - 4:33

ఈ చనువు చెల్లనిచ్చితి - 6:23

సంగరమవశ్యముఁ జేయఁగనీను - 6:10

మన్మథకళా స్వాతంత్ర్యమానంద స్ఫురణామార్గంబునఁ జెల్లనిచ్చు - 8:23

<u>సామర్థ్యార్థకవాక్యాలు:</u> క్రియల యొక్క అన్నంత రూపాలకు 'వచ్చు' ధాతువుయొక్క క్రియారూపాలను అనుబంధించడంవల్ల ఈ సామర్థ్యార్థకవాక్యాలు ఏర్పడతాయి. ఈ వాక్యాల్లో కర్తృపదం షష్ఠీవిభక్తి ప్రత్యయమైన 'కు' ని చేర్చుకొని ప్రయోగించబడుతుంది.

పోరిలో మనకుఁ బంక్తిమల భుంజెనయుంగవచ్చునే - 5:27

ఎవ్వనికి రణంబునం జెనయవచ్చునె యాతనిన్ - 10:3

అసామర్థ్యార్థంలో మాత్రం అన్నంత క్రియలకు 'నేర్చు' ధాతువుయొక్క వ్యతిరేక క్రియారూపాలను అనుసంధించడం జరుగుతుంది.

ఇరువురు నలవరింప నేరరు రతులన్ - 8:79.

శాపార్థకవాక్యాలు: అతి సామాన్య వాక్యంలోని సమాపక క్రియారూపానికి బహువచనంలో 'చుండ్' అనేది చేర్చడం వల్ల ఈ శాపార్థక వాక్యా ఏర్పడింది.

కల్గుంజుండ్ తక్షణంబు గర్భము మీకున్ - 2:19

హేళన సూచకవాక్యాలు: సామాన్య వాక్యాలకు 'ఁట, ఇసీ' అనే పదకల్పాలను చేర్చడం వల్ల ఈ హేళనసూచక వాక్యాలు ఏర్పడుతున్నాయి.

అతఁడు నీకుం దగు నీ
వాతనికిం దగుదు; మీరలక్కట! దొరయుం
దూతయు నఁట! వచ్చుట యుభ
యాతురతం గలుపి ప్రోవ నఁట! యిది పోలున్ - 4:32

అగుఁగాక యట్లు చేసెద
జగతీపతి పనుపు సేసి చను నీవును; నీ
తెగువ రఘుపతికి నీకుం
దగవఁట! మన నెడిదే యితమ్ముఁడ! చెప్పుమా! 9:21

భయమందితి సీ! - 7:75

ఉత్ప్రేక్షార్థకవాక్యాలు: 'అఁట' అనేది క్రియలకుగాని వేరా ఉత్ప్రేక్ష చేయదల చుకున్న పదాలకుగాని చేర్చడం వల్ల ఈ ఉత్ప్రేక్షార్థక వాక్యాలు ఏర్పడతాయి. ఇందులో మొదటి రకం వాక్యాలను క్రియాసహిత వాక్యాల్లోని ఉత్ప్రేక్షార్థక వాక్యాలుగాను, రెండో రకం వాక్యాలను క్రియారహిత వాక్యాల్లోని ఉత్ప్రేక్షార్థక వాక్యాలుగాను పరిగణించవచ్చు.

క్రియాసహిత వాక్యాల్లోని ఉత్ప్రేక్షార్థకవాక్యాలు:

ఇనను రావణుఁ డఁట రిపుఁ
డాసెలకువ చూచ్చి పొడిచితఁట; పోరను నీ

చే నెత్తురు గాకుండగ
వానిం జంపితట్లు; తగదె వర్ణన సేయన్ — 2:11

క్రియారహితవాక్యాల్లోని ఉద్దేశ్యార్థకవాక్యాలు:

జనకుఁడు తండ్రియు
దశరథ జననాథుఁడు మామయుట్లు; విశాల యశశ్శ్రీ
ధనుఁడగు రాముఁడు పతియుట్లు — 9:42

ప్రశ్నార్థకవాక్యాలు: 'ఒక్కొ/ఒకొ/ఒకో, ఒ' అనేపదకల్పాలను చేర్చడంవల్ల ప్రశ్నార్థక వాక్యాలు ఏర్పడతాయి. ఇవి క్రియలకు చేరితే క్రియాసహితవాక్యాల్లోని ప్రశ్నార్థకవాక్యాలుగాను, పదాలకు చేరితే క్రియారహితవాక్యాల్లోని ప్రశ్నార్థకవాక్యాలు గాను భావించాలి.

I యక్షసత్తముఁ డొకరుండు దక్క నారుఁదాల్ప దొకో — 4:81

II a. అమరనగంబు నెచ్చెలులా! హైమవతీమనసుంగొండ
విద్యుమలాకొ, రోహణాచలము ననదలుఁదమ్ములు నాకొ — 1:58

b. అటమీఁద వారి చరిత మెట్లొకొ — 3:87

జాగరూకతా సూచకవాక్యాలు: వాక్యానికి చివర 'సుమ్మీ' అనేది చేరడంవల్ల జాగరూకతా సూచకవాక్యాలు ఏర్పడుతున్నాయి.

త్రిలోకోత్తుంగ చరిత్రుఁడు శర్వద
భంగుండగు పంక్తివదను భగినిం జుమ్మీ — 1:74.

సందేహార్థకవాక్యాలు: సామాన్యవాక్యాలకు చివర 'ఒక్కొ/ఒకో, ఓ' అనేపదకల్పాలు చేరడంవల్ల ఈ వాక్యాలు ఏర్పడుతున్నాయి. క్రియాసహితవాక్యాలకు ఈ పదకల్పాలు చేరడంవల్ల క్రియాసహిత సందేహార్థకవాక్యాలు, క్రియారహితవాక్యాలకు చేరడంవల్ల క్రియారహిత సందేహార్థకవాక్యాలు ఏర్పడతాయి

ఒక్కొ:

రూపగుణంబులందు ననురూపతగల్గువరుండు దీనికింజేపడు నాక్కొ - 3:41

పుత్రులఁ బ్రసిద్ధులఁ బుట్టఁగాంచు నాక్కొ - 3:41

ఇవ్విధి కోపమునకు నుపశమంబెల్ల సేయుదునాక్కొ - 7:61

ఒకో: మానుమంటనకు వారికింగల యంతరమే కాలఁది మొకో - 7:97

ఇతఁడెటు సెప్పనాకో - 8:104

ఓ: నన్నుదశకంఠకలాంతకుఁడెగ్గవచ్చెనో - 9:10

నేరముగల్గెనో - 9:11

ఒకా:

అజువరమే మిగఁదలఁచితొకా - 4:38

ఒక్కొ:

నిక్కమగనిది చీకటి మొక్కొ - 6:39

నిరాదరణార్థక వాక్యాలు: నిశ్చయార్థక వాక్యాలకు 'పోవు' ధాతువు యొక్క ఆజ్ఞార్థక ఏకవచన క్రియారూపాలైన 'పో, పొమ్ము' అనే వాటిని చేర్చడం వల్ల ఈ నిరాదరణార్థక వాక్యాలు ఏర్పడుతున్నాయి.

ఎటుఁ బోమెదో పొమ్ము - 4:98

పో! పో! మతిలేదు - 5:16

గుణాభాగివి! పో - 6:72

లోకము వారి మెచ్చునకు లోలవిలో వనఁ బాటువై చిలింబో - 9:91

ఒక్కొసారి 'పొమ్ము' అనేది సామాన్య వాక్యానికి చేరడం వల్ల నిశ్చయార్థక వాక్యాలు ఏర్పడతాయి[3].

వీఁడొకండెరయుగుఁ బొమ్ము నాకు - 10:14

అల్లునిఁ గళ్యాణగుణోత్తరుం బడయుకెల్లింబోవఁ బొమ్ము - 3:43

కొంకుఁ బాపగావలయుఁ బొమ్ము - 8:101

రెండో రకం నిరాదరణార్థక వాక్యాలు కూడా ఉన్నాయి. ఇవి కర్తృ పదం హ్రస్వంతో మొదలైతే ఆ కర్తృపదాద్యక్షరానికి 'గి'ని, దీర్ఘంతో ప్రారంభమైతే 'గీ'ని ఆదేశం చేసి ఆ కర్తృపదాన్ని వెనువెంటనే పునరుక్తం చేయడంవల్ల ఏర్పడతాయి.

వాలింగీలియు వాయుపుత్త్రు సరియే - 7:99

నిషేధార్థక వాక్యాలు: ధాతువుల యొక్క అనంతర రూపాలకి 'వలదు/ వలవదు, కూడదు' అనే వ్యతిరేక క్రియారూపాలను అనుసంధించడం వల్ల నిషేధార్థక వాక్యాలు ఏర్పడతాయి.

మీరిచటికి రావలదు - 2:19

దీనికి సంభ్రమంబుమై నిత్తలకేఁగుదేవలవదు - 6:147

లోకవంద్యుఁ, వేదవేద్యుఁ వరదుఁ బరమ ననుపమాను

నచల నవ్యయు హరిఁ జెడనాడఁగూడదు - 5:11

వ్యతిరేకార్థక వాక్యాలు: వ్యతిరేక క్రియలు ఎలా ఏర్పడతాయో 'క్రియా రూపవిజ్ఞానం' అనే ప్రకరణంలో చర్చించబడింది. (చూడు. పుట. 244-24 ఆ వ్యతిరేక క్రియలు చేరడం వల్ల ఏర్పడిన సామాన్య వాక్యాలను వ్యతిరేకార్థక వాక్యాలు అంటారు.

శృంగారంబు నలంగదేమియును - 1:43

శవము ముట్టను - 4:88

వీరుండెవ్వఁడు నెందు లేఁడు - 5:24

నాకునవి వేడ్కం జేయవు - 5:37

వానికిం బరువము గాదు - 6:83

దేవఖచరాది జాతులచే వానికిఁ జావు లేదు - 6:84

ఎందు సావద్యులు లేరు - 8:14

ఘట్టి దుర్వారమనోవ్యథం బారయు వాఁడవ్వు గావు - 9:11

కిలార్థకవాక్యాలు: నిశ్చయార్థక వాక్యాలకు 'కాక, కదా/ కదయ్యా, కదె/ కదే/ కాదే[4]' అనే పదకల్పాలను చేర్చడం వల్ల ఈ కిలార్థకవాక్యాలు ఏర్పడతాయి. ఈ వాక్యాలు క్రియాసహిత క్రియారహిత వాక్యాలు రెంటిలోను ఉంటాయి.

1. ఎఱుగవు గాక భోగంబుల కెల్లను నెచ్చెలి జవ్వనంబు - 5:14
2. కన్యాత్వమె నాకు లేదు గదా - 6:16
3. నేనక్కట నీకుఁ గోడలు గదయ్యా - 6:63
4. వదగడు వాడి గదే నీకు రాఘవకుల ప్రవరా - 10:129

కర్మణి వాక్యాలు: కర్మణి వాక్యాలు ద్రావిడ భాషలకు స్వతస్సిద్ధాలు కావు. ఆర్య భాషల ప్రభావం వల్ల తెలుగులో ఏర్పడిన ప్రయోగాలివి. ప్రాచీన నవ్యయ భాషలో ఇలాంటి ప్రయోగాలు చాల తక్కువ. అయితే నవ్యయ భాషలో మాత్రం కర్మణ్యార్థకప్రయోగాలు చాలానే ఉన్నాయి. ఈ కర్మణి ప్రయోగాలు క్రియ యొక్క అనన్తరరూపాలకు 'పడు' ధాతువుని చేర్చడం వల్ల ఏర్పడతాయి. తిక్కన నిర్వచనోత్తర రామాయణంలో ఈ క్రింది ప్రయోగం ఒక్కటే కనబడుతుంది.

వీరులనఁ గొందఱిమ్మహి వినఁగఁ బడిరి - 7:127

ప్రశ్నార్థకవాక్యాలు: ప్రశ్నార్థకవాక్యాలు రెండురకాలు. 1. విశేషవిషయాపేక్షకాలు. 2. విశేష విషయ నిరపేక్షకాలు. విశేష విషయాపేక్షకాలు ప్రత్యేకార్థకపదం ద్వారావ్యక్తమవుతాయి. ఈ రకమైన ప్రశ్నార్థకవాక్యాలు ఎప్పుడు, ఎన్నయి, ఏల, ఎవ్వరు, ఏమి, ఏటికి, ఎట్లు, ఎట్టి మొదలైన ప్రశ్నార్థక శబ్దాల వల్ల ఏర్పడతాయి. విశేష విషయ నిరపేక్షక ప్రశ్నార్థకవాక్యాలు వాక్యాంతంలో 'ఏ, ఏ' అనేవాటిని చేర్చడంవల్ల ఏర్పడతాయి. ఇవి క్రియారహిత, క్రియాసహితవాక్యాలు రెండింటిలోను చేరతాయి. క్రియాసహితవాక్యాల్లో ఈ ప్రశ్నార్థకపదాలు సాధారణంగా క్రియకు సన్నిహితంగా వస్తాయి.

విశేషవిషయాపేక్షకాలు:

నాకుం జెప్పగానేల? – 2:89

వీరుం డెవ్వఁడు? – 5:24

ఎవ్వతెవు నీవు? – 6:59

రాకకుం గారణమేమి? – 6:82

వరణుం డెక్కడ నున్నవాఁడు? – 5:81

ఏమని యుగ్గడింతున్? – 9:53

ఎవ్విధిఁ గావించె? – 5:23

విశేషవిషయ నిరపేక్షకాలు:

సూరుల కివ్విధమింపుఁ బెంపదే? – 1:14

ఆక్కి భూవిభుఁడు సామర్థ్యంబు చెల్లింపఁడే? – 1:34

ఇతని మహా సంపద సూచితే? – 3:60

అట్టి ప్రతీకారము గల్గునె? – 4:65

వారల తోడి వైరమౌచిత్య విహీనమే? – 3:97

అర్జునుఁడు గేవలుఁడే? – 7:52

రఘురాము తమ్ముఁడవె? – 10:17

రామావనీనాథు తమ్ములకు నట్టి యపౌరుష వర్త్తమేతె?
– 10:11

కొన్ని ప్రశ్నార్థక వాక్యాల్లో సమాపకక్రియస్థానే కృదంతరూపాలను వాడటం ఒక విశేషం.

ఎందుండి రాక యిక్కడికి? – 7:89

ఎందులకుం బోక? – 7:89

ఎచటనుండి రాక? – 3:49

క్రియారహితవాక్యాలు: క్రియారహితవాక్యాల్లో కొన్ని సహజంగానే క్రియలు లేని వాక్యాలు. మరి కొన్ని క్రియ లోపించిన వాక్యాలు ఉంటాయి. సహజంగా క్రియ లేని వాక్యాల్లో రెండు నామబంధాలు ఉంటాయి. అందులో ఒకటి ఉద్దేశ్యం. ఇంకోటి విధేయం. ఉద్దేశ్య విధేయ నామాలు రెండూ ఏకవస్తు బోధకాలు. ఉద్దేశ్య నామాలు ఏ నామమైనా కావచ్చు. సర్వనామాలు కూడ కావచ్చు. విధేయ నామాలు సిద్ధనామాలు. విశేష్యాల నుంచి సాధించిన నామాలు ఉంటాయి. విధేయ నామాలు ఉద్దేశ్య నామాలను గురించి ఏదో ఒక విశేష్యాన్ని బోధిస్తాయి. ఉద్దేశ్య విధేయ నామాలు రెండూ విశేషణ పదపూర్వకాలై కూడ ఉండవచ్చు. ఈ క్రింది వాక్యాలు క్రియారహిత వాక్యాలకు ఉదాహరణాలు. ఇలాంటి వాటిని సమీకరణ వాక్యాలు (Equative sentences) అంటారు.

1. తండ్రు లంబౌలస్త్యులు - 4:9
2. నాకుం బ్రపితామహుండా లోక పితామహుండు - 4:9
3. ఇది యూరశ నివాసదేశము - 4:82
4. ధనదు డగ్రజుండు - 3:94.

విధేయ నామంలో విశేషణాలున్నప్పుడు విశేషణాల తరువాత ఉన్న నామాలను లోపింప చేయవచ్చు. అయితే విధేయపదబంధం విశేషణాలను యథాతథంగా సహించ లేదు. కనుక లోపించిన నామానికి సరిపోయే లింగవచన బోధక ప్రత్యయాలు చేర్చాల్సి ఉంటుంది. ఈ ప్రత్యయాలను సర్వనామావశిష్ట రూపాలుగా భావించవచ్చు. ఒక్కొసారి ప్రథమ పురుష సర్వనామాలు యథాతథంగా కూడ చేరతాయి.

దోషమిట్టిది - 6:6 ← దోషము ఇటువంటి దోషము
ఈ రాజ్యసంపదున్నతి మీరిచ్చిన యదియు - 8:113. ← ఈ రాజ్యసంపదున్నతి మీరిచ్చిన రాజ్యసంపదున్నతియు.

ఇట్టివి దైవ చేష్టితములు – 9:74 ← ఇట్లాంటి కష్టములు దైవచేష్టితము

ఈ సందర్భము వీరలు సేసిన యది – 10:124. ← ఈ సందర్భము వీరలు సేసిన సందర్భము.

ఈ క్రియారహిత వాక్యాలు ఉత్తమ మధ్యమ పురుషబోధకాలు కూడ కావచ్చు. అలాంటప్పుడు విధేయ నామం పురుష వచన భేదాన్నిబట్టి తద్బోధక ప్రత్యయాన్ని గ్రహిస్తుంది. ఉత్తమ పురుష ఏకవచన బహువచన ప్రత్యయాలు 'ను, ము' మధ్యమ పురుష ఏకబహువచనప్రత్యయాలు 'వు, రు'. 'ను, ము, వు' అనే ప్రత్యయాలు ఇకారాంతాలమీద 'ని, మి, వి' గా మారతాయి.

<u>ఉత్తమపురుష</u>:

ఏను సుమాలి కూఁతురఁ – 3:50

ఏను రావణుఁడఁ – 6:62

ఏను బుష్పకంబఁ – 8:3

మయు నామధేయుఁడన్ – 4:5

మేము వీరశిష్యులము – 10:124

అంతనుండి యునీతోడ నరిగి యున్న వారమే ము – 10:130

<u>మధ్యమపురుష</u>:

లంకాపురపతివి నీవ – 3:98

నాఁడగ్నిలోనఁ ద్రోచినవాఁడవు – 10:129

మీర విపత్సంతారకులు – 8:113

చుట్టంబులు మీర – 8:113

ప్రాధాన్య వివక్షననుసరించి ఉద్దేశ్య విధేయ నామాలు వ్యత్యస్తమవుతాయి.

అనింద్యుఁడు వీఁడు – 9:54

లంకాపురపతివి నీవ – 3:98.

క్రియారహిత వాక్యాలలో విధేయాలుగా వచ్చిన కొన్ని విశేషణాలు నామాలుగా మారకుండానే ప్రయుక్తమయ్యేవి కూడ ఉన్నాయి. అట్లాంటి విశేషణాలను ఇంతకు ముందు ఉదాహరించిన వాటికన్నా భిన్నంగా గ్రహించాల్సి ఉంటుంది.

వేళక్కురము - 3:52

విభక్తి సంబంధ వాక్యాలు: 'కంటె' అనే విభక్తి ప్రత్యయం మధ్యలో చేరడం వల్ల నిర్ధారణార్థక వాక్యాలు ఏర్పడతాయి.[7]

సడికంటెఁ జావ మేలు - 8:119

కొన్ని క్రియారహిత వాక్యాలు సంబంధబోధకాలుగా కన్పిస్తాయి. వీటిలో సంబంధాన్ని సూచించే ప్రత్యయం 'కు'.

1. మాకునెల్లఁ బ్రభువ వీవ - 3:98
2. నాకుం బ్రపితామహుఁడా లోకపితామహుఁడు - 4:9
3. తపములకెల్లఁ దానఫలదాత - 5:12
4. నేనకట నీకుఁ గోడలు గదయ్య - 6:63
5. నాకు ఘోర విపత్సంతారకులు - 8:113
6. సముద్యత్కీర్తి శ్రీరామచంద్రునకేఁ దమ్ముఁడ - 10:16
7. త్రిపురికధిపతి రఘుకుల దీపకుఁడు - 1:64

పై ఉదాహరణలలోని 4వ దానిలో 'అవు' అనే క్రియ లోపించింది. 'రంభ' రావణునికి వరసకు కోడలు. కాని సొంత కోడలు కాదు. అందుచేత అక్కడ ఖచ్చితంగా 'అగుదును' అనే క్రియ ఉండాలి. కాని క్రియ లోపించి క్రియారహిత వాక్యమేర్పడింది. మిగిలిన ఉదాహరణల్లో 'అవు' అనే క్రియను కనుక చేరిస్తే అర్థం మారుతుంది. ఉదాహరణకు 'సముద్యత్కీర్తి శ్రీరామచంద్రునకేఁ దమ్ముఁడ' అన్నప్పుడు 'అవు' క్రియారూపాన్ని కనుక చేర్చినట్లయితే 'నేను' శ్రీరామునికి సొంత తమ్ముణ్ణి

కాదు. వరసకు తమ్ముడనవుతాను అనే అర్థం వస్తుంది. ఈ భేదం తెలుగు వారి చుట్టరికపు పద్ధతివలన ఏర్పడిందని చెప్పవచ్చు.

ఈ క్రింది వాక్యంలో కర్తృపద నిర్ణయం కష్టం. అయితే ఉద్దేశ్య పదం సాధారణంగా పదాదిన వస్తుంది. కాబట్టి ఈ మొదటి పదాన్ని ఉద్దేశ్యంగా గుర్తించటం సులభమే. అయితే ఈ క్రింది ఉదాహరణలో కర్తృపదం 'మేము' అని ప్రథమా విభక్త్యంతంగా ఉండవలసియుండగా అది 'కు' అనే విభక్తిని చేర్చుకొని 'మాకు' అని షష్ఠ్యంతంగా ప్రయోగించబడింది.

మాకు నేమమే - 2:8

కొన్ని వాక్యాలు సహజంగా క్రియలేనివి. కొన్ని క్రియలోపించినవి. సాధారణంగా క్రియారహిత వాక్యాల్లో కాలబోధ ఉండదు. అవే క్రియారహిత వాక్యాలకు 'అగు' ధాతువు యొక్క క్రియారూపాలను అనుబంధించడం వల్ల కాలబోధ ఏర్పడుతుంది. ఈ విషయాలు కింది I, II లలోని ఉదాహరణలను పరిశీలిస్తే స్పష్టమవుతాయి.

I మద్దత్త వరానుభావంబున దానవనాథుండవధ్యుఁడు - 5:65

II a. భవద్వరంబునఁ గవాటార్థుఁడ నైతిని - 10:7

b. ఘనుఁడనైతిఁ ద్రిలోకపూజితా - 10:125

c. మర్త్యులటుమున్న వీరులమర్త్యులైరి - 5:40

**సంశ్లిష్ట వాక్యాలు:** ఒక ప్రధాన వాక్యానికి కొన్ని ఉపవాక్యాలు చేరడంవల్ల ఈ సంశ్లిష్ట వాక్యాలు ఏర్పడుతున్నాయి. సంశ్లిష్ట వాక్యాల్లో ప్రధాన వాక్యం క్రియా సహితమైతే ఒకటికన్నా ఎక్కువ క్రియలను గుర్తుపట్టవచ్చు. ఉపవాక్యాల్లో క్రియ సాధారణంగా అసమాపక క్రియ అయి ఉంటుంది. మరికొన్నింటిలో క్రియ భావార్థక నామంగాని, క్రియాజన్య విశేషణంగాని ఉంటుంది. ఈ చెప్పిన క్రియారూపాల్లో పురుషబోధ ఉండదు. అసమాపక క్రియల్లో అయినా వ్యాపారం జరిగే తీరును గురించే ఉంటుంది. కాలబోధ ప్రధాన క్రియను అనుసరించి

ఉంటుంది. అయితే క్రియాజన్య విశేషణాల్లో మాత్రం కాలబోధ ఉంటుంది ఈ క్రియలన్నింటికీ వ్యతిరేక రూపాలు కూడ ఉంటాయి. 'అని'తో ప్రయోగించే అనుకరణాల్లోను, పరోక్ష ప్రశ్నల్లోను ఉపవాక్యంలో కూడ సమాపక క్రియే ఉంటుంది. ప్రధాన వాక్యాన్ని గర్భ వాక్యంగాను ఉపవాక్యాన్ని గర్భ వాక్యంగాను భాషాశాస్త్రంలో వ్యవహరిస్తారు.

అసమాపక క్రియలు:

క్త్వార్థం: తెలుగుభాషలో ప్రధాన క్రియకంటే ముందు జరిగిన వ్యాపారాన్ని బోధించడానికి వాడే అసమాపక క్రియారూపానికి క్త్వార్థకమని పేరు. ఈ క్త్వార్థక రూపం ధాతువుకి 'ఇ' అనే ప్రత్యయాన్ని చేర్చడం వల్ల ఏర్పడుతుంది. క్రియాంత భాషల్లో అసమాపక క్రియలన్నీ ప్రధాన క్రియకు పూర్వమే ఉంటాయి. ఈ క్త్వార్థక క్రియ చాలా రకాలైన అర్థాల్లో వాడబడుతుంది.

I ముందు జరిగిన వ్యాపారాలను బోధించడానికి ఈ క్త్వార్థక క్రియ వాడబడుతుంది.

a. కమలాసనుండు వాసవాదులు వెంటఁ గంద వరములొసఁగి
మునులు గొలువ నిజావాసమునకుఁ జనియె - 2:72

b. గోకర్ణమునకుఁ జని యనుజన్ములుఁ దాను నెదల నజుని నిలిపి
తపం బొనరించిరి - 3:62

II ఈ క్త్వార్థక క్రియ ఒక్కొసారి రీత్యర్థాన్ని బోధిస్తుంది.

క్రమ్మి పైఁ దొరఁగెడు కౌముది తోయంబు
సొంపునఁ దమువ్రునఁ జూర్కి చూర్కి
పచరించు చంద్రాతపంబు కొలువలలో
నర్థంబుగా నిల్చి యూఁగి యూఁగి
వెల్లువ పెల్లు సూపెడు సాంద్ర చంద్రికా
పూరంబు గని మదిఁ బొంగి పొంగి

మిన్నులతోఁ రాయు వెన్నెలకరడుల

నెఱకలు సడలించి యూఁది యూఁది

చెలఁగి చెలఁగి మలఁగి మలఁగి యల్లల్లన

త్రోలి కాలి బిట్టు తూలి తూలి

సమదవృత్తిఁ గేలి సలిపెఁ జకోర చ

యంబు దమ మయంబుగాఁగ - 6:48

b. మావిలేమొకల మవ్వంపుఁ జివలఁ

జెన్నొందఁ బెండ్లిండ్లు సేసి చేసి

పలు వెఱంగుల క్రొవ్విరుల సేర్పు వాటించి

తొడవులు గావించి తొడివి తొడివి

పడఁతులఁ బ్రియులఁగా భావించి పొదరిండ్ల

నికరులు గాఁ జేసి మేఁగి మేఁగి

చిట్టుపల్ నెఱయని చిలుకబోదలఁ బట్టి

తెచ్చి బిడ్డలుగఁ జన్నిచ్చి యిచ్చి

బాదివి పుప్పొళ్ళ సల్లియుఁ బువ్వుఁదేని

యలఁ బదంపడి తడిపియు నవవసంత

మాడి యాడి యుద్యాన విహారలీల

సలిపి రంభోరువా వనవెలయు మిగుల - 8:35

c. వాయుదేవుఁడున్ సలిలకణార్ద్రితంగరణజాలము వేఁడిమి

దాఁకకుండ సేవలను దానమై పొదివి వచ్చెఁ దనూభవున్ - 7:102

III ఈ క్త్వార్థకక్రియ ఒక్కొక్కప్పుడు ప్రధానక్రియకు హేత్వర్థకం కూడ అవుతుంది.

a. ఏడ్తెఱబ్రేసిన మోము దాఁకి తిరిగ గరుడి - 3:27

b. మును సురాసుర సంగ్రామమున రథంబు
గడపి విభుచేత వరములు గన్న కైక
యడుగ నరపతి పంపంగ నక్కుమారుఁ
డరిగెఁ గాననమునఁ దపమాచరింప – 1:70

IV ఈ క్త్వార్థక క్రియ కొన్ని చోట్ల 'యోగపద్యం'లో ప్రయోగించబడుతుంది.

a. అమరనగంబు చేరువ నియంత్రిత నిర్ఝల చిత్తవర్తియై
సమదమసత్త్వశాలి యనఁ జాలి, తపంబొనరించు చుండి కాం
చె మనుజదేవ కింపురుష సిద్ధ వియచ్చర కన్యకా నికాయమున్ – 2:18

b. అత్తఱి వారిఁ జూచి కరుణార్ద్రత నిట్లనియెన్ విరించి – 2:70

c. ఏను రావణుఁడ, బాహుబలంబున నింద్రు వీటిపై నడచుచు
నుండి యున్నగమునన్ విడియించితి సేన – 6:62

V ఈ క్త్వార్థక క్రియలు ద్విరుక్తినొంది వీప్సార్థంలో ప్రయోగించబడతాయి.

a. చని చని యుచ్ఛ్రితమున జి
క్కనాకో తారకములనఁ బ్రకీర్ణరుచులఁ ద
ద్ఘన వప్ర ప్రాగ్భాగం
బున ఖచితములైన వజ్రములు చెలువొందున్ – 1:47

b. పలుమఱుఁ గనికని మొకమల్లి
మెలఁతలతో నిట్టులనియె – 2:19

VI వ్యతిరేక క్త్వార్థక క్రియలు ధాతువుకి 'అక' అనేది చేర్చడం వల్ల ఏర్పడతాయి. ఈ వ్యతిరేక క్త్వార్థక క్రియలు 'కర్తృస్థితి, హేత్వర్థం' అనే రెండర్థాల్లోనూ ప్రయోగించబడతాయి.

కర్తృస్థితి:-

a. అతఁడు పొచ్చెము సేయక సమ్మతించి సంభావన సేయున్ – 8:8

b. తనుగెంపు గడచని దళములు సడలఁ బువ్వులు గోయక తాలఁగనెత్తి – 8:38

c. ఒసఁగిన యక్కుమారులవి యొల్లక పల్కెరి - 10:122

d. సతిల కేళికి నాలసియు నాలయకిల్లు
ప్రాణవల్లభుమాఁదికిఁ బ్రాఁకి వేడ్క
వలపు యలపు మైఁ బెనఁగొన నలనియుండ
నిలిచి విహరించుచుండె నన్నెలనవదన - 8:54

హేత్వర్థ:

a. తనకొలఁది యెఱుంగక యా
దనుజుఁడు వనితావినోదతత్పరుఁడు నన్నుంజైనసెన్ - 7:60

b. అలవి యెఱుంగ నేరక దశాస్యుఁడు లోకము తొడిఁవానిగాఁ
దలఁచి జితాఖిలాధ్యుఁడుఁ గదా యనినచ్చి, కడంగి వచ్చి
సంకటియకుఁ జొచ్చె ...... 7:65

c. శ్రీతని యాటోపము నోర్వఁజాలక, విజితస్వాంతుఁడై పాఱినన్ - 7:106

d. తనుఁబాయఁజాలకుండఁగ
వెనుఁబడుట యెఱింగి ధరణీ విభుండొరునె
మ్మనము మఱుఁగుచుండఁగ "ని
వ్వనటకుఁ బనిమెయి" యనిన వారతిభక్తిన్ - 7:157

శత్రర్థకం: ఏకకర్తృకంగా ఏకకాలంలో జరిగే వ్యాపారాలను బోధించడానికి ఈ శత్రర్థకక్రియలు వాడబడతాయి. ధాతువుకి 'చున్' అనే ప్రత్యయాన్ని చేర్చడం వల్ల ఈ శత్రర్థక క్రియలు ఏర్పడతాయి.

a. పూర్వమున యనుదాన; మాదర్పమడఁప
నసురతిప్పుడు వచ్చెదరనుచుఁ గోప
మునఁ గడంగి జనస్థానమున కునేఁగి
యనుజుఁడగు ఖరుతోడఁ జెప్పిన నతండు - 1:75

ఇను నరదము ముందట వెను

వెనుకకు వెసఁ జనుచు శబ్ద విద్యాధ్యయనం

బానరించె నాతఁ డొజ్జగ - 7:128

ఈ శత్రర్థకక్రియలు ప్రధానక్రియకు కొన్నిచోట్ల రీతిబోధక విశేషణాలుగా కూడ వాడబడుతున్నాయి.

వెలవెలఁ బారుచుఁ గొంకుచుఁ

దలరుచు నడఁ దొట్రుపడుచుఁ దలఁకుచుఁ దనలోఁ

బలుకుచు నెడనెడ నిలుచుచు

నలకూబరుకడకు నింతి నలఁగుచుఁ జనియెన్ -6:76

ఈ శత్రర్థక క్రియ ఒక్కొసారి ప్రధానక్రియకు హేత్వర్థకమవుతుంది.

a. ఎగచి కానిపోయి కపిదివిజేంద్రు దంతి

వెనుక సారనంటఁ దఱిమిన మనము లూన

మెచ్చియును, దన చేసిన మేర తప్పు

నని తలంచుచు మదురోషుఁడై యతఁడు - 7:107

భాసురమగు వజ్రంబున

వ్రేసిన ............... 7:108

<u>చేదర్థకం</u>: 'ఇనన్, అన్, ఏనిన్' అనేవి చేదర్థకప్రత్యయాలు. ధాతువుకి 'ఇనన్, అన్' అనేవి చేరి చేదర్థకాలు ఏర్పడతాయి. 'ఏనిన్' అనేది సమాపకక్రియలకు, క్రియారహిత వాక్యాల్లోని పదాలకు భూతకాలిక క్రియా విశేషణాలకు చేరడంవల్ల చేదర్థకాలు ఏర్పడతాయి. ప్రధానవాక్యాల్లోని భావం ఉపవాక్యాల మీద ఆధారపడ్డట్టుగా చేదర్థకవాక్యాల్లో భావించబడుతుంది. ఉపవాక్యంలో చేదర్థక క్రియ ఉన్నప్పుడు ప్రధాన వాక్యంలో భవిష్యద్బోధక క్రియ ఉండటం సాధారణంగా జరుగుతుంది.

ఇనన్:

నను( జూచిన( గలుగుం జుండి లక్షణంబు గర్భము మాకున్ - 2:19

ఇంక( దశకంధరు( డెవ్వతెనైన నేత్రమంబున( బయిపడ్డ నప్పు
మాలి( బొందు( గలండు - 6:77

ఒడల్ సడిమిన( బాలువచ్చున్ - 9:22

వాం(డాత్మ శక్తి జుష్టు( డై యాలోకంబులగెల్తునేననిన మాటొందుం
గలండే( - 7:77

ఏనిన్: ఆత( డిట వచ్చెనేని నదియు మ్యేడున్ - 2:95

నా విక్రమమున వెలవెట్టెదేని( గార్యమ్ము సేయుము నాకు శాశ్వ
తంబగు నమరత్వంబు - 7:6

లోకములన్నియు( గావ సుమీ నాకు బొంకు గల్గిన మేనిన్ - 5:66.

వీర లెవ్వరో విన( గావలయున్ గూఢపథము గా(దగనేనిన్ - 10:126

ఈ 'ఏనిన్' అనేది క్రియారహిత ఉపవాక్యాలకు కూడా చేరుతుంది.

విధర్మ వర్తి నిమ్మైనిన్ షుచినేని నాకులమునన్ దివ్యావతారం
దొకండున పాయుండుదయంబు సేసి భువనంబానందముం బొంద
నెందున వద్యంబగు నీ శ్రోదశకమ్ముం దున్నాడు వా(డుద్ధతిన్ - 5:3

పంక్తిముఖుండ వేని నేనక్కడు నీకు( గోడల( గదయ్యా - 6:63

ఆన్: మారాక్రోశముం జేయ( బర్వత మేనిష్ట చలంబునం బెటికెదన్ - 4:89

ప్రధాన వాక్యంలో భూతకాలిక వ్యాపార పరిసమాప్తిని సూచించే సమాపక క్రియ ఉన్నప్పుడు చేదర్థక క్రియ సతిసప్తమ్యర్థాన్ని కాని హేత్వర్థాన్ని కాని సూచిస్తుంది.

సతిసప్తమి:

కాంచె మనుజదేవ కింపురుష సిద్ధ విద్యాధర కన్యకా
నికాయము( దనయాశ్రమ స్థలి యుపాంతము నవ్విహారింప
వచ్చినన్ - 2:18

మొనలు గలంగినంగని, సముద్ధతవాత్తనదచ్చి, వెనుదనిడి
నిలిచె దానవేశ్వరుఁడు - 3:13
పంక్తిముఖుండు మనంబునన్ మురంబాదవఁగ నిర్వికార
మునమున్న శరంబును గోయఁ జూచినన్ వదన చతుష్ట
యంబులర వారిజ సంభవుఁడేఁగుదెంచి - 3:67

హాస్యరసం:

ఇతండు ద్రోచినఁ బెరిఁగి వికారత వేషమై మొత్తకాని పోవ
రోషమెత్తి యుక్కుమారుఁడు వెసఁ గోసె ముక్కు సెవులు - 1:73
సారథి వక్ష నశ్వములు సంచలితంబెనఁ గాడి యూర్చినన్ - 3:25
గిరిపైఁబడు తీవ్రాశని చాడ్పున వక్షోదేశంబునఁ బడిన
నాచ్చి ధరాతి వాటించెన్ - 3:29

వామపార్శ్వభిగతులగు వారి తేజ
మదరి యద్దెస లూచన మతనికపుడు
పింగళంబైన వారేక పిగళుండ
వనఁగఁ బరఁగుసు జగముల నవిరి ధనదు - 4:35

నను నిమ్మాయి వెట్టెఁ జేసినన్, చిక్కతి - 6:62 and 63.

ఒక్కొసారి యీ చేదర్థకాలు ఇనంతర్యార్థాన్ని కూడ తెలియజేస్తాయి.

ధాత్రీపతి కనుజులతును
నేత్రంబుల బాష్పవారి నిద్రునుడుప నా
రాత్రి యొకభంగిఁ జనినను
మిత్రానందనుఁడు వంతయిగి వినమదిలోన్ - 8:128

అక్కటా కన్యకాత్వమిటులా డిడి పోవనకారణంబ నీ
కెక్కడి చూలువచ్చె? నిది యెవ్వఁడ నెమ్మయిఁ బుట్టె? నన్ననున్
వెక్కిరు మాట దొట్టువడ వెన్నెలఁ బాఱుచుఁ గ్రమ్మకన్నునీ
రక్కపయిన్ వెసం దొరఁగ నామపగలూచన తండ్రి కిల్లునున్ - 2:24.

అసురవరుఁడు కుశలమడిగిన
సుచిత సంభాషణంబు సేసి బంధుభావ
మాదరమున నెఱపి యమ్మునిమానవ
వీతముఁ గోరి యతనికిట్టులనియె - 5:36

అక్లిష్టకననిమిషరిపుఁడట్లు మఱియు నడిగిన నదియున్ - 5:6

ఈ 'ఇనన్, ఏనిన్' అనేవి చేదర్థంలోనే కాకుండా అప్యర్థంలో కూడా వాడబడుతున్నాయి.

భూవలయంబు సంచలతఁ బొందిన వారధి మేర దప్పినన్
దేవనగంబు ప్రాఁతగిలి త్రెళ్ళిన నందొక కీడు గల్గునే! - 8:117

చెడుటకోపక చుట్టము బుద్ధి సెప్పినం జిత్తమునందు నీ సరకు
సేయమి గర్వము గాక కర్జమే! - 4:36.

కేలి మీఁద వేదాదరమించుకైన నలినాయతలోచన మాకు నిత్తువేనిన్ - 8:41

మనకున్ వనటకు నించుకమైనియుఁ బనిగాదు - 9:65

ఇంతవరకు చర్చించిన చేదర్థక వాక్యాలకంటే ఈ కింది వాక్యాలు భిన్నమైనవి. చేదర్థక క్రియలకు 'కాని' అనేది చేరడంవల్ల అవి వ్యతిరేక చేదర్థక క్రియల అర్థాన్నిస్తాయి. ప్రధాన వాక్యాల్లో కూడ క్రియలు వ్యతిరేక సమాపక క్రియలే. ఉప, ప్రధాన వాక్యాలు రెంటిలోను క్రియలు వ్యతిరేకార్థంలో ఉండి వాక్యం మొత్తం మీద (positive meaning)ని ఇస్తాయి. అంటే ఈ వాక్యాల్లోని వ్యతిరేక క్రియలు నిజంగా వ్యతిరేకార్థాన్ని ఇవ్వడం లేదన్నమాట.

కావ్యంబు సరసులైన కవుల చెవులకు నెక్కినఁగాని
నమ్మఁడెందుఁ బరిణతి గలుగు కవీశ్వరుండు - 1:9

అజ్ఞునకి నెల్లభంగుల నిజంబుగ నిప్పు పరీక్షించినంగాని యుక్తి
వాయదు - 8:118

రోఁగి చేఁదయిన మందు ద్రావుం దెవ్వ లంటఁ దాఁకినంగాని

మెఱుంగఁడు – 4:65

ఒక్కోచోట చేదర్థక క్రియకు 'కాక' చేరడంవల్ల కూడ వ్యతిరేక చేదర్థక అర్థం వస్తుంది. ఈ కింది వాక్యంలో 'చొప్పడునే' అనే సమాధాన నిక్షిప్త ప్రశ్నార్థక శబ్దం ఉంది. 'చొప్పడునే' యనగా 'చొప్పడదు' అనే అర్థం చెప్పవచ్చు. అంటే క్రియ వ్యతిరేకార్థంలోని మారిందన్నమాట. అయితే నిజంగా ఈ వ్యతిరేకార్థక క్రియలు వ్యతిరేకార్థకాలు కావు. ఈ రెండు వ్యతిరేకార్థక క్రియలు కలిసి ముందటి వాక్యాల్లోలాగా వాక్యం మొత్తంమీద positive meaning ని ఇస్తాయి.

నానావిధ దేవదుర్దశము మనంబున నొల్లినఁ గాక

రాజ్యలక్ష్మి వైభవంబు చొప్పడునే? – 10:50

క్రియాజన్య విశేషణానికి 'అట్లు' చేరగా ఏర్పడ్డ నామానికి 'అగు' ధాతువు యొక్క చేదర్థక క్రియారూపమైన 'అయినన్' చేరి మరల చేదర్థక మేర్పడుతుంది.

వినుమన్న శపించినట్లయినన్ నిర్మల నిత్యతపః ప్రభావోన్నతి

చెడుగాదె? – 5:19

చేదర్థక క్రియలున్న వాక్యాల్లో ప్రధాన వాక్యస్థానంలో కేవల ప్రశ్నార్థక శబ్దాలు కూడ వస్తాయి.

అని నీకోపక పడ్డనేమి యెఱుఁక దైత్యాధీశ? – 5:31

<u>అన్నంతాలు</u>: ధాతువులకు 'అన్' అనేది చేరడంవల్ల అన్నంతాలు ఏర్పడతాయి. అగు ధాతువు యొక్క అన్నంతరూపం 'కాన్.' ఈ 'కాన్' 'చేరి కన్' అని అవుతుంది. ఇవి కూడ మరల అన్నంత ధాతువుల మీద చేరి అన్నంతాలు ఏర్పడుతున్నాయి. ఈ అన్నంతాలు వివిధ రకాలైన అర్థాల్లో ప్రయోగించబడుతున్నాయి.

సతిసప్తమి:

మునిలోకంబు ప్రశంస సేయ జగముల్ మోదంబు వొందంగ
దుష్టనరానిగ్రహ తత్పరాత్ముఁడగుచున్ సద్వృత్త సంరక్షణం
బున రాగిల్లుచునేతె - 1:24

అప్సరోగణము విహారంబు సల్పఁగఁ
మునిమెఁ బెక్కెంద్ర నందనము నందుఁ
దపములుసేయ మందరకుధరంబులో
మురవడి మునులఁ బల్వరవధించె
నిల నెల్లెడల ననేక భూసురులు యా
గములొనరింపఁ బ్రాణములుగానిమెఁ
దెరువుల నరుగంగ నరికట్టి చంపెనా
బాలవృద్ధంబుగా బహు జనముల ..... 3:78

అన్యచిత్తమై యుండవ నవంగ నెందు నిటులడ్డము వత్తురె? - 6:60

షష్ఠి:

విశ్వంబు వెలుంగఁ జేయుఁగ్ర దివాకరుఁ డమ్మునికుద్భవించె
— 1:18

అరిగెఁ గాననమునఁ దపమాచరింప - 1:70

మీదర్పమడఁప నసురలిప్పుడ వచ్చెదరు - 1:75

'విధము' అనే అర్థంలో:

చేసేతం బాధివేశులందు కాన్గఁ గాశీసింధు తోయంబులం
జైసెన్ - 1:26

ప్రసంగమునఁ దేటపడన్ వినిపించె సీతకోమల తనులీల -
— 1:77.

భావార్థక నామాల స్థానంలో ఒక్కొసారి ఈ అనద్యంతాలు వాడబడతాయి.

వచనము లేకయు వర్ణన రచియింపఁగఁ గొంతవచ్చుఁ బ్రౌఢు
లకు - 1:15

నాని నానా వసన గా ల్పైనఁ వినయాన్ గూరను - 2:13

భవదీయానురాగంబు పెంపుఁ జెప్పఁగనేల
పరివార సన్నిహాచిరుదు గలుగ
వందిప్రియత్వంబు వర్ణింపఁగానేల
పాఠక మిత్రాఖ్య పరఁగుచుండ
సకల విద్యా పరిశ్రమముఁ దెల్పఁగనేల
కవిసార్వభౌమాంక మవనిఁ జెల్ల
సుభగతా మహిమఁ బ్రస్తుతిసేయఁగానేల
మన్మథ నామంబు మహిమ నెగడ ..... 1:35

యత్తదర్థక వాక్యాలు లేదా సంబంధబోధక వాక్యాలు (Relative constructions)

ఈ వాక్యాలు తెలుగు భాషకు సహజమైనవి కావు. ఇవి సంస్కృత భాషా ప్రభావం వల్ల తెలుగులో ఏర్పడ్డాయి. సంస్కృతంలో 'యత్, తత్' అనే శబ్దాలతో ఈ వాక్య రచన జరుగుతుంది. అయితే వీటికి ప్రత్యేకమైన పదాలు తెలుగులో లేవు. కనుక ప్రశ్నార్థక సర్వనామాలను 'యత్' శబ్దం స్థానంలో ఉపవాక్యంలో వాడి దానికనుగుణమైన సూచనార్థక సర్వనామాన్ని 'తత్' శబ్ద స్థానంలో ప్రధాన వాక్యంలో వాడడం వల్ల ఈ సంబంధబోధక వాక్యాలు ఏర్పడతాయి. ఇలాంటి వాక్య రచన నన్నయ[11] భారతంలో ఎక్కువగా ఉండగా నన్నెచోడ[12] ఆ క్కిన భాషల్లో చాల తక్కువయని చెప్పవచ్చు.

ఎవ్వరు - వారు:

ఎవ్వరిం గలసిన వారివారి దెసఁ గల్గు గుణంబు ననుకూలవార్తి - 8:61

ఎవ్వండు - తత్:

ఎవ్వండిన బింబగ్రాహిష్మై యమ్మెడకు ముదము మైనేఁగుదెంచెం?
దదంగంబున ఘూ మద్య్భజధారావాతఁ బాఁపాఁసేయంగ నేవత్తున్
- 7:105.

ఎంత - అంత:

మానుమంతుఁ జూచి "మత్కీ
ర్తనములు భవనముల నెంతదాఁక నడచు నీ
వును నంత కాలమును ని
త్యనువు విడువకుండు" మనుచు దయ చిగురొత్తన్ - 7:154

ఎంత - అదియెల్ల:

మీకెంత బలంబు గూడు నది యెల్లను గూర్పుఁడు - 5:26

ఎట్లు - అట్లు

వారెట్లు చెప్పిరట్ల యెల్ల పనులుఁ జేసి విజయలక్ష్మిఁ జేకొనిరండు - 9:100
నీవల నెట్లట్ల తిరుగు నిఖిల జగములన్ - 8:10

ఎట్టులు - అట్టులు:

నీదు నెమ్మనమున నెట్టులట్టుల సమస్త ధనంబులు వేడ్క నిచ్చెదన్ - 5:124

ఏ - ఆ:

ఏప్రొద్దు శూద్రముని విగ
తప్రాణునిఁ జేసితీవు ధర్మనిరతి నా
విప్రశిశువు చైతన్యము
నా ప్రొద్ద యనూనముగ సమాహితమయ్యెన్ - 10:83

ఏమిగల్గినన్ - కలయంతవట్టు:

ఏమిగల్గినఁ గలయంతవట్టును నకిల్బిషమానస! చెప్పుమేర్పడన్ - 8:99

ఎయ్యది - సర్వనామం స్థానే నామవాచకం:

కావున నెయ్యది పుట్టిన

మీవలనన తెనువయుగుట మీతెఱఁగింపం
గావలయు లోకజననిం
దావాదము తెలుఁగు; వినుఁడు తాత్పర్యమునన్ - 8:114

ఏవి - ఆవి:

ఆతని రక్షణంబున నహర్నిశముండగ సావధానయై
యే తరుపండు లొప్పు నవి యే వనంబునఁ దెచ్చి యిచ్చుచున్
- 7:101

నామీకరణాలు: ఒక వాక్యాన్ని మరో వాక్యంలో నామపదం స్థానంలో ప్రయోగించినప్పుడు కొన్ని మార్పులు జరుగుతాయి. ఆ మార్పులనే నామీకరణ విధానం అంటారు.[13]

విభక్త్యర్థ నామీకరణం: ఒక సామాన్య వాక్యంలో క్రియకు ముందుండే నామ పదాలు భిన్న కారకార్థాలను సూచిస్తాయి. ఆ విభక్తి ప్రత్యయాల ద్వారా వ్యక్తమవుతాయి. ఆ నామాల్లో దేనినైనా ఉద్దేశ్యం చేసి మిగతా వాక్య భాగాన్నంతా విధేయం చేసే పద్ధతిని విభక్త్యర్థ నామీకరణం అంటారు. ఈ ప్రక్రియలో ఉద్దేశ్యం చేయబడిన పదబంధం క్రియ యొక్క పరస్థానానికి జరుగుతుంది. అప్పుడు క్రియ విశేషణరూపంగా మారుతుంది. దీన్నే క్రియాజన్య విశేషణమని అంటారు. క్రియానంతర స్థానానికి జరిగిన పదబంధంలో ఉన్న విభక్తి ప్రత్యయం ఈ ప్రక్రియలో లోపిస్తుంది. అయినా విభక్త్యర్థాన్ని గ్రహించగలుగుతాం. ఇదే ఈ ప్రక్రియలోని విశేషం. ఈ రకంగా నిష్పాదించిన నామబంధాన్ని ఇంకో వాక్యంలో నామంగా ప్రయోగించవచ్చు.

పుట్టిన రామదేవుండు - 1:68 ← రామదేవుండు పుట్టెను.
తలపడ్డ సైన్యములు - 4:47 ← సైన్యములు తలపడెను.

వాక్యంలో ఉద్దేశ్య స్థానంలోకి జరిగే నామానికి విశేషణాలుంటే ఆ నామం విశేషణాలతో సహా ఉద్దేశ్యం స్థానంలోకి మారుతుంది.

కొల్చుచునున్న రావణావరజు విభీషణు - 1:83 ← రావణావరజు విభీషణు కొల్చుచునుండెను.

క్రిక్కిరిసిన చిన్నిచనుఁగవ - 5:14 ← చిన్ని చనుఁగవ క్రిక్కిరిసెను.

ఈ విభక్త్యర్థ నామీకరణాల్లో ఉద్దేశ్యం స్థానంలోకి జరిగిన నామంలోని విభక్తులు లోపిస్తాయని ముందు చెప్పుకున్నాం.

ద్వితీయా విభక్తి ప్రత్యయమైన 'ను' లోపం.

అమ్మునీశ్వరు చెప్పినయాదికావ్యము - 10:43 ← ఆ మునీశ్వరుఁడు ఆదికావ్యమును చెప్పెను.

తృతీయా విభక్తి ప్రత్యయమైన 'తో' లోపం:

మదములు కూడిన నదులు - 1:50 ← నదులు మదములతో కూడినవి.

ప్రాయంబొప్పెడి జవ్వనము - 2:61 ← జవ్వనము ప్రాయంతో ఒప్పుతుంది.

మాన్పు నుపాయము: 6:138 ← ఉపాయముతో మాన్పు

అనుభోక్తకు (experiencer) వచ్చిన 'కు' వర్ణకం నామీకరణంలో లోపిస్తుంది.

మూర్ఛ వచ్చిన మనంబు - 8:109 ← మనంబునకు మూర్ఛ వచ్చెను.

'ప్రయోజనం' లేదా 'నిమిత్తం' అనే అర్థంలో వచ్చిన 'మీద, కు' అనే విభక్తి ప్రత్యయాలు ఈ నామీకరణంలో లోపిస్తాయి.

వచ్చినకార్యము - 4:25 ← కార్యము కొఱకు వచ్చెను

నీవరిగిన దిగ్జయము - 6:7 ← నీవు దిగ్జయమునకు నరిగితివి.

అధికరణార్థంలో వచ్చే సప్తమీ విభక్తి ప్రత్యయమైన 'అందు' ఈ నామీ

కరణంలో లోపిస్తుంది.

దైత్యశ్రేష్ఠులున్న పురము - 2:48 ← దైత్యశ్రేష్ఠుల పురమునందుండిరి.

నీమది వలసిన వరము - 3:71 ← నీవు మదియందు వరమును వలసితివి.

తగుమాటల్ వాడమిన సమయంబు - 8:92 ← సమయంబునందు తగుమాటల్ వాడమెను

వంత మిగిలిన మది - 8:128 ← మదియందు వంత మిగిలినది.

భావార్థక నామీకరణాలు: ధాతువుకి భావార్థంలో 'ట' అనే ప్రత్యయం చేరడం వల్ల ఈ భావార్థక నామాలు ఏర్పడతాయి. కొన్ని సామాన్య వాక్యాలు భావార్థక నామాలుగా నామీకరణం చెంది అవి ఇంకో వాక్యంలో నామంగా వాడబడతాయి.

నీవును బ్రియంబున నిచ్చోటకేఁగుదెంచుటెల్ల మునగు - 3:52 ← నీవును బ్రియంబున నిచ్చోటకేఁగుదెంచితివి.

దనుజులలోఁ బుట్టి నీవు ధర్మంబు మనంబునఁ గోరుట యరుదు - 3:76 ← దనుజులలోఁ బుట్టి నీవు ధర్మంబు మనంబునఁ గోరితివి -

నినుఁ బుట్టుట కల్గినవాఁడు - 8:135 ← నినుఁ బుట్టెను.

కొన్ని సామాన్య వాక్యాలు భావార్థక నామాలుగా నామీకరణం చెంది అవి ప్రధాన వాక్యాల్లో కర్త పదాలుగా వాడబడతాయి.

కథాప్రచయముఁ బద్యములన పొందు చిత్రంబుగఁ జెప్పుటార్యులొప్పిదమనరే? - 1:15 (కథాప్రచయముఁ బద్యములన పొందుచిత్రంబుగ చెప్పుదును. దానిని ఆర్యులొప్పిదమనరే)

ఇవ్విధమున శంభుఁ డవ్విభీషణుఁ బ్రీతుఁ
జేసి కుంభకర్ణుఁ జేరఁ బిలువఁ

దలఁచుటెఱిఁగి దేవతలు 'దేవ! విన్న
పము వధరింపుఁడు ............ 3:77 (ఇవ్విధమున శంభుఁ
డు విభీషణుఁ బ్రీతుఁ జేసి కుంభకర్ణుఁ జేరఁ బిలువఁ దలచెను.
దానినెఱిఁగి దేవతలు .....)

మునిజనమెల్ల దుర్దశల ముచ్చిరియుండుటఁ జూచి - 4:29 (మునిజన
మెల్ల దుర్దశల ముచ్చిరియుండిరి. దానిఁ జూచి)

ప్రధాన ఉపవాక్యాల్లోని కర్తలు ఒకటే అయినప్పుడు భావార్థక
నామాలకు లక్ష్యార్థంలో కు చేరుతుంది.

మనుమనుపతి సుభగుఁ గావించుటకు సమర్థుఁ కుఁ డనైతి - 1:4
పడఁతుల నెఱివేఁగుఁ బాలిండ్లు వెడదోఁపలిలఁ బుట్టెదలు దూలించుటకును
దెబువలఘ్ఁ తలు మెఱయంగ నాటుమై నడరిన మురుఁ జెమటార్చుటకును
మెలఁతల చెక్కుల మెఱుఁగు వింతఁగ నవతంసమంజరులు గదల్చుటకును
గొమ్మల యళికదేశమ్ములఁ గ్రొత్త చెమ్మటలయఁ గుంతలములఁ దెలచుటకును
విటకుమారులు తనరాక వేచివేడ్క

నెదురుకొని యింపుసొంపు వహించుచుండ
నడపు మెలపు నజములకానంద మొదవ
గంధవహుఁ డుప్పరంబునఁ గలయఁ బొలయు - 1:59

ఇట్లెఱుఁగా చరించుచుటకు నేనిది మేటికి నియ్యకొంటిని - 9:12

ప్రధాన ఉపవాక్యాల్లోని కర్తలు భిన్నమైనప్పుడు ఉపవాక్యం భావార్థక
నామంగా నామీకరణం చెందినపుడు దానికి 'కు' అనే విభక్తి చేరగా
ఈ నామం ప్రధానవాక్యానికి హేతువవుతుంది.

నీదు పావన చరితం బీవెడ మాటల నాడిపోవుట కళ్ళ్యాంత
చింతఁ బొందితి నబలా - 9:43

భావార్థక నామాలకు 'న' అనేది చేరడం వల్ల ఇవి ప్రధానవాక్యాలకు

హేత్వర్థకాలవుతాయి.

సత్ర సమితియందు ముఖ్యముగుటన్నశ్వమేధంబు పూజ్యంబు - 10:101

అఖిల భోగములకు నాస్పదంబగుట భోగీంద్రు పట్టణమునకెడయనియు
ధన సమృద్ధులకెల్లఁ దల్లియల్లసుటఁ గుబేరుని వీటికిఁ బెద్దయనియు
వైభవంబులకు నావాసమగుట నమరాధీశు పురమునకధికమనియు
నిర్మల వృత్తికి నెలవగుట సుఖార తీర్థ్యరుపాలికి నెక్కుడనియు 1:46

ప్రశ్రయవతివగు నీచే
విశ్రుతమై గుణ సమృద్ధి వెలయుట వాఁడున్
విశ్రవసుండనఁగా భువ
నశ్రావ్యంబైన భవ్య నామము వడయున్ - 2:31

భావార్థక నామాలకి 'ఉన్' చేర్చడం వల్ల కొన్నిచోట్ల ఆనంతర్యార్థం, కొన్నిచోట్ల సతిసప్తమ్యర్థం, చాలతక్కువచోట్ల హేత్వర్థం వస్తున్నాయి.[14]

<u>ఆనంతర్యార్థకము:</u>

ఇవ్విధమున నిచ్చి యింద్రాది సురులతో
నజుఁడు పోవుటయు ధనాధిపతియుఁ
దండ్రి కడకు వచ్చి ............ 2:45

అతివిభూతినుండి కతిపయ దినములు
పోవుటయును రామవిభుండు - 7:143

అని చెప్పి పోవుటయున
య్యనిమిష వల్లభుఁడు విష్ణుయాగంబొనరిం
చి నిఖిల దురిత రహితుఁడై
చనియెన్ద్రిదివంబునకు విశాల విభూతిన్ - 7:16

తపస్వి బాలకులు మెల్లకఁ గన్గొని వచ్చి నాకుఁ దన్మాత్ర నెఱుంగఁ
జెప్పుటయు, మానిని యునెడ కేనుఁ గన్గొనన్, చని - 10:131
and 132

సతిసప్తమ్యర్థం:

అని నియతి సేయుటయు నమ్మని పల్కలు కన్యకా సమూహం బెల్లను
విని - 2:20
మక్కువతోడన్ చేరం బోవుటయున్ సమీరుఁడు సురజ్యేష్ఠున్
నిరీక్షించి దుర్వాంతః పరితాపమేది, తనయున్ వక్షోగతుంగా
సమాచారప్రాభ తనెత్తి కౌంచెదురుగా సద్భక్తిపై నేఁగి - 7:113

హేత్వర్థం:

బాహువులు సాఁచి పడమట పాఱుచున్న
యాతరంగిణిఁ జూతుండ నాఁగుటయును
నెదురుదొట్టి దశాననుఁ డీశుఁ బూజ
సేయునెడ మంచికానిమె నచ్చెరువు గాఁగ - 7:38

ఈ భావార్థక నామంలు ఒక్కొసారి ప్రధాన వాక్యానికి కర్తగా కూడ వాడబడతాయి.

సమరమందు రాక్షస శ్రేణి నిర్చుటు నీకు నెంత పెద్ద నువవరేణ్యా - 2:10
దుర్గయు విచారమునన్ వినయంబు దక్కుట స్థైర్యముఁ దేకయుండె -
4:66

అమరుల వారుటు దానవ
సమితికి ఘరమగుడు — — 6:97

'కంటె' వర్ణకం పరంగా ఉన్నప్పుడు భావార్థకంలో వచ్చిన 'టు' వర్ణకం వైకల్పికంగా లోపిస్తుంది.[15]

ప్రియమునఁ దూఁగి యాదుక్క్ర మరీతతి సోఁకునఁ జిత్రవాకికా

చయమున, మందమాంసికలసందడి మంజీలువాండ్లకంటెన
న్నియు నెడగాఁ దొలంగినను - 8:50

నీవనవాత చిత్రమము బ్రకటించుకంటె నంబుధి నడుమైన
నీపురికిఁ బోయి మెదుంగుమ బాలమేలగున్ - 7:21

టులూపించని ప్రయోగం:

చిత్తము గుందు చుండఁ జెలసేయుట కంటె విశుద్ధమైన నా
వార్తము గొలుపు చ్చుటకు వేగ తలంపక నన్ను లగ్గగాఁ
గత్తులఁ గోసి దానవులు గండలు దిండ్రని కట్టెఁ డైన వేఁ
డిత్తఱి నెట్టులైన సమయింపఁ దొకో దాసఁ గెల్ల మాననఁగన్ - 5:106

ప్రశ్నార్థక వాక్యంలో క్రియ కాన్ని చోట్ల భావార్థక నామంగా నామీకరణం చెందడం వల్ల ప్రశ్నార్థక పదానికి ఆ వాక్యంలో ప్రాధాన్యం వస్తుంది.

ఈ క్రూర దనుజుల బారికగ్గమై వచ్చుటెక్కడ - 5:104

మొత్తం వాక్యాన్ని ఒక నామబంధంగా ప్రయోగించినప్పుడు కూడ క్రియాజన్య విశేషణం ప్రయుక్తమవుతుంది. అప్పుడు క్రియాజన్య విశేషణం ఏ నామానికీ విశేషణం కాకుండా 'అది' అనే శబ్దాన్ని గ్రహించి నామంగా మారుతుంది.

కుంభకర్ణుఁడుం గనన్నది వేదు - 6:127

ఒక్కొసారి ఈ 'అది' అనేది నామవాచకాల స్థానంలో వాడబడుతుంది.

ఈ సందర్భము వేరలు సేసినయది - 10:124
జలనిధి పరిఖఁగా గలిగినయది, లంక యనఁగ
లోకములఁ బేర్కొనిన నెలవు - 2:48

పరోక్ష ప్రశ్నలు: ప్రశ్నార్థక వాక్యాలను గూర్చి సామాన్య వాక్యాలను గురించి చర్చించినపు చర్చించడం జరిగింది. ప్రశ్నార్థకపద

యుక్తమైన ప్రశ్నలను ఇంకో వాక్యంలో ఇముడ్చి చెప్పాలంటే వాక్యాంతంలో 'ఓ' శబ్దాన్ని అనుసంధించాలి. అప్పుడే (కిం)సామాన్య ప్రశ్నార్థక పద యుక్త ప్రశ్నార్థక వాక్యం ప్రధాన వాక్యంలో ఉపవాక్యంగా ఇమడుతుంది.

వీరెవ్వరో? విన(గావలయున్ గూఢపథము గా(దసునే నిన్ - 10:126
(కి) ఆతనికి మన మెఱింగిన
యూతనికిని( దారతమ్య మెట్టిదియో యా
చేత నెఱుంగవలయున్ - 2:51

'కి' ప్రశ్నార్థక శబ్దాలకు 'ఒకో' అనేదాన్ని చేర్చడంవల్ల పరోక్ష సందిగ్ధార్థ ద్యోతక ప్రశ్నార్థక మేర్పడుతుంది. ఇది సామాన్య వాక్యంగా కూడ ప్రయోగించబడుతుంది. ఈ క్రింది వాక్యం వక్త తనకు తాను సమాధానాపేక్ష లేకుండా వేసుకున్న ప్రశ్నల అర్థంలో ప్రయుక్తమయ్యింది.

యక్షి సత్తము(డొకరుండు దక్క నారు(దాల్పదొకో వసుధయాను
వర్తిపై - 4:81

<u>అనుకరణ వాక్యాలు:</u> ఉన్నది ఉన్నట్లుగా అనుకరించి చెప్తే దాన్ని ప్రత్యక్ష కథితం (Direct Speech) అంటారు. అనుకార్యాంశంలో విషయాన్ని మాత్రమే అనుకరించి చెప్పినట్లయితే దాన్ని పరోక్ష కథిత వాక్యం (Indirect Speech) అని అంటారు. ఈ అనుకరణ అనేది సర్వభాషా సామాన్యలక్షణం. అనుకార్యాన్ని శబ్దానికి మాత్రమే పరిమితం చేసినట్లయితే దాన్ని శబ్దప్రధాన (Code Centred) అని, భావానికి పరిమితం చేస్తే దాన్ని అర్థప్రధాన (information centred) అని చెప్పుకోవచ్చు[16]. దేశకాల శబ్దభాషా నిరవధికత ప్రత్యక్ష కథితానికి వర్తిస్తుంది. తెలుగులోను, ఇతర ద్రావిడ భాషల్లోను వచ్యర్థ ధాతు నిష్పన్నమైన ఒక అవ్యయాన్ని అనుకారకంగా

ప్రయోగిస్తారు. తెలుగులో ప్రత్యక్ష పరోక్ష కథితాలు రెంటిలోను 'అని' అనే రూపం ప్రయుక్తమవుతుంది. కాబట్టి తెలుగులో ప్రత్యక్ష పరోక్ష కథితాలను గుర్తించడం కష్టమవుతుంది. ఈ 'అని' అనేది అను ధాతువు నుంచి నిష్పన్నమైన క్త్వార్థక క్రియతో సమానమే. కాని ప్రయోగంలో వాటి ప్రయోజనాలు వేరు.

ప్రత్యక్ష కథిత వాక్యం (Direct Speech): ఉన్నది ఉన్నట్లుగా అనుకరించి చెప్పడాన్ని ప్రత్యక్ష కథిత వాక్యమంటారు.

1. చని "మునినాథ! యిత్తరుణి సాధ్వి, గుణాన్విత నాదు తూర్లినందన; నిగమహిత చేతుఁ డఁగదా యని త్రోవక దాని నాదరంబునఁ బరిచర్యఁ గొ"మ్మని నంబొల్త కన్యఁ బరిగ్రహించి యాతనిఁ బరితోషితుఁ జేసె నుచితమ్మున నమ్ముని ధర్మవేదియై - 2:28

2. అగస్త్యుఁడు వాకిటివానిఁ జూచి "మాయిందులరాక దాశరథికి వెల్లడింపుము" మన్న ....... 2:5

ఒక వాక్యంలో ఇంకో వాక్యాన్ని ఇమిడ్చి చెప్పవచ్చు. ఇట్లా చెప్పినప్పుడు ఇముడ్చుకున్న వాక్యాన్ని గర్భి వాక్యం (matrix sentence) అని, ఇమడ్చబడిన వాక్యాన్ని గర్భ వాక్యం (embedded sentence) అని అంటారు.

భంగపడి రాము కడక
వ్యంగన చను దెంచి [యిట్టు] లనియెఁ
↓

త్రిలోకోత్తుంగ చరిత్రుఁడు శ్వదభంగుండగు పంక్తి వదను భగినింజుమ్మీ
శూర్పణఖ యనుదాన; మాదర్పమడఁప
నసురతి పన్నెడవచ్చెదరు .... 1:73 and 74

మొదటి వాక్యంలో 'ఇట్టులు' అనే చోట రెండో వాక్యాన్నంతటినీ చొప్పించవచ్చు.

'అని' అనేది ధ్వన్యనుకరణ శబ్దాలకు కూడ వస్తుంది.

తలతల మని - 1:44.

కొన్ని ప్రశ్నార్థక శబ్దాలకు కూడ 'అని' అనేది చేరుతుంది.

1. ఎవ్వరితోడ నేనేమని యూరువవస్థ మాటికిఁ జెప్పి వనరుదానన్ - 9:35
2. ఏమని యుగ్గడింతున్? - 9:53

'అని' హేత్వర్థంలో కూడ వస్తుంది.

సీ: సకలలోక ప్రదీపకుఁడగు పద్మినీమిత్ర వంశమున జన్మించెననియుఁ
జూచిన మగవైనఁ జొక్కెడునట్టి సౌందర్య సంపద సొంపు దాల్చెననియు
జన హృదయానంద జనకమై నెగడిన చతురత కల్మి నప్రతిముఁడనియు
మెఱసి మొండొంటికి మిగులు శౌర్య త్యాగ విఖ్యాత కీర్తుల వెలసెననియు

తే: వివిధ విద్యా పరిశ్రమ వేదియనియు
సరస బహుమాన విరచనాశాలియనియు
మత్స్యాతీశ్వరుఁడగుచున్న మనుమ నృపతి
సుభగుఁ గావించుటకు సమర్థుఁడనైతి - 1:41

<u>సంయుక్త వాక్యాలు</u>: కొన్ని సమాన ప్రతిపత్తిగల వాక్యాలు కలిసి ఒక వాక్యంగా ఏర్పడితే దాన్ని సంయుక్త వాక్యమంటారు. వాక్య సంయోగాన్ని సూచించడానికి ఇంగ్లీషులో and, or, but వంటి శబ్దాలున్నట్లే హిందీలో और, या, मगर లాంటి శబ్దాలున్నాయి. ఈ శబ్దాలు వాక్య సంయోగాన్నే కాక పద, పదబంధ సంయోగాలను కూడ సూచిస్తాయి. అయితే తెలుగులో అన్నిచోట్ల ఇలాంటి శబ్ద ప్రయోగం లేదు. వాక్యాలు ఒకదాని తరువాత ఒకటి ప్రయోగించబడిన విధానాన్ని బట్టే అర్థాన్ని గ్రహిస్తాం. ఈ సంయుక్త వాక్యాలను మూడు రకాలుగా విభజించవచ్చు.

1. సంకలన సంబంధ సూచక సంయుక్త వాక్యాలు
2. వికల్ప సంబంధ సూచక సంయుక్త వాక్యాలు
3. వైరుధ్య సంబంధ సూచక సంయుక్త వాక్యాలు.

<u>సంకలన సంబంధ సూచక సంయుక్తవాక్యాలు:</u> ఈ సంకలన సంబంధాన్ని సూచించే ప్రత్యేకమైన పదమేమీ తెలుగులో లేదు. అయితే వాక్యాం చివరలో స్వరోచ్చారణాను బట్టి ఈ సంబంధం వ్యక్తమవుతుంది. ఈ సంకలన సంబంధాన్ని సూచించడానికి ఇంకో ఆధారం ఉంది. కొన్ని సమాన ప్రతిపత్తిగల వాక్యాలు కలిసి ఒక సంకలన సంబంధ సూచక సంయుక్తవాక్యమేర్పడ్డప్పుడు ఆ సామాన్యవాక్యాలన్నిటిలోనూ కర్త ఒకటే అయితే ఒక వాక్యంలో తప్ప మిగిలినవాక్యాల్లో సనామబంధలోపం జరుగుతుంది.

"అమలోదాత్త మనీష నేనుభయకావ్యప్రౌఢిఁ బాటించు శి
ల్పమునం బారఁగుఁడం గళావిదుఁడ, నాపస్తంబ సూత్రుండ, గౌ
తమ గోత్రుండ మహేశ్వరాంఘ్రి కమలధ్యానైక శీలుండ న
న్నమకుం గొమ్మన మంత్రికిన్ సుతుఁడఁ దిక్కాంకుండ సన్మాన్యుఁడన్ -
1:13

పై వాక్యాన్ని సంయుక్తవాక్యంగా గ్రహించాలి. వాటినన్నిటినీ సామాన్య వాక్యాలుగా గ్రహించాలంటే పై వాక్యం "అమలోదాత్త మనీష నేను భయకావ్యప్రౌఢిఁ బాటించు శిల్పమునం బారగుఁడను, నేను కళావిదుఁడను, నేను ఆపస్తంబ సూత్రుండను, నేను గౌతమగోత్రుండను, నేను మహేశ్వరాంఘ్రి కమలధ్యానైక శీలుండను, నేను నన్నమకుం గొమ్మన మంత్రికిన్ సుతుఁడను, నేను తిక్కాంకుండను, నేను సన్మాన్యుఁడను" అనే విధంగా ఉండాలి. కాని పైవాక్యం అలా లేదు. పైగా ఈ వాక్యాలన్నింటిలోను కర్త అయిన నేను మొదటి వాక్యంలో తప్ప మిగిలిన వాక్యాల్లో

లోపించింది. అంటే సనామబంధలోపం జరిగిందన్నమాట. కానీ సమాన ప్రతిపత్తిగల వాక్యాలు కలిసి ఒకవాక్యంగా ఏర్పడుతున్నప్పుడు ఆవాక్యాలన్నింటిలోను కర్త ఒకటే అయినట్లయితే ఒకవాక్యంలో కర్త ఉండి మిగిలిన వాక్యాల్లో లోపిస్తే దాన్ని సంయుక్త వాక్యంగా భావించవచ్చు అని చెప్పుకున్నాం కనుక పై వాక్యాన్ని సంయుక్త వాక్యంగా గ్రహించడం జరిగింది. ఈ క్రింది వాక్యాలను కూడ ఈ సంయుక్త వాక్యాలకు ఉదాహరణలుగా గ్రహించవచ్చు.

1. ఇత్తరుణి సాధ్వి, గుణాన్విత, నాదు కూర్మి నందన - 2:28
2. నీపురికేఁగుము, వారి సేనా పరిపాలనము సేయునయదక్షుఁడవై - 7:150

సమక్రియలుగల భిన్న వాక్యాలను కలిపేటప్పుడు సమక్రియలోపం జరుగుతుంది. అప్పుడు వాక్యంలో ఒకటికంటె ఎక్కువ కర్తలను గుర్తించవచ్చు. కాబట్టి క్రియకూడ కర్తననుసరించి బహువచనంలోకి మారుతుంది.

శ్రీసుకృతంబు మహానుభావంబున నమ్మహీరమణు భార్యా
త్రయమున రాజన్య కుంజరు రాముని కౌసల్య, కైకేయి
గుణగణాకల్ప భరతు, మానితయశుని లక్ష్మణుని, శత్రు
ఘ్ను సుమిత్రయుఁ గాంచిరి ..... 1:68 ఈ వాక్యం ఈ క్రింది మూడు వాక్యాలనుంచి నిష్పన్నమైనట్లు భావించవచ్చు.

a. శ్రీసుకృతంబు మహానుభావంబున నమ్మహీరమణు భార్యా త్రయమున రాజన్యకుంజరు రాముని కౌసల్య కాంచెను.

b. శ్రీసుకృతంబు మహానుభావంబున నమ్మహీరమణు భార్యా త్రయమున కైకేయి గుణగణాకల్ప భరతుని గాంచెను.

c. శ్రీసుకృతంబు మహానుభావంబున నమ్మహీరమణు భార్యాత్రయమున మానిత యశుని లక్ష్మణుని శత్రుఘ్ను సుమిత్రయుఁ గాంచెను.

ఇదే విధంగా కింది వాక్యాన్ని కూడ ఊహించవచ్చు.

భరతాదులయిన మువ్వురు
నిరుపుర నిరుపురఁ త్రిలోకమోహతత్వజ్ఞులుఁద
త్పురులం బడయుదురు — 9:64.

భిన్న ప్రశ్నార్థక శబ్దాలున్న వాక్యాలను కలిపేటప్పుడు సమక్రియల లోపం జరుగుతుంది. 'A' లోని వాక్యాలు 'B' నుంచి నిష్పన్నాలైన సంయుక్త వాక్యాలుగా గ్రహించాలి.

'A' 1. ఇది యెవ్వఁడ నెవ్వియిఁ బుట్టెన్ - 2:24
2. ఎవ్వరికెవ్వధిఁ గావించెన్ - 5:23.

'B'. 1. ఇది యెవ్వఁడుఁ బుట్టెన్? ఇది ఎవ్వియిఁ బుట్టెన్
2. ఎవ్వరికిఁ గావించెన్? ఎవ్విధిఁ గావించెన్

వికల్ప సంబంధ సూచక సంయుక్త వాక్యాలు: వికల్పాన్ని సూచించడానికి వాక్యాలమధ్య 'అయినన్' అనేది చేరుతుంది. ఉదా: "ఏనెఱిఁగి యయిన నెఱుఁగక యైనను నిత్తెఱంగ నిశ్చయము సేసితి - 8:122". ఈ వాక్యం ఈ కింది వాక్యం నుంచి నిష్పన్నమైనట్లు భావించవచ్చు.

'ఏనెఱిఁగి యిత్తెఱఁగు నిశ్చయము సేసితి. లేదా ఏనెఱుఁగక యిత్తెఱఁగు నిశ్చయము సేసితి'

నిశ్చయార్థక వ్యతిరేకార్థక క్రియాపదాల మధ్య వికల్పాన్ని చెప్పినప్పుడు నిశ్చయార్థక వ్యతిరేకార్థక క్రియాపదాలకు చివర 'ఓ' అనేది చేరుతుంది.

కీడుమాట సెప్ప నగునా? కాదో నాక — 8:99

'ఆ' - ప్రశ్నార్థక వాక్యాలమధ్య వికల్పాన్ని చెప్పవలసి వచ్చినప్పుడు ఆ వాక్యాల మధ్య ప్రత్యేకమైన పదమేదీ వాడనవసరం లేదు. ప్రశ్నార్థకాలైన 'ఆ'ల స్థానంలో 'ఓ'లను చేరిస్తే వికల్పబోధ ఏర్పడుతుంది.

పౌరశ్రేణియు భూజనంబు నను సంభావించి కీర్తించునో?
నేరందున్నడుఁ డంచు లాఘవముగా నిందించునో? — 8:94

వెనకటి పేజీలోని వాక్యం ఈ క్రింది వాక్యాల నుంచి నిష్పన్నమైనట్లుగా భావించవచ్చు.

పౌరస్త్రీణీయు భూజనంబు ననుసంభావించి కీర్తించునా?
లేక నేరండున్నాఁడంచు లాఘవముగా నిందించునా?

<u>వైరుధ్య సంబంధ సూచక వాక్యాలు</u>: రెండు వాక్యాలకు మధ్య వైరుధ్య సూచనకి 'కాని' శబ్దం ఉపయోగించబడుతుంది.

1. ఇటు లాతనికిన్ జిరము సెల్లెఁ గాని యెచటుం దద్విక్రమ
క్రీడ మాన్ప నాకండ్రైనను జాలఁడే? – 7:17

2. ప్రాణి జీవితంబులైన నిమ్మైనను
వలయు చోటు విడువ వచ్చుఁ గాని
వర్తనంబు గౌరవంబాక యించుక
మైన విడువ దుస్సహంబు నాకు – 8:120

3. తనయుం డొక్కఁడె కాని నాకు మఱి సంతానంబు లేదు – 10:54

ఈ 'కాని' అనే శబ్దం లేకుండా కూడ ఈ వైరుధ్య బోధ వ్యక్తమవుతుంది. అయితే ఈ వైరుధ్య బోధ ఈ రెండు వాక్యాలను ఉచ్చరించే విధానాన్ని బట్టి వ్యక్తమవుతుంది.

"కలయఁ జరించు తేఁటి పాడిఁ గైకొనఁ డా ధవళాయతాక్షి వే
నలి పయిఁ జూడ్కి నిల్పు; నళినంబులఁ జేకొనఁ డాలతాంగి చూ
డ్కులు మది మెచ్చు; హంసికల కోమలనాదము లాలకింపఁడా
వెలఁది మహోక్తి నిస్వనములపేసుల నించు విభుండు వేడుకన్" – 8:58

2. తగిన తెఱంగు సేసినను దాని నెఱుంగరు.
చెట్టుగాంచినం దెగడుదురు – 10:12

## వాక్యానికి సంబంధించి మరికొన్ని విశేషాలు

ఒకే వాక్యంలో ఒకటికంటె ఎక్కువ కర్తలున్నప్పుడు క్రియ బహువచనంలో ఉండాలి. ఉదా: 'సతియు (బతియు (గ్రీడసల్పిరి - 8:74'. అయితే ఇలాంటి బహుకర్తృక వాక్యాల్లోని ఒక కర్త 'తాను' అనే శబ్దమయితే మాత్రం క్రియ ఆ శబ్దాన్ననుసరించే ప్రయోగించబడుతుంది.[17] ఉదా:

" నటదళికుల శుకపికసం
కట వీరోద్యానములను, గమనీయ సర
స్తటినీ తటాకములను
త్వోటు కౌతుకవృత్తి నాడు (దరుణులు (దానున్ - 7:24

ఈ వాక్యంలో 'తరుణులు తాను' అనేవి కర్తలు. ఇక్కడ 'తాను' శబ్దానికి బదులు 'అతడు' అనే శబ్దం ప్రయోగించబడితే క్రియ 'ఆడున్' అని కాక 'ఆడుదురు' అని ఉండేది. కాని ఈ వాక్యంలో 'తాను' అనేది 'తరుణులు' అనే కర్తతోపాటు ఒక కర్తగా ఉంది కాబట్టి క్రియ ఈ శబ్దాన్ననుసరించే ప్రయోగించబడింది కాని బహువచనంలో కాదు.

కొన్నిచోట్ల సంబంధాన్ని చెప్పినప్పుడు వాక్యం పూర్వార్థంలో ప్రయుక్తమైన షష్ఠ్యంత పదం అధ్యాహార్యం అవుతుంది.[18]

" పంక్తిముఖునాతని తమ్ముని (గుంభకర్ణునిం దనయుని
మేఘనాదుని — 2:14" ఈ వాక్యంలో 'అతని' అనేది 'తనయుని మేఘనాదుని' అనేదానికి ముందుగా అధ్యాహారం అయ్యింది. అంటే ఆ వాక్యం 'పంక్తిముఖునాతని తమ్ముని (గుంభకర్ణుని నాతని తనయుని మేఘనాదుని' అనేవిధంగా ఉండాలన్నమాట. ఇంకో ఉదాహరణ. " దానవేశ్వరునకు (దమ్ములకును - 2:82" ఈ వాక్యంలో

'దానవేశ్వరుని' అనే పదం 'తమ్ములకును' అనేదానికి ముందుగా అధ్యాహార్యమవుతుంది. అంటే ఈ వాక్యం 'దానవేశ్వరునకుఁ దానవేశ్వరునిఁదమ్ములకున్' అనే విధంగా ఉండాలి.

వ్యతిరేక సమాపక క్రియకు భూతార్థాన్ని తెలుపవలసివచ్చినప్పుడు అగు ధాతువు విడంతరూపాలు లాడంతరూపాలును ప్రయుక్తమవుతాయి.[19]

విడంతరూపాలు:

వరప్రార్థన సేయఁడయ్యెన తఁడు - 4:34

జ్యానాదంబు నిశాత హేతుపటలీ సంఘట్టరావంబు ఘుం
టానిక్వాణ సమేత బృంహితము గాఢస్ఫార హేషాసము
త్థానోపేత ఖురాహతధ్వనియు సాంద్రంబైన భేరీపటు
ధ్వానంబేర్పడదయ్యెనయ్యెడ బలద్వంద్వంబునందేమియున్ - 4:46

ప్రేమ సద్భావ మెఱుంగవైతి - 6:72

లాడంతరూపాలు:

దైత్యుల వేఁచ మడంగదయ్యెడున్ - 9:95

త్వార్థక క్రియలకు పోవు ధాతువు యొక్క సమాపక క్రియారూపం చేరడం వల్ల పరిపూర్ణార్థం వస్తుంది.

అవ్వాణియు దైత్యాననముఁ బాసి పోయెను - 3:82

కర్తృపదం పునరుక్తమగుట: కర్తకు ప్రాధాన్యం ఇవ్వడం కోసం వాక్యాల్లో కర్తృపదాన్ని పునరుక్తం చేస్తారు.

1. నాకు శౌరి విపత్సంతారకుఁడును, చుట్టంబుఁడు శౌరి
చెలుఁడు శౌరి ధనము శౌరి తలంపన్ - 8:113

2. పతియుఁ జుట్టంబుఁ బక్కంబుఁ బతియుఁ జెలియుఁ
బతియుఁ దల్లియుఁ దండ్రియుఁ బతియు గురుఁడు
పతియు దైవంబు — — 9:29

విశేషణ విశేష్య సంబంధాలు:

విశేష్యానికి వచ్చే లింగ విభక్తి వచనాలే విశేషణాలకు కూడ వస్తాయి.[20]

శ్రీ మత్సుగిరధాన్వయ
తామరసాకర సహస్రధాముడు, సూరి
స్తోమారామ వసంతుడు
భూమండన యశుడు మన్మ భూమీశు డొగిన్ - 2:1

శ్రీరమణ చరణ శరదం
భోరుహ భృంగపతి చే ద్రిభువన ప్రథితా
చారుని చే గనకాచల
ధీరుని చే మనుము వసుమతీ వల్లభుని చేస్ - 5:1

ఒక్కొసారి విశేష్యం సమాసమైనప్పుడు విశేషణం సమాసపూర్వావయవా నికి సంబంధించిన లింగాన్ని కలిగి ఉంటుంది.

సకల లోక ప్రదీప కుడగు పద్మినీ మిత్రవంశమున జన్మించెన్ - 1:4

సర్వనామం విశేషణంగా ఉన్నప్పుడు విశేషణ విశేష్యాలలో ఏది ముందు ప్రయోగించబడుతుందో దాని ద్వితీయాది విభక్తులకు ప్రథమా విభక్తి వైకల్పికంగా వస్తుంది.[21]

ప్రథమా విభక్తి వచ్చిన రూపం:

భువనంబులని న్నిటికిన్ — 2:8

ప్రథమా విభక్తి రాని రూపాలు:

లోకములకన్నిటికిన్ — 3:36
నీరు సంతతికి నంతకున్ - 3:53

కొన్ని స్థలాల్లో విశేషణాల యొక్క షష్ఠీ విభక్తికి ప్రథమా విభక్తి వస్తుంది.[22]

ప్రథమా విభక్తి వచ్చిన రూపాలు:

అలవడు దురములోన నసమశౌర్యుఁడు మనుమధరాధిపునకు - 1:42

ప్రథమా విభక్తి రాని రూపాలు:

శ్రీయుతునకుఁ గాంతిప్రా
వేయ రుచికి ధర్మమతికి లీలాసుమన
స్వాయతునకుఁ బుణ్యాధి
ష్ఠాతునకు మనుమసిద్ధి జనపాలునకున్ - 6:1

దనుజారాధీశ్వరునకు మును
మును పుట్టిన కొడుకు - 6:2

విశేష్యములు వ్యస్తంగా ఉన్నప్పుడే కాక సమాసాంతర్గతాలైనప్పుడు కూడ వాని విశేషణాల షష్ఠికి ప్రథమ కొన్ని చోట్ల కనబడుతుంది.

విమనఘుఁడు కుంభసంభవుని యజ్ఞము లీలుదలందరీయ
దర్శనమునకర్హి నేఁ గదమ - 10:84

కొన్ని చోట్ల విశేషణాల ద్వితీయకు ప్రథమ వస్తుంది.[23]

అవిన బాహుబలసారఘనుల్ మధుకైటభాది దైత్యపతులనెల్లఁ
ద్రుళ్ళడఁచె - 5:12

వాక్య నిర్మాణంలో కొన్ని చోట్ల ఒక విభక్తి మరో విభక్తిగా మార్పు చెందడం కన్పిస్తుంది.[24]

ఈతనితో సాటి యనంగ మేలన - 3:61

ఈ వాక్యం 'ఈతనితో సాటి యనంగ, ఈతనికంటె మేలన' అనే రెండు వాక్యాలు కలిసి ఏర్పడింది. అంటే ఈ వాక్యంలో 'ఈతనితో' అనే తృతీయా విభక్తి రూపం 'ఈతనికంటె' అని పంచమిగా పరిణమించిందన్న మాట. ఈతనితో సాటి అనేది తుల్యార్థంలో తృతీయ కాగా 'ఈతనికంటె మేలు' అనేది అన్యార్థాది యోగజంబగు పంచమి అవుతుంది.

భవత్యర్థ వ్యవధానంలో విశేషణాల వాడుక: విశేషణ విశేష్యాలకు భవత్యర్థం చేత వ్యవధానం ఏర్పడినప్పుడు విశేష్యం ఏవిభక్తిలో ఉన్నా విశేషణం ప్రథమా విభక్తిలోనే ఉంటుంది.

విశేషణం ప్రథమ - విశేష్య ప్రథమ:

ఋషభ రైభ్యక యక్షి వృషముఖ్యులై తపోమహనీయులగు పశ్చిమంబు వారు - 2:4

కౌశిక బకదాల్భ్య కణ్వ ప్రభుతులైన దురిత విదూరులౌ తూర్పు వారు - 2:4

విశేషణం ప్రథమ - విశేష్యం ద్వితీయ:

కలితకళత్రుఁడగు రాఘవేంద్రున్ - 10:153

ఆ రాత్రియ రఘుకుల విస్తారకులగు సుతులఁ దరుణ తరణి ప్రతిమాకారులఁ గాంచె ధరాసుత - 9:103

పశ్చిమ దిశ చందంబున నిశ్చేష్టుండయిన బాలునిం జూచుడు - 7:115

కవితా విలాస విస్తర మహనీయుఁడైన నను - 1:2

సముల్లసద్వదన చతుష్టయుండయిన వారిజసంభవుఁ జూచి - 7:5

విశేషణం ప్రథమ - విశేష్యం తృతీయ:

బలియుండగు దానవు చేతన్ - 5:30

అపరిమిత ప్రతాపుఁడగు నాదశకంధరు చేత - 5:57

అనుజుఁడగు ఖరుతోడఁ జెప్పినన్ - 1:75

విశేషణం ప్రథమ - విశేష్యం షష్ఠి:

అతులిత పుణ్య మూర్తులగు నత్తలకున్ - 9:25

కావ్యంబు సరసులైన కవుల చెవులకున్ - 1:9

నళినజుఁడైన బ్రహ్మకును నాలవవాఁడు దశాననుండు - 7:68

ధర్మవర్తులై ప్రజాత గుణాభిరాములగు పుణ్యులకున్ - 3:75

ఒక విశేష్యానికి ఒకటికంటె ఎక్కువ విశేషణాలు ఉన్నప్పుడు విశేష్యానికి సన్నిహితంగా ఉన్న విశేషణానికి 'అగు' అనే భవత్యర్థకంబును మిగిలిన విశేషణాలకి 'అయి' అనే భవత్యర్థకంబును అనుప్రయుక్తాలవుతాయి.

ధర్మవర్తులై పూజితగుణాభిరాములగు పుణ్యులకున్ - 3:75

ధాతుజ విశేషణాల వ్యవధానంలో విశేషణాలకు 'అయి' అనే పదం అనుప్రయుక్తమవుతుంది.[24]

జనహృదయానందజనకమై నెగడిన చతురత కల్గినప్రభావుఁడు
— 1:4

ఈ భవత్యర్థకం లేకుండా కూడ కొన్నిచోట్ల విశేషణాలు ప్రయోగించబడతాయి.

ఆలోకోత్తుంగ చరిత్రుఁడు పంక్తివదను భగినింజూచి - 1:74

కొన్నిచోట్ల భవత్యర్థకం చివరి విశేషణానికి అనుప్రయుక్తమవుతుంది. అప్పుడు దానికి ముందటి విశేషణాలకు సముచ్చయార్థకం వస్తుంది.

నిర్జితశత్రుఁడున్ భువననింద్య చరిత్రుఁడునైన రావణుండు - 7:18

పదక్రమం: ఇతర ద్రావిడ భాషల్లోలాగే తెలుగులో కూడ పదాలు వాక్యంలో సాధారణంగా 'కర్త, కర్మ, క్రియ' అనే క్రమంలో వస్తాయి. కర్తకు విశేషణాలైనవి కర్తకుముందు, కర్మకు విశేషణాలైనవి కర్మకుముందు, క్రియకు విశేషణాలైనవి క్రియకుముందు ప్రయోగించబడతాయి. అయితే ఒక్కొసారి వాక్యంలో ఈపదాలు వ్యత్యస్తమవుతాయి. తెలుగులో సాధారణంగా ఈపదక్రమవ్యత్యయం ప్రాధాన్య వివక్షకోసం జరుగుతుంది. పద్యాల్లో

ఈ మార్పు ఛందస్సు ననుసరించి కూడ జరుగుతుంది. ఇంగ్లీషు మొదలైన భాషలు ఈ పదక్రమ వ్యత్యయాన్ని అంతగా సహించవు. ఇంగ్లీషు పదక్రమానికి ప్రత్యేక వ్యాకరణ ప్రయోజనం ఉంది. తెలుగులో పదక్రమ విషయంలో ఒకటి రెండు స్థలాల్లో తప్పిస్తే స్వేచ్ఛ ఉంది. అందుకే "ఏకవాక్యంబు నందొకానొకచో[27] దక్క సర్వపదంబులు క్రమ నిరపేక్షంబుగం బ్రయోగింపం జను" అని సూరి చెప్పారు.

I విశేషణ విశేష్యాలకు సంబంధించి పదక్రమంలోని మార్పులు:

a. విశేషణ విశేష్యాలు ఆనుపూర్వి కలిగియుండటం:

శ్రీ రఘు వంశంబున వి
స్తార యశోధనుఁడు విమల చరితుఁడు బుధ వి
స్తారకుఁడు భూమిపాలన
సార నిపుణ బుద్ధి రామ జనపతి పుట్టెన్ — 1:23.

b. విశేషణ విశేష్యాలకు మధ్యలో క్రియ రావడం:

అతని కులంబు నందవనతారి ముఖాంతక కాంతమూర్తియ
ప్రతిమ వదాన్యతా విభవభాసి విలాస రతీశుఁడప్రతి
హత వివిధావధాన పరికీర్తిత నిర్మల వర్తనుండు సం
భృత నిధి పుట్టె బిజ్జన ...... 1:27

c. ముందు విశేష్యం ఆతరువాత విశేషణం రావడం:

1. హేతి ప్రహేతులనఁబ్రు
ఖ్యాతులుదయమైరి రాక్షసాన్వయమున — 2:53

2. ప్రతివీరుఁ డొక్కరుఁడు లేఁడు — 6:122

d. ముందు విశేషణం తరువాత విశేష్యం ఆతరువాత క్రియ, ఆటుపిమ్మట కర్త ఆతరువాత విశేష్యానికి సంబంధించిన విశేషణాలు రావడం.

శ్రీ రాత్రియ రఘుకుల ని

స్త్రారకులగు సుతులఁ దరుణాతరణి ప్రతిమా
కారులఁ గాంచె ధరాసుత
వారిజలోచనలఁ గవలవారలఁ బ్రీతిన్ – 9:103

కర్త, కర్మ, క్రియ వాటి క్రమంలోని మార్పులు:

1. కర్త + కర్మ + క్రియ
మీరలు నివాసదేశముఁ గారుణ్యము సేయుఁడు – 1:46

2. కర్త + అకర్మక క్రియ
ఉల్కలష్టదిశలఁ బడియె – 3:56
పక్షుల ఱచె – 3:56
సురగణంబు సంతసిల్లె – 6:78
పాతాళంబు ఘూర్ణిల్లెన్ – 5:56.

3. క్రియ + కర్త
తవిరె నంబరమున దేవతూర్యరవము – 6:78
మాసె నినుఁడు – 3:56
వెడలిరి విభుఁడు, జానకియును, వెలఁదిపిండు – 8:64.

4. కర్మ + క్రియ + కర్త.
కొడుకులఁ గాంచిరంగనలు – 8:15
ధారుణి నేలె రాఘవపుంగవుండు – 10:160.

5. కర్త + క్రియ + కర్మ
నారదుండు నరిగె నాకమునకు – 5:69
వారి సనుదెంచె నాజికి – 6:83
పావకుఁడిచ్చె నాకు సతిన్ – 8:116.

6. క్రియ + కర్మ + కర్త
చనియెను లంకకు దానవవిభుఁడు – 6:148.

7. కర్త + అముఖ్యకర్మ + క్రియ + ముఖ్యకర్మ

అతఁడు నగ్రజు వేఁడె గాఢ నిద్రా సుఖ మోక్ష్య మందిరము - 4:19

మనుజేశ్వరుఁడమ్మని బాలకులకు నొసఁగెను గనకము నాభరణము

బను - 10:121

8. ముఖ్యకర్మ + క్రియ + అముఖ్యకర్మ

దేవి నచ్చటని భవన్నిరూపిత విశిష్ట తపోవన భూమికన్ - 9:72

1. చేకూరి రామారావు. తెలుగువాక్యం. పుట. 1
2. Ibid " " . 18
3. 'పొమ్ము నిశ్చయార్థకంబునందగు'. ప్రౌఢవ్యాకరణం. వాక్యపరిచ్ఛేదం. సూత్రం. 22.
4. బాలవ్యాకరణం. ప్రకీర్ణకపరిచ్ఛేదం. సూత్రం. 22
5. ప్రౌఢవ్యాకరణం. క్రియాపరిచ్ఛేదం. సూత్రం. 28
6. K. Nagabhushana Rao. A Descriptive Analysis of Nannaya's Usage. page. 150.
7. బాలవ్యాకరణం. కారకపరిచ్ఛేదం. సూత్రం. 13
8. Ibid " " 15.
9. చేకూరి రామారావు. తెలుగువాక్యం. పుట. 26.
10. బాలవ్యాకరణం. క్రియాపరిచ్ఛేదం. సూత్రం. 43
11. K. Nagabhushana Rao. A Descriptive Analysis of Nannaya's Usage. page. 149 - 150.
12. L. B. Sankara Rao. A Study of the Language of Nannechodadeva's Kumara Sambhavamu. page. 152
13. చేకూరి రామారావు. తెలుగువాక్యం. పుట. 49.
14. ప్రౌఢవ్యాకరణం. క్రియాపరిచ్ఛేదం. సూత్రం. 12
15. Ibid " " 14
16. చేకూరి రామారావు. తెలుగువాక్యం. పుట. 74.
17. "క్త్వార్థం బభిహితం బగుచోఁ దల్లింగ సంఖ్యాభిధాయి వచనంబు ధాతుజ విశేషణంబులకగు". బాలవ్యాకరణం. క్రియాపరిచ్ఛేదం. సూత్రం. 120
18. ప్రౌఢవ్యాకరణం. వాక్యపరిచ్ఛేదం. సూత్రం. 12
19. బాలవ్యాకరణం. క్రియాపరిచ్ఛేదం. సూత్రం. 114.

20. బాలవ్యాకరణం. కారక పరిచ్ఛేదం. సూత్రం. 19
21. Ibid " " 26
23. " " " 27
22. ప్రౌఢవ్యాకరణం. కారకపరిచ్ఛేదం. సూత్రం. 23
24. Ibid " " 26.
25. బాలవ్యాకరణం. " " 28
26. Ibid " " 31.
27. Ibid " " 37.

# ఉపసంహారం

# ఉపసంహారము

ఈ పరిశోధనాగ్రంథంలో ఇంతవరకు చర్చించిన ముఖ్యమైన అంశాల సారాంశం ఇక్కడ ప్రదర్శించబడుతుంది.

1. ఈ పరిశోధనగ్రంథంలోని మొదటి అధ్యాయం 'వర్ణవిజ్ఞానం'. ఇందులో 'ప, బ, త, ద, ట, డ, చ, జ, క, గ, మ, న, ణ, య, ర, ఱ, ల, ళ, వ, స' అనే 20 హల్వర్ణాలు, 'అ, ఆ, ఇ, ఈ, ఉ, ఊ, ఎ, ఏ, ఒ, ఓ' అనే స్వరాలు దేశ్య తద్భవాలకు చెందిన వర్ణాలుగా గుర్తించబడ్డాయి. 'అ-ఇ, అ-ఉ' అనే వర్ణాల కలయిక వల్ల ఏకవర్ణస్ఫూర్తి కలిగి, 'ఐ, ఔ' అనే సంధ్యక్షరాలు ఏర్పడుతున్నాయి. అంతేకాకుండా 'ఐ, అయి' లకు 'ఔ, అవు' లకు మధ్య అర్థభేదం కూడ లేదు. కాబట్టి వీటిని భిన్నవర్ణాలుగా పరిగణించకుండా పరస్పరం సవర్ణాలుగా గుర్తిస్తే సరిపోతుంది.

2. 'ఫ, భ, థ, ఢ, ఠ, ధ, ష, ఘ, ఛ, ఝ' అనే హల్వర్ణాలు, ఋ అనే స్వరం తత్సమాలమూలంగా ఆంధ్రభాషలో ప్రవేశించాయి.
3. చె, జె లు చ, జ లకు సవర్ణాలుగా గుర్తించబడ్డాయి.
4. 'న, ణ, మ' అనే వాటిని అనునాసిక వర్ణాలుగా గుర్తించి 'ఙ, ఞ' లను నకారానికి సవర్ణాలుగా గుర్తించడం జరిగింది.
5. రేఫ, శకటరేఫలు ప్రాచీన తెలుగుభాషలో భిన్నవర్ణాలుగా పరిగణించబడ్డాయి. అయితే తిక్కన వీటిని ప్రాసస్థానంలో సాంకర్యం చేయడం వల్ల ఆనాటికి ఆ రెంటిమధ్య భేదం నశించిందని చెప్పవచ్చు. అయితే ఒక్కచోటుమాత్రం ఈ రెంటిమధ్య భేదం పాటించాడు. దీనిని పరిగణనలోకి తీసుకుంటే వీటిని ప్రత్యేకవర్ణాలుగా గుర్తించాల్సి వస్తుంది.
6. హకారం తత్సమాల్లోను, కన్నడంనుంచి, ఫార్స్య ఉర్దూ భాషనుంచి ఎరవు తెచ్చుకున్న పదాల్లోను, ధ్వన్యనుకరణశబ్దాల్లోను కన్పిస్తుంది.

కాబట్టి దీన్ని దేశ్య వర్ణాలకు చెందిన వర్ణంగా గుర్తించలేము.

7. పూర్ణానుస్వారం క్రియావర్గ పంచమాక్షరాల స్థానంలో వర్గాక్షరాలకు ముందు వాడబడే ఒక లేఖిక చిహ్నం మాత్రమే.

8. అర్ధానుస్వారానికి వర్ణత్వం లేదు.

9. విసర్గను 'హ'కారానికి సవర్ణంగా గుర్తించడం జరిగింది.

10. ద్రుతం తెలుగు భాషలో ఒక విశేషమైన వర్ణం. ఇది కొన్నిచోట్ల అర్థ భేదం లేకుండానే లోపిస్తుంది. ఇది అచ్చులకుముందు 'న్' అనే రూపంతోను, పదాంతంలోనూ, హల్లులకుముందూ లోపించి, -ను, -న్ అనే రూపాలతోనూ ఉంటుంది.

11. <u>వర్ణవ్యాప్తి:</u>

1. నిర్వచనోత్తర రామాయణంలో స్వరాలు పదాదిలోను, పదమధ్యంలోను, పదాంతంలోను వస్తాయి.
2. 'ట, ణ, య, ళ,' అనే వర్ణాలు పదాదిలో రావు. ఉ, ఊ, ఒ, ఓ లతో కూడిన వకారంకూడ పదాదిలో రాదు.
3. రేఫ పదాదియందు 'క, గ, త, ద, ప, బ, మ, వ, స'లతో సంయుక్తత పొందుతుంది.
4. అపదాదిలో వచ్చే సంయుక్త వర్ణాలు రెండురకాలు.
   1. అనునాసికం+హల్లు 2. నిరనునాసికం+హల్లు
5. మూడేసి హల్లులతో కూడ సంయుక్తాక్షరాలు ఏర్పడతాయి. 'అర్థి' మొదలైన కొన్నిపదాలు తప్పితే మిగిలిన సంయుక్తాక్షరాలన్ని పదమధ్య స్వరలోపంవల్ల ఏర్పడినవే.

<u>వర్ణవినిమయం:</u>

'అ-ఆ, ఇ-ఈ, ఉ-ఊ, ఎ-ఏ, ఒ-ఓ'లకు పరస్పర వినిమయం జరిగింది. అ-ఇ, అ-ఉ, అ-ఎ-ఇ, ఆ-ఎ, ఉ-ఇ' అనేవి ఒకదానికొకటి అచ్చుల

గుణాన్ని అనుసరించి రూపాంతరతను పొందాయి.

2. 'గ-వ, గ-య, ట-డ, డ-ణ, డ-ద, డ-ళ, ద-త, ఱ-ర, ళ-ల' లు పరస్పర వినిమయాన్ని పొందాయి.

3. 'క్క/క, గ్గ/గ, చ్చ/చ, ప్ప/ప, న్న/న, మ్మ/మ, ల్ల/ల, ట్ట/ట, వ్వ/వ, స్స/స' అనే విధంగా ద్విరుక్తాద్విరుక్తాలు వినిమయాన్ని పొందాయి.

4. 'దీర్ఘాచ్చు + అద్విరుక్తహల్లు, హ్రస్వాచ్చు + ద్విరుక్తం' — వీటికి పరస్పర వినిమయం జరిగింది.

5. 'ఇయ-ఎ, ఐ-అయి, ఔ-అవు, ఐ-ఎ' లకు పరస్పర వినిమయం జరిగింది.

6. సానునాసిక నిరనునాసికాలు, పూర్ణార్థబిందువులు కూడ పరస్పర వినిమయాన్ని పొందినాయి.

13. లూపదీర్ఘత, పదాదిహల్లోపము, పదమధ్యాక్షరచ్యుతి, స్వరభక్తి, అగ్రాగమము, వర్ణవ్యత్యయం, పదమధ్యాజ్లోపం, హల్లోపం, పర్యాయ రూపప్రాప్తి, వర్ణసమీకరణం అనే ప్రక్రియలు జరిగినాయి.

II సంధి విజ్ఞానం:

1. ఈ అధ్యాయంలో సంధులు ముఖ్యంగా నాలుగురకాలుగా విభజింపబడ్డాయి.
 a. అచ్చు + అచ్చు (vowel + vowel). b. అచ్చు + హల్లు (vowel + Consonant)
 c. హల్లు + అచ్చు (Consonant + Vowel) d. హల్లు + హల్లు (Consonant + Consonant)

ఆగమ సంధులు, ఆదేశసంధులు సమాసాల్లో పూర్వరూపాలు నిలిచిన వాటిని పై విభాగాల్లో కాకుండా వేరుగా పేర్కొనడం జరిగింది.

2. ఏవార్థకాల్లోని అకారం లోపించదు. భావార్థక టకారంలోని అకారానికి లోపం వైకల్పికంగా వస్తుంది.

3. క్త్వార్థక ఇకారానికి సంధి జరగడం కన్పిస్తుంది.
ఉదా: పట్టి + ఈక = పట్టీక — 2:93; వెలుచి + ఇల్లు = వెలుచిల్లు - 5:88

4. త్రికాలకు, మహాప్రాణ స్పర్శాలు పరంగాఉంటే ద్విత్వం సాధారణంగారాదు. కాని కొన్ని చోట్ల మహాప్రాణాలకు ద్విత్వం వచ్చిన రూపాలు కూడ కన్పిస్తాయి.
ఉదా: ఆ+ధనపతి = అద్ధనపతి - 4:24 ; ఈ+ధరణిన్ = ఇద్ధరణిన్ - 1:24
5. హల్లు పరంగాఉన్నప్పుడు అపదాంతాలై అసంయుక్తాలైన డు, ను, లు, రు'లలోని ఉకారం వైకల్పికంగా లోపిస్తుంది.
6. ద్వంద్వ సమాసాల్లో గసడదవాదేశం వైకల్పికం.
7. తెలుగులమీది సాంస్కృతిక 'క, త, ప'లు గ, ద, వ లుగా మారిన రూపాలు కన్పిస్తున్నాయి.
8. క్త్వార్థకం మీద, వ్యతిరేక క్త్వార్థకం మీద సంఖ్యావాచకాల్లోనూ గసడదవాదేశం కన్పిస్తుంది.
9. కొన్ని చోట్ల షష్ఠీ సమాసంలో ఉకారానికి అచ్చు పరంగా ఉన్నప్పుడు 'ని'గాగమం వస్తుంది.
10. షష్ఠీ తత్పురుష సమాసంలో కూడ కొన్ని చోట్ల మువర్ణకానికి ంపు, ంబు లు ఆదేశంగా వస్తాయి.

నామరూపవిజ్ఞానం:

1. నామప్రాతిపదికలు (Nominal Stems) ముఖ్యంగా ప్రాథమిక నామాలు (Primary Nouns), నిష్పన్న నామాలు (Secondary Nouns) అని రెండు రకాలుగా విభజింపబడ్డాయి.
2. తత్సమపద నిర్మాణాన్ని గురించి, తద్భవాలగురించి వివరంగా చర్చించబడింది.
3. సర్వనామాల (Pronouns)ను 'పురుషవాచక సర్వనామాలు (Personal Pronouns), ఆత్మార్థక సర్వనామాలు (Reflexive Pronouns) నిర్దేశార్థక సర్వనామాలు (Demonstrative Pronouns), ప్రశ్నార్థక సర్వనామాలు (Interrogative Pronouns) అనేవిధంగా విభజించి చర్చించడం జరిగింది.

4. సంఖ్యావాచకాలను ప్రాథమిక సంఖ్యావాచకాలు (Cardinals) సంయుక్త సంఖ్యావాచకాలు (Compound Numerals), సంఖ్యావాచక విశేషణాలు (Numeral adjectives), వచనంతో కూడిన 'అనుబంధ నామాలు (Appelative Nouns of Number) సార్వనామిక విశేషణాలు (ordinals) గా విభజించి చర్చించడం జరిగింది.

5. విశేషణాలు స్వతస్సిద్ధ విశేషణాలు (Original Adjectives) నిష్పన్న విశేషణాలు (Derived Adjectives) అని ముఖ్యంగా రెండు రకాలుగా విభజింపబడ్డాయి. మరల ఈ స్వతస్సిద్ధ విశేషణాలు '1. గుణవాచక విశేషణాలు, నిర్దేశార్థక విశేషణాలు, ప్రశ్నవాచక విశేషణాలు, పరిమాణ వాచక విశేషణాలు, ప్రకారార్థక విశేషణాలు పరిగణనార్థక విశేషణాలు, అనిశ్చిత విశేషణాలు, సంఖ్యావాచక విశేషణాలు' అని ఎనిమిది రకాలుగా విభజింపబడి విపులంగా చర్చించబడ్డాయి. నామ, క్రియా ధాతువుల నుంచి నిష్పన్నాలైన విశేషణాలను నిష్పన్న విశేషణాలు (Derived Adjectives) గా గుర్తించడం జరిగింది.

6. ద్రావిడ భాషల్లోని లింగవిధానం సంస్కృత భాషలోని లింగవిధానం కంటె భిన్నమైంది. సంస్కృత భాషలోని లింగవిధానం శబ్దాన్ని ఆశ్రయించి ఉంటే ద్రావిడ భాషల్లోని లింగవిధానం అర్థాన్ని ఆశ్రయించి ఉంటుంది. ఇందులోని విశేషాలు విపులంగా చర్చించబడ్డాయి

7. 'అ, ఇ, తి, టి, ంటి,' అనేవి షష్ఠీ విభక్తి ప్రత్యయాలుగా కన్పిస్తున్నాయి. ఇవి కొన్నింటికి ఆగమంగాను, కొన్నింటికి ఆదేశంగాను వస్తాయి.

8. -ను, -ని, నిన్, న్, గురించి/గురిచి, కూర్చి అనేవి ద్వితీయా విభక్తి ప్రత్యయాలు.

9. తృతీయా విభక్తి ప్రత్యయాలు కర్తృ, కరణ, ప్రమాణ, సహ, రీతి, పారస్పౌర్యార్థాలలో వస్తాయి. వచ్యర్థం ముఖ్యకర్మకు కూడ వస్తాయి. ఈ విభక్తి

యందు వచ్చే ప్రత్యయాలు - 'న, నన్, న్, అను, అన్, చే, చేత, చేతన్, చేన్, చేతమున్, చేతను, తో, తోన్, తోన, తోడన్, తోడ, తోడను తోడన, మెయి, మై, మెయిన్, మైన్ అనేవి.

10. 'కి, కిన్, కు, కున్, కై, కయి' అనేవి చతుర్థీ విభక్తి ప్రత్యయాలు. ఇవి 'సంప్రదానం, ఉద్దేశ్యం' అనే అర్థాల్లో వస్తాయి.

11. 'ఉండి, కోలెను, కతంబునన్, కతన, కతమునన్, కతమున, కంటె కంటెన్, వలన' అనేవి పంచమీ విభక్తి ప్రత్యయాలు. ఉండి అనేది అపాయము, మొదలుకొని అనే అర్థాల్లోను, కోలెను అనేది 'మొదలుకొని' అనే అర్థంలోను, వలన అనేది హేత్వర్థం, గ్రహణం, భవనం అనే అర్థాల్లోను కతంబునన్, కతన, కతమునన్, కతమున అనేవి హేత్వర్థంలోను 'కంటె' అనేది 'నిర్ధారణ' అనే అర్థంలోను వస్తాయి.

12. న, నన్, న్, నన, అన్, ని, ను, అందు, అందున్, అందును, లోన్, లో, లోనన్, లోన, లోపల, లోపలన్, దెసన్, వెంట, వలన, ఎడన్ మీఁద, మీఁదన్, మీఁదికిన్, పై, పయిన్, పయి, పైన్' అనేవి సప్తమీ విభక్తి ప్రత్యయాలు. 'న' అనే ప్రత్యయం 'గుండా, ద్వారా, అధికరణం, నిర్ధారణం, మీద' అనే అర్థాల్లో వాడబడింది. 'అందు' అనేది అధికరణార్థంలో వాడ బడుతుంది. 'లోన్, లో, లోనన్, లోన, లోపల, లోపలన్' అనేవి వ్యాకర్తల చేత నిర్ధారణార్థంలో వస్తాయని చెప్పబడినా అవి ఎక్కువగా అధికరణార్థంలోనే వాడ బడుతున్నాయి. ఈ 'లోన్ లో, లోనన్, లోన, లోపల, లోపలన్, అనేవి నిర్ధారణార్థంలో ఒకటి రెండు చోట్ల మాత్రమే కన్పిస్తున్నాయి. 'దెసన్, వలన, వెంట, ఎడన్' అనేవి అధికరణార్థంలో కన్పిస్తున్నాయి.

13. సంబోధనార్థాన్ని తెలియజేసే విభక్తిని సంబోధన ప్రథమా విభక్తి అంటారు. అకారాంత మహద్వాచక తత్సమ శబ్దాల్లోని చివరి అకారానికి

దీర్ఘం వైకల్పికంగా వస్తుంది. తత్సమ శబ్దాల్లోని మహతీ వాచకాల్లోని ఉకారం వైకల్పికంగా దీర్ఘాన్ని పొందుతుంది. దేశ్య ఉకారాంత మహతీవాచకాల్లో దీర్ఘాన్ని పొందిన రూపాలు కానరావు. సంస్కృత ఈకారాంత మహతీవాచకాలు, దేశ్య ఇకారాంత మహతీవాచకాలు దీర్ఘాన్ని వైకల్పికంగా పొందుతున్నాయి. సంబోధనంలో ప్రాతిపదిక మీది లింగవచన ప్రత్యయానికి అకారం కలుగుతుంది. దీనికి దీర్ఘం వైకల్పికంగా వస్తుంది. బహువచన నామాలకి సంబోధనలో 'ఆర' ప్రత్యయం వస్తుంది. నీచపురుష సంబోధనంలో 'ఓరి' శబ్దం వ్యస్తంగా ప్రయోగించబడుతుంది.

14. షష్ఠీ విభక్తి సామాన్యంగా సంబంధార్థంలో వస్తుంది. దీనినే శేష షష్ఠి అంటారు. ఈ శేష షష్ఠిలో యొక్క వస్తుందని వ్యాకర్తలు చెప్పినారు. కాని అది నిర్వచనోత్తర రామాయణంలో కన్పించదు. ఈవిభక్తిలో వచ్చే ప్రత్యయాలు 'కున్, కిన్.' ఇవి సంబంధం, తుల్యం, అర్థం, భవనం, ఉద్దేశించి, అధికరణము, వచ్యర్థ ముఖ్యకర్తకు, నిర్ధారణ, ప్రయోజనం, నిమిత్తం, గమ్యం, తారతమ్యం, ఆసన్నసమయం, కాలావధి, అంతర్ధి, ప్రతిగా లేదా బదులుగా, మీదకు, దేశావధి, సందర్భం, జుగుప్స అనే అర్థాల్లో వస్తున్నాయి. వీటినిగురించి విపులంగా చర్చించబడింది.

15. ఒక విభక్తి స్థానంలో ఇంకో విభక్తి రావడం కన్పిస్తుంది. ద్వితీయ పంచమి, సప్తమి విభక్తులకు ప్రథమావిభక్తి, తృతీయ, సప్తమీ విభక్తులకు ద్వితీయ, పంచమీవిభక్తికి తృతీయ, తృతీయా విభక్తికి షష్ఠి, పంచమికి సప్తమీవిభక్తి రావడం కన్పిస్తుంది.

16. కడకున్, పొంతకున్, పాలికి, ఒద్దకున్, ఒద్దన్ అనేవి కూడ విభక్తిప్రత్యయాలుగా కన్పిస్తున్నాయి.

17. సమాసాలు ముఖ్యంగా రెండురకాలుగా విభజింపబడ్డాయి.
1. సాంస్కృతిక సమాసాలు 2. సాధ్య సమాసాలు. సాధ్య సమాసాలను మరల పదాల వింగడింపు ననుసరించి 'ఆచ్ఛికసమాసాలు, తత్సమ సమాసాలు, మిశ్రసమాసాలు' అని మూడురకాలుగా విభజించడం జరిగింది. సమాసాల్లో రెండు పదాలతో ఏర్పడ్డ సమాసాలే కాకుండా అంతకన్నా ఎక్కువ పదాలు సమసించడం వల్ల ఏర్పడ్డ సమాసాలు కూడా ఉంటాయి. వాటిలో కొన్నింటికి పేర్లు పెట్టడం కుదరదు. కనుక రెండంశాల సమాసాలు, మూడంశాల సమాసాలు, నాల్గంశాల సమాసాలు' అనేవిధంగా మరో విభజన చేసి సమాసాలను గూర్చి విపులంగా చర్చించడం జరిగింది.

IV క్రియారూప విజ్ఞానం:

1. క్రియారూపాలు సాధారణంగా సామాన్యం (Simple), సంశ్లిష్టం (Complex), సంయుక్తం (Compound) అని మూడు రకాలుగా విభజింపబడ్డాయి.

2. సామాన్య క్రియా ప్రాతిపదికలని 'చు, చ్చు' అనే వర్ణాలతో అంతమయ్యే ధాతువులు, యు, య్యు వర్ణాలతో అంతమయ్యే ధాతువులు, 'ను' వర్ణంతో అంతమయ్యే ధాతువులు, కాలభావబోధకప్రత్యయాలు (Tense-mood suffixes) చేరినప్పుడు అనియతమైన మార్పులు పొందే ధాతువులు, ఈ నాల్గు విభాగాల్లో దేనికీ చెందని ధాతువులు అని ౫ రకాలైన విభజన చేయడం జరిగింది. ఈ విభజన స్వభావాన్ని బట్టి చేయబడింది. స్వరూపాన్ని బట్టి సామాన్య క్రియాధాతువుల్ని ద్విస్వరధాతువులు, త్రిస్వరధాతువులు, చతుస్స్వర ధాతువులు అని మూడు రకాలుగా విభజించడం జరిగింది.

3. నామప్రాతిపదికలకి '-ఇంచు, ఇల్లు/ఇలు' అనే ధాతుకరణప్రత్యయాలు చేరడంవల్ల ఈ సంశ్లిష్టక్రియాధాతువులు ఏర్పడుతున్నాయి. వీటిని 'ఆచ్ఛిక సంశ్లిష్టధాతువులు' తత్సమ సంశ్లిష్టధాతువులు' అని రెండు రకాలుగా విభజించి పరిశీలించడం జరిగింది.

4. నామరూపానికి, క్రియాప్రాతిపదికకు, అనంతరరూపానికి, విశేషణ రూపానికి, క్త్వార్థక రూపానికి, ధ్వన్యనుకరణ శబ్దానికి ఆశ్చర్యార్థకానికి, అదనంగా ఒకటిగాని, రెండుగాని అనుబంధ క్రియలు చేరడంవల్ల ఏర్పడ్డ ధాతువులని సంయుక్త ధాతువులుగా పేర్కొనడం జరిగింది. ఈ సంయుక్తధాతువులు 'ధాతుపల్లవాలు, శబ్దపల్లవాలు' అని రెండు రకాలుగా విభజింపబడ్డాయి. సంయుక్త ధాతువులు సాధారణంగా రెండంశాలతో ఉంటాయి. కాని మూడంశాల సంయుక్తధాతువులు, నాల్గంశాల సంయుక్తధాతువులు కూడ ఇందులో ఉన్నాయి. ఈ సంయుక్త ధాతువుల్లో తత్సమధాతువులకన్నా ఆచ్ఛిక ధాతువులే ఎక్కువగా ఉన్నాయి.

5. 'ఇచ్చు' అనే అనుబంధక్రియ అనంతరరూపానికి చేరడంవల్ల అనుమత్యర్థక సంయుక్తధాతువులు ఏర్పడుతున్నాయి. అనంతరక్రియారూపాలకి కొన్నిచోట్ల 'పడు' అనే అనుబంధక్రియ చేరడంవల్ల కర్మణ్యర్థక సంయుక్తధాతువులు ఏర్పడుతున్నాయి. అనంతరరూపాలకి 'చాలు' అనే అనుబంధక్రియచేరడం వల్ల సామర్థ్యార్థక సంయుక్త ధాతువులు ఏర్పడుతున్నాయి. అనంతరక్రియలపై 'వలయు' ధాతువు యొక్క సమాపకక్రియానుబంధం చేరి 'విధి' అనే అర్థాన్నిస్తుంది.

6. కొన్ని అకర్మకధాతువుల అనంతరరూపాలపై 'చేయు, పెట్టు' అనే సకర్మకానుబంధక్రియలు చేరి సకర్మకసంయుక్తక్రియాధాతువులు ఏర్పడుతున్నాయి.

7. క్రియలని సమాపక క్రియలు, అసమాపక క్రియలు అని రెండు రకాలుగా విభజించవచ్చు. సమాపక క్రియల్లో క్రియాప్రాతిపదికకి కాలభావ బోధక ప్రత్యయం (Tense-mood-suffix), పురుషప్రత్యయం (personal suffix) చేరతాయి. ఈ సమాపకక్రియలు, సామాన్య సమాపక క్రియలు (Simple Finite verbs), సంయుక్త సమాపక క్రియలు (Compound Finite verbs) అని రెండు రకాలుగా విభజింపబడి విపులంగా చర్చించబడ్డాయి. ఈ సామాన్య సమాపక క్రియలు భూత తద్ధర్మ వ్యతిరేక, వ్యతిరేకవిధ్యర్థక విధ్యాశీరర్థకాలని ఐదు రకాలుగా ఉంటాయి. సంయుక్త సమాపక క్రియల్లో ప్రత్యక్షంగా క్రియాప్రాతిపదికకు కాలభావబోధకప్రత్యయాలు చేరవు. అసమాపకక్రియ, సహాయ సమాపకక్రియ కలసి సంయుక్త సమాపక క్రియలు ఏర్పడుతున్నాయి.

8. ఆత్మనే పదార్థంలో సాధారణంగా క్రియాధాతువులకు 'కొను' చేరుతుంది.

9. క్రియాప్రాతిపదికలకు కాల భావ బోధకప్రత్యయం చేరడంవల్ల అసమాపక క్రియలు ఏర్పడుతున్నాయి. వీటికి పురుషప్రత్యయం (personal suffix) చేరదు. క్త్వార్థం, వ్యతిరేక క్త్వార్థం, శత్రర్థకాలు అనంతాలు, చేదర్థకాలు, ఆనంతర్యార్థకాలు, ధాతుజ విశేషణాలు అసమాపకక్రియలు. వీటిని గూర్చి విపులంగా చర్చించబడింది.

10. విశేష్యాలకి ఉత్తమ మధ్యమ పురుషప్రత్యయాలు చేరడంవల్ల విధేయ విశేషణాలు ఏర్పడుతున్నాయి. వీటినే అభిధాన క్రియలు అని కూడ అంటారు. వీటిని గూర్చి కూడ చర్చించడం జరిగింది.

11. క్రియాప్రాతిపదికలకి కాల-భావబోధకప్రత్యయం, పురుషప్రత్యయం చేరడంవల్ల సమాపకక్రియలు ఏర్పడుతున్నాయి. నేను - మేము,

నీవు - మీరు, వాడు - వారు, అది - అవి అనే సర్వనామాల అంత్య వర్ణాలు క్రియాప్రత్యయాలుగా వాడబడుతున్నాయి. ఈ ప్రత్యయాలు ఇకారం పై వచ్చినప్పుడు స్వరానుకరణ (Vowel Harmony) వల్ల ఇత్వాన్ని పొందుతాయి. ఈ క్రియాప్రత్యయాలనే పురుషప్రత్యయాలు (Personal Suffixes) లేదా సార్వనామికానుబంధాలు (Pronominal Terminations) అంటారు. వీటిని చర్చించడం జరిగింది.

12. అకర్మకాలు, సకర్మకాలు అని క్రియలు రెండురకాలు. కర్మాకాంక్ష లేనివి అకర్మకక్రియలు. కర్మాకాంక్ష గలవి సకర్మకాలు. అకర్మక క్రియాప్రాతిపదికలకి (Intransitive verbal roots) -చు, -పు వీని పర్యాయ రూపాలైన (-ంచు, -చ్చు, -ప్పు) ఇంచు అనే సకర్మకప్రత్యయాలు చేరడంవల్ల సకర్మకక్రియ ఏర్పడుతున్నాయి. సకర్మకక్రియాధాతువులకి 'ఇంచు' అనే ప్రత్యయం చేరడంవల్ల ప్రేరణార్థక క్రియలు ఏర్పడుతున్నాయి.

13. క్రియల్లోని విశేషాన్ని తెలియజేసే పదాలను క్రియావిశేషణాలంటారు. ఇవి ఒక్కొక్కసారి విశేషణపదయుక్తంగా కూడ ప్రయోగించబడతాయి. క్రియావిశేషణాలు 'స్థలవాచక క్రియావిశేషణాలు, ప్రకారార్థక క్రియావిశేషణాలు, పౌనఃపున్యవాచక క్రియావిశేషణాలు, కారణవాచక క్రియావిశేషణాలు, పరిమాణవాచక క్రియావిశేషణాలు, కాలవాచక క్రియావిశేషణాలు, ప్రశ్నార్థక క్రియావిశేషణాలు (స్థలప్రకార కారణవాచకాలని మూడురకాలు) అని ఏడురకాలుగా విభజింపబడ్డాయి. అంతేకాకుండా సందర్భాన్ననుసరించి కొన్ని అన్నంతక్రియలు, ధ్వన్యనుకరణశబ్దాలు, క్త్వార్థకాలు, విశేషణాలు, అవ్యయాలు, నామరూపాలు, ద్విరుక్తి రూపాలు, ఔపమ్యాన్ని బోధించే పదాలు క్రియావిశేషణాలుగా వాడబడ్డాయి. వీటినిగూర్చి,

వివరించడం జరిగింది.

14. పదాలకుగాని, పదబంధాలకుగాని అంతంలో చేరి నామక్రియాది ప్రత్యయాలనుగ్రహించని శబ్దాలనే పదకల్పాలు అంటారు. వీటికి స్వతంత్ర ప్రయోగార్హత లేదు. ఇవి పదాలకు అంతంలో చేర్చబడే ప్రయోగించబడతాయి. విభిన్న పదాలకు పదకల్పాలు చేరడం వల్ల ఏర్పడే వివిధ రకాలైన అర్థాలను ఆధారంగా చేసుకొని వీటిని 'ఏవార్థకాలు, ప్రశ్నార్థకాలు, సందేహార్థకాలు, సముచ్చయార్థకాలు, కిలార్థకాలు, సంబోధనార్థకాలు,' అనే విధంగా విభజించడం జరిగింది. 'అ, ఎ, ఏ' అనే పదకల్పాలు చేరడంవల్ల 'ఏవార్థకాలు; ఒ, ఏ, ఆ, అయ్య అమ్మ' అనేపదకల్పాలు చేరడం వల్ల ప్రశ్నార్థకాలు, 'ఒ, ఓ' అనే పదకల్పాలు చేరడంవల్ల సందేహార్థకాలు, 'ఒకొ, ఒక్కొ, ఒకో' అనే పదకల్పాలు చేరడంవల్ల 'సందేహ, ప్రశ్న, ఆశ్చర్య, సంభావనార్థకాలు' 'ఉన్, ఉను, ఉనున్, న్' అనేవి చేరడం వల్ల సముచ్చయార్థకాలు, 'కదా, కదె/కదే, కాదె/కాదే, కదయ్య' అనే పదకల్పాలు చేరడం వల్ల కిలార్థకాలు, చివరి స్వరాన్ని దీర్ఘం చెయ్యడం వల్ల, ఒక్కొ చోట 'ø' చేరడం వల్ల ఏకవచనంలోను, 'ఆర' అనేది చేరడం వల్ల బహువచనంలోను సంబోధనార్థక పదకల్పాలు ఏర్పడుతున్నాయి.

V వాక్య విజ్ఞానం: వాక్యాలను ముఖ్యంగా 'సామాన్య, సంశ్లిష్ట, సంయుక్త వాక్యాలని మూడురకాలుగా విభజించవచ్చు. ఒకే సమాపక క్రియ కలిగి మరో సమాపకక్రియకుగాని అసమాపక క్రియకుగాని అవకాశం లేని వాక్యాలను సామాన్య వాక్యాలంటారు. అయితే ఈనిర్వచనం క్రియా సహిత సామాన్య వాక్యాలకు సరిపోతుంది. ద్రావిడ భాషల్లో క్రియారహితవాక్యాలు కూడ ఉండటం ఒక విశేషం. అందుచేత స్థూలంగా సామాన్య వాక్యాలు క్రియా సహితవాక్యాలు, క్రియారహిత

వాక్యాలు అని రెండు రకాలుగా విభజింపబడ్డాయి. మళ్లీ ఈ సామాన్య వాక్యాల్లోని క్రియా సహిత వాక్యాలు నిశ్చయార్థక వాక్యాలు, సంవిధి వాక్యాలు ఆజ్ఞార్థక వాక్యాలు, అనుమతి వాక్యాలు, సామర్థ్యార్థక వాక్యాలు, వేళా సూచక వాక్యాలు, ఉత్కర్ష్యార్థక వాక్యాలు, ఆశ్చర్యార్థక వాక్యాలు జాగరూకతా సూచక వాక్యాలు, సందేహార్థక వాక్యాలు, కిలార్థక వాక్యాలు, కర్మణి వాక్యాలు, ప్రశ్నార్థక వాక్యాలు (ఇందులో రెండు రకాలు 1. విశేష విషయాపేక్షకాలు 2. విశేష విషయ నిరపేక్షకాలు) అనే విధంగా విభజింపబడినాయి.

ఒక వాక్యం నిర్దిష్ట స్థానంలో ఇంకొక వాక్యాన్ని చేరిస్తే సంశ్లిష్ట వాక్యమేర్పడుతుంది. ఈ సంశ్లిష్ట వాక్యాల్లో ఉపవాక్యాల్లోని క్రియ అసమాపక క్రియ అయి ఉంటుంది. అసమాపకక్రియలైన క్త్వార్థక, శత్రర్థక, చేదర్థక, అనంతాలకున్న వివిధ రకాలైన అర్థాలు విపులంగా చర్చించబడినాయి. యత్తదర్థక వాక్యాలు (Relative Constructions), నామీకరణాలు, అనుకరణ వాక్యాలు కూడ వివరించబడినాయి.

ఒక వాక్యంతో మరో వాక్యాన్ని చేరిస్తే సంయుక్త వాక్యమేర్పడుతుంది. ఈ సంయుక్త వాక్యాలు 'సంకలన సంబంధ సూచక సంయుక్త వాక్యాలు, వైరుధ్య సంబంధ సూచక సంయుక్త వాక్యాలు, వికల్ప సంబంధ సూచక సంయుక్త వాక్యాలు అని మూడు రకాలుగా విభజింపబడి చర్చించబడ్డాయి.

ఇవి కాకుండా మిగిలిన విశేషాలను 'వాక్యానికి సంబంధించి మరికొన్ని విశేషాలు' అనే శీర్షిక కింద చర్చించడం జరిగింది.

విశేషణ విశేష్య సంబంధాలు, పదక్రమ వ్యత్యయం కూడ వివరించబడినాయి.

# అనుబంధాలు

# అనుబంధము - I

**తద్భవాలు:**

| తెలుగు | ప్రాకృతము | సంస్కృతము |
|---|---|---|
| అంచ - 8:29 | హాంసో | హాంసః |
| అందము - 6:128 | అంతో | అంతః |
| అకటు - 6:59 | అకట్ఠ | ఆః కష్టమ్ |
| అక్కి - 2:24 | అక్ష | అక్షి |
| అగ్గము - 5:104 | అగ్గ | అగ్రియ, అగ్ర్య |
| అగ్గి - 3:63 | అగ్గి, అగ్గీ | అగ్ని |
| అగ్గలము - 5:112 | అగ్గల | అగ్ర+ల |
| అచ్చెరువు - 2:70 | అచ్ఛేరమ్ | ఆశ్చర్యమ్ |
| అడవి - 9:51 | అడవీ | అటవి, అటవీ |
| అడి - 4:84 | అడియ, అడీక, అడీయ | అతీక |
| అని - 2:12 | అణియ, అణీయ, | అనీక |
| అనుగులంబు - 8:105 | అణుగూల | అనుకూలమ్ |
| అయ్య - 5:7 | అయ, అయ్య | ఆర్య |
| అరదము - 6:118 | రహో | రథః |
| ఆకసము - 2:98 | అకాస, ఆగాస | ఆకాశః |
| ఆన - 8:122 | ఆణా | ఆజ్ఞా |
| ఆనతి - 4:95 | ఆణత్తి | ఆజ్ఞప్తి |
| ఆయితము - 4:44 | ఆయత్త | ఆయత్త |
| ఆలవట్టంబు - 8:62 | ఆలావట్ట | ఆలావర్తః |
| ఇంతి - 9:47 | ఇత్థి | స్త్రీ |

| | | |
|---|---|---|
| ఇచ్ఛ - 7:4 | ఇచ్ఛా | ఇచ్ఛా |
